ఆదివారం
గత వారం రోజుల పై విశ్లేషణ
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ
epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
30-7-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 179 పేజీలు: 16 వెల: 6.50

**చైనాలో భారీ వరదలు.. 34 మంది మృతి**

**బీహార్ 'సర్'లో తప్పులుంటే జోక్యం తప్పదు: సుప్రీం**

5లో

# ఎపికి సింగపూర్ చేయూత

## అమరావతి అభివృద్ధికి భాగస్వామినవుతాం

**వ్యవసాయం, పునరుత్పాదక ఇంధనం తదితర రంగాలకు సింగపూర్ సాయం**

**పెట్టుబడులపై సిఎం చంద్రబాబుతో చర్చలు: సింగపూర్ మంత్రి టాన్సీలెంగ్**

**ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి**



సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్‌తో భేటీ అయిన సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** సిఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనలో ఉండగానే ఆ దేశ మానవనరులు, సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి టాన్సీ లెంగ్ కీలక ప్రకటనచేశారు. వివిధ రంగాల్లో ఎపి ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సంసిద్ధ తను వ్యక్తం చేయడమే కాకుండా.. గత ప్రభుత్వ విధానాలను ప్రస్తావిస్తూ ఎక్స్ వేదికగా సింగపూర్ మంత్రిచేసిన ప్రకటన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆంధ్రప్రదేశ్, అమరావతి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యంగా ఉండేందుకు సిద్దంగా ఉందని ఆ దేశ ట్రేడ్ ఇండస్ట్రీ శాఖలోని మానవ వనరులు, శాస్త్రసాంకేతిక మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో జరిగిన సమావేశంపై ఎక్స్ హ్యాండిల్‌లో ట్వీట్ చేసిన ఆయన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాజెక్టుల్లో ఎపితో కలిసి పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు వెల్లడించారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, పునరుత్పాదక ఇంధనం లాంటి రంగాలు పెట్టుబడులకు అనుకూలమని టాన్సీ లెంగ్ పేర్కొన్నారు.

భారత్‌లో అత్యంతవేగంగా ఎదుగుతున్న రాష్ట్రాల్లో ఒకటైన ఎపిలో ఫుడ్ ఎంపైర్, ఎవర్ వోల్ట్ లాంటి సింగపూర్ కంపెనీలు ఇప్పటికే ఎపిలో పెట్టుబడులు, కార్యకలాపాల విస్తరణకుఆసంస్థలు ఎదురు చూస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే పోర్టులు, గ్రీన్ ఎనర్జీ, డిజిటల్ టెక్నాలజీ, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో పెట్టుబడులతో పాటు భాగస్వామ్యాలకు ఉన్న అవకాశాలపై సిఎం చంద్రబాబుతో చర్చించినట్టు సింగపూర్ మంత్రి టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు. మరోవైపు 2014-2019లో చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఎపి రాజధాని అమరావతి అభివృద్ధికి నాటి ప్రభుత్వంతో >>2

## ఎఐ, రిసెర్చి, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి 2లో

**ఎఐ సింగపూర్ సంస్థ ప్రతినిధితో సిఎం చంద్రబాబు**



మంగళవారం సింగపూర్ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంతో సిఎం చంద్రబాబు భేటీ అయిన దృశ్యం

## సింగపూర్ అధ్యక్షుడు షణ్ముగరత్నంతో సిఎం చంద్రబాబు భేటీ

**వివిధ రంగాలలో ఎపితో భాగస్వామ్యంపై చర్చలు**

**విజయవాడ, జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి అభివృద్దిలో సింగపూర్ భాగస్వామ్యాన్ని అన్ని రంగాల్లో అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ దేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంను కోరారు.అమరావతి రాజధాని నిర్మాణాన్ని సింగపూర్ తరహాలో వ్యాపార, వాణిజ్య, పారిశ్రామికరంగాల్లోను,ఐటి,ఎఐలో విస్తృతంగా రూపొందించాలని భావిస్తున్నామని ఇందుకు సహకరించాలని కోరారు. సింగపూర్ పర్యటనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రులు నారా లోకేష్, నారాయణ, టిజి భరత్ లతో ఆదేశ అధ్యక్షుడు థర్మన్ షణ్ముగరత్నంను కలుసుకున్నారు.ఒక విజన్‌తో ఎపిని ముందుకు నడిపిస్తున్నట్లు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో భారత్ అత్యంత బలీయమైన ఆర్థిక వ్యవస్థగా ప్రపంచంలో నిలిచిందన్నారు.,2047 వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా మరింత శక్తివంతంగా నిలుస్తోందన్నారు. ఎపి సింగపూర్ ప్రభుత్వాలుకలిసి వివిధరంగాల్లో పనిచేసే అంశంపై చర్చించారు. ఈ పర్యటనతో >>2

## తెలంగాణలో చదివినా 'నీట్'లో ఎపి విద్యార్థులు స్థానికులే

**- హైకోర్టు స్పష్టీకరణ**

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** మెడికల్ సీట్ల భర్తీకి నిర్వహించే కౌన్సెలింగ్‌లో తమను స్థానికులుగా పరిగణించాలంటూ నీట్ పరీక్ష రాసిన పలువురు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారు. రాష్ట్రంలో పదో తరగతి వరకు చదివి, ఇంటర్ ఇతర రాష్ట్రాల్లో చదువుకున్న విద్యార్థులను స్థానికులుగా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌లపై హైకోర్టు సోమవారం విచారణ చేపట్టింది. నీట్ పరీక్ష రాసేనాటికి విద్యార్థులు వరుసగా నాలుగేళ్ల రాష్ట్రంలో చదివి ఉండాలనే నిబంధన వల్ల తీరని అన్యాయం జరుగుతోందని >>2

## రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.252 కోట్లు

**గుంతకల్, గుంటూరు డివిజన్లలో కవచ్‌కు రూ. 63 కోట్లు**

**రాజంపేట, జూలై 29 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని అతి ముఖ్యమైన రైల్వేస్టేషన్లో ఒకటైన రాజమండ్రి రైల్వే స్టేషన్ సమగ్ర అభివృద్ధికి దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకుంది. రాజమండ్రి రైల్వే స్టేషన్ రూపురేఖలు మార్చేందుకు కేంద్ర రైల్వే బోర్డు 252 కోట్ల నిధులను మంజూరు చేసింది. రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురంధరేశ్వరి కృషితో నిధుల కేటాయింపుకు మార్గం సుగమమైంది. అంతేకాకుండా దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ విభాగం గురువారం నుంచి టెండర్ల ప్రక్రియ ప్రారంభించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. 252.74 కోట్ల అంచనా వ్యయంతో పనులను చేపట్టనున్నారు. 36 నెలల్లోగా ఈ పనులు పూర్తి చేయాలని దక్షిణ మధ్య రైల్వే టెండర్లలో షరతు విధించింది. వైజాగ్ నుంచి కొత్త రైల్వే జోన్ ప్రారంభం కాక మునుపే దక్షిణ మధ్య రైల్వే రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిర్ణయం తీసుకోవడం >>2

## అండమాన్ నికోబార్ దీవుల్లో భూకంపం

**న్యూఢిల్లీ,జూలై 29:** అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూకంపం వచ్చింది. సోమవారం అర్ధరాత్రి 12.11 గంటల సమయంలో 6.5 తీవ్రతతో భూమి కంపించింది. భూ అంతర్భాగంలో 10 కిలోమీటర్ల లోతులో కదలికలు చోటుచేసుకున్నాయని నేషనల్ సెంటర్ ఫర్ సీస్మాలజీ వెల్లడించింది. నికోబార్ దీవుల్లో భూకంప కేంద్రం ఉన్నదని పేర్కొంది. సునామీ వచ్చే ప్రమాదం ఏమీ లేదని తెలిపింది. భూకంపం వల్ల జరిగిన నష్టానికి సంబంధించిన వివరాలు ఇంకా తెలియరాలేదని అధికారులు చెప్పారు. మరోవైపు బంగాళా ఖాతంలో కూడా భూమి కంపించందని, దీని తీవ్రత 6.3గా నమోదయిందని ఎన్‌సీఎస్ తెలిపింది. దీనిప్రభావంతో సముద్ర తీరంలోని దీవుల్లో ప్రకంపణలు చోటుచేసుకున్నాయని వెల్లడించింది. ఇక ఇండో నేషియాలో కూడా భూకంపం వచ్చింది.

## ఏనుగుల సంచారంపై వాట్సప్ గ్రూపులు

**ప్రజలను అప్రమత్తం చేయండి..**

**డ్రోన్ల ద్వారా ఏనుగుల గుంపుల పరిశీలన**

**అధికారులకు సూచించిన డి.సిఎం పవన్**



**విజయవాడ,జూలై29,ప్రభాతవార్త ప్రతినిధి:** పంటలకు నష్టం కలిగించడంతో పాటు,ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్న ఏనుగులు సంచరించే మార్గాల్లో ప్రజలను అప్రమత్తం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ అధికారులకు సూచించారు. గ్రామాలవారీగా వాట్సప్ గ్రూప్‌లను ఏర్పాటు చేసి వాటికి ఎప్పటికప్పుడు ముందస్తు హెచ్చరికలు పంపించాలని ఆదేశించారు.

ఎపిలోని పలు ప్రాంతాల్లో గజరాజులు అలజడి సృష్టిస్తున్నాయి. ఎప్పుడు ఏ గ్రామంలోకి వెళ్లి దాడులు చేస్తాయోనని ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. మరోవైపు కొన్నిసార్లు ఆస్తి, ప్రాణ నష్టాన్ని కలిగిస్తున్నాయి. చిత్తూరు, ఈ క్రమంలో అటవీ శాఖ సిబ్బంది గ్రామాల్లో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం అటవీ శాఖ ఉన్నతాధికారు >>2



**ప్రపంచం మొత్తం మద్దతిస్తే కాంగ్రెస్ విమర్శిస్తోంది**

**నెహ్రూ తప్పిదాల వల్లనే 33వేల చ.కిమీ కోల్పోయాం**

**కాంగ్రెస్ ఇక హెడ్‌లైన్స్‌కే పరిమితం**

**పాక్‌కు గట్టిగా బుద్ధిచెబుతామని వాన్స్‌కు చెప్పా**

**పార్లమెంటులో ప్రధాని మోడీ**

## 'ఆపరేషన్ సిందూర్'కు ఇది విజయోత్సవం

**న్యూఢిల్లీ,జూలై 29:** ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో భారత్ విజయోత్సవాలు జరుపుకుంటున్నదని, ఈవర్షాకాల పార్లమెంటు సమావేశాలు విజయోత్సవాలకు ప్రతీక అని ప్రధానిమోడీ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై జరిగిన చర్చలో మాట్లాడిన ప్రధానిమోడీ ప్రపంచంమొత్తం భారత్‌కు మద్దతిస్తే కాంగ్రెస్ మాత్రం విమర్శలుచేసిందని మండిపడ్డారు.కేవలం 23 నిమిషాల్లోనే మన సైనికులు ఉగ్రవాదులను, వారి స్థావరాలను మట్టిలో కలిపేసారని, ఈ విజయంతో 140 కోట్లమంది భారతీయులు తనపై ఎంతో నమ్మకం ఉంచారని అన్నారు. ఆపరేషన్ సింధూర్ నిలిపివేయాలని ప్రపంచంలో ఏ దేశాధినేత కూడా నాకు చెప్పలేదని, మే 9వ తేదీ అమెరికా ఉపాధ్యక్షుడు జెడివాన్స్ కూడా ఫోన్‌లోమాట్లాడారని, పాక్ భారీ స్థాయిలో దాడిచేయబోతోందని అలర్ట్‌చేసారని, పాక్ భారీ మూల్యం చెల్లించుకుంటుందని తాను బదులిచ్చినట్లు మోడీ చెప్పారు. పాక్‌కు ఎవరు సాయంచేసినా ఊరుకునేది లేదని స్పష్టంచేసామని, పాక్ ఎలాంటి దాడిచేసినా మేం చూసుకుంటామని జెడివాన్స్‌కు తానుచెప్పినట్లు మోడీ వెల్లడించారు. బుల్లెట్‌కు బుల్లెట్‌తోనే సమాధానం చెపుతామని అందువల్లనే పాక్‌కు చిరకాలం గుర్తుండిపోయేవిధంగా గుణపాఠం చెప్పామన్నారు. పాకిస్తాన్ మిలిటరీ ఆపరేషన్స్ డైరెక్టర్ జనరల్ అర్థరాత్రిఫోన్‌చేసి దాడులు ఆపాలని బతిమిలాడితేనే ఆపరేషన్‌సింధూర్ నిలిపామని మోడీ పార్లమెంటులో చెప్పారు. ప్రపంచంలోని 190 దేశాలు ఆపరేషన్ సిందూర్‌కు మద్దతిచ్చాయన్నారు. అణుబెదిరింపులుచెల్లవని పాక్‌ను హెచ్చరించామని పాకిస్తాన్‌కు కేవలం మూడే మూడుదేశాలు అండగా నిలిచాయన్నారు. పాక్ మళ్లీ ఎలాంటి కుట్రలుచేసినా ఆపరేషన్ సిందూర్‌కొనసాగుతుందన్నారు. ధీటుగా బదులిస్తామన్నారు. పహల్గాంలో దాడిచేసిన ఉగ్రవాదులను కూడా మట్టుబెట్టామని, ఆపరేషన్ మహదేవ్‌తో ఏరివేసామన్నారు.

**కాంగ్రెస్ పత్రికల్లో హెడ్‌లైన్స్‌కే పరిమితం..!**


56 ఇంచ్‌ల చెస్ట్ ప్రధాని ఎక్కడా అంటూ కాంగ్రెస్‌పార్టీ తనపై విమర్శలుచేసిందని, పహల్గాం దాడి విషయంలో కాంగ్రెస్ రాజకీయాలుచేసిందని, ఉగ్రదాడి తర్వాత కాంగ్రెస్ నన్ను విమర్శించడమే పనిగా పెట్టుకుందని ప్రధాని ధ్వజమెత్తారు. ప్రపంచం మొత్తం కాంగ్రెస్‌ను కాదని, దేశానికి మద్దతిచ్చిందని, కాంగ్రెస్ హెడ్‌లైన్స్‌లో ఉండొచ్చేమోకానీ, ప్రజల హృదయాల్లో మాత్రం >>2

## ఆగస్టు 25 నుంచి 31 దాకా రేషన్ కార్డుల పంపిణీ

**కొత్తగా 9 లక్షల మందికి పైగా కార్డులు మంజూరు: మంత్రి నాదెండ్ల**

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 25 నుంచి 31 వరకూ రేషన్ స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. ఎక్కడా అక్రమాలకు ఆస్కారం లేకుండా స్మార్ట్ కార్డులు రూపొందించామని తెలిపారు. కొత్తగా 9 లక్షల మందికిపైగా రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌లు ఈకార్డులు అందిస్తారని, ఇంకా జిల్లాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇస్తారని చెప్పారు. అలానే కొత్తగాఇచ్చే రేషన్‌కార్డులు అన్ని ఉచితంగా అందిస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

జాతీయ ఆహార భద్రతా చట్టం ప్రకారం కేంద్రం సాయంతో రాష్ట్ర ప్రభుత్వం రైస్ కార్డులు ఇస్తుందని మంత్రి మనోహర్ తెలిపారు. పాత విధానాన్ని మార్చి స్మార్ట్ రైస్ కార్డులు ఇచ్చేందుకు డిజిటలైజ్ చేశామని, అలానే కార్డులపై ఎక్కడా నాయకుల ఫొటోలు ఉండకుండా డిజైన్ చేశామని వెల్లడించారు. కుటుంబ సభ్యుల ఫొటోలు మాత్రమే ఈ కార్డులో ఉండనున్నాయని అన్నారు. ఈ స్మార్ట్ రేషన్ కార్డులను డెబిట్, క్రెడిట్ కార్డు సైజులలో ఇవ్వబోతున్నామని, ఇంకా కుటుంబ సభ్యుల వివరాలు, కార్డు నెంబర్‌లు బాగా కనిపించేలా చర్యలు తీసుకున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. క్యూఆర్ కోడ్ ద్వారా ట్రాన్సక్షన్ జరిగిన వెంటనే సెంట్రల్ ఆఫీసులో తెలుస్తుందని మంత్రి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 29,786 రేషన్ షాపులలో ఉదయం 8 గంటల నుంచి 12 గంటల వరకు సాయంత్రం 4 నుంచి 8 గంటల వరకు ఇవ్వాలని ఆదేశిస్తున్నామని మంత్రి తెలిపారు. 65 ఏళ్ల దాటిన వృద్దులకు 26వ తేదీ నుంచి 30వ తేదీల మధ్య సరుకులు హోం డెలివరీ చేస్తామని



అన్నారు. దీపం పథకంలో ఎలాంటి లోపం లేకుండా 3 ఆయిల్ కంపెనీలతో ప్రతి వారం సమీక్షలు చేస్తున్నామని చెప్పారు. రెండవ విడతలో ఈ రోజు వరకూ 93 లక్షల 86 వేల మందికి డెలివరీ ఇచ్చామని అలానే లబ్దిదారులు దీపం 2 పథకాన్ని ఈ నెల 31వ తేదీలోపు వినియోగించుకోవాలని సూచించారు.



## సిఎం సింగపూర్ పర్యటన వ్యక్తిగత ప్రయోజనాలకే

**మహిళలకు ఇచ్చిన హామీలు విస్మరించిన చంద్రబాబు: మాజీ సిఎం జగన్**

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** వ్యక్తిగత ఆర్థిక ప్రయోజనాల కోసమే సిఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్ళారని వైఎస్సార్సీ అధినేత వైఎస్ జగన్ ఆరోపించారు.చంద్రబాబు స్వప్రయోజనాలు,అక్కడి బ్యాంకుల్లో డబ్బు దాచుకోవడానికే సింగపూర్ వెళ్లారన్నారు. సిఎం చంద్రబాబు, మంత్రులబృందం సింగపూర్ పర్యటనపై వైఎస్ జగన్ తీవ్ర ఆరోపణలు చేసారు. మంగళవారం తాడేపల్లిలోని వైఎస్సార్సీ కేంద్ర కార్యాలయంలో జరిగిన పిఎసి సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేవలం దోచుకున్న డబ్బులు దాచుకోవడానికి మాత్రమే సింగపూర్ పర్యటన అని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ.1500 ఇస్తానని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు. ఇప్పుడు ఆ పథకాన్ని అమలు చేయాలంటే.. రాష్ట్రాన్ని అమ్మాలి అంటున్నారు.. ఇంత కన్నా పచ్చిమోసం ఉంటుందా? అని జగన్ కూటమి ప్రభుత్వ నేతలను నిలదీశారు. ఫీజు రియింబర్స్‌మెంట్ ఇవ్వకపోవడంవల్ల పిల్లల చదువులు మానేసే పరిస్థితులు వచ్చాయి. గత వైఎస్సార్సీ ప్రభుత్వం ఐదేళ్లలో అన్నిరకాల అప్పులు రూ.3.32 లక్షల కోట్లు చేస్తే.. కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లో సిఎం చంద్రబాబు అందులో 52శాతం చేశాడు. ఏ పథకం లేదు, ఏ స్కీమూ లేదు.. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు రావడం లేదు.. అంతా దోచుకుంటున్నారు.

వైఎస్సార్సీ పార్టీ తరఫున త్వరలో యాప్ విడుదలచేస్తాం. ప్రభుత్వ వేధింపులు జరిగినా, అన్యాయం జరిగినా.. వెంటనే యాప్‌లో నమోదు చేయవచ్చు అని జగన్ అన్నారు. పలానా వ్యక్తి, పలానా అధికారి కారణంగా అన్యాయంగా ఇబ్బంది పడ్డానని చెప్పొచ్చు.. ఆధారాలుకూడా ఆ యాప్‌లో పెట్టొచ్చు.. ఆ ఆధారాలన్నీకూడా అప్‌లోడ్ చేయొచ్చు.. ఆకంప్లైంట్ ఆటోమే >>2

## తెరుచుకున్న 'సాగర్' గేట్లు

**జలాశయంలో పూర్తిస్థాయి నీటిమట్టం**



మంగళవారం నాగార్జున సాగర్‌లో 26 క్రస్టుగేట్ల నుంచి నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

**విజయపురిసౌత్, జులై 29 ప్రభాతవార్త:** దాదాపు 18 ఏళ్ల తర్వాత నాగార్జునసాగర్ జలాశయంలో అద్భుతం జరిగింది. ఎగువ రాష్ట్రాల నుంచి వస్తున్న వరద కారణంగా నాగార్జునసాగర్ జలాశయం నిండు కుండలా మారింది. నీటిమట్టం గరిష్ట స్థాయికి చేరుకుంది. దీంతో నాగార్జునసాగర్ డ్యాం క్రస్టుగేట్లు ఇవాళ తెరచుకున్నారు. ఎగువ శ్రీశైలం నుంచి భారీ వరద ప్రవాహం పోటెత్తడంతో మంగళవారం ఉదయం 11 గంటలకు నాగార్జునసాగర్ డ్యాం క్రస్టుగేట్ల ద్వారా తెలంగాణ మంత్రులు నీటిని విడుదల చేశారు. భారీ నీటి పారుదల, పౌరసరఫరాల, ఆహార శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, షెడ్యూలు కులాల, షెడ్యూల్ తెగల, మైనార్టీ శాఖ మంత్రి, నల్గొండ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ నీటి విడుదల అనంతరం విలేకరులతో మాట్లాడారు. అనుకున్నదానికంటే ముందే >>2

30-7pg2exHMNWJQE.qxd:30-7pg2exHMNWJQE.qxd 1/1/02 6:48 AM Page 1





మంగళవారం శ్రీశైలం డ్యాం 1-7 గేట్ల నుండి దిగువకు నీటిని విడుదల చేస్తున్న దృశ్యం

# శ్రీశైలం జలాశయానికి భారీగా పెరిగిన వరద నీరు

## 7 గేట్లతో దిగువ సాగర్‌కు నీటి తరలింపు

**శ్రీశైలంప్రాజెక్టు,జులై29,ప్రభాతవార్త:** శ్రీశైలం జలాశయంకు భారిగా వరద నీటి ప్రవాహ వేగం ఊపందుకుంది.దీనితో డ్యాం ఇంజనీర్లు రెడియల్ క్రస్ట్‌గేట్ల సంఖ్యాను పెంచి దిగువ సాగర్‌కు నీటిని తరలించడం జరుగుతుంది.నాగార్జునుడి చెంతకు ఉప్పోంగుతూ బిరబిరా సాగిపోతుంది.శ్రీశైలం డ్యాంకు ఉన్న 12 రెడియల్ క్రస్ట్‌గేట్ల కాగా వాటిలో 7 రెడియల్ క్రస్ట్‌గేట్లను తెరచి ఒకోక్క గేటు 10 అడుగుల ఎత్తుమేరకు తెరచి దిగువ సాగర్‌కు స్పిల్ వే గుండా 1,90,099 క్యూసెక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.క్రస్ట్‌గేట్ల నుండి రివ్వున ఎగిసిపడుతూ ముందుకు దూసుకుపోతుంది.జలదారలతో కదం త్రోక్కుతూ మంచు జల్లులతో పర్యాటకులను పలకరిస్తుంది.గంగమ్మ చిరుజల్లుల పలకరింపులతో శ్రీశైలం డ్యాం వద్ద సందర్శకులు సందడి చేస్తున్నారు.కొండకోనల నడుమ కృష్ణమ్మ పరుగులిడుతూ శ్రీశైలం రిజర్వయర్ వద్దకు చేరుకుంటుంది.ఈ క్రమంలోనే మంగళవారం సాయంత్రం 6 గంటల సమయానికి శ్రీశైలం డ్యాం నీటిమట్టం 882.60 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 203.8907 టియంసిలుగా ఉంది.ఎగువ పరివాహక ప్రాంతమైన జూరాల క్రస్ట్‌గేట్ల నుండి 1,19,064 క్యూసెక్యుల నీరు,విధ్యుత్ ఉత్పత్తి అనంతరం 27,395 క్యూసెక్యుల నీరు,సుంకేసుల నుండి 1,22,326 క్యూసెక్యుల నీరు ఇన్‌ఫ్లోగా శ్రీశైలం డ్యాంకు వచ్చిచేరుతుంది.కాగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 30,397 క్యూసెక్యుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.అదే విధంగా ఎడమగట్టు విధ్యుత్ కే ంద్రం నుండి ఉత్పత్తి అనంతరం 35,315 క్యూసెక్కుల నీటిని విడుదల చేయడం జరుగుతుంది.

# వాట్సప్ గ్రూపులు

>> లతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు.
మంగళవారం ఉదయం చంద్రగిరి నియోజకవర్గం పరిధిలో గజరాజుల గుంపు తిరుగుతూ పొలాలు ధ్వంసం చేసిన ఘటనపై అధికారులు పవన్ కల్యాణ్‌కు వివరించారు. 11 ఏనుగులు ఒక గుంపుగా తిరుగుతూ కళ్యాణి డ్యామ్ సమీపంలోని సత్యసాయి ఎస్టీ కాలనీ దగ్గర పొలాలు, తోటలు తొక్కివేశాయని తెలిపారు. డ్రోన్ ద్వారా ఏనుగుల గుంపు కదలికలను పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ నేపథ్యంలో పవన్ కల్యాణ్ అధికారులకు పలు సూచనలు చేశారు. డిఎఫ్ కార్యాలయాలు, పిసిసిఎఫ్ కార్యాలయం పర్యవేక్షించాలన్నారు. గజరాజుల గుంపు పొలాల మీదకి రాకుండా, అటవీ ప్రాంతంలోకి పంపించే చర్యలను పకడ్బందీగా చేపట్టాలని అధికారులకు పవన్ కల్యాణ్ ఆదేశాలిచ్చారు. కర్ణాటకతో మాట్లాడి 4 కుంకీ ఏనుగులను రాష్ట్రానికి తీసుకొచ్చింది. ప్రాణ ఆస్తినష్టం కలిగిస్తున్న గజరాజుల గుంపును అటవీ ప్రాంతాల్లోకి తరిమి కొట్టగలిగేవి కుంకీ ఏనుగులు. ప్రత్యేక శిక్షణ పొందిన వాటిని కుంకీ ఏనుగులుగా పరిగణిస్తారు. అడవిలో తిరిగే గజరాజుల గుంపు నుంచి వేరుపడి ఒంటరైన, కొన్ని ప్రత్యేక లక్షణాలున్న ఏనుగులను గుర్తించి వాటిని బంధిస్తారు. ఇందుకోసం తక్కువ వయసున్న, మగ ఏనుగులనే ఎంపిక చేసుకుంటారు. బంధించి తీసుకొచ్చిన వాటిని శిక్షణ శిబిరాలకు తరలిస్తారు. అక్కడ ప్రత్యేక ఎన్‌క్లోజర్లలో వాటిని పెడతారు. తొలుత ఏనుగులను శాంతింపజేస్తారు. వాటి ప్రవర్తనను బట్టి నెమ్మదిగా శిక్షణ మొదలుపెడతారు. మొదట మావటీలు వాటికి చేరువై వివిధ రకాల సంకేతాల్ని వాటికి అలవాటు చేస్తారు. అలా అలవాటయ్యాక చిన్న చిన్న ఆదేశాలు ఇవ్వడం మొదలుపెడతారు. వాటిని పాటిస్తే చెరకు, బెల్లం అందిస్తూ మచ్చిక చేసుకుంటారు. క్రమంగా మావటీలకు, గజరాజులకు మధ్య అనుబంధం ఏర్పడుతుంది. ఆ తర్వాత కుంకీ ఏనుగులను ఎన్‌క్లోజర్ నుంచి బయటకు తెచ్చి అటవీ ప్రాంతాల్లోకి తీసుకెళ్తారు. అక్కడ అడవి ఏనుగులు వీటిని చూసి కలవరపడుతున్నాయా? లేదా? వాటి ప్రవర్తన ఎలా ఉంది? తదితర అంశాలు గమనించి వెనక్కి తీసుకొస్తారు. శిక్షణలో ఈ కీలక దశ దాటాక వాటిని ఒంటరిగా అడవిలో వదిలేస్తారు. తిరిగి వాటంతట అవే శిక్షణ శిబిరానికి వచ్చేస్తే అవి పూర్తిగా కుంకీ ఏనుగులుగా మారినట్లే. కేరళ, తమిళనాడు, కర్ణాటక,రాష్ట్రాల్లో కుంకీ ఏనుగుల శిక్షణ కేంద్రాలున్నాయి.

# సింగపూర్‌లో అమరావతి స్మార్ట్ సిటీ నిర్మాణంపై మంత్రి నారాయణ అధ్యయనం

## డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులతో మంత్రి సమావేశం

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి నిర్మాణంలో పలు అంశాల్లో సింగపూర్ మోడల్ ను ఫాలో అవ్వాలని ప్రభుత్వం భావిస్తోంది.ఇప్పటికే రాజధాని మాస్టర్ ప్లాన్ సింగపూర్ ప్రభుత్వం అందించింది...దీంతో పాటు ఏపీలో సుస్థిర పట్టణాభివృద్ధి సాధించేందుకు అవసరమైన అంశాలపై మంత్రి నారాయణ సింగపూర్ లో అధ్యయనం చేస్తున్నారు...సీఎం చంద్రబాబుతో పాటు మంత్రి నారాయణ సింగపూర్ వచ్చారు.అక్కడి పలు ప్రాంతాలను సందర్శించారు..మంగళవారం ఉదయం సీఆర్డీఏ కమిషనర్ కన్నబాబుతో కలిసి పుంగోల్ పాయింట్ కేవ్ టౌన్ షిప్ ను మంత్రి నారాయణ సందర్శించారు..పుంగోల్ పాయింట్ కేవ్ సింగపూర్ లోని మొట్టమొదటి ఎకో టౌన్...సముద్ర తీరం లో స్మార్ట్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్,గ్రీన్ మొబిలిటీ,కమ్యూనిటీ కేంద్రంగా నిర్మించిన భారీ హౌసింగ్ ప్రాజెక్ట్ ఇది...సుస్థిర పట్టణాభివృద్ధిలో నూతన విధానాలను పబ్లిక్ హౌసింగ్ కు అనుసంధానం చేయడానికి అవసరమైన వివరాలను మంత్రి నారాయణ అడిగి తెలుసుకున్నారు..భవిష్యత్తులో అమరావతి స్మార్ట్ సిటీలో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ అభివృద్ధికి,వాతావరణ అనుగుణమైన ఇళ్ల నిర్మాణాలు,స్మార్ట్ వాటర్ మేనేజ్ మెంట్ కు సంబంధించిన అంశాలను మంత్రి నారాయణ అధ్యయనం చేసారు.పుంగోల్ పాయింట్ కేవ్ హౌసింగ్ ప్రాజెక్ట్ నిర్మాణంలో తీసుకున్న పలు అంశాలను అమరావతి నిర్మాణంలో ఉపయోగపడతాయని మంత్రి నారాయణ అన్నారు.ఇకమధ్యాహ్నం సింగపూర్ లోని డెల్ టెక్నాలసీస్ కార్యాలయాన్ని మంత్రి నారాయణ సందర్శించారు..అమరావతి స్మార్ట్ సిటీని బ్లూ గ్రీన్ సిటీగా నిర్మించాలని ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది.దానికి తగినట్లుగానే మాస్టర్ ప్లాన్ కూడా రూపకల్పన చేసి నిర్మాణాలు చేస్తుంది ప్రభుత్వం...అయితే అమరావతిలో నిర్మాణాల విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు,ఇతర నగరాలతో పోటీపడేలా నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై డెల్ టెక్నాలజీస్ ప్రతినిధులు మంత్రి నారాయణకు వివరించారు.

## సిఎం చంద్రబాబు నేడు 4వ రోజు సింగపూర్ పర్యటన

**విజయవాడ జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించడంలోనూ, రాష్ట్రాభివృద్ధిలో అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం కోసం సింగపూర్‌లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాల్గొవ రోజైన బుధవారం వివిధ సంస్థలుసింగపూర్ ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు కొనసాగించనున్నారు. ఉదయం 7:30 గంటలకు క్యాపిటాలాండ్ ఇన్వెస్ట్‌మెంట్ (ఇండియా) సీఈవో సంజీవ్ దాస్‌గుప్తాతో రియల్ ఎస్టేట్, అర్బన్ డెవలప్‌మెంట్, ఇండస్ట్రియల్ పార్క్‌లలో పెట్టుబడులపై చర్చిస్తారు. ఉదయం 8 గంటలకు మండాయ్ వైల్డ్‌లైఫ్ గ్రూప్ సీఈవో మైక్ బార్క్‌లేతో భేటీ కానున్నారు. ఎకోటూరిజం, బయోడైవర్సిటీ పార్కుల అభివృద్ధి, వైల్డ్‌లైఫ్ ఎడ్యుకేషన్ మోడల్స్‌పై చర్చిస్తారు. ఉదయం 8:30 గంటలకు ఎస్ఎంబీసీ బ్యాంక్‌ఇండియా డివిజన్, మేనేజింగ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ రాజీవ్ కన్నన్‌తో సమావేశమై ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు గల అవకాశాలు, లిక్విడిటీ మోడల్స్‌పై చర్చిస్తారు. ఉదయం 9 గంటలకు టెమసెక్ కంపెనీ జాయింట్ హెడ్-పోర్ట్‌ఫోలియో డెవలప్‌మెంట్ దినేశ్ ఖన్నాతో భేటీ కానున్నారు. పబ్లిక్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్, ఎడ్యుకేషన్‌హెల్త్ ఫండింగ్‌పై సహకారాన్ని కోరనున్నారు. ఉదయం 10 గంటలకు సింగపూర్ విదేశాంగ మంత్రి డాక్టర్ వివియన్ బాలకృష్ణన్‌తో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు. భారత్-సింగపూర్ సంబంధాలు, తెలుగు రాష్ట్రాల్లో పెట్టుబడులకు ప్రోత్సాహం అంశాలు చర్చకు రానున్నాయి. ఉదయం 11 గంటలకు నేషనల్ సెక్యూరిటీ హోం అఫైర్స్ మంత్రి కే. షణ్ముగంతో విందు సమావేశం జరగనుంది. సెక్యూరిటీ కెపాసిటీ బిల్డింగ్, పోలీస్ ట్రైనింగ్, ఇంటర్నేషనల్ కోఆపరేషన్ అంశాలు చర్చకు వస్తాయి. మధ్యాహ్నం 1:30 గంటలకు సెంబ్‌క్రాప్ సీఓఓ చార్లెస్ కోతో ముఖ్యమంత్రి సమావేశం అవుతారు.

# ఎఐ, రిసెర్చి, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకరించండి

**విజయవాడ, జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌ని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ హబ్‌గా అభివృద్ధి చేయాలని దృఢ నిశ్చయంతో ఉన్న సిఎం చంద్రబాబు నాయుడు తన సింగపూర్ పర్యటనలో ఇందుకోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. పర్యటన 3వ రోజైన మంగళవారం ఎఐ సింగపూర్ సంస్థ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ మోహన్ కంకణవల్లితో సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏఐ పరిశోధన, ఇన్నోవేషన్ సెంటర్ల ఏర్పాటుకు సహకారం అందించాలని కోరారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఎఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సిఎం అన్నారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ఎఐ శిక్షణా కార్యక్రమాలు, ఎక్స్‌చేంజ్ ప్రోగ్రాములు, స్కిల్ డెవలప్‌మెంట్ మాడ్యూల్స్ అమలు చేయాలని సిఎం ప్రతిపాదించారు. ముఖ్యంగా వైద్యం, వ్యవసాయం, విద్య, పౌర సేవల విషయంలో ఏఐ వినియోగంపై ఇరువురి మధ్య చర్చలు జరిగాయి. టెక్నాలజీ ప్రమోషన్, డీప్ టెక్, ఏఐ రంగంలో ప్రస్తుతం ఉన్న అవకాశాలపైనా చంద్రబాబుకంకణవల్లి మధ్య చర్చ జరిగింది.

**ఎంఆర్‌ఓ కేంద్రం ఏర్పాటుపై చర్చలు**

ఎస్ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌జీ జాన్ లిన్ విలిన్‌తోనూ చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టుల నిర్మాణం, అభివృద్ధి ప్రణాళికలను జాన్ లిన్ విలిన్‌కు ముఖ్యమంత్రి వివరించారు. ఎంఆర్‌ఓ విధానం ద్వారా కొత్తగా నిర్మించే విమానాశ్రయ ప్రాజెక్టుల్లో భాగస్వామి కావాలని ఆహ్వానించారు. రాష్ట్ర ప్రభుత్వ నూతనంగా తీసుకువచ్చిన పారిశ్రామిక అనుకూల పాలసీల గురించి తెలిపారు. ముఖ్యంగా విమానయాన రంగంలో ఉన్న విస్తృత అవకాశాలను అందిపుచ్చుకోవాలని, ఏపీలో పర్యటించి పెట్టుబడులపై ఆలోచన చేయాలని సీఎం చెప్పారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తర్వలోనే రాష్ట్రానికి తమ కంపెనీ ప్రతినిధులను పంపిస్తామనిచెప్పారు. ఎస్ఐఎ ఇంజినీరింగ్‌వంటి సంస్థల అనుభవం, టెక్నాలజీని ఉపయోగించుకొని ప్రపంచ స్థాయి ఎంఆర్‌ఓ కేంద్రాన్ని రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని... ఈ కేంద్రం ఏర్పాటుకు విశాఖపట్నం, కృష్ణపట్నం వంటి ప్రాంతాలు అనుకూలమని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది.

# ఎపికి సింగపూర్ చేయూత

>> కలిసి పని చేశామని మాస్టర్ ప్లాన్ రూపకల్పన, నిర్మాణ సహకారాన్ని అందించినట్టు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. అమరావతిలో స్టార్టప్ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు సింగపూర్ కంపెనీలు స్విస్ ఛాలెంజ్ విధానంలో టెండర్ కూడా దక్కించుకున్నాయని గుర్తు చేశారు. అయితే 2019లో ప్రభుత్వం మారిన తర్వాత ఈ సహకారం ఆగిపోయిందని అన్నారు. సింగపూర్ కన్సార్టియం కూడా అమరావతి ప్రాజెక్టు నుంచి బయటకు వచ్చేసిందని టాన్ సీ లెంగ్ తనట్వీట్‌లో పేర్కొన్నారు. మళ్లీ ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమావేశమై ఎపి అభివృద్ధిపై చర్చించినట్టు ఆయన వెల్లడించారు. సీడ్ క్యాపిటల్ విషయంలో సింగపూర్ కన్సార్టియం పని చేయకున్నా.. ఎపిలో పట్టణాభివృద్ధి సహా వివిధ రంగాల్లో సాంకేతిక సహకారం అందించటంతో పాటు ప్రపంచబ్యాంకు లాంటి భాగస్వాములతో కలిసి ఎపి అభివృద్ధి ప్రణాళికల్లో కలిసి పని చేస్తామని టాన్ సీ లెంగ్ స్పష్టం చేశారు.

**ఎపి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం విలువైంది**

వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల్లో ఎపి ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు సిద్ధమన్న సింగపూర్ మంత్రి టాన్సీ లెంగ్ ప్రకటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలియచేశారు. ఎపి ప్రజల తరపున సింగపూర్ ప్రభుత్వానికి, ఆ దేశ మంత్రి టాన్ సీ లెంగ్ కు ఎక్స్ వేదికగా సీఎం కృతజ్ఞతలు తెలిపారు. ఏపీ సుస్థిరాభివృద్ధి కోసం ఎపి ప్రభుత్వంతో భాగస్వామిగా ఉండడానికి సింగపూర్ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకమని అన్నారు. వివిధ రంగాల్లో ఎపి సింగపూర్ కలిసి పని చేయడానికి టాన్ సీ లెంగ్‌తో జరిపిన చర్చలు బాటలు వేశాయని సిఎం పేర్కొన్నారు. వ్యవసాయం, ఫుడ్ ప్రాసెసింగ్, ఉత్పాదక రంగం, రెన్యూవబుల్ ఎనర్జీ, పోర్టులు, డిజిటల్, ఇన్నోవేషన్, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో కలిసి పని చేసేందుకు ఈ చర్చలు దోహద పడతాయన్నారు. 90వ దశకం నుంచి సింగపూర్ ప్రభుత్వంతో తనకు సత్సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఎపి అభివృద్ధిలో సింగపూర్ భాగస్వామ్యం చాలా విలువై నదని సిఎం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఎపి అభివృద్ధి ప్రయాణంలో.. ఆధునిక మౌలిక వసతుల కల్పనలో సింగపూర్ ప్రభుత్వం నుంచి సహకారం ఆశిస్తున్నామని స్పష్టం చేశారు. కొన్ని పరిణామాల వల్ల సింగపూర్ భాగస్వామ్యంతో కలిసి చేస్తున్న ప్రయాణంలో ఇబ్బందులు ఎదురయ్యాయని సిఎం అన్నారు. ఎపిలో అద్భుతమైన ప్రజా తీర్పుతో రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి సంకల్పం తీసుకున్నామన్నారు. స్వర్ణాంధ్ర 2047 సాధన దిశగా అడుగులు వేస్తున్నామని సిఎం వివరించారు. వివిధ రంగాల్లో సింగపూర్ దేశ విధానాలు ఎప్పుడూ స్ఫూర్తినిస్తూనే ఉంటాయని అన్నారు.

# ఇది విజయోత్సవం

>> కాదని గుర్తుచేసారు. ఆపరేషన్ సిందూర్‌లో మన ఎయిర్‌ఫోర్స్ నూరుశాతం విజయం సాధించాయని, సిందూనుంచి సిందూర్‌వరకూ మన పరాక్రమం ప్రదర్శించామన్నారు. సుదీర్ఘకాలం కాంగ్రెస్ దేశాన్ని పాలించిందని, మన దేశ సైనిక సామర్థ్యంపై కాంగ్రెస్‌కు నమ్మకంలేదన్నారు. ఒక్క పాక్ క్షిపణి కూడా భారత్‌ను టచ్‌చేయలేదన్నారు. ఉగ్రవాదులను ఎందుకు చంపారని విపక్షాలు అడిగాయని, ఎన్నిగంటలు ఆపరేషన్ మహదేవ్ చేపట్టారని, అందుకు ముహూర్తం కావాలా ఏంటని ఆయన ప్రశ్నించారు.

**నెహ్రూ తప్పులవల్లే పివోకేను కోల్పోయాం...**

ఆనాడు కాంగ్రెస్ చేసిన తప్పులవల్లనే అత్యధిక విస్తీర్ణం కోల్పోయామని, ప్రధాని నెహ్రూ చేసిన తప్పిదాలకు భారత్ 34వేల చదరపు కిలోమీటర్ల భూభాగాన్ని కోల్పోయామని, పాకిస్తాన్‌కు నెహ్రూ అప్పనంగా అప్పగించారన్నారు. కచ్చతీవును శ్రీలంకకు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ బహుమతిగా ఇచ్చిందని, పీవోకేను ఎప్పుడు వెనక్కి తెస్తారని అడుగుతున్నారని, ఎప్పటికయినా పిఒకె భారత్‌లో అంతర్భాగమేనని ప్రధానిమోడీ స్పష్టంచేసారు.

# ఎపి విద్యార్థులు స్థానికులే

>> పిటిషన్లు పేర్కొన్నారు. ఈ మేరకు మెడికల్ కౌన్సెలింగ్‌లో తమను రాష్ట్ర స్థానికులుగా పరిగణించాలన్న వారి వినతిని ఆమోదించింది. పిటిషనర్లను రాష్ట్రంలో స్థానిక (లోకల్) అభ్యర్థులుగా పరిగణించాలని డాక్టర్ ఎన్‌టిఆర్ ఆరోగ్య, విజ్ఞాన విశ్వ విద్యాలం రిజిస్ట్రార్‌ను ఆదేశించింది. సమగ్ర వివరాల తో కౌంటర్ దాఖలు చేయాలని నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే వారానికి వాయిదా వేస్తూ చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన ధర్మాసనం సోమవారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. అడ్మిషన్లు తుది తీర్పుకు లోబడి ఉంటాయని షరతు విధించింది.

# రూ.252 కోట్లు

>> విశేషం. కొత్త జోన్ ప్రారంభమయ్యలోపు రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను పట్టాలెక్కించాలనేది నిర్ణయం అని తెలుస్తోంది. ఏడాదికి 110 కోట్ల రూపాయల ఆదాయం రైల్వేకు అందించే రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి దక్షిణ మధ్య రైల్వే నిర్ణయం తీసుకోవడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ప్రతిరోజు కనీసం 30 వేల నుంచి 40 వేల మంది ప్రయాణికులు ఇక్కడ నుంచి ప్రయాణం చేస్తుంటారు. మూడు ప్లాట్ఫామ్ లతో ఎనిమిది ట్రాక్లు మాత్రమే ఉన్న రాజమండ్రి రైల్వే స్టేషన్ అభివృద్ధికి రైల్వే బోర్డు కేటాయించిన నిధులతో రూపురేఖలే మారనున్నాయనడంలో సందేహం లేదు.
అలాగే గుంతకల్లు డివిజన్, గుంటూరు డివిజన్లో రైల్వే బోర్డు ప్రతిష్టాత్మకంగా రెండేళ్ల క్రితం ప్రవేశపెట్టిన కవచ్ పథకాన్ని అభివృద్ధి చేసేందుకు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు నిర్ణయం తీసుకుంది. అందుకు 63.40 కోట్ల నిధులను కేటాయించింది. ఈ పనులను రెండేళ్లలోపు పూర్తి చేసేందుకు దక్షిణ మధ్య రైల్వే టెండర్లనుకూడా ఆహ్వానించింది. ప్రమాద రహిత రైల్వే డివిజన్లుగా అభివృద్ధి చేసేందుకు ఈ నిధులు దోహదపడనున్నాయి.

## వారం - వర్జ్యం

30-07-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
షష్టి రా. 2.43
హస్త రా. 9.55
వర్జ్యం : ఉ.6.51-8.38
దు.ఉ.11.49-12.41
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** అకారణంగా వివాదాలు వస్తాయి. ఇతరులతో మాట్లాడేటప్పుడు జాగ్రత్త అవసరం. వస్తు కొనుగోలు.

**వృషభం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. ఋణాలు కొంతవరకు తీరుస్తారు. అనుకోని ప్రయాణాలు.

**మిథునం:** అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. ప్రముఖుల నుండి శుభవార్తలు అందుకొంటారు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** సోదరులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. జీవిత భాగస్వామి సలహాతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**సింహం:** పారిశ్రామిక, సాంకేతిక రంగాలలోని వారికి కొంత అనుకూలంగా వుండును. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

**కన్య :** క్రయవిక్రయాలలో చికాకులు ఎదురైన అధిగమిస్తారు. ఇంటా బయటా ప్రోత్సాహం పొందుతారు.

**తుల :** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగావున్న అవసరాలకు డబ్బు అందుతుంది. శుభవార్తలు వింటారు.

**వృశ్చికం:** మీమాటే అందరికి వేదవాక్కు కాగలదు. కొత్తమిత్రులు పరిచయమై నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**ధనుస్సు:** నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. కీర్తిప్రతిష్ఠలు పెరుగుతాయి. మిత్రుల కలయిక.

**మకరం:** అనుకోని అతిథులను కలిసి ఆనందంగా గడుపుతారు. పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. ఆర్థిక పరిస్థితులు అనుకూలంగా వుండును. కాంట్రాక్టులు లాభిస్తాయి.

**మీనం :** చిరకాల ప్రత్యర్థులు మిత్రులుగా మారి సాయం అందిస్తారు. బాధ్యతలు పెరుగుతాయి. వృత్తి, వ్యాపారాలు విస్తరిస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



మంగళవారం సింగపూర్‌లోని జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ సందర్శిస్తున్న సిఎం చంద్రబాబు

# ఎపి సముద్ర తీరం... అభివృద్ధికి ముఖ ద్వారం

## పోర్టులు, పోర్టు ఆధారిత పరిశ్రమలు, షిప్ బిల్డింగ్ యూనిట్లు, టూరిజంలో అవకాశాలు: సిఎం చంద్రబాబు

## అవకాశాలు పుష్కలం, వచ్చి వినయోగించుకోండి: మంత్రి లోకేష్

**విజయవాడ జులై 29ప్రభాతవార్తప్రతినిధి:** సువిశాలమైన కోస్తా తీరం ఎపిలో పరిశ్రమల పెట్టుబడులకు అత్యంత అనువైందని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. సింగపూర్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు వివిధ కంపెనీల సిఇఒ లతో సమావేశమయ్యారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అవకాశాలను వివరిస్తూ.. రాష్ట్రంలో సుదీర్ఘతీరప్రాంతం ఎపికి అతిపెద్ద వనరు అని ప్రత్యేకంగా వివరించారు. రాష్ట్రంలో మారిటైం ఆపరేషన్స్, మౌలిక వసతుల కల్పనపై సమావేశంలో చర్చించారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే ప్రణాళికల్లో భాగంగా..తాము పోర్టుల నిర్మాణం, పోర్ట్ ఆధారిత పరిశ్రమల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి పెట్టామని చెప్పారు. లాజిస్టిక్ ఖర్చులు తగ్గించాలనేది ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నామని సిఎం చెప్పారు. ఇన్ లాండ్ వాటర్ వేస్ ద్వారా కూడా సరుకు రవాణా చేపట్టేలా ఆలోచనలు చేస్తున్నామన్నారు. దీంతోపాటు టూరిజానికి పెద్ద పీట వేస్తున్నామని.. ఈ ప్రణాళికల్లో భాగంగా క్రూయిజ్ టూరిజానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవకాశాలు ఉన్నాయని చంద్రబాబు వివరించారు.

**తీర ప్రాంతం... పెట్టుబడులకు గమ్యస్థానం**

రాష్ట్రంలో సుదీర్ఘ తీర ప్రాంతం ఉండడాన్ని తాము ఓ అవకాశంగా మలుచుకునేందుకు అన్ని కోణాల్లో ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ముఖ్యమంత్రి వివరించారు. తమ రాష్ట్రానికి ప్రకృతి ఇచ్చిన వరాన్ని రాష్ట్ర అభివృద్ధికి ప్రధాన వనరుగా మార్చుకునేలా ఆలోచనలు చేస్తున్నామని సిఎం చెప్పారు. ఈస్ట్ కోస్ట్ ప్రాంతంలో కొత్త పోర్టులతో అనేక అవకాశాలు వస్తాయనే అంశాన్ని సిఇఒల దృష్టికి చంద్రబాబు తీసుకెళ్లారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాన్ని అమలు చేస్తున్నామని సిఎంవివరించారు.

**ఎపి అన్ని రకాల పరిశ్రమలకు అనుకూలం: నారాలోకేష్**

ఎపి అన్ని విధాలుగా పెట్టుబడులకు అత్యంత ఆశాజనకమైన ప్రాంతమని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి ఈ సమావేశంలో స్పష్టం చేసారు.విస్తారమైన రవాణా వ్యవస్థ ఉందని వివరించారు.ఏ పరిశ్రమకైన తమరాష్ట్రం అనుకూలమన్నారు.దేశంలో అత్యంత ఆధునీక వసతులతో సింగపూర్ తరహాలో అమరావతి రాజధాని నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రయోగాత్మకంగా వచ్చే జనవరి నాటికి అమరావతి క్వాంటం వ్యాలీ అందుబాటులోకి వస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రులు, ఏపీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**జురాంగ్ పెట్రోకెమికల్ ఐల్యాండ్ సందర్శించిన సిఎం చంద్రబాబు**

సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా ప్రతిష్టాత్మక జురాంగ్ పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ ను ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రుల బృందం సందర్శించింది. జురాంగ్ ఐల్యాండ్ లో సింగపూర్ సృష్టించిన సమీకృత పారిశ్రామిక ప్రాజెక్టు సహా ఇతర మౌలిక సదుపాయాలను ముఖ్యమంత్రి బృందం పరిశీలించింది. సముద్రాన్ని పూడ్చి నిర్మించిన దీవిలో సమీకృత పెట్రోకెమికల్ ప్లాంట్, ఇంధన కేంద్రాన్ని సింగపూర్ ఏర్పాటు చేసింది. పెట్రో కెమికల్ ఐ ల్యాండ్ సందర్శనకు వచ్చిన ముఖ్యమంత్రి బృందానికి సుర్బానా జురాంగ్ డిప్యూటీ డైరెక్టర్ టియో ఎంగ్ కియాట్, చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆండీలీ మర్యాదపూర్వకంగా స్వాగతం పలికి జురాంగ్ పెట్రో కెమికల్ కేంద్రాన్ని చూపించారు. పెట్రోకెమికల్ కేంద్రంలో ముడి చమురు ప్రాసెసింగ్ ప్రక్రియతో పాటు ఇతర ఉత్పత్తులైన పాలిమర్లు, ఇంధనాలు, స్పెషాలిటీ కెమికల్స్ గురించి ముఖ్యమంత్రి చంద్రబాబుకు, మంత్రులకు వివరించారు.

# వ్యక్తిగత ప్రయోజనాలకే

>> టిక్‌గా మన డిజిటల్ సర్వర్‌లోకి వచ్చేస్తోంది.. మన ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఫిర్యాదులపై కచ్చితంగా పరిశీలన చేస్తాం అన్నారు.ఈ ఫిర్యాదులపై పరిశీలన జరిపి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం.. తప్పు చేసిన వారందరికీ సినిమా చూపించడం ఖాయం అని జగన్ హెచ్చరించారు. వచ్చే నెలలో రచ్చబండ కార్యక్రమం ద్వారా గ్రామస్థాయిలో బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం ఉధృతంగా చేయాలి. క్యూ ఆర్ కోడ్ ద్వారా చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలు, ప్రతి కుటుంబానికీ ఎంత బాకీ పడ్డాడో చెప్పాలి. మంచి ప్రభుత్వాన్ని పోగొట్టుకున్నామన్న భావన ప్రజల్లో బాగా వెల్లడవుతోంది. చంద్రబాబు రాష్ట్రాన్ని పెత్తందారులకు లాభం కలిగించే దిశలో నడిపిస్తున్నారని ఆరోపించారు.

# షణ్ముగరత్నంతో సిఎం చంద్రబాబు భేటీ

>> ఎపిలోని వివిధ రంగాల్లో సింగపూర్‌తో కలిసి పనిచేసేలా కొత్త అధ్యాయానికి నాంది పలికినట్టు అయ్యిందని ఆ దేశ అధ్యక్షుడు షణ్ముగ రత్నంతో ముఖ్యమంత్రి చెప్పారు. నాలెడ్జి ఎకానమీ, మౌలిక సదుపాయాల కల్పన, సెమికండక్టర్లు, అమరావతి అభివృద్ధి, అర్బన్ ప్లానింగ్, పునరుత్పాదక ఇంధన రంగాల్లో సింగపూర్ భాగస్వామ్యంతో ముందుకు వెళ్లే అంశాలపై ఇరువురు నేతలతో ముఖ్యమంత్రి చర్చించారు. ఇక సింగపూర్ మాజీ ప్రధాని, ప్రస్తుత సీనియర్ మంత్రి లీ సైన్ లూంగ్ తో సమావేశమైన సిఎం చంద్రబాబు.. భారత్ సింగపూర్‌ల మధ్య సంబంధాలు మరింత బలోపేతం అయ్యేందుకు తమ పర్యటన ఉపకరిస్తుందని అన్నారు. థర్మన్ షణ్ముగరత్నంను సీఎం చంద్రబాబు ఘనంగా సత్కరించారు.

# తెరుచుకున్న 'సాగర్' గేట్లు

>> క్రస్టుగేట్ల ద్వారా నీటిని విడుదల చేశామన్నారు. సాగర్ నుంచి గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ ప్రాజెక్టును అప్పటి ప్రధానని జవహర్‌లాల్ నెహ్రూ పునాది వేశారని, ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఆయన కుమార్తె ఆనాటి ప్రధాని ఇందిరాగాంధీ పూర్తిచేసి జాతికి అంకితం చేశారని తెలిపారు. ఈ జలాశయం ద్వారా 26లక్షల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతోందన్నారు. తెలంగాణ వరి పండించడంలో రికార్డుస్థాయిలో ఉందని మంత్రి ఉత్తమ్ సంతోషం వ్యక్తం చేశారు. ఖరీఫ్ పంటకు కాంగ్రెస్ ప్రభుత్వం తోడ్పాటును అందిస్తోందని స్పష్టం చేశారు. జులైలోనే నాగార్జునసాగర్ నిండటం 18 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు చీఫ్ ఇంజినీరు అజయ్‌కుమార్, సూపరింటెండెంట్ ఇంజినీరు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు మల్లికార్జునరావు, డ్యాం, గేట్స్ డివిజన్ డీఈ కె.శ్రీకాంత్, కేంద్ర బలగాల అధికారులు ఇన్‌ఛార్జి ఇన్‌స్పెక్టర్ అజయ్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# డేటా సెంటర్ల ఏర్పాటుకు ఎపి అనుకూలం

## సింగపూర్ పారిశ్రామికవేత్తల రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సులో సిఎం చంద్రబాబు

**విజయవాడ జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్ లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామికవేత్తలకు తెలియచేశారు. అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని.. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు.

# తిరుమల సమాచారం

## గరుడపంచమిన గరుడునిపై గోవిందుడు



**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** శ్రావణ మాసం పవిత్రమైన గరుడపంచమిరోజు మంగళవారం సాయంత్రం మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకుని సహస్రదీపాలంకరణసేవలో వయ్యారంగా పూజలందుకున్న మలయప్ప అక్కడ నుంచి బయలుదేరి వాహనమండపం చేరుకున్నారు. వాహనమండపం వద్ద ఆలయ అర్చకులు విశేష అలంకారభూషితుడైన మలయప్పను కొలువుదీర్చి వేదమంత్రాల నడుమ కర్పూర హారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవింద నామస్మరణల మధ్య గరుడవాహనం మెల్లగా ఆలయం ముందునుంచి కదులుతూ మాఢవీధుల్లో ఊరేగారు. ఈ వాహనసేవలో టిటిడి అదనపు ఇఒచిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, సివిఎస్ఒ కెవి మురళీకృష్ణ, ఆలయ పేష్కార్ రామకృష్ణ, డిఎఫ్ఒ ఫణికుమార్‌నాయుడు, ఆలయ పారుపత్తేదార్ హిమత్‌గిరి, విఎస్ఒలు నెట్టెంతులసి వెంకటరామ్‌కుమార్, అల్లం సురేంద్ర, ఆలయ ఏవిఎస్ఒ రాజశేఖర్, భక్తులు పాల్గొన్నారు. ఈ నెలలో రెండవసారి తిరుమలలో గరుడసేవ జరగడం విశేషం.

## మా సర్వదాస్తి నీకే గోవిందా!

### హైదరాబాద్ దంపతుల భక్తిభావం

## రూ.18.75లక్షలు ఇల్లు టిటిడికి అప్పగింత



**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** మాకున్న సర్వదాస్తి నీకే ఇచ్చేస్తున్నాము గోవిందా ఏడు కొండల వేంకటేశ్వర. చివరిరోజుల్లో చల్లగాచూడు స్వామీ అంటూ ఇద్దరు వృద్ధ దంపతులు తమ భక్తిభావాన్ని చాటుకున్నారు. మేము నివాసముండే ఇల్లు మా తదనంతరం 18.75లక్షలు రూపాయలు విలువచేసేది నీదే తీసుకో స్వామీ అని టిటిడికి రికార్డులను అందజేశారు. తమ ఆస్తి దేవదేవుడు శ్రీవారికి చెందేలా వీలునామా రాసి స్వామీవారిపై అపారమైన భక్తిని ఆ దంపతులు చాటుకున్నారు. హైదరాబాద్ మల్కాజ్‌గిరిలోని వసంతపురికాలనీలో నివాసముంటున్న టి.సునీతాదేవి, టి.కనకదుర్గాప్రసాద్ దంపతులకు సంతానం లేదు. ఇద్దరు వృద్ధ దంపతులు కావడంతో తమ తదనంతరం ఆ ఆస్తి శ్రీవారికి చెందేలా వీలునామా రాశారు. ఆ పత్రాలను తీసుకుని మంగళవారం ఉదయం తిరుమలకు వచ్చారు. తిరుమలలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరికి అందజేశారు. స్వామివారిపై ఆపారమైన భక్తివిశ్వాసాలతోనే ఇంటిని విరాళంగా ఇవ్వడం ఇతర భక్తులకు కూడా స్ఫూర్తిగా నిలుస్తుందని దాతలను అదనపు ఇఒ వెంకయ్యచౌదరి అభినందించారు. ఇటీవలే హైదరాబాద్‌లోని మాజీ ఐఆర్ఎస్ అధికారి స్వర్గీయ భాస్కర్‌రావు వీలునామా టిటిడికి అందడం స్ఫూర్తిగా తీసుకున్నామని తెలిపారు.

## మహిళల ఉచిత బస్సుకోసం ఏర్పాట్లు

### 750 బస్సులు మంజూరు: తిరుమలలో ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమలరావు

**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మహిళల ఉచిత బస్సు ప్రయాణం కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయని ఆర్టీసి ఎండి సిహెచ్.ద్వారకతిరుమలరావు తెలిపారు. ఇందుకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆర్టీసి డిపోలకు 1,350 కొత్త బస్సులు కేటాయించనున్నట్లు చెప్పారు. ఇప్పటికే 750 బస్సులు మంజూరు చేశామని, మరో 600 బస్సులకు ప్రతిపాదనలు పంపినట్లు వెల్లడించారు. ఆగస్ట్ 15నుండి ప్రారంభంకానున్న మహిళల ఉచిత బస్సు ప్రయాణంకోసం 11వేల బస్సుల్లో 74శాతం ఉచిత సేవలకు కేటాయిస్తామని తెలిపారు. అలాగే ప్రతి బస్టాండ్‌లో తాగునీరు,కుర్చీలు, ఫ్యాన్లు ఏర్పాటు చేస్తామన్నారు. ఆర్టీసి ఎండి



ద్వారకతిరుమలరావు మంగళవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకున్నారు. ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## నైసార్ ఉపగ్రహం విజయవంతంకావాలి

### శ్రీవారి ఆశీస్సులందుకున్న ఇస్రో బృందం



**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** నాసో, ఇస్రో ఉమ్మడి ప్రయోగంగా నేడు ప్రయోగించనున్న జిఎస్ఎల్‌వి నైసార్ ఉపగ్రహం విజయవంతం కావాలని ఇస్రో ఛైర్మన్ నారాయణన్, డైరెక్టర్ ఉన్నికృష్ణన్ తెలిపారు. 11,200కోట్ల రూపాయలతో ఈ ప్రయోగం చేపడుతున్నామన్నారు. నేటి సాయంత్రం నింగిలోకి దూసుకెళ్ళనుంది. దానికి ముందుగా మంగళవారం ఉదయం ఇస్రో బృందం తిరుమలకు చేరుకుంది. ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో ఉపగ్రహం నమూనాకు శ్రీవారి ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు ఇస్రో ఛైర్మన్ నారాయణన్‌కు బృందానికి స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

## సిఎం సింగపూర్ పర్యటన విజయవంతంకావాలి

### శ్రీవారిసేవలో మంత్రి దుర్గేశ్

**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక పెట్టుబడులు,పలు రకాల అభివృద్ధికోసం సిఎం చంద్రబాబునాయుడు బృందం సింగపూర్ పర్యటన విజయవంతం కావాలని ఏడుకొండలస్వామిని కోరుకున్నట్లు రాష్ట్రమంత్రి కందుల దుర్గేశ్ తెలిపారు. సింగపూర్‌లో ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ ఇమేజ్‌ను పెంచేందుకు సిఎం కృషి శుభపరిణామమన్నారు. మంగళవారం ఉదయం మంత్రి దుర్గేశ్ కుటుంబంతో విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో శ్రీవారి



ఆశీస్సులందుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.



## రూ.2.40కోట్ల విలువైన బంగారు శంఖుచక్రాలు విరాళం

**తిరుమల.జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:**శ్రీవేంకటేశ్వరస్వామికి ఓ దాత భక్తుడు భారీగా బంగారు ఆభరణాలు విరాళంగా ఇచ్చాడు. తమిళనాడు చెన్నైకి చెందిన సుదర్శన్ ఎంటర్ ప్రైజెస్ సంస్థ దేవదేవుడికి దాదాపు 2.50కిలోల బరువుతో తయారుచేయించిన రూ.2.40కోట్ల విలువైన బంగారు శంఖుచక్రాలను విరాళంగా అందజేశారు. ఆ సంస్థ ప్రతినిధులు ఈ విరాళాలను టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరికి మంగళవారం ఉదయం అందించారు.

## ఆగస్ట్ 8 వరలక్ష్మీవ్రతానికి రేపు ఆన్‌లైన్‌లో టిక్కెట్లు

**తిరుమల.జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** తిరుచానూరు పద్మావతిఅమ్మవారి ఆలయంలో ఆగస్ట్ 8వతేదీ నిర్వహించే వరలక్ష్మీవ్రతానికి సంబంధించి ఈనెల 31వతేదీ టిటిడి ఆన్‌లైన్‌లో టిక్కెట్లు విడుదల చేస్తోంది. పద్మావతి అమ్మవారి ఆలయంలో జరిగే వరలక్ష్మీవ్రతంలో పాల్గొనే గృహస్థభక్తులు వెయ్యిరూపాయలు చెల్లించి 31వతేదీ ఉదయం 9గంటలకు ఆన్‌లైన్‌లో 150 టిక్కెట్లు అందుకోవచ్చని తెలిపింది. అలాగే తిరుచానూరు ఆలయం సమీపంలోని కౌంటర్‌లో ఆగస్ట్ 7వతేదీ ఉదయం 9గంటలకు కరెంట్ బుకింగ్‌లో 150 టిక్కెట్లు విక్రయిస్తారు. ఆరోజు ఆలయంలో అమ్మవారికి అభిషేకం, అభిషేకానంతర దర్శనం, లక్ష్మీపూజ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, బ్రేక్‌దర్శనం, ఆశీర్వచనం సేవలు రద్దుచేసింది.

### హంద్రీనీవా ప్రధాన కాలువ పనులు పూర్తి

# 3850 క్యూసెక్కుల నీరు తరలింపు

### మంత్రి నిమ్మల రామానాయుడు

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాయలసీమ జీవనాడి అయిన హంద్రీనీవా ప్రధాన కాలువ ద్వారా 3850 క్యూసెక్కుల నీరు తరలించే పనులు పూర్తయినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు చెప్పారు. హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనుల పురోగతి పై ఆయన మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జగన్ ఐదేళ్ల పాలనలో పూర్తి చేయలేని ఈ పనులను తాము సంవత్సరం వ్యవధిలో పూర్తిచేసినట్లు మంత్రి స్పష్టం చేశారు. హంద్రీనీవా ఫేజ్2లో కూడా 3850 క్యూసెక్కులు తరలించేందుకు హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు, లైనింగ్ పనులు పూర్తి కావొచ్చాయని ఆయన వివరించారు. హంద్రీనీవా కాలువ కృష్ణాజలాలతో నిండుగా ప్రవహిస్తుంటే రాయలసీమ ప్రజలు హారతులతో స్వాగతం పలుకుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. పుంగనూరు, కుప్పం బ్రాంచ్‌కెనాల్ పనుల పురోగతి విషయంలో సకాలంలో స్పందించనందుకు ఇద్దరు ఇఇలకు మెమోలు జారీ చేయాలని మంత్రి నిమ్మల ఆదేశించారు.వెలిగొండ ప్రాజెక్టు టన్నెల్స్‌లో లైనింగ్, బెంచింగ్ పనులు ఆలస్యం కాకుండా 2026జూన్ కల్లా పూర్తయ్యేలా పనులు చేయాలని అధికారులు, ఏజెన్సీల ప్రతినిధులను ఆదేశించారు. వెలిగొండ ఫీడర్ కెనాల్, లైనింగ్, రిటైనింగ్‌వాల్ పనులకు వెంటనే టెండర్లు పిలవాలని సంబంధిత అధికారులకు సూచించారు. పూర్తికాని వెలిగొండను జాతికి అంకితం అంటూ గత పాలనలో జగన్ మోసం, దగా చేశాడన్నారు. మనం వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ప్రకాశం జిల్లాకు న్యాయం చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులతో అన్నారు.ఈ సమీక్షలో ఇరిగేషన్ స్పెషల్ సెక్రటరీ జి.సాయిప్రసాద్, అడ్వైజర్ ఎం.వెంకటేశ్వరరావు, ఈఎన్సి నరసింహమూర్తి, ఆయా ప్రాజెక్టుల సీఈలు, ఎస్ఇలు, ఇఇలు, ఏజెన్సీల ప్రతినిధులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



మంగళవారం హంద్రీనీవా, వెలిగొండ ప్రాజెక్టుల పనుల పురోగతి పై సమీక్షిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు

## ఉపాధ్యాయులకు బోధనేతర విధులు అప్పగించొద్దు

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** పాఠశాల విద్యాశాఖకు సంబంధం లేని కార్యక్రమాలను ప్రిన్సిపల్స్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులకు అప్పగించొద్దని పాఠశాల విద్యాశాఖ ఆదేశాలు జారీచేసింది. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కెజిబివి, మోడల్, రెసిడెన్షియల్, జిల్లా, మండల, మున్సిపల్ పాఠశాలల్లోని సిబ్బందిని ఉపయోగించొద్దని జిల్లా కలెక్టర్లకు కార్యదర్శి కోన శశిధర్ మెమో జారీ చేశారు. పాఠశాలవిద్యాశాఖ హెచ్ఒడి అనుమతి లేకుండా విద్యేతర కార్యక్రమాలను అప్పగించొద్దన్నారు. విద్యా వ్యవస్థకు ఉపయోగపడేలా ఈ ఉత్తర్వులు జారీ చేశారని ఉపాధ్యాయ సంఘ నాయకులు తెలిపారు. అనవసరమైన యాప్‌లను కూడా తొలగించేందుకు ఉత్తర్వులు విడుదల చేయాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు కోరారు.



## రైల్వే డిఆర్‌ఎం పేషీలో కొత్త నీరు

**గుంతకల్లు రైల్వే, జూలై 29,ప్రభాతవార్త:** రాయలసీమతో పాటు నెల్లూరు,కర్ణాటక, తమిళనాడు, తెలంగాణలోని జిల్లాల పరిధిలో ఉన్న దక్షిణ మధ్య రైల్వేగుంతకల్లు డివిజనల్ రైల్వే మేనేజర్ (డిఆర్ఎం) పేషీలో పాత వారి స్థానంలో కొత్త వారినినియమించారు. ఖాళీగా ఉన్న డిఆర్ఎం పిఎస్(గెజిటెడ్)గా యం.రమాకుమారిని నియమించారు.అలాగే డిఆర్ఎంపిఎస్‌గా టి.సాయి ప్రసాద్‌రావును, కంప్లైంట్/ప్రోటోకాల్/పిఆర్ఐగా జి.గిరీష్‌లను నియమించారు.

## యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రానికి తాళాలు

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రం పేరుతో నడుస్తోన్న ఆస్పత్రికి సిబ్బంది తాళాలువేసి అందుబాటులో లేకుండా పోయారు. పోలీసులు వచ్చిన సమయంలో ఆస్పత్రి గేటుకు తాళాలు వేసి ఉండడంతో బయట నుండి చూసి వెళ్లిపోయారు. ఈ కేంద్రాన్ని ఎన్‌టిఆర్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎం.సుహాసిని పరిశీలించారు. ఆస్పత్రి గేటుకు తాళాలు వేసి ఉండడంతో సిబ్బందికి ఫోన్ చేశారు. కిషోర్ అనే వ్యక్తి వచ్చి తాళాలు తీశారు. అయితే, ఆస్పత్రిలో రికార్డులులేవు. యూనివర్సల్ పేరుతో ఆస్పత్రిని నడుపుతు న్నారని, సృష్టితో సంబంధం లేదని సిబ్బంది చెబుతున్నారు. అయితే, సృష్టి పేరుతో ఉన్న రికార్డులను ఎందుకు మాయం చేశారని, ఆస్పత్రికి ఎందుకు తాళాలు వేశారని సిబ్బందిని డిఎం అండ్ హెచ్ఒ సుహాసిని ప్రశ్నించారు. యూనివర్సల్ సృష్టి పేరుతో నడుస్తున్న ఆస్పత్రిపై తమకు ఫిర్యాదులు రాలేదని ఆమె తెలిపారు. అయితే, ఆస్పత్రికి తాళాలు వేయడం, రికార్డులు మాయం చేయడంపై సమగ్ర విచారణ జరిపి కలెక్టర్ దృష్టికి తీసుకెళతామని చెప్పారు. తమ విచారణలో అక్రమాలు జరిగాయని తెలిస్తే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

**పేరే వేరు.. అంతా సృష్టి:** ఐదేళ్ల క్రితం సృష్టి పేరుతోనే నిర్వహించిన కేంద్రాన్నే యూనివర్సల్ సృష్టి అంటూ బోర్డు మార్చారు. అయితే, గతంలో సృష్టి పేరుతో ఉన్న సిబ్బందే వ్యవహారం అంతా నడిపిస్తున్నారు. ఆ కేంద్రం వైద్యులు డాక్టర్ నమ్రతపై నిషేధం ఉండటంతోపాటు పలు ఆరోపణలూ ఉన్నాయి. దీంతో, ప్రస్తుతం విజయవాడ సెంటర్‌ను డాక్టర్ కరుణ, వైశాలి పేరుతో నడుపుతున్నారు. వీరిద్దరూ కూడా ప్రస్తుతం అందుబాటులో లేదు. విజయవాడ సూర్యారావుపేటలో సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పేరుతో ఆస్పత్రి ఉండేది. దీనిపై అనేక ఆరోపణలు రావడంతో అప్పట్లోనే వైద్యురాలు నమ్రతపై కేసు కూడా నమోదైంది. కొంతకాలం తర్వాత మళ్లీ విజయవాడ బెంజిసర్కిల్ రామచంద్రనగర్ కంచుకోట వీధిలో యూనివర్సల్ సృష్టి సంతాన సాఫల్య కేంద్రాన్ని ప్రారంభించారు. వాస్తవానికి రిజిస్ట్రేషన్ యూనివర్సల్ పేరు ఉన్నా కార్యకలాపాలన్నీ సృష్టి టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్ పేరుతోనే డాక్టర్ నమ్రత ఆధ్వర్యంలో నడుస్తున్నాయి.

## విశాఖలో పార్ట్‌నర్ షిప్ సమ్మిట్ నిర్వహణ కమిటీ ఛైర్మన్‌గా మంత్రి లోకేష్

**విజయవాడ,జూలై29,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి పరిశ్రమలు,పెట్టుబడులే లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం చర్యలు తీసుకొంటుంది. ఈ క్రమంలోనే విశాఖ వేదికగా నవంబరు 14,15 తేదీల్లో పార్ట్ నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది,సమ్మిట్ నిర్వహణకు పలు కమిటీలు ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఆరు గురు మంత్రుల బృందంతో కమిటీ ఏర్పాటు చేసింది.ఈ మంత్రుల బృందానికి మంత్రి నారా లోకేష్ ఛైర్మన్‌గా వ్యవహరించనున్నారు, సభ్యు లుగా మంత్రులు టీజీ భరత్, గొట్టిపాటి రవికుమార్, కందుల దుర్గేష్, పొంగూరు నారా యణ, కొండపల్లి శ్రీనివాస్ ఉన్నారు.వసతుల కల్పన, ఏర్పాట్లుకు సంబంధించి అధికారులతో మరో 9వర్కింగ్ కమిటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె,విజయానంద్ ఉత్తర్వులు జారీ చేసారు.

## విశాఖపట్నంలో గ్రీన్ ఎనర్జీ డాటా సెంటర్ ఏర్పాటు చేయండి

### ఎస్‌టిటెలీ మీడియా ఇన్వెస్టిమెంట్స్ హెడ్ రీతూ మెహ్లోవత్‌తో లోకేష్ భేటీ

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 29, ప్రభాత వార్త :** ఎస్ టి టెలీమీడియా ఇన్వెస్టిమెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లోవత్ తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్ లో భేటీ అయ్యారు. (సింగపూర్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్ టి టెలీమీడియా వ్యూహాత్మక పెట్టుబడి సంస్థ. కమ్యూనికేషన్స్, మీడియా, డేటా సెంటర్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీలలో ప్రపంచవ్యాప్త పోర్ట్ ఫోలియోను కలిగి ఉంది.) ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ భారత్ లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డాటా సిటీగా ఆవిష్కృతమవుతున్న విశాఖపట్నంలో ఎస్ టి టెలీమీడియా గ్రీన్ ఎనర్జీ డాటా సెంటర్ ఏర్పాటు చేయండి అని కోరారు. ఉత్తర ప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఆప్టిమైజేషన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటుచేయడానికి ఎపి ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు. రీతూ మెహ్లోవత్ స్పందిస్తూ భారత్‌లో తాము ప్రస్తుతం 10 ప్రధాన నగరాల్లో 311 మెగా వాట్ల క్రిటికల్ ఐటి లోడ్ తో 30 డాటా సెంటర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత్‌లో తమ డాటా సెంటర్ల సామర్థ్యాన్ని 550 మెగా వాట్లకు పెంచాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాదనలను సంస్థ ఉన్నతస్థాయి బృందం దృష్టికి తీసుకెళ్లి, నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లోవత్ తెలిపారు.




# సరసమైన ధరలకు సాంప్రదాయ ఆహారం

### తిరుమలలో ఏర్పాటుకానున్న బ్రాండెడ్ హోటళ్లు



**తిరుమల,జూలై 29ప్రభాతవార్తప్రతినిధి:** భక్తుల అవసరాలకు తగ్గట్లు నాణ్యమైన ,రుచితో కూడిన శుచిగా సాంప్రదాయం ఆహారం వడ్డించే పెద్ద హోటళ్ళు తిరుమలలో ఏర్పాటు కానున్నాయి. ఇం దుకోసం కొన్ని నిబంధనలతో ,ఖచ్చితంగా సాంప్ర దాయ వంటకాలనే తయారుచేయాలని టిటిడి అధికారులు టెండర్ల ద్వారా బ్రాండెడ్ హోటళ్ళను ఎంపికచేశారు. ప్రస్తుతం ఐదు హోటళ్ళకు నిబంధనలమేరకు అనుమతించారు. తిరుమలలోని పద్మావతినగర్ ఏరియా, మ్యూజియం ప్రాంతం, కల్యాణకట్టకు సమీపంలోని వాటర్‌ఫౌంటైన్ ప్రాంతంలో గతంలో కొందరు వ్యాపారులు నడిపిన హోటళ్ళు ఇప్పుడు కొత్తగా బ్రాండెడ్ హోటళ్ల యాజమాన్యం చేతిలోకి వెళ్ళాయి. గతంలో శ్రీవత్స హోటల్‌ను ప్రస్తుతం చెన్నై అడయార్ ఆనంద్‌భవన్ యాజమాన్యం, కౌస్తుభం వద్ద టిటిడి స్వాధీనం చేసుకున్న హోటల్‌ను హైదరాబాద్‌కు చెందిన దంతూర్ గ్రూఫ్ ఆఫ్ హోటల్స్‌కు, సందీప్ మయూరా హోటల్‌ను హైదరాబాద్ ప్రెస్ట్ హాస్పిటాలిటీ యాజమాన్యంకు, ఎస్వీగెస్ట్‌హౌస్, సారంగి పేరుతో ఉన్న హోటళ్ళను ముంబైకు చెందిన శ్రీసుఖ్‌సాగర్ హాస్పిటాలిటీ సర్వీసెస్ కు, సప్తగిరి హోటల్‌ను గుజరాత్ సంకల్ప రిక్రియేషన్ యాజమాన్యం చేతికి అప్పగించారు. ఈ హోటళ్ళన్నీ వ్యాపారధోరణితోకాకుండా సేవాభావంతో భక్తులకు సేవలందించాలని టిటిడి అధికారుల సూచన. సాధారణంగానే తిరుమలలో ఏ వ్యాపారాలైన భక్తుల అవసరాలు, వారి కోసం నడుస్తున్నవే. పూర్తిగా భక్తులపైనే ఆధారపడి హోటళ్ళు, టీదుకాణాలు, ఇతరత్రా వ్యాపారాలు జరుగుతాయి. గతంలో తిరుమలలో పెద్దపెద్దహోటళ్ళు ఉన్నా వాటిల్లో నాణ్యమైన ఆహారం లేదని, ధరలు అధికంగా ఉండేవని భక్తులు ఫిర్యాదులు. అంతేగాక టిటిడి అధికారుల తనిఖీల్లోనూ శుచి,రుచి లేదని తేల్చారు. దీంతో కొన్ని హోటళ్ళను మూసివేయగా మరికొన్ని హోటళ్ళు టెండర్లు పూర్తయి తిరిగి స్థానికులకు అప్పగించలేదు. ఆ పెద్ద ఐదు హోటళ్ళను ఇప్పుడు బ్రాండెడ్,విశ్వాసమున్న సాంప్రదాయ భోజనాలు తయారుచేసి అందించాలని సూచనలతో ఏర్పాటుకు ముందుకువచ్చాయి. తిరుమలలో మూడు వరకు పెద్ద హోటళ్ళు, 10వరకు జనతా క్యాంటీన్లు, 20వరకు ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలు నడుస్తున్నాయి. వీటిల్లో కూడా అధిక ధరలు, ఉత్తరభారతదేశం చైనీస్, గోబీ వంటి ఆహారం పదార్థాలు రంగులతో తయారుచేసి భక్తులకు వడ్డిస్తున్నారనేది ఫిర్యాదులు,. దీనిపై అందిన సమాచారంతో టిటిడి ఇప్పటికే తిరుమలలో చైనీస్ ఫుడ్స్, గోబీ, నూడిల్స్,ఫ్రైడ్ రైస్‌లకు అనుమతించలేదు. పూర్తిగా శాఖాహారం, దక్షిణబారతదేశ వంటకాలతోనే సేవాభావంతో హోటళ్ళు నడపాలనేది టిటిడి ధ్యేయం. తిరుమలకొండపైకి కూరగాయలు, బియ్యం, పప్పులు, చివరకు పాలు,గాజుసీసాల్లో తాగేనీరు కూడా ఘాట్‌లో రవాణా భారం కూడా భక్తులపైనే మోపుతారు. ఒకలీటర్ మంచినీటి సీసా 20రూపాయలకే లభిస్తుండగా తిరుమలలో గాజుసీసా నీటిని 30-35రూపాయలకు విక్రయిస్తున్నారు. సీసాతో బాటు 65రూపాయలకు భక్తులకు అంటగడుతున్నారు. సీసా తిరిగి ఇస్తే కొన్ని చోట్ల 30 రూపాయలు వెనక్కు ఇస్తారు. దీన్నిబట్టి లీటరునీటి ధర 35రూపాయల వరకు భక్తులకు దోపిడీనే. అలాంటిది అవసరమైన ఆహారపదార్థాల ముడిసరుకులు తిరుమలకు రవాణా చేసుకున్నా మరీ రానున్న రోజుల్లో ఈ పెద్ద హోటళ్ళలో భోజనాలు, అల్పాహారాలు ఏ మేరకు ధరలు నిర్ణయిస్తారనేది చూడాల్సిందే.

## 11 కేజీల 400గ్రా. బంగారం చోరీ

### ఎస్‌బిఐలో మొత్తం 10 కోట్లకు లెక్కలు

**హిందూపురం, జులై 29 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా సంచలనం కలిగిస్తున్న హిందూపురం తూముకుంటలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దోపిడీ ఘటనలో మొత్తం బంగారు ఆభరణాలు 11కేజీల 400 గ్రాములు చోరీకి గురైనట్లు బ్యాంక్ అధికారులు లెక్కలు తేల్చారు. వీటి విలువ 13కోట్ల రూపాయలు ఉంటుందని అంచనా వేశారు. అదేవిధంగా నగదు రూ 37.92 లక్షలు దొంగలు ఎత్తుకెళ్లారు. దోపిడీ ఘటన సమాచారం వచ్చినప్పటి నుంచి రెండు రోజులుగా బ్యాంకు వద్ద డీఎస్పీ మహేష్ ఆధ్వర్యంలో విచారణ కొనసాగిస్తున్నారు. కుదవపెట్టిన బంగారు ఆభరణాలు ఒక్కోటి ఒక్కో క్యారెట్ టచ్‌లు ఉంటాయని కావున బంగారు ఆభరణాలు విలువ రూ.9.57కోట్లు ఉండవచ్చని ఎఫ్ఐఆర్‌లో నమోదు చేశారు. బ్యాంకు వద్ద మంగళవారం డిఎస్పి విలేకరులతో మాట్లాడుతూ సేఫ్ లాకర్‌లో ఉంచిన భారీ నగదు బంగారు ఆభరణాలు చోరీ చేసిన దుండగులు లాకర్ దిగువ భాగంలో ఉన్న మరో పెట్టెను తెరిచేందుకు విఫలయత్నం చేశారని చెప్పారు. గ్యాస్ కట్టర్‌తో దానిని తెరిచేందుకు ప్రయత్నించిన అది అందకపోవడంతో ఫలితం వారికి దక్కలేదన్నారు. దీనివల్ల ఈ లాకర్లో ఉన్న మరో 10 కేజీల బంగారం చోరీకి గురికాకుండా కాపాడబడిందని చెప్పారు. ఇదిలా ఉండగా దోపిడీ కావడానికి బ్యాంక్ అధికారుల నిర్లక్షమే కారణమని తీవ్ర విమర్శలు వస్తున్నాయి. రెండు నెలల కిందట సిఐ బ్యాంకు ను పరిశీలించినప్పుడు డైనింగ్ హాల్‌కు అనుకుని ఉన్న కిటికీని భద్రత దృష్ట్యా మూసి వేసి గోడ కట్టాలని సూచించారు. ఆ కిటికీలోంచి దొంగలు సునాయాసంగా బ్యాంకులో చొరబడే ప్రమాదం ఉందని సిఐ హెచ్చరించారు. అయినప్పటికీ బ్యాంక్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఈ ఘటన జరిగింది. అంతేకాకుండా నాలుగేళ్లుగా సెక్యూరిటీ గార్డును నియమించకపోవడం గమనార్హం.

## గుర్తు తెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

**దగదర్తి (నెల్లూరు), జూలై 29, ప్రభాతవార్త :** దగదర్తి గ్రామానికి చెందిన మారుపూడి భాస్కర్ సున్నబట్టి రాచర్లపాడు హైవే రహదారి మార్గమధ్యంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బంధువులు చెప్పిన సమాచారం మేరకు మృతుడు భాస్కర్ బోగోలు మండలం నాగులవరం గ్రామ పంచాయతీ సెక్రటరీగా విధులు నిర్వహిస్తున్నాడు. సోమవారం రాత్రి దగదర్తి నుంచి రాచర్లపాడు మోటార్ బైక్‌పై బంధువుల నివాసానికి వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగిందని, బంధువులు తెలిపారు. దగదర్తి పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై జంపని కుమార్ దర్యాప్తు చేస్తున్నామని తెలియజేశారు.


NOTICE

MAHADHAN

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited, brings to you the following imported & Indigenous 100% Water Soluble Mixture of Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Sr. No. | Particulars / Grade | NPK 14:25:10 | NPKS 9:6:31:8 | NPK 24:24:0 | NPK 0:40:40 | NPK 12:30:20 |
|---|---|---|---|---|---|---|
| 1 | Moisture percent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 2 | Total Nitrogen percent by weight, minimum | 14 | 9 | 24 | 0 | 12 |
| 3 | Total Phosphorous and water soluble phosphorous (as $P_2O_5$) percent by weight, minimum | 25 | 6 | 24 | 40 | 30 |
| 4 | Water Soluble Potassium (as $K_2O$) percent by weight, minimum | 10 | 31 | 0 | 40 | 20 |
| 5 | Sulphur (as S) percent by weight, minimum | 0 | 8 | 0 | 0 | 0 |
| 6 | Total Chloride per cent by weight, maximum | 1.5 | 1.5 | 1.5 | 1.5 | 1.5 |
| 7 | Matter insoluble in water per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 8 | Sodium as NaCl per cent by weight, maximum | 0.5 | 0.5 | 0.5 | 0.5 | 0.5 |
| 9 | Lead (as Pb) per cent by weight, maximum | 0.003 | 0.003 | 0.003 | 0.003 | 0.003 |
| 10 | Cadmium (as Cd) per cent by weight, maximum | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 | 0.0025 |
| 11 | Arsenic (as As) per cent by weight, maximum | 0.01 | 0.01 | 0.01 | 0.01 | 0.01 |

Salient Features:
1. 100% Water Soluble.
2. Improves quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

Packing : Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.

Manufactured / Imported & Marketed by -
MAHADHAN AGRITECH LIMITED
Registered Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036, Maharashtra.
www.mahadhan.co.in

30-7Pg6exHMNWJQE.qxd:30-7Pg6exHMNWJQE.qxd 1/1/02 6:50 AM Page 1





మంగళవారం జెయన్‌టియు వైస్ ఛాన్సలర్ సుదర్శన్ రావును సత్కరిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

## ఆగస్టు 10నుంచి స్కిట్ ఇంజనీరింగ్ కళాశాల ప్రారంభం

### ఏర్పాట్లు పరిశీలించిన జెయన్‌టియు వైస్ ఛాన్సలర్

**శ్రీకాళహస్తి,జూలై 29 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా సుమారు 25 సంవత్సరాలు నిర్వహించి మూడేళ్ళ క్రితం మూత పడిన స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను ప్రభుత్వం జేయన్‌టియు అనంతపురానికి లీజుకు అప్పగించింది. మూడేళ్ళ పాటు ప్రభుత్వం ప్రతి ఏటా రూ. 40కోట్లు చొప్పున మూడేళ్ళు ఆదుకొనుటకు ఉత్తర్వులు జారి చేసారు. ఈనేపథ్యంలో మంగళవారం జేయన్‌టియు వైస్ ఛాన్సలర్ సుదర్శన్‌రావు, స్థానిక శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి, ఇఒ డి.బాపిరెడ్డిలు కలసి ఏర్పాట్లును పరిశీలించారు. సుమారు 15రోజులుగా జేయన్ టియు అనంతపురం స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలను ముస్తాబు చేస్తున్నారు. కంప్యూటర్ లాబ్‌లు,గ్రంధాలయాలు,క్లాస్‌రూములతో పాటు కళాశాల ఆవరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ సుదర్శన్‌రావు మాట్లాడుతూ స్కిట్‌కు పూర్వ వైభవం తీసుకురావటంలో ప్రభుత్వం,విద్యాశాఖ మంత్రి ఎంతో చొరవ తీసుకున్నారన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు కళాశాలను ప్రారంభానికి సిద్దం చేస్తున్నట్లు మీడియా సమావేశంలో తెలిపారు. రానున్న రోజుల్లో చైనాకు చెందిన సెమి కండక్టర్ పరిశ్రమ ఇండియాలో ఏర్పాటు చేయనున్నారని దాంతో ఈసిఇకి మంచి రోజులు వస్తాయని వివరించారు. డిమాండ్ ఉన్న కోర్సులను స్కిట్‌లో అడ్మిషన్స్‌కు అవకాశం కల్పించినట్లు వైస్ ఛాన్సలర్ సుదర్శన్‌రావు తెలిపారు.

**మారిన కళాశాల కోడ్:** 1997 నుంచి 2021 వరకు స్కిట్‌గా కొనసాగిన శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహించిన ఇంజనీరింగ్ కళాశాలను ఇక మీదట 'జేయన్‌టిఎస్‌కెఎస్‌ఎఫ్'గా కళాశాల కోడ్‌ను రూపొందించామని వైస్ ఛాన్సలర్ తెలిపారు.

**ఐదు కోర్సుల కు ప్రవేశాలు:** స్కిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రవేశాలకు రెండవ కౌన్సిల్‌లో అనుమతిలభించిందని వైస్ ఛాన్సలర్ సుదర్శన్‌రావు తెలిపారు. ఈ మేరకు సోమవారం ఉత్తర్వులు వెలువడినట్లు సమాచారం. వెబ్ ఆప్షన్లలో ఇంజనీరింగ్ కళాశాల పేరును పొందుపరచారు. ఇక్కడి ఐదు కోర్సుల్లోనూ ఫీజు రూ. 70వేలుగా ఖరారు చేసారు. ఇక్కడ మంజూరు చేసిన సీట్లలో ఒక్కొక్క కోర్సులో 66 మందిని అనుమతిస్తారు. మంజూరు చేసిన కోర్సులను పరిశీలిస్తే కంప్యూటర్ సైన్సు అండ్ ఇంజనీరింగ్ (డేటా సైన్స్) కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ (సిఎస్‌సి) ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ మెషిన్ లర్నింగ్(సిఎస్‌ఎం) ఎలక్ట్రికల్ మరియు కమ్యూనికేషన్ ఇంజనీరింగ్(ఇసిఇ) ట్రిబుల్‌ఇలకు అనుమతి లభించింది.

## 9 ఇళ్లలో చోరీలు: రూ.27 లక్షల విలువైన నగలు స్వాధీనం



మంగళవారం మీడియాకు వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌పి హార్షవర్ధన్‌రాజు

**శ్రీకాళహస్తి,జూలై 29 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలో పలు చోట్ల చోరీలకు పాల్పడ్డ దొంగను అరెస్టు చేసి ఆతనినుంచి రూ. 27 లక్షల విలువైన 248.7 గ్రాముల బంగారం స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్‌పి హార్షవర్ధన్‌రాజు మంగళవారం వివరించారు. నెల్లూరుకు చెందిన మీదూరి సునీల్ (29)ని నెల్లూరుటౌన్‌లోని వెంకటేశ్వరపురం, జనార్ధన్‌రెడ్డికాలనీ పెన్నానది బ్రిడ్జి దగ్గర అదుపులోకి తీసుకున్నట్లు వివరించారు. ఇతనిపై శ్రీకాళహస్తి టౌన్, నెల్లూరుటౌన్, బియన్ కండ్రిగ, నాయుడుపేట, గూడూరు పోలీసుస్టేషన్ పరిధిలో 9 కన్నపు నేరాలకు పాల్పడినట్లు ఎస్‌పి వివరించారు. ఇవికాక నెల్లూరు, తిరుపతిజిల్లాలో 28కేసుల్లో నిందితునిగా జైలుశిక్ష అనుభవించినట్లు నెల్లూరులో ఇతనిపై డిసి షీట్ ఉన్నట్లు తెలిపారు. మూడు మోటార్‌సైకిల్ దొంగతనాలు కేసులు ఉన్నట్లు వివరించారు. చెడు వ్యసనాలకు బానిసై రాత్రివేళల్లో తాళాలువేసిన ఇళ్ళను టార్గెట్ చేసుకొని బంగారం,విలువైన వస్తువుల్ని దొంగతనం చేసేందుకు అలవాటు పడ్డాడని ఎస్‌పి వివరించారు. ఈ కేసులను ఛేదించటంలో శ్రీకాళహస్తి డివైయస్‌పి నరసింహామూర్తి పర్యవేక్షణలో టౌన్ సిఐ డి.గోపి, తొట్టంబేడు ఎస్‌ఐ రామాంజనేయులు సిబ్బంది చాకచక్యంగా వ్యవహరించినట్లు ఎస్‌పి తెలిపారు. వారికి రివార్డులు ప్రకటించారు. వారిచొరవను ఎస్‌సి అభినందించారు.

## ఎపిలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి

### పార్లమెంట్‌లో ఎంపీ గురుమూర్తి ఆందోళన



**వెంకటగిరి, జూలై 29 ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో క్షీణించిన శాంతి భద్రతల అంశాన్ని వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ ఎంపీ మద్దిల గురుమూర్తి మంగళవారం మేటర్ అండర్ రూల్ 377 ద్వారా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. ఆంధ్రపదేశ్‌లో శాంతి భద్రతలు క్షీణించాయని, పరిస్థితి విషమంగా మారిందని, ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రమాదకరమైన దాడి జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. ఇందుకు ఉదాహరణగా ఈ సమావేశాలలో తనతో పాటు ఉండాల్సిన తన సహచరుడు, రాజంపేట ఎంపీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ పి.వి.మిథున్‌రెడ్డిని అక్రమ కేసులో అరెస్టు చేయడం గురించి ప్రస్తావించారు. ఇదొక్క సంఘటనే కాదని, ఇవన్నీ కుట్రల శ్రేణిలో భాగమని సభ దృష్టికి తీసుకెళ్లారు. ప్రతిపక్ష నాయకులను లక్ష్యంగా చేసుకోవడం, ప్రభుత్వంపై విమర్శలు చేసిన వారిని బెదిరించడం, పోలీసు యంత్రాంగాన్ని రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం, ఇవన్నీ రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్యలుగా భావించాలని ఎంపీ మద్దిల గురుమూర్తి కోరారు. ఇలాంటి చర్యలు ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరచడం మాత్రమే కాకుండా, న్యాయం, సమానత్వం, ప్రాతినిధ్య పరంగా పాలన అనే సూత్రాల ఉల్లంఘన అని ఆయన పేర్కొన్నారు. ఈ చర్యలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి, రాజ్యాంగం అమలులో ఉండేలా చర్యలు తీసుకోవాలి ఎంపీ కోరారు.

## మహిళల ఉచిత బస్సు సౌకర్యంలో భద్రతకు ప్రాధాన్యం

### ఏపిఎస్‌ఆర్టీసి జోనల్ ఛైర్మన్ పూలనాగరాజు

**తిరుపతిరవాణ,జూలై29ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో గత ఎన్నికల సమయంలో కూటమి పార్టీల నేతలు, సిఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం హామీ నెరవేరనుందని ఏపిఎస్‌ఆర్టీసి కడప జోనల్ మేనేజర్ పూలనాగరాజు తెలిపారు. ఇందుకోసం ఆగస్ట్ 15వతేదీ స్వాతంత్ర్యం దినోత్సవాన్ని శుభదినంగా ముఖ్యమంత్రి నిర్ణయించారన్నారు. రవాణాలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వినూత్నమన్నారు. పక్కరాష్ట్రాల్లో అమలవుతున్న విధానాన్ని మనరాష్ట్రంలో కూడా అమలుచేసే దిశగా కార్యాచరణ సిద్దమైందన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ,వారికోసం బస్సులు సకాలంలో నడపడం, ఇతరులకు అసౌకర్యం లేకుండా చూడటం ,ఆర్టీసి అధికారులు తీసుకోవాల్సిన ఏర్పాట్లుపై మంగళవారం ఉదయం తిరుపతిలో రవాణామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఆర్టీసి ఎండి ద్వారకాతిరుమల రావు, కడప జోనల్ ఛైర్మన్ పూలనాగరాజు, తిరుపతి జిల్లాప్రజా రవాణా అధికారి జగదీశ్, ఏపిఎస్‌ఆర్టీసి ప్రధాన కార్యాలయం నుండి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ ఎ.అప్పలరాజు, టి.చంగల్‌రెడ్డి, పి.చంద్ర శేఖర్, ఎనిమిది జిల్లాల ప్రజారవాణా అదికారులు,డిపో మేనేజర్లు పాల్గొన్నారు. ప్రస్తుతం ఆర్టీసి ప్రయాణీకులలో మహిళా ప్రయాణీకుల బాగం సుమారు 30నుండి 35శాతం వరకుఉ ందని, ఈ పథకం ప్రారంభం తరువాత సుమారు 60శాతం వరకు పెరిగే అంచనా వేస్తున్నామన్నారు.




ఉచిత ప్రయాణంపై సమీక్షిస్తున్న మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రానున్న ఆగస్ట్ 15నుండి అమలులోకి రానున్న ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని మహిళలకు పూర్తిగా లబ్ధిదాయకంగా మార్చేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి బస్సు షెడ్యూల్, రూట్ మ్యాపింగ్, టికెట్ విధానం, డిజిటల్ ట్రాకింగ్ వంటి అంశాలపై పూర్తి క్లారిటీ ఉండాలన్నారు. మహిళలకు భద్రతతోబాటు వినూత్న సౌకర్యాలు కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# ఆర్థికలోటు ఉన్నప్పటికి అభివృద్ధి సంక్షేమ పథకాలు

### మంత్రి కొల్లు రవీంద్ర



పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్యే తదితరులు

**కావలి (నెల్లూరు), జూలై 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రూ. 16 వేల కోట్లు ఆర్థిక లోపు వున్నప్పటికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రంలోని ప్రజలకు అభివృద్ధి,సంక్షేమ పథకాలను ముందుకు తీసుకువెల్తున్నట్లు రాష్ట్ర గనులు, భూగర్భ,ఎక్సైజ్ శాఖా మంత్రి కొల్లు రవీంద్ర తెలిపారు. మంగళవారం ఆయన కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్రాతో కలసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన నిర్వహించారు. తుమ్మలపెంట పంచాయితీలో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సుపరిపాలనలో తోలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలను పంచి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుమ్మలపెంట లోని పట్టపుపాళెం వద్ద రూ. 42.6 లక్షల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లకు, తుమ్మలపెంట పల్లిపాళెం వద్ద రూ. 44 లక్షల వ్యయంతో జల జీవన్ మిషన్ కింద త్రాగునీటి వసతికి, రూ. 27.4 లక్షల వ్యయంతో సీసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఓట్లూరు వద్ద రూ. 25 లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మాణం, రూ. 55 లక్షలతో వ్యయంతో రక్షిత మంచినీటి పథకం శంకుస్థాపనలు ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి, ఎమ్మెల్సీ బీదా రవిచంద్రలతో కలసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవింధ్ర మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన పలు హామిలలో పలు హామీలలో 95 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే ఫించన్లను పెంచి అరియర్స్‌తో పాటు ఒకే సారి ఫించన్‌దారులకు చెల్లించడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో 64 లక్షల మంది ఫించన్ దారులు వున్నారని, నెలకు రూ. 4వేలు ఫించన్ ఇచ్చే ఎకైక రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ వుందన్నారు. తల్లికి వందనం కింద కుటుంబంలో చదువుకుంటున్న పిల్లలందరికి ఇంటర్మీడియట్ వరకు రూ. 13 వేలు వంతున చెల్లించడం జరుగుతుందన్నారు. శాసనమండలి సభ్యులు బీదా రవిచంద్ర మాట్లాడుతూ మత్సకారుల సమస్యలు తెలిసిన వ్యక్తి మంత్రి కొల్లు రవింద్రా అని కోనియాడారు. తమ ప్రభుత్వ హాయంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు అత్యదిక నిధులతో సిసి రోడ్డు కూడా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.అవసరం మేరకు అంగన్వాడీ కేంద్రాలు తీసుకురావడం జరిగిందన్నారు. గ్రామీణ సమస్యలు తెలుసుకునేందుకు మంత్రి తుమ్మలపెంటకు వచ్చారని ఆయన తెలిపారు. ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి, మత్సకారుల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందన్నారు. స్థానిక ఎమ్మెల్యే దగ్గుమాటి వెంకట క్రిష్ణా రెడ్డి మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని సమస్యలను తెలుసుకోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయా లేదా అని తెలుసుకోని పథకాలు అందని వారికి అవి అందే విధంగా చర్యలు తీసుకునేందుకు ఈ కార్యక్రమం చెప్పట్టినట్లు తెలిపారు. ఓట్టూరు అంటే తనకు ప్రత్యేక అభిమానం అని ఆయన అన్నారు. ఈ రోజు సీసి రోడ్డుతో పాటు, మంచి నీటిని అందించే విదంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజులలో డ్రైనేజిలు కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, స్మశాన వాటికకు వెల్లే రోడ్లను పూర్తిగా వేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి రూరల్ మండల ఆధ్యక్షులు అవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ అలేఖ్య, బీదా గిరిదర్, పలగాటి శ్రీనివాసుల రెడ్డి, అప్కాబ్ మాజీ ఛైర్మన్ పాల్ శెట్టి,నూడా మాజీ డైరెక్టర్ పాలడగు రంగారావు, మాజీ జడ్‌పిటీసి సభ్యులు నాయుడు రాంప్రసాద్, టిడిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# పెట్టుబడులకు ఎపి అత్యంత సానుకూలం

### రాష్ట్రాభివృద్ధికి గ్రోత్ ఇంజిన్‌గా విశాఖ, కెప్పెల్, జీఐసీ, విల్మార్ ప్రతినిధులతో భేటీలో సిఎం చంద్రబాబు



సింగపూర్‌లో పారిశ్రామికవేత్త రాహుల్ కాలేతో చంద్రబాబు భేటీ

**విజయవాడ,జూలై 29,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రపంచంలో అత్యంత ఆధునీక సాంకేతికాభివృద్ధి సాధిస్తుందని సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.ఆర్దికాభివృద్ధికి పెట్టుబడిదారులకు ఏపీ అత్యంత సానుకూలమన్నారు. నగరాభివృద్ధి, వాణిజ్య సదుపాయాలు, మోలిక వసతుల రంగాల్లో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు పొందిన సింగపూర్‌కు చెందిన కెప్పెల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లిమ్ యాంగ్ వియ్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. సింగపూర్ లో మూడో రోజు పర్యటనలో భాగంగా సీఎం వివిధ పారిశ్రామిక దిగ్గజ కంపెనీలతో బేటీ అయ్యారు. అమరావతి నగర అభివృద్ధిలో కెప్పెల్ భాగస్వామ్యంపై ప్రధానంగా ఇరువురి మధ్య చర్చ జరిగింది. రాష్ట్రాభివృద్ధి కోసం విశాఖను గ్రోత్ ఇంజిన్‌గా మార్చే లక్ష్యంతో ఐటీ, వాణిజ్యం, గృహ నిర్మాణ రంగాల్లో ప్రాజెక్టుల అభివృద్ధికి కెప్పెల్‌ను ఆహ్వానించారు. అమరావతి నగర అభివృద్ధి, రాష్ట్రంలో రియల్ ఎస్టేట్, పరిశ్రమల రంగం అభివృద్ధి, మోలిక సదుపాయాల రంగాలలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలపై గవర్నమెంట్ ఆఫ్ సింగపూర్ ఇన్వెస్ట్ మెంట్ కార్పొరేషన్ (జీఐసీ) సంస్థ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ బ్రాన్ యోతోనూ ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. ఆంధ్రప్రదేశ్‌లోని విశ్వవిద్యాలయాలు, పరిశోధన సంస్థలతో ఏఐ సింగపూర్ భాగస్వామ్యంగా పని చేయడానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ఎస్‌ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎన్‌జీ జాన్ లిన్ విలిన్‌తోనూ సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఎయిర్ పోర్టుల నిర్మాణం, అభివృద్ధి ప్రణాళికలను జాన్ లిన్ విలిన్‌కు సీఎం వివరించారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎస్‌ఐఎ ఇంజినీరింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ తర్వలోనే రాష్ట్రానికి తమ కంపెనీ ప్రతినిధులను పంపిస్తామని చెప్పారు. అలాగే, విల్మార్ ఇంటర్నేషనల్ సంస్థ గ్రూప్ హెడ్ రాహుల్ కలేతో భేటీ అయిన ముఖ్యమంత్రి చంద్రబాబు... సమావేశంలో ఫుడ్ ప్రాసెసింగ్, ఎడిబుల్ ఆయిల్స్, అగ్రి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ వంటి రంగాల్లో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. రైతులకు విలువ ఆధారిత మార్కెట్‌ను కల్పించేందుకు ఫుడ్ ప్రాసెసింగ్‌లో సహకరించాలని ముఖ్యమంత్రి ప్రతిపాదించగా విల్మర్ టెక్నాలజీ అందుకు ఆసక్తి వ్యక్తం చేసింది. వైద్య, విద్య, పట్టణ ప్రణాళిక, పౌర సదుపాయాలు వంటి రంగాల్లో జీఐసీ పెట్టుబడులు పెట్టేలా అనువైన వాతావరణం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. డేటా సెంటర్లకు విశాఖ అత్యుత్తమమని సీఎం చంద్రబాబు సింగపూర్ లోని పారిశ్రామికవేత్తలకు స్పష్టం చేశారు. విశాఖలో ఐటీ కంపెనీల స్థాపనకు అవసరమైన ఎకో సిస్టంను ఇప్పటికే ఏర్పాటు చేశామని తెలిపారు. ఏపీలో పెట్టుబడి అవకాశాలపై జరిగిన రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ లో సీఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేశ్, టీజీ భరత్, నారాయణ, సింగపూర్‌కు చెందిన పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. డేటా సెంటర్ల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని సీఎం వివరించారు. అమరావతిలో దేశంలోనే తొలి క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేస్తున్నట్టు వెల్లడించారు. 2026 జనవరి నాటికల్లా ప్రారంభం అయ్యే క్వాంటమ్ వ్యాలీ ఎకో సిస్టమ్ లో సింగపూర్ కంపెనీల పెట్టుబడులకు అవకాశం ఉందన్నారు. సింగపూర్ కంపెనీలు క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలు పొందటంతో పాటు పరిశోధనలు చేయొచ్చని తెలిపారు. ఏపిలో పెట్టుబడులకు గల అవకాశాలను, ప్రభుత్వ పాలసీలను ఈ సందర్భంగా సీఎం వివరించారు.

# ఆగస్టు 2న అన్నదాత సుఖీభవ-పియం కిసాన్ నిధులు జమ

### ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్



అన్నదాత సుఖీభవ-పియం కిసాన్ నిధులు జమపై సమీక్షిస్తున్న ఏపీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

**విజయవాడ,జూలై29, ప్రభాతవార్తప్రతినిధి:** అర్హులైన రైతులందరికీ ఆగస్టు 2వ తేదీన అన్నదాత సుఖీభవ పియం కిసాన్ నిధులు జమ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ వెల్లడించారు. ఈ అంశంపై మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా సిఎస్ మాట్లాడుతూ రైతులకు ఆర్ధికంగా మరింత చేయూతను అందించే లక్ష్యంతో సూపర్ సిక్స్ కార్యక్రమంలో భాగంగా అర్హులైన ప్రతి రైతుకు ఏడాదికి 20వేల రూ.లు వంతున అన్నధాత సుఖీభవపియం కిసాన్ కింద సహాయం అందించడం జరుగుతోందని తెలిపారు.ఈపథకానికి సంబంధించి ఇంకా ఇకెవైసి మరియు ఎన్సిపిఐ మ్యాపింగ్ కానివారు వెంటనే సమీపంలోని రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఇకెవైసి మరియు మ్యాపింగ్ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని చెప్పారు. ఈపథకం అమలుకు ఇంకా మరో మూడు రోజులు వరకూ సమయం ఉన్నందున ఈరెండు అంశాలు పెండింగ్‌లో ఉన్న రైతులందరూ తప్పనిసరిగా రైతు సేవా కేంద్రాలను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈపథకం వర్తించలేదని రైతుల నుండి ఫిర్యాదులు వస్తుంటాయని కావున వాటిపై రెవెన్యూశాఖ అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని సిఎస్ ఆదేశించారు.దీనిపై గురువారం నిర్వహించే కలక్టర్ల వీడియో సమావేశంలో కూడా చర్చించడం జరుగుతుందని సిఎస్ విజయానంద్ పేర్కొన్నారు. అంతకు ముందు వ్యవసాయశాఖ సంచాలకులు ఢిల్లీ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఈపథకం అమలుకు సంబంధించిన వివరాలను తెలియజేస్తూ ఈపథకం కింద లబ్ది పొందాలంటే ఇకెవైసిలో నమోదు తప్పనిసరని స్పష్టం చేశారు. ఈసమావేశంలో రాష్ట్ర వ్యవసాయ, పశుసంవర్ధక,మత్స్యశాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, ఆర్థిక శాఖ కార్యదర్శి వి.వినయ్ చంద్,అదనపు సిసిఎల్‌ఏ ప్రభాకర్ రెడ్డి,ఆర్టీజిఎస్ సిఇఒ ప్రఖర్ జైన్,యుబిఐ ఎజియం శ్రీనివాస్ పాల్గొన్నారు.అలాగే వర్చువల్ గా సిసిఎల్‌ఏ జయలక్ష్మి,సియం కార్యదర్శి రాజమౌళి, పలువురు బ్యాంకరులు పాల్గొన్నారు.

**విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల పనులు నిర్ధిష్ట సమయానికి పూర్తి చేయాలి**

రాష్ట్ర విద్యుత్ అవసరాలు పెరుగుతున్న నేపథ్యంలో, విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టుల కార్యనిర్వహణ సామర్థ్యం, నిర్దిష్ట సమయానికి పనులను పూర్తి చేయటం , ఆర్థిక నిర్వహణ వంటివి అత్యంత కీలకమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె విజయానంద్ పేర్కొన్నారు. విజయవాడలోని విద్యుత్ సౌధాలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఏ పీ జెన్కో , ఏపీపీడీసిఎల్ ప్రాజెక్టుల పురోగతి, విద్యుత్ ఉత్పత్తి పనితీరును సిఎస్ సమీక్షించారు. ఈ సమావేశంలో ఏపీట్రాన్స్కో జెఎండీ కీర్తి చెకూరి,ఏపీజెన్కో డైరెక్టర్లు పి. అశోక్ కుమార్ రెడ్డి, శ్రీ ఎం. సుజయ కుమార్, ఏపీట్రాన్స్కో డైరెక్టర్లు ఏకేవీ భాస్కర్, శ్రీ జె.వి. రావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎస్ మాట్లడుతూ ఏపీజెన్కో, ఏపీపీడీసిఎల్ సంస్థలు 2025 ఆర్థిక సంవత్సరంలో థర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో 10 వృద్ధిని నమోదు చేసాయని, గత ఆర్థిక సంవత్సరంలో 32,219 మిలియన్ యూనిట్ల (లీగ్) ఉత్పత్తి ఉండగా, ఈ ఆర్థిక సంవత్సరంలో అది 35,547 మిలియన్ యూనిట్లకు చేరిందని వెల్లడించారు. జల విద్యుత్ ఉత్పత్తిలో 95 వృద్ధి నమోదు కావడాన్ని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రశంసించారు. ఇదే స్పూర్తి తో విద్యుత్ ఉత్పత్తి కొనసాగించేలా సమర్ధవంతమైన ప్రణాళిక, సమయపాలనలో విద్యుత్ ప్లాంట్ల నిర్వహణ చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు. ప్రతి ఉత్పత్తి కేంద్రం తన అత్యధికంగా ఉత్పత్తి చేసిన స్థాయిని బెన్చ్‌మార్క్‌గా తీసుకుని, అలాంటి రికార్డును కొనసాగించేందుకు కోసం కృషి చేయాలని సూచించారు.

## హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌తో లబ్దిదారులకు ఇబ్బందులు

**చంద్రగిరి/పాకాల, జూలై 29 ప్రభాతవార్త:** రేషన్ కార్డులో హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌తో లబ్దిదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రేషన్ కార్డుల్లో తలెత్తుతున్న సాంకేతిక లోపాలను సరి దిద్దడంలో ప్రభుత్వం మీనమేషాలు లెక్కిస్తుండటంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరుపేదలు రేషన్ బియ్యం అందుకోలేక పడుతున్న ఇబ్బందులను వివరిస్తూ ప్రత్యేక కథనం. వైసిపి అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో (2019 -2024) ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థ అనేక మార్పులు తీసుకువచ్చినప్పటికీ నాటి సచివాలయ యంత్రాంగం, వాలంటీర్ల నిర్లక్ష్యవైఖరితో ప్రజలు నేటికీ ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అధికారం మారినప్పటికీ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో తమ ఇబ్బందులు ఏ మాత్రం తొలగించడం లేదని లబ్దిదారులు వాపోతున్నారు. గత వైసిపి ప్రభుత్వ పాలనలో రేషన్ కార్డుల్లో ఈకెవైసి, హౌస్ హోల్డ్ మ్యాపింగ్, సిక్స్ స్టెప్, విధానాన్ని తీసుకురావడం ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలందించతలపెట్టినప్పటికీ ఆచరణలో అనేక వైఫల్యాలను లబ్దిదారులు ఎదుర్కొంటున్నారు. వేర్వేరు ప్రాంతాలలో వుంటున్న కుటుంబ సభ్యులను ఒకే కార్డులో మ్యాపింగ్ చేయడంతో వాటిని తొల గించడం నేటికీ సాధ్యపడలేదు. గత ప్రభుత్వ పాలనలో పించన్ల కోసం, రైతు భరోసా కోసం ఇష్టారాజ్యంగా ఒకే కుటుంబంలో అనేక రేషన్ కార్డులు మంజూరు చేసుకున్నారు. ఇందుకు కొంత మంది వాలంటీర్లు తమ హవా కొనసాగించారనే ఆరోపణలు వున్నాయి.

# బిజెపిని బలోపేతం చేయడమే ధ్యేయం

### రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్



కర్నూలు జిల్లా కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న పివిఎన్ మాధవ్

**కర్నూలు విద్య, జూలై 29, ప్రభాతవార్త:** రాష్ట్రంలో బిజెపి బలోపేతమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ పేర్కొన్నారు. కర్నూలు జిల్లా పర్యటనలో ఆయన పాల్గొని నగరంలోని స్టేడియం వద్ద వాకర్స్‌తో ఛాయ్ పే చర్చ నిర్వహించారు. స్థానికులు మాధవ్‌తో కలిసి టీ తాగుతూ అనేక సమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు. దేశ ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో దేశంలోని అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఆయన తెలిపారు. చిన్న సమస్యలే పెద్ద యుద్దానికి దారితీస్తాయని అదేవిధంగా చిన్నమార్పులతో పెద్ద విజయాలు సాధిస్తామని బిజెపి బలోపేతానికి చిన్న చిన్న మార్పులతో ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నా మని మాధవ్ తెలిపారు. ఈసందర్భంగా బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ బిజెపి జెండా గ్రామ గ్రామాన ఎగరాలి, ప్రపంచంలో ఏవరు సాధించని ఘనత బిజెపి సాధించిందన్నారు. వాజ్‌పేయి, నరేంద్రమోడీలు సాధారణ కుటుం బాల నుంచి వచ్చి దేశ ప్రధానులయ్యారంటే బిజెపి ఘనతే. నాలాంటి వాళ్లు రాష్ట్ర అధ్యక్షులు కావడం బిజెపిలోనే సాధ్యం. 21 రాష్ట్రాల్లో భాగస్వామ్య పార్టీలతో కలిసి బిజెపి సిఎంలు ఉన్నారు. ప్రపంచమంతా నరేంద్రమోడీని ఆదర్శంగా తీసుకుంటున్నారు. వివిధ దేశాల్లో ఉన్న భారతీయ మూలాలు ఉన్న వారు సగర్వంగా బ్రతికేలా మోడీ చేశారు. ఆర్థికంగా భారత్ 11వ స్థానంలో ఉండగా మోడీ ప్రధాని అయ్యాక నాల్గవ స్థానానికి చేరింది. భారత్ మేక్ ఇన్ ఇండియాగా మారి ఎగుమతిస్థాయికి చేరింది. గత ప్రభుత్వం పంచాయితీ నిధులు దారి మళ్లించిందని కూటమి ప్రభుత్వం వచ్చాక నేరుగా పంచాయితీలకు నిధులు వస్తున్నాయి. రాయలసీమ డిక్లరేషన్ అమలుచేస్తామని, శ్రీబాగ్ ఒప్పందం ప్రకారం హైకోర్టు కర్నూలు ఏర్పాటు చేయాల్సిందింది. రాయలసీమపై ప్రత్యేక అలోచన చేయాలని బిజెపి కోరింది. రాయలసీమ సాగునీటిప్రాజెక్టులు, పరిశ్రమలు కూటమి ప్రభుత్వం మాత్రమే చేయగలదు. తుంగభద్ర ఎల్ఎల్‌సి నుండి లక్షా యాభై వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉండగా 70వేల ఎకరాలకు మాత్రమే నీరు అందుతుంది. అరాచక పాలనకు చరమగీతం పాడి కూటమిని గెలిపించారు. టెంపుల్ టూరిజం అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఎమ్మెల్యే పార్థసారధి, బిజెపి జిల్లా అధ్యక్షులు రామకృష్ణలు పాల్గొన్నారు.

# పాక్‌ను వెనకేసుకొస్తే మీకేమొస్తుంది?





## విపక్షాలకు చురకలు వేసిన అమిత్‌షా

**న్యూఢిల్లీ,జూలై 29:** పహల్గాంలో పర్యాటకులను ఉగ్రవాదులు మతం అడిగి మరీ కాల్చి చంపారని కేంద్ర హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో వెల్లడించారు. ఇది అత్యంత దారుణమని ఆయన వ్యాఖ్యానించారు. ఉగ్రదాడి జరిగిన వెంటనే భద్రతాబలగాలు అప్రమత్తమయ్యాయని, ఉగ్రవాదుల కోసం వేట ప్రారంభించడంతో పాటు వారు దేశం దాటకుండా ఎక్కడికక్కడ చర్యలు చేపట్టాయని తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌పై లోక్ సభలో చేపట్టిన చర్చలో హోంమంత్రి అమిత్ షా ఈ రోజు మాట్లాడారు. పహల్గామ్ ఉగ్రవాదులను తుదముట్టించేందుకు 'ఆపరేషన్ మహదేవ్' చేపట్టినట్లు వివరించారు. ఈ నెల 22న ఉగ్రవాదుల ఆచూకీ తెలిసిందని, దాచిగామ్ సమీపంలోని మహదేవ్ కొండల్లో ఉగ్రవాదులు దాక్కున్నట్లు గుర్తించామని చెప్పారు. దీంతో మహదేవ్ కొండల్లో గాలింపు చర్యలు చేపట్టి పహల్గాం ఉగ్రదాడి సూత్రధారి సులేమాన్ షా తో పాటు ముగ్గురు ఉగ్రవాదులను మన బలగాలు హతమార్చాయని వివరించారు. ఈ క్రమంలోనే తన ప్రసంగానికి పదేపదే అడ్డువస్తున్న ప్రతిపక్ష ఎంపిలకు అమిత్ షా చురకలంటించారు. సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్‌నుద్దేశించి.. 'ఉగ్రవాదుల మతం చూసి బాధపడొద్దు' అంటూ కౌంటర్ ఇచ్చారు. పాకిస్థాన్‌ను వెనకేసుకు వస్తే మీకు ఏమొస్తుందంటూ ప్రతిపక్ష ఎంపీలను నిలదీశారు. పాకిస్థాన్‌తో మీరు చర్చలు జరుపుతారా అని నిలదీశారు. కాంగ్రెస్ సీనియర్ నేత చిదంబరం ఇటీవలి వ్యాఖ్యలను గుర్తుచేస్తూ.. పాక్‌ను రక్షిస్తే మీకు ఏమొస్తుందని ప్రశ్నించారు. ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని తాము వెల్లడిస్తే ఆధారమేంటని చిదంబరం ప్రశ్నిస్తున్నారని షా గుర్తుచేశారు. ఉగ్రవాదుల దగ్గర పాకిస్థాన్‌లో తయారైన చాక్లెట్లు దొరికాయని షా తెలిపారు. ప్రతిపక్ష ఎంపీలు పాకిస్థాన్‌ను ఎందుకు వెనకేసుకు వస్తున్నారని హోంమంత్రి నిలదీశారు. పహల్గాం ఉగ్రవాదులను మట్టుబెడితే దేశ ప్రజలతో పాటు ప్రతిపక్ష నేతలూ హర్షం వ్యక్తం చేస్తారని తాము భావించినట్లు అమిత్ షా పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం ప్రతిపక్ష ఎంపీల ప్రశ్నలు, చర్చలో వారి ప్రవర్తన చూస్తుంటే ఉగ్రవాదులను తుదముట్టించడం వారికి ఎలాంటి సంతోషాన్నికలిగించలేకపోయినట్లు తెలుస్తోందని అమిత్ షా ఆరోపించారు.

**అమిత్‌షా ప్రసంగానికి ప్రధానిమోడీ కితాబు!**

ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో చేసిన ప్రసంగంపై ప్రధాని నరేంద్ర మోడీ స్పందించారు. ఉగ్రవాదులను ఏరివేయడంలో ఆపరేషన్ మహదేవ్, ఆపరేషన్ సిందూర్‌కీలకపాత్ర పోషించాయని ప్రధాని అన్నారు.

ఆపరేషన్ సిందూర్, ఆపరేషన్ మహదేవ్ గురించి హోంమంత్రి అమిత్ షా లోక్‌సభలో సుదీర్ఘ వివరణ ఇచ్చారని ప్రధాని మోడీ చెప్పారు. దేశ భద్రతపై భరోసా కల్పించేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన తన ప్రసంగంలో సవివరంగా చెప్పారని ట్వీట్ చేశారు. అంతకుముందు లోక్‌సభలో అమిత్ షా ప్రసంగిస్తూ ప్రతిపక్షాల తీరుపై ధ్వజమెత్తారు. దేశం అభివృద్ధి చెందకపోవడానికి, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్ ఉనికికి నెహ్రూనే కారణమని ఆరోపించారు. 1948లో భారత సైనిక దళాలు పీవోకేను చేజిక్కించుకునే స్థానంలో ఉన్నప్పటికీ అప్పటి ప్రధాని ఏకపక్షంగా కాల్పుల విరమణ ప్రకటించడంవల్ల ఆ అవకాశం చేజారిపోయిందని అమిత్ షా విమర్శించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్‌కూడా నెహ్రూ చర్యలను వ్యతిరేకించారని గుర్తుచేశారు. తూర్పు పాకిస్థాన్ విమోచన యుద్ధం సమయంలోనూ పిఒకెను దక్కించుకునే అవకాశం వచ్చినప్పటికీ అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దాన్ని చేజార్చుకుందని అన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతామండలి లో భారత్ శాశ్వత సభ్యత్వాన్ని పొందలేకపోవడానికి కూడా నెహ్రూనే కారణమని అమిత్ షా ఆరోపించారు. నెహ్రూ నిర్ణయాలవల్లే మనకు ఇంకా భద్రతా మండలిలో శాశ్వత స్థానం దక్కలేదని చెప్పారు. యూఎన్‌ఎస్‌సిలో శాశ్వత సభ్యత్వం కోసం మోడీ నేతృత్వంలోని తమ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోందని తెలిపారు. దేశంపై ఉగ్రవాదులు కుట్రలకు పాల్పడుతుంటే చూస్తూ కూర్చోవడానికి ప్రస్తుతం ఉన్నది మన్మోహన్ సింగ్ ప్రభుత్వం కాదని, మోడీ ప్రభుత్వమని అమిత్ షా వ్యాఖ్యానించారు



## బీహార్ 'సర్'లో తప్పులుంటే జోక్యం తప్పదు..

### ఇసిని హెచ్చరించిన సుప్రీం కోర్టు

**పాట్నా, జూలై 29:** కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో బీహార్ ఓటర్ల జాబితాను సవరిస్తోంది. అయితే ఈ సవరణ పేరుతో భారీగా ఓట్లను తొలగిసున్నారని, ఓటు నిలుపుకోవడం కోసం, కొత్తగా ఓటు హక్కు కోసం పౌరులు చూపించాల్సిన డాక్యుమెంట్ల జాబితాలో ఆధార్‌కార్డు, ఓటర్ ఐడి కార్డులను చేర్చలేదని పలువురు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. ఈ పిటిషన్‌లపై సుప్రీంకోర్టు విచారణ జరుపుతోంది. ఓటర్ల జాబితాను స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పేరుతో సవరించేందుకు కేంద్ర ఎన్నికల సంఘానికి అధికారం ఉన్నదని, ఇసి చట్టప్రకారం పనిచేస్తుందని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది.

అయితే ఈ సవరణ లక్ష్యం భారీగా కొత్తఓటర్లను జాబితాలో చేర్చ డమే ఉండాలిగానీ, భారీగా ఓటర్లను జాబితా నుంచి తొలగించడం ఉండకూడదని వ్యాఖ్యానించింది. భారీగా ఓట్లు తొలగింపునకు గురైతే మాత్రం తాము జోక్యం చేసుకుంటామని స్పష్టం చేసింది. బీహార్ ఓటర్ల జాబితా సవరణను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌లపై వచ్చే నెల 12, 13 తేదీల్లో విచారిసా _మని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ బాగ్చిలతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 1న ఎన్నికల కమిషన్ సవరించిన ఓటర్ల జాబితాను ప్రచురించనుందని, పాత జాబితాలోఉన్న అనేకమందిఓటర్లను ఈ జాబితా నుంచి తొలగించారని, దాంతో వారంతా తమ ఓటు హక్కును కోల్పోనున్నారని పిటిషనర్లు సుప్రీంకోర్టుకు తెలిపారు.

దానిపై కోర్టు స్పందిస్తూ.. సవరించిన ఓటరు జాబితాలో ఏవైనా తప్పులను గుర్తిస్తే ఆధారాలతోసహా తమ దృష్టికి తీసుకురావాలని పిటిషనర్లకు సూచించింది. మీరు భయపడుతున్నట్లుగా పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపు జరిగితే వెంటనే తాము జోక్యం చేసుకుంటామని హామీ ఇచ్చింది. జాబితాలో అవకతవకలు ఉంటే ఆగస్టు 8లోగా పిటిషనర్లు తమకు లిఖితపూర్వకంగా తెలియజేయాలని ధర్మాసనం సూచించింది. అదేవిధంగా వెరిఫికేషన్ డాక్యుమెంట్ల లిస్టులో ఆధార్‌కార్డు, ఓటర్‌ఐడికి చోటు కల్పించాలని ఇసిని ఆదేశించింది.



## స్ట్రెచర్‌పై రక్తమోడుతున్న రోగి గాఢనిద్రలో డాక్టర్

**మీరట్,జూలై 29:** ఉత్తరప్రదేశ్ మీరట్‌లో విషాదఘటన చోటు చేసుకుంది. ఓ వైద్యుడి నిరక్ష్యాన్లికి నిండు ప్రాణం బలైపోయింది. సమయానికి వైద్యం అందకపోవడంతో తీవ్ర రక్తస్రావంతో అతడు ప్రాణాలు కోల్పోయాడు. సోమవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో సునీల్ అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. అతడిని కుటుంబ సభ్యులు లాలా లజపతిరాయ్ మెమోరియల్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే, ఆ సమయంలో విధుల్లో ఉన్న జూనియర్ డాక్టర్ వైద్యం చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. ఏసి వేసుకొని నిద్రపోయాడు. బాధితులు ఎంత వేడుకున్నా నిద్రలేవలేదు. దీంతో రాత్రంతా సునీల్ ఎమర్జెన్సీ వార్డులోని స్ట్రెచర్‌పైనే రక్తస్రావంతో అల్లాడిపోయాడు. చివరికి ప్రాణాలు కోల్పోయాడు. వైద్యుడు ఏసి ముందు టేబుల్ మీద కాలు పెట్టుకుని నిద్రిస్తున్న వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారింది. అతడి సమీపంలోనే సునీల్ స్ట్రెచర్‌పై నొప్పిని తట్టుకోలేక అల్లాడుతూ కనిపించాడు. ఇవాళ ఉదయం 7 గంటల సమయంలో అతడు ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది. ఈ ఘటనపై లాలా లజపతిరాయ్ మెమోరియల్ మెడికల్ కాలేజీ ఉన్నతాధికారులు తీవ్రంగా స్పందించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆ జూనియర్ రెసిడెంట్ డాక్టర్ భూపేశ్ కుమార్ రాయ్‌ను విధుల నుంచి సస్పెండ్ చేశారు.

## గాల్లో ఇంజిన్ వైఫల్యంతో పైలట్ల మేడే కాల్..

### ఇంధనం ఖాళీచేసి సురక్షితంగా ల్యాండ్ అయిన విమానం

**డల్లాస్,జూలై 29:** యునైటెడ్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ 7878 డ్రీమ్‌లైనర్ గాల్లో ఉండగానే ఇంజిన్ విఫలం కావడంతో పైలట్ మేడే కాల్ ప్రకటించాడు. వాషింగ్టన్ డల్లాస్ ఎయిర్‌పోర్టు నుంచి బయలుదేరిన విమానం 5 వేల అడుగుల ఎత్తుకు చేరుకున్న తర్వాత ఎడమవైపు ఇంజిన్ విఫలైమంది. దీంతో వెంటనే అత్యవసర పరిస్థితిని ప్రకటించిన సిబ్బంది.. అది సురక్షితంగా వెనక్కి మళ్లించేందుకు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్ (ఎటిసి)కి సమాచారం ఇచ్చారు. అనంతరం ఇంధనం ఖాళీ చేయడానికి దాదాపు 3 గంటల పాటు విమానం గాల్లోనే చక్కర్లు కొట్టింది. ఇంధనం ఖాళీ అయిన తర్వాత సురక్షితంగా ల్యాండ్ చేశారు. జులై 25న జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.

## 'ఉగ్రవాదుల అంతంతో మాకు కొంత న్యాయం జరిగింది'

**ముంబయి,జూలై 29:** పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన సంతోష్ జగ్దాలే భార్య ప్రగతి జగ్దాలే ముగ్గురుఉగ్రవాదుల హతంపై స్పందించారు. ఆ ముగ్గురు ఉగ్రవాదులను మట్టుబెట్టడంతో తమకు కొంత న్యాయం జరిగిందని అన్నారు. భారత సైన్యానికి ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. గడిచిన మూడు నెలలుగా తాను ఎంతక్షోభను అనుభవిస్తున్నానో మాటల్లో చెప్పలేనని ఉబికివస్తున్న దుఃఖాన్ని ఆపుకుంటూ గద్గదస్వరంతో చెప్పారు. నువ్వు పహల్గాంకు ఎందుకు వెళ్లావు? నువ్వు తప్పకుండ ఇంటికి తిరిగి రావాలి'అని తాను తరచూ ఆయన ఫొటోతో మాట్లాడుతున్నానని మీడియా ప్రతినిధులతో చెబుతూ ప్రగతి జగ్దాలే ఏడ్చారు.

## ఆకస్మికంగా కాల్పుల విరమణ దేనికి?

### లోక్‌సభలో సిందూర్‌పై చర్చలో ఎంపి అఖిలేష్ యాదవ్



**న్యూఢిల్లీ,జూలై 13:** విజయవంతంగా మిలటరీ ఆపరేషన్ నిర్వహించి అకస్మాత్తుగా కాల్పుల విరమణ జరపడం వెనుక లాజిక్ ఏమిటని సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ కేంద్రాన్ని నిలదీశారు. పాకిస్థాన్‌కు గట్టి సందేశం ఇచ్చే అవకాశాన్ని వదులుకున్నారని, వాళ్లకు ఒక గుణపాఠం చెప్పి ఉండాల్సిందని అన్నారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడిపై లోక్ సభలో రెండో రోజు మంగళవారం జరిగిన ప్రత్యేకచర్చలో అఖిలేష్ మాట్లాడారు. ముందుగా ఇండియన్ ఆర్మీకిధన్యవాదాలు తెలియజేస్తున్నా. ప్రపంచంలోనే మన ఆర్మీ ముందంజలో ఉంది. వారి ధైర్యసాహసాలకు అందరం గర్విస్తున్నాం. ఆర్మీ ఈ ఆపరేషన్ చేపట్టినప్పుడు పాకిస్థాన్ ఉగ్రవాద స్థావరాలపై విరుచుకుపడింది. దీనితో పాటు పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లను ధ్వంసం చేసింది. ఛానెల్స్ చూస్తున్నప్పుడు కరాచీ మనది, లాహోర్ మనది, ఇప్పుడు పాక్ కూడా మనదే అనిపించింది. అలాంటి తరుణంలో ప్రభుత్వం ఎందుకు ఆపరేషన్‌ను వెనక్కి లాగిందనేది తెలుసుకోవాలనుకుంటున్నాం. కాల్పుల విరమణ ప్రకటనకు కారణం ఏమిటి, ప్రభుత్వమే ప్రకటన చేస్తుందని అంతా ఆశించాం. కానీ వాళ్లకున్న లోతైన మిత్రత్వం కారణంగా ప్రభుత్వం వాళ్ల మిత్రుడిని కాల్పుల విరమణ ప్రకటన చేయమని అడిగింది అని పరోక్షంగా తానే యుద్ధాన్ని ఆపానంటూ డొనాల్డ్‌ట్రంప్ ప్రకటించుకోవడాన్ని ప్రస్తావించారు. నిర్లక్ష్యంకారణంగానే అమాయకులైన ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పహల్గాం ఉగ్రదాడి నిరూపిస్తోందని అఖిలేష్ విమర్శించారు. దేశాన్ని పాలించేందుకు ప్రజల భావోద్వేగాలను తమకు ప్రయోజనకారిగా ప్రభుత్వం మార్చుకుంటోందని ఆరోపించారు. ఆపరేషన్ మహదేవ్ టైమింగ్‌నుకూడా అఖిలేష్ ప్రశ్నించారు. ఉగ్రవాదులు హతమైనందుకు మాకు సంతోషమే. కానీ దీనిని ప్రతిచోటా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటున్నది ఎవరు, సపోర్ట్ అవసరమైనప్పుడు అన్ని రాజకీయ పార్టీలు మీతో కలిసివచ్చాయి.

అదలా ఉంచితే, ఎన్‌కౌంటర్ నిన్ననే ఎందుకు జరిగింది, టెక్నాలజీ గురించి మీకు అంతగా తెలిసినప్పుడు పుల్వామాలో ఆర్డీఎక్స్‌ను తీసుకెళ్తున్న వాహనాన్ని ఇంతవరకూ ఎందుకు పట్టుకోలేదు ఇవాల్టికీ బిజెపి అనుకుంటే పుల్వామాకి ఏ మార్గం గుండా వాహనం వచ్చిందో తెలుసుకోగలదని అఖిలేష్ అన్నారు.

## కన్వరియాల బస్సు.. గ్యాస్ సిలిండర్ల ట్రక్కు ఢీ

### 18 మంది మృతి, మరికొందరికి తీవ్ర గాయాలు

**దేవఘర్,జూలై 29:** జార్ఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కన్వరియాలతో వెళ్తున్న బస్సు గ్యాస్ సిలిండర్ల వాహనాన్ని ఢీకొన్నది. మంగళవారం ఉదయం 4.30 నిమిషాలకు దేవఘర్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 18 మంది మృతిచెందారని బిజెపి ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు. దుమ్కా జోన్ ఐజీ శైలేంద్ర కుమార్ సిన్హా మాట్లాడుతూ.. 32 సీట్లు ఉన్న బస్సులో కన్వరియాలు వెళ్తున్నట్లు తెలిపారు. మోహన్‌పురా పోలీసుస్టేషన్ పరిధిలోని జామునియా అటవీ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ డిప్యూటీ ఎస్పీ లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదంలో కనీసం 9 మంది మృతిచెందారని, గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు.తన లోక్‌సభ నియోజకవర్గం దేవఘర్‌లో శ్రావణమాసం సందర్భంగా కన్వర్ యాత్ చేస్తున్న 18 మంది భక్తులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్లు ఎంపీ దూబే తెలిపారు. గాయపడ్డవారిని తొలుత మోహన్‌పుర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు, ఆ తర్వాత దేవఘర్ సదర్ ఆస్పత్రికి తరలించారు. ప్రమాదంలో కనీసం 20 మంది యాత్రికులకు తీవ్ర గాయాలైనట్లు చెబుతున్నారు.

## చిదంబరంజీ.. పాక్‌ను ఎందుకు కాపాడాలనుకుంటున్నారు?

### లోక్‌సభలో అమిత్‌షా గుస్సా

**న్యూఢిల్లీ, జూలై 29:** పహల్గాం దాడిల్లో 26 మందిని బలిగొన్న ఉగ్రవాదులు స్వదేశీ వ్యక్తులంటూ కాంగ్రెస్ నేత పి.చిదంబరం చేసిన వ్యాఖ్యలపై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా తీవ్రంగా స్పందించారు. ఆయన పాకిస్థాన్‌ను రక్షించేందుకు ప్రయత్నిస్తున్నట్లు ఉందని వ్యాఖ్యానించారు. ఆ ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ తమ వద్ద ఉన్నాయని షా స్పష్టం చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌పై లోక్‌సభలో రెండో రోజు చర్చ కొనసాగుతోంది. ఈ చర్చ సందర్భంగా ఇవాళ అమిత్ షా మాట్లాడారు. ఈ మేరకు కీలక ప్రకటన చేశారు. పహల్గాం దాడికి ఆపరేషన్ మహదేవ్ ద్వారా ప్రతీకారం తీర్చుకున్నట్లు ప్రకటించారు. ఈ ఆపరేషన్ ద్వారా పహల్గాం దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను హతమార్చినట్లు సభలో ప్రకటించారు. ఇక ఈ సందర్భంగా దాడికి పాల్పడిన ఉగ్రవాదులు పాకిస్థాన్‌కు చెందిన వారేనని రుజువు చేసే ప్రూఫ్స్ ఉన్నాయని వెల్లడించారు. 'చిదంబరం జీ నిన్న ఓ ప్రశ్న లేవనెత్తారు. ఉగ్రవాదులు పాకిస్థాన్ నుంచి వచ్చారని రుజువు ఏమిటని? అడుగు తున్నారు. ఆయన ఎవరిని కాపాడాలనుకుంటున్నారు? పాకిస్థాన్‌ను సమర్థించడం ద్వారా ఆయనకు ఏం వస్తుంది? ఆపరేషన్ మహదేవ్‌లో హతమైన ముగ్గురు పాక్‌కు చెందిన ఉగ్రవాదులే. అందుకు సంబంధించిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయి.

వారి దగ్గర పాక్‌లో తయారైన చాక్లెట్లు దొరికాయి. ఆ ముగ్గురి ఉగ్రవాదుల ఓటర్ వివరాలూ ఉన్నాయి. చిదంబరం పాక్‌కు క్లీన్‌చిట్ ఎందుకుఇచ్చారు..? పాకిస్థాన్‌ను కాపాడేందుకు వారు చేస్తున్నకుట్రను 130 కోట్ల మంది ప్రజలు చూస్తున్నారు' అంటూ అమిత్ షా ఆగ్రహం వ్యక్తం చేశారు.

## పాక్ అణు బెదిరింపులకు భారత్ బెదరదు.. అదరదు!

### రాజ్యసభలో రాజ్‌నాథ్‌సింగ్



**న్యూఢిల్లీ,జూలై 29:** ఆపరేషన్ సింధూర్‌పై ఇవాళ రాజ్యసభలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌చర్చను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాకిస్థాన్ చేపడుతున్న అణ్వాయుధ బెదిరింపులకు భారత్ తలవంచదు అని పేర్కొన్నారు. ఎటువంటి యుద్ధ వ్యూహాలనైనా తిప్పికొడుతుందన్నారు. ఉగ్రవాదానికి భారత్ వ్యతిరేకమన్న ఉద్దేశాన్ని చాటేందుకు ఆపరేషన్ సింధూర్ సంకేతంగా నిలుస్తుందని, కానీ గత ప్రభుత్వాలు దశాబ్ధాల క్రితమే ఇలాంటి చర్యలను చేయాల్సి ఉండే అని అన్నారు.

ఒకవేళ పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని రూపుమాపాలనుకుంటే, ఆ దేశానికి సహకారం అందించేందుకు భారత్ సిద్ధంగాఉన్నట్లు ఆయన తెలిపారు. భారత్, పాకిస్థాన్ దేశాలు ఒకేసారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటాయని, కానీ పాకిస్థాన్‌ను ఉగ్రవాద కేంద్రంగా భావిస్తున్నారని, ఇండియాను మాత్రం ప్రజాస్వామ్యానికి తల్లిగా భావిస్తున్నట్లు ఆయనచెప్పారు. ఉగ్రవాదం నుంచి ఎటువంటి విప్లవం పుట్టదు అని, దాని వల్ల కేవలం విధ్వంసం, ద్వేషమే మిగులుతుందన్నారు. ఉగ్రవాదులేమీ ఫ్రీడం ఫైటర్లు కాదన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ఎన్ని యుద్ధ విమానాలను కోల్పోయిదన్న విషయాన్ని విపక్షాలు ఎందుకు అడగడం లేదన్నారు. కానీ భారతీయ యుద్ధ విమానాల గురించి మాత్రమే ప్రశ్న వేస్తోందని విమర్శించారు. ఏదోఒకరోజు పీవోకే ప్రజలు ఇండియాతో కలుస్తారని, భారతీయులమని చెప్పుకునేందుకు వాళ్లు గర్వపడుతారని రాజ్‌నాథ్ అన్నారు. ఆపరేషన్ సిందూర్‌కు కేవలం కామా మాత్రమే పెట్టామని, ఫుల్ స్టాప్ పెట్టలేదన్నారు. కాల్పుల విరమణకు ఎందుకు అంగీకరించారని వస్తున్న ఆరోపణలపై స్పందిస్తూ.. ఆపరేషన్ సింధూర్ లక్ష్యం కేవలం పాకిస్థాన్‌ను శిక్షించడమే అని, కానీ ఆ దేశంపై యుద్ధం చేయడం తమ ఉద్దేశం కాదన్నారు.

పాకిస్థాన్‌లో ఉన్న 9 ఉగ్ర స్థావరాలపై ఇండియా దాడి చేసిందని, ఆ దాడిలో ఒక్క పాకిస్థానీ పౌరుడు కూడా మరణించలేదని మంత్రి రాజ్‌నాథ్ పేర్కొన్నారు. మరో వైపు లోక్‌సభలో హోంశాఖ మంత్రి అమిత్ షా చేసిన ప్రసంగంపై ప్రధాని మోడీ తన ఎక్స్ అకౌంట్లో ట్వీట్ చేశారు. ఆపరేషన్ సింధూర్, ఆపరేషన్ మహదవ్‌పై ఆ ప్రసంగంలో పూర్తి వివరాలు ఉన్నట్లు పేర్కొన్నారు.

## ఉక్రెయిన్ జైలుపై రష్యా వైమానిక దాడులు

### 17 మంది మృతి.. 80 మందికి గాయాలు

**కీవ్, జూలై 29:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య పోరు కొనసాగుతోంది. తాజాగా సోమవారం అర్ధరాత్రి తమ దేశంలోని జైలుపై మాస్కో వైమానిక దాడులకు పాల్పడిందని ఉక్రెయిన్ అధికారులు ఆరోపించారు. ఈ దాడిలో 17 మంది ప్రాణాలు కోల్పోగా.. 80మందిగాయపడినట్లు తెలిపారు. ఉక్రెయిన్‌లోని ఆగ్నేయ జపోర్జియా ప్రాంతంలోని జైలుపై ఈ దాడి జరిగినట్లు అధికారులు తెలిపారు. బిలెన్‌కివ్స్కాలోని మరో కాలనీపై కూడా ఈదాడుల ప్రభావం కన్పించిందని పేర్కొన్నారు. ఈ ఘటనలో 17 మంది చనిపోగా.. 42 మంది ఖైదీలు తీవ్రంగా గాయపడ్డారని వివరించారు. సిబ్బందిలో ఒకరితోపాటు మరికొందరు గాయపడ్డారని తెలిపారు. జైలు డైనింగ్ హాలుతో సహా పరిపాలనా, క్వారంటైన్ భవనాలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. మరో మూడంతస్తుల భవనం పాక్షికంగా దెబ్బతిన్నదని, ప్రసూతి ఆస్పత్రి సహా పలు ఆస్పత్రుల్లోని వైద్య సౌకర్యాలు నాశనమయ్యాయని వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఖైదీలు ఎవరూ జైలు నుంచి తప్పించుకోలేదని స్పష్టం చేశారు. ఈ దాడిని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు కీవ్ అధికారులు పేర్కొన్నారు. జైళ్ల వంటి పౌరుల మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోవడం అంతర్జాతీయ చట్టాలకు విరుద్ధమన్నారు. ఇక, రష్యా ప్రయోగించినవాటిల్లో 32 డ్రోన్లను అడ్డుకున్నామని ఆదేశ వైమానిక దళం తెలిపింది. రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య సుదీర్ఘకాలంగా యుద్ధం కొనసాగుతోంది. ఇటీవల పరస్పరం డ్రోన్ల దాడులతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. ఉక్రెయిన్‌తో యుద్ధం ఆపి శాంతి నెల కొల్పేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

## సంక్షిప్తంగా..

### డాక్టర్‌నుంచి సైబర్ నేరగాళ్లు రూ.19 కోట్లు స్వాహా

**సూరత్, జూలై 29:** దేశంలోనే అత్యంత పెద్ద డిజిటల్ అరెస్టు పేరిట స్కాం జరిగింది. గుజరాత్‌లోని గాంధీనగర్‌కు చెందిన ఓ డాక్టర్‌ను సైబర్ క్రిమినల్స్ మోసం చేశారు. ఆ డాక్టర్ వద్ద నుంచి సుమారు 19 కోట్లు కాజేశారు. మూడు నెలల వ్యవధిలో ఆ మొత్తాన్ని డిజిటల్ అరెస్టు రూపంలో దోచేశారు. అధికారులమని చెబుతూ కొందరు వ్యక్తులు ఫోన్‌లో బెదిరించి ఆ డబ్బును తమ అకౌంట్లలోకి మళ్లించుకున్నారు. ఈ కేసులో సూరత్‌కు చెందిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని అకౌంట్‌లో రూ.కోటి ఉన్నట్లు గుర్తించారు. అయితే సీనియర్ డాక్టర్‌ను 19 కోట్ల మేర మోసం చేసిన వ్యక్తులకు చెందిన నెట్వర్క్ గుట్టు విప్పేందుకు పోలీసులు ప్రయత్నిస్తున్నారు. తొలుత మార్చి 15వ తేదీన ఓ లేడీ డాక్టర్‌కు ఫోన్ కాల్ వచ్చింది. ఫోన్‌లో అభ్యంతరకరమైన కాంటెంట్ ఉన్నట్లు ఆమెను బెదిరించారు. ఫోన్‌ను డిస్‌కనెక్ట్ చేసి, మనీల్యాండరింగ్ కేసు నమోదు చేయనున్నట్లు ఆ ఫోన్‌కాల్‌లో బెదిరించారు. ఆ తర్వాత వేర్వేరు వ్యక్తుల నుంచి అధికారులమని ఫోన్ కాల్స్ వచ్చాయి. సబ్ ఇన్‌స్పెక్టర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అంటూ ఆమెను బెదిరించారు. దీంతో ఆ డాక్టర్ డిజిటల్ అరెస్టు అయ్యింది. ఆ భయంలో ఆమె సుమారు 19 కోట్లు ట్రాన్స్‌ఫర్ చేసింది.

### చైనాలో భారీ వరదలు.. 34 మంది మృతి



**బీజింగ్, జూలై 29:** చైనాను భారీ వరదలు ముంచెత్తుతున్నాయి. వీటి కారణంగా బీజింగ్‌లో ఇప్పటివరకు 34 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 80వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. ఈ మేరకు అక్కడి మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. రాజధాని బీజింగ్‌లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. మియున్ జిల్లా వరదల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్నది. ఇక్కడ 28 మంది, యాంకింగ్ జిల్లాలో మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. పొరుగునున్న హెబీ ప్రావిన్స్‌లో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించారు. ఈ క్రమంలో పలువురి ఆచూకీ గల్లంతయ్యింది. ఇక, బీజింగ్‌లోని 80 వేల మందికిపైగా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. వీరిలో మియున్‌కు చెందిన వారే 17 వేల మంది ఉన్నారు. లువాన్‌పింగ్ కౌంటీలోని గ్రామీణ ప్రాంతంలోకూడా కొండచరియలువిరిగిపడ్డాయి.

### భారత్ సంతతి కోపైలట్ అమెరికాలో అరెస్టు

**వాషింగ్టన్, జూలై 29:** భారత్ సంతతికి చెందిన కోపైలట్ రుస్తుం భగ్వాగర్ అమెరికాలో అరెస్టయ్యాడు. శాన్‌ఫ్రాన్సిస్కో విమానాశ్రయంలో అతడిని కాక్‌పిట్ నుంచే పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. డెల్టా ఎయిర్‌లైన్స్‌లో విధులు నిర్వర్తిస్తోన్న అతడిపై చిన్నారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆరోపణలు ఉన్నాయి. డెల్టా సంస్థకు చెందిన బోయింగ్ విమానం మిన్నియాపోలిస్ నుంచి బయల్దేరి, శాన్‌ఫ్రాన్సిస్కోలో ల్యాండ్ అయింది. అది దిగిన పది నిమిషాల వ్యవధిలోనే పోలీసులు కాక్‌పిట్‌లోకి దూసుకువచ్చారు. విమానం నుంచి దిగాలని ఎదురుచూస్తున్న ప్రయాణికులు ఆ పరిణామంతో ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. లోపలికి వెళ్లిన భద్రతా సిబ్బంది కోపైలట్ భగ్వాగర్‌ను అదుపులోకి తీసుకున్నారు. 'వేర్వేరు సంస్థలకు చెందిన దుస్తులు ధరించిన అధికారులు తుపాకులతో లోపలికి వచ్చారు. అతడికి బేడీలు వేసి తీసుకెళ్లారు' అని ఓ ప్రయాణికుడు మీడియాకు వెల్లడించారు.ఈ అరెస్టుతో భగ్వాగర్ షాక్‌కు గురయ్యాడు. దీని గురించి తనకు ముందుగా తెలియదని చెప్పాడు.

### వాళ్లెవరో..ఏందో..నాకైతే తెల్వదు: ఫరూక్ అబ్దుల్లా

**న్యూఢిల్లీ,జూలై 29:** పహల్గాంలో దాడికి పాల్పడిన ముగ్గురు ఉగ్రవాదులను భద్రతాబలగాలు మట్టుబెట్టాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మంగళవారం మధ్యాహ్నం లోక్‌సభలో ప్రకటించడంపై నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) పార్టీ అధ్యక్షుడు ఫరూఖ్ అబ్దుల్లా తనదైన శైలిలో స్పందించారు. పహల్గాం ఉగ్రదాడికి పాల్పడింది ఆ ముగ్గురు ఉగ్రవాదులేనో లేదంటే మరొకరో అని అనుమానిస్తున్నట్లుగా ఆయన వ్యాఖ్యలు ఉన్నాయి. 'ఎన్‌కౌంటర్‌లో హతమైన ఆ ముగ్గురు ఉగ్రవాదులు ఎవరో.. ఏందో.. నాకైతే తెలియదు' అని ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. 'పహల్గాం దాడికి పాల్పడింది హతమైన ఆ ముగ్గురు ఉగ్రవాదులేనని కేంద్ర హోంమంత్రి చెప్పారు. అదే నిజమైతే ప్రభుత్వానికి నా అభినందనలు' అని అన్నారు. కాగా పహల్గాం దాడికి పాల్పడిన ఉగ్రవాదులు శ్రీనగర్‌లో ఉన్నారనే సమాచారం అందడంతో సోమవారం భద్రతాదళాలు ఆ ఏరియాను చుట్టుముట్టి ముగ్గురిని హతమార్చాయి.

Main tab page 2_2_Main tab page 2_2.qxd 7/29/2025 11:47 PM Page 1



## శానిటేషన్ పనులను పర్యవేక్షించిన ఎండిఓ" దెందుకూరి"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని అమలాపురం సచివాలయం పరిధిలో పలు వార్డుల్లో మంగళవారం ఉదయం జరుగుతున్న శానిటేషన్ పనులను ఎండిఓ దెందుకూరు సీతారామరాజు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా తడి చెత్త పొడి చెత్త సేకరించే విషయంలో పలు సూచనలు చేశారు. చెత్త సంపద కేంద్రాల నిర్వహణపై కార్యదర్శులతో మాట్లాడారు. పలు బావుల్లోని ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించారు. గ్రామాల్లో ఎక్కడ కూడా చెత్త ఉండకుండా చూసుకోవాలని కార్యదర్శి సత్యం తో పాటు సచివాలయం సిబ్బందికి తెలియచేశారు. ముందుగా గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను ఆయన పరిశీలించారు. కూలీలకు సంబంధించిన జాబ్ కార్డు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

## ఇంటింటికి టిడిపి సుపరిపాలన తొలి అడుగులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని వేంపాడు గ్రామంలో ఉప సర్పంచ్ అయినంపూడి అప్పలరాజు ఆధ్వర్యంలో మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి కరపత్రాలు పంచుతూ అభివృద్ధిని తెలియజేశారు. రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో పాయకరావుపేట నియోజకవర్గం టిడిపి కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరిస్తూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమం లో మండల యువ నాయకుడు కే .శివ వర్మ ,పళ్ళ రాంబాబు, దారబాల బుజ్జి ,బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో చోద్యం చెందిన యువకుడు దుర్మరణం

**గొలుగొండ జులై 29 ప్రభాతవార్త**



మండలంలో పప్పు శెట్టిపాలెం జంక్షన్ కు కూత దూరంలో మలుపు వద్ద జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు దుర్మరణం చెందాడు. చోద్యం గ్రామానికి చెందిన పైల ప్రభాకర్ (33) నర్సీపట్నం నుండి సోమవారం రాత్రి 9 గంటల సమయంలో స్వగ్రామం కు వస్తుండగా మార్గమధ్యంలో పప్పిశెట్టిపాలెం జంక్షన్ సమీపంలో మలుపు వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనకు కుక్క అడ్డుగా రావడంతో అదుపుతప్పి రోడ్డుపైన బోల్తా పడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు, ముఖంపై తీవ్ర గాయాలు కావడంతో గ్రామస్తుల సహకారంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి వైద్యం నిమిత్తం తరలించారు. గాయాలు తీవ్రంగా ఉండడంతో నర్సీపట్నం ఏరియా ఆసుపత్రి డాక్టర్లు విశాఖ కే జి హెచ్ కు సిఫార్సు చేశారు. అంబులెన్స్ లో బయలుదేరా సమయంలోనే ప్రభాకర్ మృతి చెందాడు. మృతి చెందిన ప్రభాకర్ యువకుడు కావడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గతంలో అతని తండ్రి పైల తాతబ్బాయి కూడా సుమారు ఏడు సంవత్సరాల క్రితం రోడ్డు ప్రమాదంలోనే మృతి చెందడం ప్రభాకర్ కూడా రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆ కుటుంబానికి తీవ్రలోటు ఏర్పడింది. పోలీసులు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి కుటుంబీ సభ్యులకు అప్పగించారు.

## హరిహర వీరమల్లు చిత్రం బ్లాక్ బస్టర్

**-, స్టేట్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్**

**పాయకరావుపేట రూరల్, జులై 29, ప్రభాతవార్త**



రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన తాజా చిత్రం " హరిహర వీరమల్లు " సినిమా బ్లాక్ బస్టర్ అయ్యిందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, స్టేట్ సివిల్ సప్లయ్ కార్పొరేషన్ డైరెక్టర్ బోడపాటి శివదత్ అన్నారు. మంగళవారం పట్టణంలోని శ్రీ లక్ష్మి థియేటర్లో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ తోట నగేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి " హరిహర వీరమల్లు " సినిమాను శివదత్ వీక్షించారు. అనంతరం జరిగిన విలేఖరుల సమావేశంలో శివదత్ మాట్లాడుతూ... వైఎస్ జగన్ బ్యాచ్ అంబటి రాంబాబు, పేర్ని నాని, పోతిన మహేష్ వంటి వ్యక్తులు తమ సోషల్ మీడియాలో ఎంతగా దుష్ప్రచారం చేసినా "హరిహర వీరమల్లు" చిత్రం బ్లాక్ బస్టర్ గా నిలిచిందని అన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ కళామతల్లి ముద్దు బిడ్డ పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని నడపడం కోసమే సినిమాలు చేస్తున్నారని చెప్పారు. అద్భుతమైన సందేశంతో ఈ చిత్రం రూపుదిద్దుకుందని, ప్రతి ఒక్కరూ చూడాల్సిన చిత్రం "హరిహర వీరమల్లు" అని శివదత్ ప్రశంసించారు. తెలు గోడ్ మాట్లాడుతూ... విద్యార్థినీ విద్యార్థులు అందరూ ఈ చిత్రాన్ని తప్పనిసరిగా చూడాలని అన్నారు. ఈ చిత్రానికి ప్రభుత్వం రాయితీ కల్పించాలని సూచించారు. చిత్రంలోని మొఘల్ సామ్రాజ్య సన్నివేశాలు రాష్ట్రంలో 20192024 మధ్య కాలంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సాగించిన రాక్షస పాలనను గుర్తు చేసిందని చెప్పారు. ఈ సందర్భంగా థియేటర్ వద్ద జనసేన పార్టీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బాణా సంచా కాల్చి సందడి చేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు రవిరాజు, జనసేన పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి ఆకేటి గోవిందరావు, పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి కురందాసు అప్పలరాజు, జనసేన పార్టీ ఆర్లకోట గ్రామ పంచాయతీ సర్పంచ్ పులగపూరి అప్పలనర్స, పాయకరావుపేట పంచాయతీ వార్డు మెంబరు దేవాది మంగాదేవి, ఐంజరపు సూరిబాబు, పెంకే శ్రీను, పాము గణేష్, యలమంచిలి చంద్రరావు, మేరుగు మహేష్, బెల్లాల అప్పారావు, బంగారి రాజు, ఐత్తిన గోవిందరావు, అర్జిల్లి శ్రీను, కొండబాబు, సుంకర సాయి, జగదీష్, మురళి, వై జ్యోతిబాబు, పెద్ద సంఖ్యలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ భూముల శిస్తు వేలం పాట వాయిదా

**కసింకోట, జూలై 29, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన కసింకోటలో గ ల శ్రీ వేణు గోపాలస్వామి భూ శిస్తు వేలం వాయిదా వేశారు. కసింకోట లో గల శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ భూములు మండలం లో వెదు రుపర్తి కాశీ పాలెం గ్రామం లో దేవస్థానం భూమి సుమారు 37 ఎకరాలు ఉన్నాయి. గతంలో ఉన్న కౌలు రైతులు కాలపరిమితి ఆయిపోయినందున అర్హులైన రైతులు వేలం పాట పాడుకోవా లని మంగళవారం వేలంపాట నిర్వహించారు. ఈ భూమి ని ఇంతవరకు వెదురు పర్తి కు చెందిన నలుగురు రైతులు కు భూ శిస్తూ చెల్లించారు. శిస్తూ కాల పరిమితి ఆయిపోవడం తో తిరిగి శిస్తూ వేలం పాటలో పాల్గొనే రైతులకు ఇచ్చేందుకు వేలంపాట కార్యక్రమం నిర్వహించగా పాత భూ శిస్తూ దారులు రాకపోవడం, కొత్త రైతులు రాకపోవడం తో వేలం పాట వాయిదా వేశారు. వేలంపాట నిర్వహించకపోవడంతో అక్కడకు వచ్చిన రైతులు ఆవేదంతో వెను తిరిగారు. దేవస్థానం వారు ఇప్పుడైనా తేదీ ప్రకటించి గ్రామాల్లో దండోరా వేయించాలని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రేజేటి మారుతి, పురోహితులు, అధికారులు, రైతులు పాలుపంచుకున్నారు.

## సాగునీటి చెరువుల కింద భూములకు విధిగా నీటి తీరువా వసూలు చేయాలి

**- తహసిల్దార్ ఎస్ఎ మహేశ్వరరావు**

**పాయకరావుపేట,జూలై 29 ప్రభాతవార్త**

సాగునీటి చెరువుల కింద ఉన్న ఆయకట్టు భూములకు విధిగా నీటి తీరువా వసూలు చేయాలని స్థానిక తహసిల్దార్ ఎస్ఎ మహేశ్వరరావు మండలంలోని సాగునీటి సంఘాల ప్రతినిధులకు విజ్ఞప్తి చేశారు.స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మండల టీడీపీ అధ్యక్షులు చింతలపు ప్రదీప్ అధ్యక్షతన మండలంలోని అన్ని సాగునీటి సంఘాల చైర్మన్ లు,రెవెన్యూ సిబ్బందితో మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు . ఈ కార్యక్రమంలో భాగంగా తహసీల్దార్ మహేశ్వరరావు ఉద్యానవన పంటలకు సంబంధించి పంట భీమా కోసం రైతులకు అవగాహన కలిగించాలని సూచించారు. మండల టిడిపి అధ్యక్షులు చింతలపు ప్రదీప్ మాట్లాడుతూ నీటి తీరువా వసూలు విషయమై సంబంధిత సాగునీటి సంఘాల ప్రతినిధులు సహ రైతులకు రెవెన్యూ సిబ్బంది పూర్తిస్థాయిలో అవగాహన కలిగించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సాగునీటి సంఘాల అధ్యక్షులు గుబ్బల దొరబాబు ,గుటాల రామ గోవింద్, పిరుమాళ్ళ గోవింద, కీర్తి సీతారాం, జోగిరాజు, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రీనాధరావు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

## శివునికే.. శఠగోపం హుండీ సొమ్ము చోరీ

**- నెలల తరబడి జీతాలు లేక పస్తులు ఉంటున్న పూజారి**

**- పట్టించుకోని దేవాదాయ శాఖపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు**

**అనకాపల్లి, జూలై 28, ప్రభాతవార్త**



ఆలయంలో చోరీ జరుగుతున్న దృశ్యం

దేవుడు అంటే కనీస భయం లేదు. ఉదయం లేస్తే భగవంతుని సన్నిధిలో తరించే వారిని చూసి అదృష్టవంతులు, గొప్ప భక్తులు అని భావిస్తాం. కానీ వీరు ఏకంగా దేవునికి సమర్పించిన నిధులను స్వాహా చేస్తూ శివుని కే శఠగోపం పెట్టే ఘనులు కావడం విచిత్రం. వివరాల్లోకి వెళితే.. మునగపాక మండలం, మల్లవరం గ్రామంలో శ్రీ దక్షిణ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం ప్రసిద్ధి చెందినది. ఈ ఆలయంలో ఏటా శివ లింగం పెరుగుతూ ఉండడంతో దూర ప్రాంతాల నుంచి కూడా భక్తులు ఇక్కడికి వస్తుంటారు. ప్రత్యేకించి కార్తీక మాసం లో రద్దీ ఉంటుంది. ఆ మాసంలో దర్శనానికి, అభిషేకాలు కు కొంత రేటు పెట్టి టిక్కెట్లు విక్రయిస్తారు. ప్రసిద్ధి చెందిన ఈ ఆలయం దేవాదాయ శాఖ పరిధిలో ఉంది. కానీ ఆలయ నిర్వహణను దేవాదాయ శాఖ అధికారులు గాలికి వదిలేశారు. భక్తులు హుండీ లో వేసిన డబ్బులు ఏమైపోతున్నాయో తెలియడంలేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆలయ పూజారి కి చాలా కాలంగా జీతాలు లేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది రాత్రి వేళల్లో ముఖానికి ముసుగులు ధరించి శివుని ఎదురుగానే హుండీ తెరిచి దర్జాగా దొంగతనానికి పాల్పడుతుండడం విశేషం. కార్తీక మాసం, కొన్ని ప్రత్యేక పండగ సందర్భాలలో టిక్కెట్లు పెట్టి వసూలు చేస్తున్న సొమ్ములు ఎక్కడకు పోతున్నాయి. అసలు ఈ ఆలయానికి దేవాదాయ శాఖ కు సంబంధించి ఏ అధికారి ఎందుకు తొంగిచూడడం లేదు ? ఆలయానికి వచ్చిన విరాళాలు ఏమైపోయాయి ? ఆలయానికి ట్రస్టీ ఉన్నారా ? ఆయనెందుకు చర్యలు చేపట్టడం లేదు ? దేవాలయ నిధులు దుర్వినియోగం, దేవాదాయ శాఖ నిర్లక్ష్యం, పరిపాలనా దుర్వినియోగం పై సోమవారం జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసారు. చాలా సంవత్సరాలు గా ఆలయ నిధులు దుర్వినియోగం జరుగుతుందని దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని వీరు కోరారు.

## ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్న వార్డు అధ్యక్షుడు

**- గాజువాకలో టిడిపి, పెద్ద ముసలివాడలో వైసిపి. పల్లా పేరు చెప్పుతూ బెదిరింపులు..**

**- ఓటమి పెద్దలదృష్టిలో పెట్టేందుకు ఎమ్మెల్యే పంచకర్ల..**

**పరవాడ/ అనకాపల్లి ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ భూములు దోచుకుంట సహించేది లేదని పదేపదే చెబుతున్న తెలుగుదేశం పార్టీ వార్డు అధ్యక్షుడు. ప్రభుత్వ భూములు దర్జాగా ఇల్లు నిర్మిస్తున్నాడు. ఎవరైనా అడిగితే. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు మా వెంట ఉన్నానరాని అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నాడు. గాజువాకలో ఒక వార్డు అధ్యక్షుడుగా ఉండి, పెందుర్తి నియోజకవర్గం పెదముసి లవాడలో వైసీపీ నాయకులతో కలిసి దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా చేసి., ఇల్లు నిర్మిస్తున్నాడు, ఇటీవల రెవిన్యూ అధికారులు ఆ ఇంటికి ఇది ప్రభుత్వ భూమిని ప్లెక్సీ పెట్టి ఉన్నారు. సోదర వ్యక్తి నా ఇంటికే ప్లెక్సీ కడతారా అధికారులపై చిందులు వేసి వెంటనే తీసేసాడు. వైసిపి నాయకులతో పంచాయతీ అధికారులపై ఒత్తిడి తెచ్చి ఇల్లు నిర్మాణ సాగిస్తున్నాడు. పెద్ద ముసలి వాడ లో తన సామాజిక వర్గానికి చెందిన సర్పంచ్ ఉండడంతో., తన అవినీతికి, సహకారాలు బాగానే అందుతున్నాయి. స్థానిక ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుకు కొంతమంది జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై ఆయన ఒకంత ఆచారానికి గురయ్యారు. టిడిపి వార్డు అధ్యక్షుడు ప్రభుత్వ భూములకు కబ్జా చేయడమేటని దీనిపై కూటమి పెద్దలు కలిసి నా నియోజకవర్గంలో అవినీతిపై ఫిర్యాదు చేయడానికి సిద్ధపడినట్లు సమాచారం. పార్టీలో మంచి పేరున్న పల్లా శ్రీనివాసరావు చెడ్డ పేరు చూస్తున్న ఇలాంటి వ్యక్తులపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో పార్టీకి చెడ్డ పేరు వస్తుందని ప్రజలు ప్రజా సంఘాలు కోరుచున్నాయి.

## అసంపూర్తి రహదారులపై గిరిజన సంఘ నేతలతో ఇంజనీరింగ్ అధికారుల చర్చలు

**రాజవొమ్మంగి, జూలై 24, ప్రభాతవార్త**



ఏడు అసంపూర్తి రహదారుల పనుల సమస్యను పరిష్కరించాలంటూ ఈనెల 8వ తేదీన గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆధ్వర్యంలో రాజవొమ్మంగి మండల పరిషత్ కార్యాలయం వద్ద వంట వార్పు, రాత్రి 7 గంటల వరకూ బైఠాయింపు, నిరసన కార్యక్రమాలు చేశారు. ఈ విషయంపై రంపచోడవరం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ ఇఇ శ్రీనివాసరావు, డిఇ గౌతమిలు ఎంపిపి, గిరిజన సంఘ నేతలతో మంగళవారం రాజవొమ్మంగి ఎంఈఓ మీటింగ్ హాలులో సమీక్షను నిర్వహించారు. రాజవొమ్మంగిబొరుగుపల్లి, లోదొడ్డిపాకవెళ్తి, కింద్రకాలనీముంజవరప్పాడు, కిమ్మలగడ్డ కొత్తవీధి, జడ్డంగిజమ్మిచావడి మీదుగా సింగంపల్లిరహదారి, డి.మల్లవరం రహదారుల పనులు ఏడాది క్రితం మొదలై బిల్లులు రాక నిలుపుదల జరిగిందని డిఇ గౌతమి వివరించారు. ఇ ఇ శ్రీనివాసరావు మాట్లాడుతూ పనులు మొదలుపెట్టి రెండు సంవత్సరాలు స్థబ్దతగా ఉండాల్సి వచ్చిందన్నారు. 8 రహదారులకు రెండు పూర్తి అయ్యాయని అన్నారు. వర్షాల్లో బి. టి. రహదారి పనులు జరగవని అన్నారు. ప్రస్తుతం కల్వర్టులు, సిడి పనులు ప్రారంభిస్తామని అన్నారు. సెప్టెంబర్ లో రహదారు పనులు ప్రారంభిస్తామన్నారు. ఈసందర్భంగా రామారావు మాట్లాడుతూ పనులకు వర్షాలకు అడ్డు పెట్టారని అన్నారు. మండల కేంద్రానికి దగ్గరలో ఉన్న బొరుగుపల్లి గ్రామానికి రహదారి నేటికీ పూర్తి కాలేదని అన్నారు. కిమ్మలగడ్డ కొత్తవీధి రహదారికి గత 10సం.లుగా కొబ్బరికాయ కొట్టడమే జరుగుతుం దన్నారు. రహదారి పనులు పర్యవేక్షణతో బాటు నాణ్యత ఉండాలన్నారు. జనమన్ గ్రామ సభలకు అధికారులు హాజరైతే ఇంకా రహదారి సమస్యలు తెలిసేవని రామారావు అన్నారు. ప్రత్యేకంగా గుర్తించిన రహదారు వివరాలు ఇస్తామని ఇ.ఇ రామారావుకు తెలిపారు. ఎంపీపీ వెంకటలక్ష్మి మాట్లాడుతూ ముంజవరప్పాడు రహదారి పనుల్లో రెండు కల్వర్టులు, రోడ్డుకు ఇరువైపులా రక్షణ గోడలు అవసరమని వేసిన ఎస్టిమేట్ వేసి నేడు తొలగించారన్నారు. డి. మల్లవరం గ్రామానికి రహదారి కంటే కల్వర్టులు అవసరమని కాదుల గంగరాజు అన్నారు. కిమ్మలగడ్డ రహదారి విషయమై ఎంపిటిసి సుంద్రు లోవలక్ష్మి అడుగగా, 6 కిలోమీటర్ల రహదారికి రూ.3.5 కోట్ల వ్యయంతో కొత్తగా ఎస్టిమేషన్ వేసామని ఇ.ఇ శ్రీనివాసరావు అన్నారు. బొరుగుపల్లి గ్రామం నుండి కొంత దూరం సిసి రోడ్లు వేసే పనులను ప్రారంభిస్తామన్నారు. అన్ని రహదారి పనులు ప్రారంబానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు సహకరించాలని ఇ ఇ అన్నారు. ఈకార్యక్రమంలో ఇ. ఇ శ్రీనివాసరావు, డి. ఇ గౌతమి, ఎంపిపి గోము వెంకటలక్ష్మి, గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు, సర్పంచులు కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాదం, ఎంపిటిసి సుంద్రు లోవలక్ష్మి, వైస్సార్సీపీ నాయకులు దాట్ల వెంకటేష్ రాజు, మాజీ సర్పంచ్ కనిగిరి దుర్గాప్రసాద్, గిరిజన సంఘం నేతలు జర్తా రాజు, కాదుల గంగరాజు, వెల్లం రాంబాబు, దొరబాబు, ముర్ల లక్ష్మయ్య, కాదుల ప్రవీణ్, రెడ్డి వెంకటరెడ్డి, పొత్తూరి బుల్లిరెడ్డి, సి. ఐ టి. యు నాయకులు పుట్టా రామరాజు, టి. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ కళాశాల అడ్మిషన్లకు 2వ తేదీ ఆఖరు


**అనకాపల్లి, జూలై 29, ప్రభాతవార్త**

అనకాపల్లి గ్రామీణ విద్యుత్ సహకార సంస్థ వినియోగదారుల పిల్లల కొరకు రాజీవ్ గాంధీ ఆర్. ఇ.సి.ఎస్ పాలిటెక్నిక్ కళాశాలలో కేటాయించిన 50 శాతం అడ్మిషన్లు పూరించడానికి వచ్చే నెల 2వ తేదీ ఆఖరు అని ప్రిన్సిపాల్ డాక్టర్ బి. ఉమాశంకర్ తెలిపారు. మంగళవారం జరిగిన ప్రత్యేక కౌన్సె లింగ్‌నకు అనకాపల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఐవిఎస్ఎస్ శ్రీనివాసరావు, జనరల్ సెక్షన్ విభాగాధిపతి కె గోవిందరావు,కెమిస్ట్రీ సీనియర్ లెక్చరర్ శ్రీనివాసరావు అడ్మిషన్ అధికారులుగా హాజరయ్యారని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ విభాగం మరియు ఎలక్ట్రికల్ విభాగంలో 30 చొప్పున, మెకానికల్ నందు 23 సీట్లు, సివిల్ విభాగంలో 10 సీట్లు పూరించారని తెలిపారు. ఇంకా మెకానికల్ విభాగంలో 7 సీట్లు, సివిల్ విభాగంలో 20 సీట్లు ఖాళీలు ఉన్నాయని, పదవ తరగతి పూర్తి చేసిన ఆసక్తిగల విద్యార్థులు అడ్మిషన్ల కొరకు కళాశాలను శనివారం అనగా 2వ తారీఖు లోపు సంప్రదిస్తే అడ్మిషన్ పొందే అవకాశం ఉందని తెలిపారు. ర్యాంకు లేని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్మెంట్ పథకం వర్తించదు అని, వార్షిక ఫీజులు వారే చెల్లించాల్సి వుంటుంది అని తెలిపారు.ప్రిన్సిపల్ కర్రి శివ, జెనరల్ సెక్షన్ విభాగాధిపతి గణేష్, ఆఫీసు సూపరింటెండెంట్ కె శివరామ్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## విసిబి ఛైర్మన్‌గా జెవి సత్యనారాయణమూర్తి ఎన్నిక హర్షనీయం

**- సిపిఐ కార్యదర్శి పోతురాజు, సర్పంచ్ రాజబాబు, జిల్లా కార్యవర్గ సభ్యులు రహిమాన్, రమణ**

**చింతపల్లి జూలై 29 ప్రభాతవార్త**



విశాఖ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ నూతన ఛైర్మన్ గా జెవి సత్యనారాయణమూర్తి ఏకగ్రీవంగా ఎన్నిక కావడం హర్షనీయమని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పేట్ల పోతురాజు, అంజలి శనివారం సర్పంచ్ పేట్ల రాజబాబు, జిల్లా కార్యవర్గ సభ్యుడు షేక్ రహిమాన్ (బుజ్జి), మాజీ సర్పంచ్ గంజారి రమణ అన్నారు. సోమవారం వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అలుపెరుగని ధీరుడు, పోరాట యోధుడు, సిపిఐ పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి జెవి సత్యనారాయణమూర్తి విశాఖపట్నం కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ కు ఛైర్మన్ కావడం సంతోషకరమన్నారు. ప్రతినిత్యం శ్రమించే వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి సత్యనారాయణమూర్తి అని ఆయన ఆధ్వర్యంలో బ్యాంక్ సేవలు మరింత పురోభివృద్ధి సాధిస్తాయని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వీధి దీపాలు బిల్లులు హైవే అధారిటీ వారేభరించాలి: ఎంపిపి

**రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త**



రాజవొమ్మంగి మండలంలో ఏడు పంచాయితీలు మీదుగా 516 ఈ జాతీయ రహదారి పై విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యుత్ వినియోగ బిల్లులు చెల్లింపులు పంచాయితీలు చెల్లించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎంపిపి గోము వెంకటలక్ష్మి తెలిపారు. బిల్లులు చార్జిలు బిల్లులను హైవే ఆధారిటీ వారు భరించాలని ఎంపిపి ప్రకటనలో పేర్కొన్నారు. మా గిరిజన ప్రాంతంలో అతి చిన్న పంచాయితీలకు ఆదాయం అంతంత మాత్రంగా ఉండే చిన్న పంచాయితీలు దూసరపాము, కొండపల్లి, శరభవరం లాంటి బిల్లులు నిర్వహణ కష్టతరం నేపథ్యంలో సోలార్ పద్ధతిని ఏర్పాటు చేయాలని ఎంపిపి వెంకటలక్ష్మి అన్నారు. కొయ్యూరు మండలంలో నడింపాలెం, పిట్టచలం గ్రామాల్లో సోలార్ తో జాతీయ రహదారికి ఇరుప్రక్కల వీధి దీపాలు వెలుగుతున్నట్లు ఎంపిపి అన్నారు. ఏడు పంచాయితీల్లో సోలార్ పద్ధతిలో విద్యుత్ దీపాలు ఏర్పాటుపై జిల్లాకలెక్టర్, రంపచోడవరం ఐ. టి. డి. ఏ ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకొని వెళ్ళనున్నట్లు ఎంపిపి వెంకటలక్ష్మి పేర్కొన్నారు.

## దమ్ము ట్రాక్టర్లు రోడ్లపై తిరుగకుండా చర్యలు తీసుకోండి

**రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త**



రహదారులపై దమ్ము ట్రాక్టర్లు తిరగటం వల్ల బి. టి. రహదారులు పూర్తి ఛిద్రమవుతున్నాయని లోదొడ్డి సర్పంచ్ లోతా రామారావు, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘ నేతలుతో కలిసి మంగళవారం రాజవొమ్మంగి ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావుకు వినతిపత్రంను ఇచ్చారు. 19 పంచాయితీల్లో ఇలా జరుగుతుందని రామారావు అన్నారు. ట్రాక్టర్స్ ఓనర్లతో చెప్పినా పట్టించుకోవడం లేదన్నారు. ప్రజా ప్రయోజనాల రీత్యా రహదారులు పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో కోరారు.ఈకార్యక్రమంలో ఎంపిడిఓ లోకుల యాదగిరేశ్వరరావు, సర్పంచులు లోతా రామారావు, కోండ్ల సూరిబాబు, కుంజం జగన్నాథం, మాజీ సర్పంచ్ కనిగిరి దుర్గాప్రసాద్,జర్తా రాజు, దొరబాబు, కాదుల గంగరాజు, తాటితూరి శ్రీనివాస్, లోతా బాబూరావు, డి. అప్పారావు, కె. చిన్న నాగేశ్వరరావు పాల్గొన్నారు.

## ప్రభుత్వ కళాశాలలో పెరిగిన ప్రవేశాలు: ప్రిన్సిపాల్ బి. శ్రీనివాసరావు

**రాజవొమ్మంగి, ప్రభాతవార్త**



ప్రభుత్వ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సర ప్రవేశాలు గత ఏడాది కంటే ఈ విద్యా సంవత్సరంలో పెరిగినట్లు ప్రిన్సిపాల్ బల్లంకి శ్రీనివాసరావు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. తల్లికి వందనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, మధ్యాహ్న భోజన పథకం వల్ల గత ఏడాది 188 మంది విద్యార్థులు ఇంటర్ ప్రథమ సంవత్సరంలో చేరగా, ప్రస్తుతం 220 మంది చేరారని అన్నారు. ఈనెల 31 తేదీ వరకూ ఇంటర్. మొదటి సంవత్సరంలో చేరడానికి అవకాశం ఉందని ప్రిన్సిపాల్ అన్నారు. ఈ అవకాశంను ఉపయోగించు కోవాలని తెలియజేస్తున్నారు. ఈకార్యక్రమంలో లెక్చలర్లు అప్పన్నబాబు, వి. శివప్రసాద్, కె. గోపాలకృష్ణ, డి. సుబ్బారావు, డి. సుబ్రమణ్యం, డి. జోగమణి, పి. వెంకటరమణ, యం. వెంకటరమణ, చిన్నఅప్పారావు పాల్గొన్నారు.

## శక్తి యాప్ ఒక రక్షణ కవచం.. ఎస్.ఐ చిన్నబాబు

**రాజవొమ్మంగి, జూలై 29, ప్రభాతవార్త**




మహిళలు, పిల్లలు అత్యవసర పరిస్థితులులో ఉపయోగించాల్సిన శక్తి యాప్ ఒక రక్షణ కవచమని జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు గిరిజన విద్యార్థినులకు సూచించారు. మంగళవారం అమినాబాద్ గిరిజన సంక్షేమ బాలికొన్నత ఆశ్రమ పాఠశాలలో హెచ్. యం. కొప్పు విక్టోరియా ప్రమీలారాణి అధ్యక్షతన జడ్డంగి ఎస్. ఐ చిన్నబాబు విద్యార్థినులకు గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ పై అవగాహనను కల్పించారు. శక్తి యాప్ ను సెల్ ఫోన్ లో అప్లోడ్ చేసుకొనే పద్ధతి, ఏసందర్భంలో వినియోగించాలో వివరించారు. బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలను తెలిపారు. బాల్య వివాహాలను చేయడం, ప్రోత్సాహించడం నేరమని అన్నారు. మహిళలకు హక్కులు, చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులను ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే తనకు 9440900766 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారాన్ని చెప్పవచ్చునని అన్నారు. అవసరమైతేనే ఫోన్ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఎస్. ఐ చిన్నబాబు, ప్రధానోపాధ్యాయులు కొప్పు విక్టోరియా ప్రమీలారాణి, ఉపాధ్యాయులు ఏ.చిన్నమ్మాయి,, పి. మంగాదేవి, కె. కుమారి, జె. వీరలక్ష్మి, సి. హెచ్ వెంకటలక్ష్మి, కె. రామకృష్ణ, కె. మంగాదేవి, వార్డెన్ జె. వెంకటలక్ష్మి, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, విద్యార్థినులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే ప్రజాసంక్షేమం సాధ్యం

**కొయ్యూరు జూలై 29 ప్రభాతవార్త**



ప్రజా సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని మండల టిడిపి ప్రధాన కార్యదర్శి తోట దొరబాబు అన్నారు. నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మంగళవారం మండలంలోని సింగవరంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా డోర్ టు డోర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో టిడిపి ప్రభుత్వ హయాంలోనే అభివృద్ధి జరిగిందని ఇప్పుడు కూడా కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేసిన మేలుని వివరించారు. ప్రతి ఇంట్లోనూ ఏదో ఒక సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందారనే విషయాన్ని వివరించి వారికి సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా అధ్యక్షురాలు బోనంగి సత్యవతి. గ్రామ కమిటీ అధ్యక్షుడు నౌంద్రు శ్రీను, యూనిట్ ఇంచార్జి లోతా సింహాచలం. డౌనూరు గ్రామ కమిటీ అధ్యక్షులు గోలి దేవి, బూత్ ఇంచార్జి పాంగి భీమరాజు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల అభివృద్ధి

**- రాష్ట్ర ఎస్టీసెల్ కార్యదర్శి గడ్డంగి. రామ్మూర్తి**

**ముంచంగిపుట్టు, జూలై 29, ప్రభాతవార్త**

అల్లూరి సీతారామరాజు జిల్లాలో కూటమి ప్రభుత్వం తోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి గడ్డంగి రామ్మూర్తి అన్నారు. ముంచంగిపుట్టు మండలంలోని బలడ పిఆర్ బిటి రోడ్డు నుండి సిరగంపుట్టు గ్రామం వరకు సుమారు 1.05 కిలోమీటర్ల కు గాను అంచనా విలువ సుమారు కోటి రూపాయల వ్యయంతో నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు ఆయన మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత మారుమూల గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని ఇందులో భాగంగా ప్రధానంగా మన్యంలో ప్రతి మారుమూల గ్రామానికి పక్క రహదారి ఉండాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మన్య ప్రాంతంలో అభివృద్ధి పనులకు పెద్దపీట వేస్తున్నారని ప్రతి మారుమూల పల్లెకు ప్రక్క రహదారి ఏర్పాటు చేయడం ద్వారా డోలి కష్టాలు లేకుండా చేయాలని లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఇందులో భాగంగా జర్జుల పంచాయతీ బలడా నుండి సిరగంపుట్టు గ్రామం వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందని వాటికి శంకుస్థాపన చేయడం జరిగిందని త్వరలోనే పనులు పూర్తి చేసి బీటీ రోడ్డును ప్రజలకు అందుబాటు లో ఉండే విధంగా చర్యలు చేపడతామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉప కార్యదర్శి బి. రామారావు, పీసా ఉపాధ్యక్షులు కూడా తిలక్, పంచాయతీ ఉపసర్పంచ్ కూడా సాదు రావు పంచాయతీ సెక్రటరీ ఇంజనీరింగ్ అసిస్టెంట్ తోపాటు ప్రజలు పాల్గొన్నారు.



8లో

## కెనరా బ్యాంక్ ఆనందపురం బ్రాంచ్‌లో అవగాహన శిబిరం

### ఫైనాన్షియల్ ఇంక్లూజన్ డ్రైవ్

## జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలకు

# 21 నామినేషన్లు దాఖలు

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం జూలై 29 ప్రభాతవార్త**

ఆగస్టు 6న నిర్వహించే జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యుల ఎన్నికకు జూలై 29 మధ్యాహ్నం 3 గంటల వరకు 21 నామినేషన్లు దాఖలు అయ్యాయని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జూలై 30 ఉదయం 11 గంటల నుండి నామినేషన్ స్క్రూట్నిని జరిపిన పిదప అదే రోజు అర్హత కలిగియున్న నామినేషన్ జాబితాను ప్రచురిస్తామని తెలిపారు. ఆగస్టు 2 మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంటుందని తెలిపారు. ఆగస్టు 6న 8వ పేజీలో

## రోడ్లు, వంతెనలు పాడవడంతో

# స్వయంగా రంగంలోకి దిగిన స్పీకర్ అయ్యన్న



8లో



## విశాఖపట్నంలో గ్రీన్ ఎనర్జీ

# డాటా సెంటర్ ఏర్పాటు చేయండి..




8లో

ఎస్‌టి టెలీ మీడియా ఇన్వెస్ట్‌మెంట్స్ హెడ్ రీతూ మెహ్లావత్‌తో లోకేష్ భేటీ

# మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 29, ప్రభాతవార్త**

మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ఫిషింగ్ హార్బర్ లో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం కింద మత్స్యకారులకు 40 శాతం సబ్సిడీపై 7 ఇంజన్లు 100% సబ్సిడీపై ఆరు ట్రాన్స్ పాండర్ లును లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్ పాండర్‌ల ద్వారా సముద్రంలో బోటు స్థానాన్ని తెలుసుకొనుటకు, ఆపద సమయంలో వారి స్థానం తెలుసుకొని వారిని రక్షించడానికి ఉపయోగపడుతుందని అన్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు వారి యొక్క పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ మత్సకారులకు రావాల్సిన సబ్సిడీని, ఇతర అంశాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప 8వ పేజీలో



## హిందుస్తాన్ షిప్‌యార్డ్‌లో

# విప్లవాత్మక మార్పులు

### ఆర్థిక పురోగతి, శ్రేష్ఠత, స్వదేశీకరణ, ఉపాధి కల్పనలో దూసుకెళ్తున్న హెచ్‌ఎస్‌ఎల్ : సిఎండి హేమంత్ ఖత్రి

**గాజువాక, జూలై 29,ప్రభాతవార్త**

కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రఖ్యాత సంస్థ హిందుస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్ (హెచ్ ఎస్ ఎల్ ) గత ఐదు సంవత్సరాలలో అన్ని రంగాలలో విప్లవాత్మక పురోగతి సాధించి దేశవ్యాప్తంగా చర్చకు కేంద్రంగా మారింది. వారసత్వంగా లభించిన ప్రజాతంత్ర సంస్థగా ఉన్న హెచ్‌ఎస్‌ఎల్ ప్రస్తుతం నాణ్యత, డెలివరీ, వినియోగదారు ల సంతృప్తి లక్ష్యంగా అభివృద్ధి చెందిన పనితీరు ఆధారిత డైనమిక్ షిప్‌యార్డ్‌గా ఎదిగిందని సంస్థ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ ఖత్రి పేర్కొన్నారు. మంగళవారం హెచ్ ఎస్ ఎల్ భవనంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంస్థ డైరెక్టర్స్ తో పాటు ఆయన పాల్గొని మాట్లాడుతూ సంస్థ ఆర్థిక పురోగతిలో అద్భుతమైన ఎదుగుదల సాధించిందని అన్నారు. 2020-21 ఆర్థిక సంవత్సరంలో రూ 403 కోట్లుగా ఉన్న సంస్థ ఆదాయం, 2024-25 నాటికి రూ 1,783 కోట్లకు చేరుకుంది. ఇదే సమయంలో రూ 85 కోట్ల నష్టాన్ని ఎదుర్కొన్న సంస్థ, క్రమంగా లాభాల్లోకి దూసుకెళ్లి 2024-25 నాటికి రూ 284 కోట్ల లాభాన్ని నమోదు చేయడం గమనార్హం అని,ఇది సంకల్ప బలాన్ని, నాయకత్వ నైపుణ్యాన్ని ప్రతిబింబిస్తోందన్నారు. ప్రతి సంవత్సరం కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖతో జరిగే ఎం ఓ యు లో ఉన్న లక్ష్యాలను అధిగమిస్తూ, సంస్థ తన పనితీరుతో క్యాట్( సి ఎ టి )బి నుండి క్యాట్ నుంచి ఎ వర్గానికి ఎదిగింది. ఐ ఎన్ ఎస్ నిస్టార్ నౌకను విజయవంతంగా డెలివరీ చేయడం, సంస్థకు నూతన సామర్థ్యాన్ని చాటిందని అన్నారు.




**కార్యాచరణ శ్రేష్ఠతకు గుర్తింపు..**

గత ఐదు సంవత్సరాల్లో షిప్‌బిల్డింగ్, షిప్ రిపేర్, సబ్‌మెరైన్ రీఫిట్ రంగాలలో లిక్విడేటెడ్ డ్యామేజెస్ (ఎల్ డి ) లేకుండా మల్టీ-కాంప్లెక్స్ ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసింది. సాప్ ఎస్ 4 హెచ్ ఎ ఎన్ ఎ ,ఎవిఇవిఎ మెరిన్ , పి ఎల్ ఎం వంటి ఆధునిక సాంకేతికతలను అమలు చేసి, ఇండస్ట్రీ 4.0 మార్గంలో ముందుకు సాగుతోంది. దీనితో 8వ పేజీలో

# 20,000 స్టార్టప్‌లు లక్ష ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా కృషి చేయాలి

### రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ రెండు రోజుల శిక్షణ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

**విశాఖపట్నం ప్రతినిధి, జూలై 29, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దార్శనిక చొరవ, ఆలోచన నుంచి వచ్చినదే రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ అన్నారు. మంగళవారం వుడా చిల్డ్రన్ ఏరినాలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ వారి ఆధ్వర్యంలో జరిగిన రెండు రోజుల శిక్షణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ అంతటా ఉన్న ప్రతిభావంతులైన జి ఎస్ డబ్ల్యూ ఎస్ సిబ్బందిని ఒకే వేదిక పైకి తీసుకువచ్చి రెండు రోజుల శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేయటం ఒక ప్రత్యేక సందర్భాన్ని సూచిస్తుందని అన్నారు. రాబోయే సంవత్సరాల్లో 20వేల స్టార్టప్ లను కలిగి ఉండాలని వాటి ద్వారా లక్ష ఉద్యోగాలను సృష్టించాలనేది ప్రభుత్వ లక్ష్యం అని ఆ దిశగా మనందరం కలిసి పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఇది శిక్షణా కార్యక్రమం మాత్రమే కాదని మీలో ప్రతి ఒక్కరిలో ఉన్న అద్భుతమైన సామర్థ్యాలను వెలికి తీసేందుకు ఒక చక్కనైన అవకాశం అని అన్నారు. శిక్షణ పొందిన మీ ద్వారా రాష్ట్రమంతటా స్టార్టప్ లపై ఆసక్తి ఉన్నవారికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ సీఈవో సూర్య తేజ మాట్లాడుతూ ఇక్కడ ఉన్న 130 మంది ఎంపిక చేయబడిన జివిస్డబ్ల్యూఎస్ సిబ్బందిలో మాస్టర్ డిగ్రీలు మరియు పీహెచ్డీ లు చేసిన వారు ఉన్నారని, మీ సామర్థ్యానికి ఈ శిక్షణ తోడై అట్టడుగునున్న ఆవిష్కరణలను వెలుగులోకి తెచ్చేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఇది రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ యొక్క పరిశ్రమ, ఆర్థిక భాగస్వాములు విశిష్ట వక్తలు, ఎంపిక చేయబడిన జీఎస్డబ్ల్యూఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బ్యాంకు పెన్షనర్ల న్యాయమైన కోరికలు తీర్చాలి : షాహజాద్ భాషా డిప్యూటీ జనరల్ సెక్రటరీ

విశాఖపట్నం, జూలై 29 ప్రభాతవార్త

బ్యాంక్ పెన్షనర్స్, రిటైరర్స్ ఆర్గనైజేషన్ సూచనల మేరకు ఎస్బిఐ పెన్షనర్ల సంఘం అమరావతి సర్కిల్ గురువారం ఉదయం 10.30 గంటలకు జీవీఎంసీ ఎదురుగా ఉన్న గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించాలని పిలుపునిచ్చిందని షాహజాద్ భాషా డిప్యూటీ జనరల్ సెక్రటరీ తెలిపారు. ఇది దేశవ్యాప్తంగా జరిగే ధర్నా చేస్తున్న నేపథ్యంలో అన్ని ప్రభుత్వ రంగ బ్యాంకుల నుండి వచ్చే పెన్షనర్లు/రిటైరర్లు అందరూ పాల్గొంటున్నట్లు పెన్షనర్ల సంఘం సభ్యులు తెలిపారు. ఈ మేరకు తమ డిమాండ్లను పెన్షన్ నవీకర, పెన్షన్ అండ్ గ్రాట్యుటీ లెక్కింపు కోసం ప్రత్యేక భత్యం గణన, సరసమైన ధరకు ఆరోగ్య బీమా ప్రీమియం సిపిఐ 2016=100 పరిగణలోకి తీసుకుని 2022లో పదవీ విరమణకు ముందు ఉన్నవారికి ఎక్స్-గ్రేషియా డిఏ సమీక్ష నిర్వహిస్తామని అన్నారు.

## భీమిలి జోన్ అభివృద్ధి పనులపై జీవీఎంసీ కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

పురాతన చరిత్ర కలిగిన భీమిలి జోన్లో అన్ని వార్డులను అంచెలంచెలుగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పేర్కొన్నారు. మంగళ వారం ఆయన భీమిలి జోన్ అభివృద్ధిపై భీమిలి జోనల్ కార్యాలయాలలో భీమిలి పరిధిలోని వార్డు కార్పొరేటర్లు, అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమీక్షకు ముందుగా కమిషనర్ భీమిలి జోనల్ కార్యాలయంలో అన్ని విభాగాలను పరిశీలించి కొన్ని రికార్డులు నేలపై ఉన్నందున వాటిని సక్రమ పద్ధతులలో భద్రపరచాలని జోనల్ కమిషనర్కు ఆదేశించారు. అనంతరం భీమిలి అభివృద్ధి కార్యచరణ పై జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కమిషనర్కు వివరించారు. భీమిలి జోన్ 57 చదరపు కిలోమీటర్లు విస్తీర్ణం, 4 వార్డులు, 2024 నాటికి 25,015 నివాసాలతో 97,747 మంది జనాభా కలిగి ఉందని వివరించారు. కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు కల్పించే మౌలిక సదుపాయాలలో భాగంగా చేపట్టే పనులైన కాలువలు, తాగునీరు, సెంటర్ మీడియన్, ప్లాంటేషన్, భూగర్భ డ్రైనేజీ, భూగర్భ విద్యుత్ తదితర పనుల మిళితపై ఉండేటట్లు, ముందస్తు ప్రణాళికతో సంబంధిత అన్ని విభాగాలతో సంప్ర దించి సంయుక్తంగా పనిచేస్తే రోడ్లు ఆయా పనులు పరిపూర్ణమవుతాయని, ఆ దిశగా ఇంజనీరింగ్ అధికారు లు పనిచేయాలన్నారు. పురాతనమైన భీమిలి లైట్ హౌస్ను ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పర్యవేక్షక ఇంజనీరు కృష్ణారావును ఆదేశించారు. గోస్తని నది నీరు సముద్రంలో కలుస్తున్నం దున ఆ నది నీరు ఉప్పుగా మారుతుందని, ఆ నీటిని కలవకుండా ఇరిగేషన్ శాఖ అధికారులతో సంప్రదించి ఆ ప్రాంతంలో ఆనకట్టు నిర్మాణానికి చర్యలు చేపట్టాలన్నారు. పారిశుధ్య పనుల్లో నిర్లక్ష్యం వహించకుండా శానిటరీ కార్యదర్శులు ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ పక్కాగా జరిగే విధంగా ప్రతిరోజు పరిశీలించాలని, వ్యర్థాలు నిల్వ లేకుండా ఎప్పటికప్పుడు క్లాప్ వాహనాల ద్వారా తరలించేలా చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. క్లాప్ వాహనాలు రోజుకు తప్పనిసరిగా మూడు ట్రిప్పులు వేసే విధంగా చూడాలని వాహనాలు ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణ చేసేటప్పుడు వాహనాల ద్వారా ప్రజల అవగాహన కొరకు మైక్ అనౌన్స్మెంట్ జరపాలన్నారు. జీవీపీ ప్రదేశాలను గుర్తించి వారంలో మార్పు చేస్తూ వాటిని పూర్తిగా తొలగించేందుకు కార్యాచరణ చేపట్టాలని శానిటేషన్ కార్యదర్శిలను ఆదేశించారు. భీమిలి జోన్ పరిధిలో 208 ఖాళీ ప్రదేశాలు ఉన్నాయని, వాటిలో 27 ఖాళీ స్థలాలకు ఫెన్సింగ్ లేనందున ఆక్రమణకు గురికాకుండా వాటిని వెంటనే పూర్తి రక్షణ కొరకు కంచె నిర్మించాలని పట్టణ ప్రణాళిక అధికారులను, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ, లేఅవుట్లు అనుమతులు యొక్క అర్జీలు రెండు రోజుల్లో పై అధికారులకు పంపించాలని ప్లానింగ్ కార్యదర్శులను కమిషనర్ ఆదేశించారు. భీమిలి పరిధిలో వీధి విక్రయదారుల సర్వే పై యుసిడి అధికారులను ఆరా తీశారు. టిడ్కో లబ్ధిదారులు వారికి కేటాయించిన గృహాలను వెంటనే స్వాధీనం చేసుకునే లా నోటీసులు ఇచ్చి వారు నివాసం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఏపీడీ వి.కె.దొర ను ఆదేశించారు. తదుపరి భీమిలి పరిధిలోని కార్పొరేటర్ల వార్డులలోని పలు సమస్యలను వినతి పత్రం ద్వారా కమిషనర్ కు అందించగా, కమిషనర్ స్పందిస్తూ వాటిని పరిశీలించి పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని జోన్ల కమిషనర్ను ఆదేశించారు. అనంతరం కమిషనర్ వార్డులలోని ప్రజలకు తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం పనులు మొదలైనవి పూర్తిస్థాయిలో అందుతున్నాయా అని కార్పొరేటర్లను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిటీ ప్లానర్ ధనుంజయ రెడ్డి, డిసిపి హరిదాస్, ఏసిపి రామకృష్ణ, కార్యనిర్వాహక ఇంజనీర్లు శ్రీధర్, వెంకటేష్, వాసు, సుధాకర్, హార్టికల్చర్ ఆఫీసర్ అర్చన, ఆర్వోలు, ఆర్ఐలు పాల్గొన్నారు.

## ఇళ్ళ చోరీల నేరస్తుడు అరెస్టు
### రూ.4 లక్షలు బంగారం, వెండి,నగదు స్వాధీనం



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

తాళాలు వేసిన ఇళ్లను టార్గెట్ చేసి దొంగతనాలకు పాల్పడిన నేరస్తుడ్ని నాలుగవ పట్టణ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు.. అక్కయ్యపాలెం శ్రీనివాస్ నగర్ కు చెందిన కందిరేగుల మణి కుమారి(58) ఈ ఏడాది మే ఆరో తేదీన తన ఇంటికి తాళం వేసి భీమిలిలోని తన కుమార్తె ఇంటికి వెళ్ళి మరల తేదీ 17వ వచ్చింది.. అప్పటికే ఇంటి ద్వారాలు తెరిచి ఉండి బీరువాలో ఉన్న నగలు వెండి బంగారం దొంగతనానికి గురైనట్టు గుర్తించింది.. వెంటనే నాలుగవ పట్టణ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన అనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈస్ట్ క్రైమ్ సీఐ రాజుల నాయుడు ఆధ్వర్యంలో ఫోర్త్ టౌన్ క్రైమ్ ఎస్సై మహేశ్వరరావు తమ సిబ్బందితోపాటు ప్రత్యేక బృందంతో రంగంలోకి దిగి నేరస్థుడు దుంప వెంకటేష్తో పాటుగా 18 ఏళ్ల బాలుడిని అదుపులోనికి తీసుకున్నారు.. నేరస్తుల నుండి చోరీ సొత్తు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వారిని కోర్టులో హాజరపరిచారు.

## విశాఖపట్నంలో గ్రీన్ ఎనర్జీ..

విశాఖపట్నం ప్రతినిధి, జూలై 29, ప్రభాతవార్త

ఎస్టి టెలీమీడియా ఇన్వెస్టిమెంట్స్ (ఇండియా) హెడ్ రీతూ మెహ్లోవత్తో రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సింగపూర్లో భేటీ అయ్యారు. (సింగపూర్ ప్రధాన కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఎస్టి టెలీమీడియా వ్యూహాత్మక పెట్టుబడి సంస్థ. కమ్యూనికేషన్స్, మీడియా, డేటా సెంటర్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్ టెక్నాలజీలలో ప్రపంచవ్యాప్త పోర్ట్ ఫోలియోను కలిగి ఉంది.) ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ భారత్లో కార్యకలాపాలను రెట్టింపు చేయాలని భావిస్తున్నందున డాటా సిటీగా ఆవిష్కృత మవుతున్న విశాఖపట్నంలో ఎస్టి టెలిమీడియా గ్రీన్ ఎనర్జీ డాటా సెంటర్ ఏర్పాటు చేయండి అని కోరారు. ఉత్తర ప్రదేశ్ తరహాలో అత్యాధునిక డేటా సెంటర్లు, కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల కల్పన, ఆప్టిమైజే షన్ ద్వారా బలమైన పర్యావరణ వ్యవస్థను ఏర్పాటుచేయడానికి ఎపి ప్రభుత్వంతో కలసి పనిచేయాలని మంత్రి లోకేష్ కోరారు. రీతూ మెహ్లోవత్ స్పందిస్తూ భారత్లో తాము ప్రస్తుతం 10 ప్రధాన నగరాల్లో 311 మెగా వాట్ల క్రిటికల్ ఐటి లోడ్తో 30 డాటా సెంటర్లు నిర్వహిస్తున్నామని తెలిపారు. భారత్లో తమ డాటా సెంటర్ల సామర్థ్యాన్ని 550 మెగా వాట్లకు పెంచాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిపాద నలను సంస్థ ఉన్నతస్థాయి బృందం దృష్టికి తీసుకెళ్లి, నిర్ణయం తీసుకుంటామని రీతూ మెహ్లోవత్ తెలిపారు.

## మానవ అక్రమ రవాణాను నిరోధించాలి
### సేవా సంస్థలు ముందుకు రావాలి -న్యాయమూర్తి సన్యాసిరాయుడు పిలుపు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



మానవ అక్రమ రవాణా నిరోధించడంలో సేవా సంస్థలు ముందుకు రావాలని విశాఖ న్యాయ సేవ ప్రాధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసి నాయుడు పిలుపునిచ్చారు. మంగళ వారం ఉదయం సెయింట్ ఆంథోనీ పాఠశాలలో మానవ అక్రమ రవాణా నిరోధక దినోత్సవం సందర్భంగా జరిగిన న్యాయ విజ్ఞాన సదస్సులో న్యాయమూర్తి ముఖ్య అతిథిగా ప్రసంగించారు. పేద సాదా బీద బిక్కి అంతరాలు లేకుండా సామాన్యులే మానవ అక్రమ రవాణాకు బాధితులుగా నిలుస్తున్నట్లు చెప్పారు. పేదరికం మనిషిని స్థాయి నుంచి అయినా దిగజారిస్తుందని చెబుతూ అక్రమ రవాణాను అడ్డుకట్ట వేయడానికి ప్రతి సేవా సంస్థ ముందడుగు వేయాలన్నారు. ప్రతి సేవా సంస్థ న్యాయవిజ్ఞానాన్ని తెలుసుకుంటే ప్రజలకు అనేక విధాలుగా తమ సేవలు అందించవచ్చునన్నారు. ప్రతి సమస్యకు న్యాయ సేవ ప్రాధికార సంస్థ పరిష్కారం దిశగా న్యాయ సహాయం అందిస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు సిబ్బంది ప్రిన్సిపల్ న్యాయవాదులు సమాంతర న్యాయ సేవ సహాయకులు లోక్ అదాలత్ న్యాయవాది బి తులసీదాస్ సమాంతర న్యాయ సేవ సహాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపి శ్రీ భరత్ జన్మదిన వేడుకలు

విశాఖపట్నం, జూలై 29 ప్రభాతవార్త




విశాఖ పార్లమెంటు సభ్యులు, గీతం యూని వర్సిటీ అధినేత మతుకుమిల్లి భరత్ జన్మ దినోత్సవం సందర్భంగా సీతంపేట కార్యాల యంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యం లో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ భరత్ సేవా దృక్పథం ప్రతి ఒక్కరికి ప్రేరణగా నిలుస్తుందని, ప్రజల పక్షాన అహర్నిశలు శ్రమిస్తున్న ఎంపీ నాయకత్వం యువతకు మార్గదర్శకంగా నిలు స్తుందని, భవిష్యత్తులో మరింత ఉన్న స్థాయి చేరుకోవాలని ఆకాంక్షించారు. వివిధ వార్డ్ల కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, టీడీపీ, బీజేపీ, జనసేన శ్రేణులు పాల్గొన్నారు.

## హిందుస్తాన్ షిప్‌యార్డ్‌లో విప్లవాత్మక మార్పులు

7వ తరువాయి ..

పాటు, 70 మంది అధికారులతో కూడిన డిజైన్ విభాగం ద్వారా స్వదేశీ డిజైన్ల అభివృద్ధికి కూడా దారితీస్తోందని అన్నారు. రక్షణ, వాణిజ్య, గ్రీన్ వెసల్స్, ఆయిల్ %డ% గ్యాస్ రంగాలలో హెచ్ఎస్ఎల్ తన మార్కును ఏర్పాటు చేసింది. రక్షణ శాఖకు అవసరమైన మైన్ కౌంటర్ నౌకలు, ఎల్ పి డి లు, తదుపరి తరం వర్షిప్‌లు నిర్మాణ దశలో ఉన్నాయి. గ్రీన్ ఎనర్జీ రంగంలో హైడ్రోజన్,ఎలక్ట్రిక్ టగ్‌ల రూపకల్పనతో దేశపు పోర్ట్‌లకు పరిష్కారాలను అందిస్తోందన్నారు.

### అంతర్జాతీయ భాగస్వామ్యంతో శక్తిమంతమైన ఒప్పందాలు..

ఇటలీకి చెందిన ఫైనాకాంటీరి, కొరియా సంస్థ డిఎస్ఇసితో పాటు, డీఆర్డీవో, బి ఇ ఎం ఎల్ టోషిబా వంటి సంస్థలతో స్ట్రాటజిక్ ఒప్పందాలు చేసుకున్న సంస్థ, దేశీయ సముద్ర రక్షణ వ్యవస్థల్లో భాగస్వామిగా ముందుకు సాగుతోందన్నారు. సబ్‌మెరైన్ మరమ్మత్తుల నుంచి నిర్మాణం దిశగా హెచ్ ఎస్ ఎల్ అడుగులు వేస్తుందని అన్నారు. ఐఎన్ఎస్ సింధుకీర్తి రీఫిట్ విజయవంతం తరువాత, ఐఎన్ఎస్ సింధువిజయ్ యొక్క ఎం ఆర్ ఎల్ సి ప్రాజెక్టును చేపట్టడానికి సిద్ధంగా ఉంది. ఇక నుంచి సబ్‌మెరైన్ నిర్మాణం దిశగా అడుగులు వేస్తూ, మజాగన్ డాక్ షిపబిల్డర్స్ లిమిటెడ్ తో ఒప్పందం కుదుర్చుకుందన్నారు. మేక్ ఇన్ ఇండియా ప్రోత్సాహంతో ఐఎన్ఎస్ నిస్తార్‌లో 80%, ఫ్లోటింగ్ డాక్‌లో 72% స్వదేశీకరణ సాధించింది. రూ 220 కోట్ల విలువైన 39 కీలక ఉత్పత్తులను దేశీయంగా తయారు చేయడం ద్వారా దేశీయ ఎంఎస్ఎంఇ ల అభివృద్ధికి తోడ్పడింది.

### ఉపాధి కల్పనలో కీలక పాత్ర..

ప్రస్తుతం హెచ్ ఎస్ ఎల్‌లో 1,100 మంది ఉద్యోగులు, 3,100 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. వీటితోపాటు ప్రతి సంవత్సరం 800-900 మంది విద్యార్థులకు శిక్షణ, ఇంటర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్‌లు అందించడం ద్వారా యువతకు అవకాశాలు కల్పిస్తోందన్నారు. గీతం, ఐఐఎం వైజాగ్, ఐఎంయు వంటి విద్యాసంస్థలతో ఒప్పందాల ద్వారా ఉద్యోగుల సామర్థ్యాన్ని పెంచుతోందన్నారు. అంతేకాకుండా సి ఎం డి నేతృత్వంలో సి ఎస్ ఆర్ నిధులతో సామాజిక బాధ్యత కార్యక్రమాలు నిర్వహిస్తుందని అన్నారు. సామాజిక సంక్షేమానికి కట్టుబడి ఉందని సంస్థ తెలిపింది. విద్య, ఆరోగ్య, శుభ్రత రంగాలలో సంక్షేమ కార్యక్రమాల ద్వారా స్థానిక ప్రజలకు మద్దతు అందిస్తోందన్నారు.

### పురస్కారాలు, గుర్తింపులు

గత ఏడాది వ్యవధిలో హెచ్ఎస్ఎల్ 14 జాతీయ స్థాయి అవార్డులు, గుర్తింపులను అందుకుంది. ఇది సంస్థ యొక్క స్థిరమైన పురోగతి మరియు నాణ్యతపై ఉన్న దృష్టిని స్పష్టం చేస్తోందన్నారు. ఇప్పటికీ స్వయం సమర్థ సంస్థగా నిలిచిన 'హెచ్ ఎస్ ఎల్ , దేశ రక్షణ అవసరాలకు తోడ్పడడమే కాక, ఉపాధి, పరిశ్రమాభివృద్ధి, స్వదేశీకరణ లక్ష్యాలలో ప్రముఖ పాత్ర పోషిస్తోంది. ప్రస్తుతం దేశంలోనే కాక, అంతర్జాతీయంగా కూడా నావల్ టెక్నాలజీలో విశ్వసనీయ భాగస్వామిగా ఎదుగుతోందని సి ఎం డి హేమంత్ ఖత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్స్ గిరిదీప్ సింగ్, రాకేష్ ప్రసాద్, వెంకటేశ్వర్లు గంటి, కిరణ్, రాజీవ్ ప్రకాష్ పాల్గొన్నారు.

## రోడ్లు, వంతెనలు పాడవడంతో ..

నర్సీపట్నం, జూలై 29, ప్రభాతవార్త

రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా రహదారులపైకి వచ్చి ఓవర్‌లోడ్ వాహనాలను ఆపి సముచిత చర్యలు తీసుకుంటూ ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిచ్చారు. తగిన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉన్న సంబంధిత శాఖలైన పోలీసులు, ఆర్టీఓ, రోడ్లు-భవనాల శాఖ అధికారులు పట్టించుకోకపోవడంతో స్వయంగా స్పీకర్ రంగంలోకి దిగారు. తాళ్లపాలెం వంతెన ఇప్పటికే ఓవర్‌లోడ్ కారణంగా శిథిలావస్థకు చేరిందని స్పీకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాగే వాహనాలు అధిక బరువుతో రాకపోకలు సాగిస్తే, వంతెన పూర్తిగా కూలిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. మాకవరపాలెం నుండి తాళ్లపాలెం వెళ్లే ప్రధాన రహదారి ఓవర్లోడ్ కారణం చేత గుంతల మయంగా మారిందని అన్నారు. ఈ నేపథ్యంలో భారీ లోడ్ వాహనాలను ఆపి వాటి బరువు బిల్లులను పరిశీలించారు. అనంతరం పోలీసులకు వాహనాలను స్వాధీనం చేసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. సంబంధిత శాఖల అలసత్వం వల్ల ప్రజల ప్రాణాలకు ముప్పు ఏర్పడే పరిస్థితి కనిపించడంతో, సమస్యను తక్షణమే పరిష్కరించేందుకు స్పీకర్ వ్యక్తిగతంగా రంగంలోకి దిగారు. ప్రజా ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని ఆయన చేపట్టిన ఈ చర్యలు ప్రశంసనీయంగా నిలుస్తున్నాయి.

## పారిశ్రామిక కాలుష్యంపై గాజువాక ఎమ్మెల్యే పల్లాకు వినతి



గాజువాక,జూలై 29,ప్రభాతవార్త

గాజువాక నియోజకవర్గంలో తీవ్రమవుతున్న పారిశ్రామిక కాలుష్యంపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ, స్థానిక నాయకులు, సంఘ ప్రతినిధులు, పలు రాజకీయ పార్టీలు కలిసి మంగళవారం గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మిందీ, ములగాడ, అక్కిరెడ్డిపాలెం ప్రాంతాల్లో గాలి, నీటి నాణ్యత దారుణంగా పడిపోవడంతో స్థానికులు అనేక ఆరోగ్య సమస్యలకు గురవుతున్నారని అన్నారు. హెచ్‌పిసిఎల్, కోరమండల్, విశాఖ డెయిరీ వంటి సంస్థల నుంచి నిరంతరంగా వెలువడుతున్న హానికర వ్యర్థాలు స్థానిక జనజీవితంపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. కాలుష్య ప్రభావిత ప్రజల్లో శ్వాసకోశ సమస్యలు, చర్మ రుగ్మతలు, దీర్ఘకాలిక వ్యాధులు ఎక్కువవుతున్నాయి. ఇలాంటి భయానక పరిస్థితుల్లో, విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ (వీపీటీ) నివాస ప్రాంతానికి కేవలం 200 మీటర్ల దూరంలో సాన్వెరా గోడౌన్‌ను ఏర్పాటు చేయడానికి అనుమతి ఇవ్వడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇది కనీసం 500 మీటర్ల భద్రతా పరిమితిని తప్పనిసరి చేసే ప్రభుత్వ నిబంధనలను తీవ్రంగా ఉల్లంఘించడమే కాదు, ప్రజల భద్రతను కూడా ప్రమాదంలోకి నెట్టే చర్యగా నిలుస్తోంది. ఈ సమస్యకు పరిష్కారంగా, బాధిత స్థలాన్ని పునరుద్ధరించి అక్కడ ఒక ఉద్యానవనం లేదా బొటానికల్ గార్డెన్‌ను అభివృద్ధి చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశామని, ఇది ప్రజలకు ఆరోగ్యకరమైన పరిసరాలను, వినోదాన్ని అందించడంతో పాటు పర్యావరణానికి జీవం పోసే ప్రాజెక్టుగా పనిచేస్తుందని అన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో అధ్యక్షులు పి. చినారావు,68వ వార్డ్ కార్పొరేటర్ గుడివాడ అనూష, కార్పొరేటర్, టీడీపీ నేత ఎస్. అనంత లక్ష్మి,జనసేన నేత జి. లక్ష్మీ నరసింహ మూర్తి, తదితరులు ఉన్నారు.

## ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులు

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త



ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ బాక్సింగ్ అసోసియేషన్ ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన నూతన కమిటీ సభ్యులను మంగళవారం డాబాగార్డెన్స్ విజెఎఫ్ ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మేరకు అసోసియేషన్ నూతన అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ బాక్సింగ్ రంగాభివృద్ధికి తమ అసోసియేషన్ కట్టుబడి ఉందన్నారు. సీనియర్ ఉపాధ్యక్షునిగా వేణుగోపాల్ రావు, ప్రధాన కార్యదర్శి మధుసూధన రావు, కోశాధికారి శ్రీనివాసరావుతో పాటు పలువురు కార్యవర్గ ప్రతినిధులను నియమించినట్లు ఆయన తెలిపారు. నాలుగేళ్ల పాటు అసోసియేషన్ ఆధ్వర్యంలో మరింత ఉత్సాహంగా పనిచేస్తామని చెప్పారు. విశాఖలో అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులకు కదువలేదని ప్రోత్సాహం అందిస్తే వారంతా మరింత రానిస్తారని తెలిపారు. ఈసందర్భంగా అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులను సత్కరించారు.

## కెనరా బ్యాంక్ ఆనందపురం బ్రాంచ్‌లో ..

విశాఖపట్నం, జూలై 29, ప్రభాతవార్త

చందక గ్రామంలోని ఆనందపురం మండలంలో కెనరా బ్యాంక్ , బ్రాంచ్ లో అవగాహన శిబిరాన్ని నిర్వహించారు. ఫైనాన్షియల్ ఇంక్లూజన్ డ్రైవ్‌లో భాగంగా భారత ప్రభుత్వం స్పాన్సర్ చేసిన సామాజిక భద్రతా పథకాలపై అవగాహన వ్యాప్తి చేయడం వంటి అంశాలు, సైబర్ మోసాలపై సున్నితత్వం , రీ కెవైసి ప్రాముఖ్యత, ఖాతాలలో నామినేషన్ వివరాలను వంటి అంశాలను ఆధునికరించడం. ఈకార్యక్రమానికి విజయవాడ సర్కిల్ జనరల్ మేనేజర్ సి జె విజయలక్ష్మి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 15జిల్లాల్లో 600కి పైగా శాఖలకు నాయకత్వం వహిస్తున్నారని అన్నారు. దేశంలో రెండవ అతిపెద్ద పిఎస్‌యు అయిన కెనరా బ్యాంక్ పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై, ఏపివై వంటి సామాజిక భద్రతా పథకాలను విస్తృతంగా అమలు చేస్తోందన్నారు. అందరికీ బ్యాంకింగ్ లక్ష్యాన్ని సాధించాలనే భారత ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా పిఎంఎస్‌బివై, పిఎంజెజెబివై, ఏపివై వంటి సామాజిక భద్రతా పథకాలను తెరుస్తోందన్నారు. 1200 మంది జనాభా కలిగిన , ప్రధానంగా వ్యవసాయదారులను కలిగి ఉన్న చందక గ్రామంలో ఈకార్యక్రమంలో జరిగింది. వైజాగ్ రీజియన్ లోని 54శాఖలతో కూడిన విశాఖ రీజియన్ ఏజిఎం రీజినల్ హెడ్ ఎన్ మధుసూధన్‌రెడ్డి, ఆర్థిక చేరికను సాధించడానికి చురుకైన ప్రజల భాగస్వామ్యం అవసరాన్ని వివరించారు. అదే సమయంలో ప్రభుత్వ బ్యాంకులు కస్టమర్లు ఆర్థిక సాధికారత సాధించడానికి చేతులు కలపాలనే వాస్తవాన్ని చెప్పారు. విశిష్ట అతిథులు డివిజనల్ మేనేజర్ విశాఖ రీజినల్ ఆఫీస్ హెచ్ ప్రతాప్‌కుమార్ ,బంకా శ్రీనివాస్ పచ్చోటి సర్పంచ& చందకగ్రామం, సర్పంచ్ చందక గ్రామం జి వి రమణ, మాజీ సర్పంచ్ చందక గ్రామం బి సత్యం ఎం పి టి సి ఎం నాగేశ్వరరావు, రాజు, సోమినాయుడు, 100మందికి పైగా గ్రామస్తులు , బ్యాంకు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సుల సేవలు సమాజానికి వెన్నెముక లాంటివి
### ప్రేమ ఆదరణ, సానుభూతితో కూడిన సేవలు రోగికి మానసిక బలాన్ని ఇస్తాయి :ఏపీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు వెల్లడి



నర్సీపట్నం, జూలై 29, ప్రభాతవార్త

ధర్మసాగరం, నర్సీపట్నంలోని మదర్ నర్సింగ్ సంస్థల ఆధ్వర్యంలో మంగళవారం 22వ బ్యాచ్ మదర్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్, 7వ బ్యాచ్ నర్సింగ్ విద్యార్థుల జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమం కళాశాల ప్రాంగణంలో జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల ఆయ్యన్నపాత్రడు, మదర్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్‌పర్సన్ చింతకాయల పద్మావతి పాల్గొన్నారు. అధ్యక్షుడుగా డా.ఎం. దలయ్యనాయుడు హాజరయ్యారు. మొుదటి సంవత్సరంబీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కౌన్సిలర్ పద్మావతి, డాక్టర్ ఇందిరాదేవిలు నర్సింగ్ విద్యార్థినులకు టోపీలను ధరింపచేసి నర్సింగ్ ప్రతిజ్ఞచేయించారు. ఈసందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ నర్సీపట్నాన్ని విద్యా హబ్‌గా అభివృద్ధి చేయడం లక్ష్యంగా చేయడం డిగ్రీ పాలిటెక్నిక్ ఐటీఐ నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు చేయబడ్డాయి. ల్యాంప్ ల్కెటనింగ్ కార్యక్రమంలో ఒక నర్సింగ్ విద్యార్ధి జీవితంలో పవిత్రమైన ప్రారంభం దీపం వెలుగు పంచడం అని అన్నారు. మానవ సేవ అనే మార్గంలో వెలుగు పంచడం నర్సింగ్ వృత్తి కేవలం ఉద్యోగం కాదు అని అన్నారు. త్యాగ మార్గం ఆత్మసంతృప్తికి దారి తీసే పయనం అని అన్నారు. నర్సుల సేవలు సమాజానికి వెన్నముక లాంటి వి ప్రేమ ఆదరణ సానుభూతితో కూడిన సేవలు మాత్రమే రోగికి మానసిక బలాన్ని అందిస్తాయి అన్నారు. మీరు ఎంచుకున్న మార్గం ప్రతి కుటుంబానికి ఆశ, ఆరోగ్యం, ఆనందాన్ని ఇవ్వగలదు. మీరు వెలగించిన దీపం మీ జీవితాన్ని వెలిగించే శక్తిగా మారాలని ఆకాంక్షిస్తున్నాను అని తెలిపారు. రానున్న రోజుల్లో విజయవాడలో బసవతారక క్యాన్సర్ హాస్పిటల్ విశాఖపట్నంలో ఏఐజి హాస్పిటల్ ప్రారంభం కాబోతున్నాయని వీటితో మీరు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగా ఉద్యోగావకాశాలు పొందవచ్చని అన్నారు. ఈకార్యక్రమంలో డా. ఎన్ ఏ వి ఎస్ కె రవికుమార్, ఎండి జనరల్ మెడిసిన్, విశ్రాంత ప్రొఫెసర్, యోగా ట్రైనర్, మదర్ ఎడ్యుకేషన్ సొాఐటీ డైరెక్టర్లు వి వి రామూర్తినాయుడు, జెవి రాజ్‌కుమార్, లాలం భరత్, జడ్పీటీసీ రమణమ్మ, మదర్ కాలేజ్ కార్యదర్శి అకడమిక్ డైరెక్టర్ డా. ఎంవి రమణ, ప్రిన్సిపాల్ కె. చైతన్య, వైస్ ప్రిన్సిపాల్ ఆర్ అరుణకుమారి, (ఎంఎస్సీ నర్సింగ్ పీహెచ్ డి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

## జీవీఎంసీ స్థాయి సంఘం సభ్యుల ఎన్నికలకు ..

7వ తరువాయి ..

ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల ప్రక్రియ, ఓట్ల లెక్కింపు జరుగుతుందని అదే రోజు ఫలితాలు ప్రకటిస్తామని కమిషనర్ తెలిపారు.

## మత్స్యకారులు ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి : ఎమ్మెల్యే వంశీకృష్ణ

7వ తరువాయి ..

ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. కొన్ని రోజుల క్రితం పలు సమస్యలపై పోర్టు చైర్మన్ తో సమావేశం ఏర్పాటు చేసినందుకు మత్స్యకారులు ఎమ్మెల్యే కి జేజేలు పలికారు. మత్స్యకార సమస్యలతో పాటు మత్స్యకార ప్రాంతాలను అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తానని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో జిడి లక్ష్మణ రావు, ఎఫ్‌డిఓ ఆశాజ్యోతి, జనసేన పాయింట్ ఆఫ్ కాంట్రాక్టర్ శివప్రసాద్ రెడ్డి, బోటు సంఘాల యజమానులు లక్ష్మణ్ రావు, అప్పారావు, వీర్రాజు, బాలాజీ, కూటమి నేతలు గరికిన రవి, చిన్న, తాతాజీ, పోతురాజు, రమేష్, జోగిరాజు, రాజేష్, తాతారావు, సురేష్, హరి, పరశు రామ్ రాజు, మద్దాల భాను, స్థానిక సిఐ జిడి బాబు పాల్గొన్నారు.

**PUBLIC NOTICE**

This is to inform the general public that Bank of Baroda, Seethammadhara Branch, Visakhapatnam intends to accept the under mentioned property standing in the names of **Mr. P Appala Raju.** R/o. Visakhapatnam, as a security for a loan/ credit facility requested by one of its customers. In case anyone has got any right/title/interest / claims over the undermentioned property, they are advised to approach the Bank within 7 days along with necessary proof to substantiate their claim. if no response is received within 7 days, it is presumed that the property is free of any charge / claim / encumbrance and bank shall proceed with the mortgage.

**DETAILS OF PROPERTY**

Extension of equitable Mortgage of Non-Agri Converted land (Commercial in use as stock point for firm) admeasuring Ac 6.34 cents (Converted Ac 6.25 cents out of Ac 6.34 cents) Situated at different survey numbers vide S.No.193/1, 208/1, 4, 6, 209/2, 3, 4, 5, 9, 10, PattaNo: 74, Village 334 of Sampathipuram Sampathipuram Panchayathi, Anakapalle Mandal, Visakhapatnam in the name of Mr. P Appala Raju.(Land conversion approved by Revenue divisional officer vide Ref(Rc.No. 1438/2021/SA(G) Dt: 18.08.2021 on record).

**Ghali Vidya Sagar**, Advocate.
MBA,(Ph.D),LLB
Mob. No. 9705445960

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

హోమ్‌లోన్ సెంటర్-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: శ్రీ సంతోష్ కుమార్ మిశ్రో, తండ్రి : శ్రీ సీతారామ్ మిశ్రో, డి.నెం.29-42-25/1, ఎస్.బి.ఐ. కాలనీ, సీఎమ్ఆర్ షాపింగ్ మాల్ వెనుక వైపు, ప్రకాశరావు పేట, విశాఖపట్నం జిల్లా - 530002. వేరొక చిరునామా: శ్రీ సంతోష్ కుమార్ మిశ్రో, తండ్రి : శ్రీ సీతారామ్ మిశ్రో, బ్లాక్ నెం.540, బుకిట్ బాటోక్ వీధి 23, ఫ్లోర్ 04, యూనిట్ 57, సింగపూర్ - 659553 (**SBI NRI HOME LOAN A/C NO. 35535677871, HL TOP UP A/C NO.42683481944**)

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.08-04-2025**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 08-04-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.51,44,149/-** (అక్షరాల యాభై ఒక్క లక్షల నలభై నాలుగు వేల నూట నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) + **తేది.09.04.2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.16.06.2025**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 18-06-2025**న (**వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్)**) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది.08-04-2025** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

**స్థిరాస్తి వివరములు**

విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో, అల్లిపురం వార్డు టౌన్ సర్వే నెం.1670, బ్లాక్ నెం.7, వార్డు నెం.27 (పాత వార్డు నెం.17), ప్రకాశరావు పేట, ఎస్‌బిఐ కాలనీ వద్ద ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.లు 112103 1325 022671, 112103 1325 046990 & 112103 1325 319856, మున్సిపల్ వాటర్ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.27953, మున్సిపల్ అసెస్మెంట్ నెం.24427/ఎ, మున్సిపల్ వాటర్ ట్యాక్స్ అసెస్మెంట్ నెం.27714ఎ, 29-42-25/1, మున్సిపల్ అసెస్మెంట్ నెం.24427, డోర్ నెం.లు 29-42-25లతో 64 చ॥గ॥లు లేదా 53.512 చ॥మీ॥ల స్థల విస్తీర్ణంలో క్రింది, మొదటి మరియు రెండవ అంతస్తులతో కూడిన ఆర్‌సిసి భవనం యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : మరగడ నరసింహులు గారికి చెందిన ఇల్లు, **దక్షిణం** : 4 అ॥ల వెడల్పు గల స్కావెంజర్స్ నడక దారి, **పడమర** : 30 అ॥ల వెడల్పు రోడ్డు (స్టేట్ బ్యాంక్ కాలనీ), **ఉత్తరం**: మరగడ కన్నమ్మ మరియు ఇతరుల ఆస్తి.

(విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ మరియు గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేల్ డీడ్ నెం.7466/2014, తేది.15.11.2014 ప్రకారం శ్రీ సంతోష్ కుమార్ మిశ్రో గారి పేరున కలదు).

తేది: 27-06-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# అడివివరం గ్రామ దేవత పైడితల్లి అమ్మవారి పూజారి రోడ్డు ప్రమాదంలో మృతి



సింహాచలం, జూలై 29, ప్రభాతవార్త

లండ వంశీయులు అడివివరం గ్రామదేవత పైడితల్లి అమ్మవారి పూజారి లండ వెంకటరమణ మంగళవారం మరణించారు. గత పది సంవత్సరముల నుండి అమ్మవారి సేవలో తనదైన శైలిలో పూజలు నిర్వహించి భక్తులు మన్నలు పొందారు. ఆదివారం జరిగిన ప్రమాదంలో కార్ ఎదురుగా వచ్చి ఢీకొనడంతో ప్రమాదానికి గురయ్యారు. ఆసుపత్రి చికిత్స పొందుతూ మంగళవారం తుదిశ్వాస విడిచారు. అతనికి భార్య, దేవకుమారుడు 17, కుమార్తె 14 ఉన్నారు.

# ఘనంగా విశాఖ ఎంపీ శ్రీ భరత్ జన్మదిన వేడుకలు

జగదాంబ, జూలై 29, ప్రభాతవార్త



విశాఖ పార్లమెంట్ సభ్యులు మతుకుమల్లి శ్రీ భరత్ జన్మదిన వేడుకలను జీవి ఎం సి 33వ వార్డ్ టీడీపీ కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర వైద్య సేవ చైర్మన్ సీతమ రాజు సుధాకర్ పిలుపు మేరకు విల్లూరి చిన్న తల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశాఖ టీడీపీ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు విల్లూరి డాక్టర్ చక్రవర్తి, 33వ వార్డ్ క్లస్టర్ ఇంచార్జి తిరుమల దేవి కేక్ కట్ చేసి అభిమానులకు పంచి పెట్టారు. ఈ సందర్భంగా విల్లూరి మాట్లాడుతూ అత్యధిక మెజారిటీతో ఎంపీగా ఎన్నికై విశాఖ అభివృద్ధికి అనేక ప్రణాళికలు రూపొందిస్తున్న శ్రీ భరత్ మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని, సుధీర్ఘకాలం కేంద్ర రాజకీయాల్లో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని 100మంది మహిళలకు చీరలు, వృద్ధులకు పండ్లు పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వరపేట్ట హౌస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బేశెట్టి శ్రీనివాస్, సూరిశెట్టి సంకర్‌రావు, భాస్కర్, ద్వాక్రా సంఘం మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖ పోర్ట్ ఖ్యాతిని నలుదిశల ఇనుమడింపచేసిన గాయకుడు ఫణి భూషణ్

జగదాంబ, జూలై 29, ప్రభాతవార్త



"విశాఖ పోర్ట్ ఖ్యాతిని" నలుదిశల ఇనుమడింపచేసిన ఘంటసాల మధుర గాయకుడు అని విశాఖ పోర్ట్ సూపరింటెండెంట్ ఇంజనీర్ జయరాం దాస్ కొనియాడారు. పోర్ట్ ఉద్యోగిగా అంతర్రాష్ట్ర జాతీయ స్థాయిలో ఉత్తమ గాయకుడిగా పోర్ట్ తరఫున ప్రాతినిధ్యం వహించి నేడు పదవీ విరమణ చేస్తున్న సందర్భంగా పోర్ట్ యాజమాన్యం ఆయనను ఘనంగా సత్కరించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇ సత్యనారాయణ, వెంకటేశ్వరరావు, జెఇ సత్యానంద రావు, ఎఇ శివ ప్రకాష్, డిఎం నాయుడు, డివి రమణ తదితర పోర్ట్ అధికారులు, కార్మికులు పాల్గొని ఫణి భూషణ్ ను ఘనంగా సత్కరించారు.

# మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం : విశాఖ జిల్లా పరిషత్ చైర్మెన్ జె.సుభద్ర

జగదాంబ, జూలై 29, ప్రభాతవార్త



మానవ అక్రమ రవాణా ప్రపంచ వ్యాప్త పెను సమస్యలా పరిణమిస్తుండడం విచారకరమని విశాఖ జిల్లా పరిషత్ ఛైర్మెన్ జె.సుభద్ర అన్నారు. ఈ నెల 30న ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని, ఆంధ్ర ప్రదేశ్ చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం,ఏటిఎస్ఏసి ఇండియా సంస్థ,ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,హెల్ప్ స్వచ్ఛంద సంస్థ,ఆంధ్ర ప్రదేశ్ సిఐడీ, ఏహెచ్టియు నోడల్ ఏజెన్సీ,రాష్ట్ర పోలీసు శాఖలతో పాటు రాష్ట్రంలో ప్రఖ్యాత 14 ఎన్జీఓ సంస్థల సమన్వయంతో రూపొందించిన మానవ అక్రమ రవాణా ఒక వ్యవస్థీకృత నేరం, ఈ దోపిడీని అంతం చేయండి పేరిట రూపొందించిన వాల్ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం మంగళవారం సిరిపురంలోని జెడ్పీ చైర్మెన్ క్యాంప్ ఆఫీస్ లో జెడ్పీ చైర్మన్ జల్లిపల్లి సుభద్ర చేతుల మీదుగా ఆవిష్కరించారు. చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం రాష్ట్ర కన్వీనర్ గొండు సీతారాం మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాతో పాటు బాలిక అక్రమ రవాణా వ్యవస్థను రూపుమాపేందుకు తమ ఫోరం ప్రభుత్వంలోని వివిధ శాఖలతో పాటు వీటిపై విశేషంగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ రైట్స్ అవేర్నెస్ ఫోరం ప్రతినిధులు పాల్గొన్నారు.

# వీసీబీ చైర్మన్‌గా జే.వి.ఎస్, వైస్ చైర్మన్‌గా ఆర్ఆర్

జగదాంబ, జూలై 29, ప్రభాతవార్త



సహకార రంగంలో విశాఖకు గుర్తింపును తీసుకొని వచ్చిన 110 సంవత్సరాల విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంకు ఛైర్మన్, వైస్-ఛైర్మన్లుగా జె.వి.సత్యనారాయణ మూర్తి, చలసాని రాఘ వేంద్రరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాజ్యాంగానికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం నియమించిన సహకార ఎన్నికల అధారిటీ విశాఖ జిల్లా కలెక్టర్‌ను ఎన్నికల అధికారిగా నియమించడంతో జూన్ 16న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేశారు. ఆ నోటిఫికేషను అనుసరించి సహకార శాఖ అధికారుల ద్వారా నామినేషన్లు స్వీకరించారు. నామి నేషన్ల ఉపసంహరణ అనంతరం అన్ని కేటగిరీలకు సంబంధించి 21 మంది మాత్రమే పోటీలో ఉండడంతో వారంతా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జూలై 25న ప్రకటించారు. ఛైర్మన్, వైస్-ఛైర్మన్ ఎన్నికను మంగళవారం నిర్వహించగా జె.వి. సత్యనారాయణ మూర్తి ఛైర్మన్ గాను, చలసాని రాఘవేంద్రరావు వైస్-ఛైర్మన్ గాను, డైరెక్టర్లు ప్రతిపాదించగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన ఛైర్మన్, వైస్-ఛైర్మన్లతోపాటు డైరెక్టర్లను మాజీ ఛైర్మన్ మానం ఆంజనేయులు, ఉద్యోగుల సంఘం ప్రతినిధులు అభినందించారు. తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న డైరెక్టర్లకు ఛైర్మన్, వైస్ ఛైర్మన్లు ధన్యవాదాలు తెలియజేశారు.

# త్వరలో ఆటో డ్రైవర్లకు బ్యాడ్జి పేరులతో గల రెండు జతల యూనిఫామ్ అందజేస్తాం

## విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి -ఆటో డ్రైవర్లకు శిక్షణా కార్యక్రమం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



త్వరలో దాతల సహాయంతో నగరంలోని ఆటో డ్రైవర్లకు బ్యాడ్జి పేరులతో గల రెండు జతల యూనిఫామ్ అందజేస్తామని విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి అన్నారు. మంగళవారం పోలీస్ బ్యారెక్స్, టెంపుల్ ఆఫ్ లెర్నింగ్ హాల్లో 15వ బ్యాచ్ ఆటో డ్రైవర్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసులు, ఆటోడ్రైవర్ మధ్య మంచి సంబంధాలు ఉండాలని తెలిపారు. త్వరలోనే ఆటో డ్రైవర్ అందరికీ ఉచిత వైద్య పరీక్షలు చేయిస్తామని అన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంలో ఇటీవల నగరంలో సీసీ ఫుటేజ్‌లలో రికార్డ్ అయిన ప్రమాదాలను వివరించారు. అలాగే రోడ్డు ప్రమాదాలను తగ్గించడం కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, డిఫెన్స్ డ్రైవింగ్, ఇన్సూరెన్స్ ఆవశ్యకత, వచ్చిన ఆదాయాన్ని పొదుపు చేయుట మొదలగు అంశాల గురించి వివరించారు. శిక్షణ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న ఆటోడ్రైవర్లను గుర్తించి వారికీ బహుమానముగా టీ షర్టులు, క్యాప్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చే ట్రైనర్స్, సుమారు 250 మంది ఆటో డ్రైవర్లు ఏడిసిపి ట్రాఫిక్, ఏసిపి ట్రాఫిక్, ఇతర ట్రాఫిక్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రైల్వే ప్రయాణీకుల భద్రత, సౌకర్యం కోసం ఆటో టాక్సీ స్టాండ్ : సీపీ శంఖబ్రత బాగ్చి

## దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద నూతన ఆటో టాక్సీ స్టాండ్ ప్రారంభం

విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త

దువ్వాడ రైల్వే స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ఆటో టాక్సీ స్టాండ్ ను విశాఖ నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, రైల్వే డివిజనల్ మేనేజర్ లోహిత్ బోర్వా కలిసి ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుచు రైల్వే ప్రయాణీకుల భద్రత, సౌకర్యవంతమైన, నిర్ణీత ధరలతో వారి గమ్యానికి చేర్చయడమే లక్ష్యంగా 24.7 పర్యవేక్షణలో, ఆటో స్టాండ్‌లో ఔటవలకు అమర్చిన జిపిఎస్ అనుసనదానం ద్వారా ప్రయాణీకుల భద్రతను పర్యవేక్షించే విదంగా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. అంతేకాక ఆటో స్టాండ్ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా ప్రయాణీకులకు పూర్తి భద్రత అందించనున్నట్లు తెలిపారు. ఆటో టాక్సీ స్టాండ్ ఏర్పాటుకు సహకరించినటువ దాతలు కంటైనర్ రేమోడలింగ్ కి సహకరించిన తాండవ లక్ష్మీ ఇంజనీరింగ్ అధినేత శంకర్‌ని, సీసీ కామెరాలు అందించిన సినర్జీస్ కంపెనీ ఆనంద్‌ని, ఆటో లకి జిపిఎస్ సౌకర్యం అందించిన చాలమాజీ ప్రాజెక్ట్స్ అధినేత విశ్వేశ్వరరావుని, శ్రీ తిరుమల స్టీల్ ఎంటర్ప్రైస్ అడినేత శ్రీ రాంజీ ను, డా.శంకబ్రత బాగ్చి సత్కరించి వారి సేవ తత్వంను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిపి - 2 డి.మేరీ ప్రశాంతి, ట్రాఫిక్ ఏడిసిపి కె. ప్రవీణ్ కుమార్, సౌత్ ఏసిపి వై.శ్రీనివాసరావు , దువ్వాడ సీఐ కే..మల్లేశ్వరరావు, సిబ్బంది, రైల్వే పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# ఘనంగా ముగిసిన లైఫ్ స్పాన్ ఫిట్‌నెస్ జోన్ స్పోర్ట్స్ మీట్ సీజన్ 6

## విజేతలుగా బహుమతులు అందజేసిన ప్రముఖ దర్శకులు యాదకుమార్



విశాఖపట్నం, జూలై 29 ప్రభాతవార్త

లైఫ్ స్పాన్ ఫిట్‌నెస్ జోన్ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకమైన స్పోర్ట్స్ మీట్ సీజన్ 6 ఘనంగా ముగిసింది. స్థానిక క్రీడాకారులలో ఉత్సాహాన్ని నింపేందుకు, వారి ఫిట్‌నెస్‌ను ప్రోత్సహించే లక్ష్యంతో నిర్వహించబడు తున్న ఈ వార్షిక క్రీడోత్సవం, నగరంలో క్రీడా స్ఫూర్తిని పెంపొం దించడంలో కీలక పాత్ర పోషిస్తోంది దీనిలో భాగంగా నగరంలోఉన్న ఓ క్రీడా మైదానంలో జరిగిన క్రికెట్ టోర్నీలో 4 జట్లు పాల్గొన్నాయి. చెస్ట్ ఛాలెంజర్స్ మురళీనగర్ బ్రాంచ్, బైస్ప్స్ బ్లాస్టర్స్ సింహాచలం బ్రాంచ్ జట్లు ఫైనల్‌లో తలపడ్డాయి. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో చెస్ట్ ఛాలెంజర్స్ అద్భుత ప్రతిభను ప్రదర్శించి విజేతగా నిలిచారు. రన్నరప్‌గా బైస్ప్స్ బ్లాస్టర్స్ జట్టు నిలిచారు. అనంతరం ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రముఖ సినీ దర్శకులు యాదకుమార్ చేతులమీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం దర్శకుడు యాదకుమార్ మాట్లాడుతూ "క్రీడలు కేవలం శారీరక ఆరోగ్యాన్నే కాదు, మానసిక ఆరోగ్యాన్ని కూడా పెంపొందిస్తాయి. టీమ్ వర్క్, నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ వంటి విలువలను నేర్పుతాయి. స్పోర్ట్స్ మీట్ సీజన్ 6 ద్వారా క్రీడాకారులకు ఒక వేదికను కల్పించి వారి ప్రతిభను ప్రదర్శించడానికి, కొత్త స్నేహితులను సంపాదించడానికి మంచి అవకాశం" కల్పించిన నిర్వాహకులకు అభినందనలు తెలిపారు. ప్రతి ఏడాది ఇదేవిధంగా మరిన్ని సీజన్స్‌తో ముందుకు పోవాలని ఆకాక్షిం చారు. దర్శకుడు యాదకుమార్.. పేర్కొన్నారు. నిర్వాహకులు మురళీధర్ మాట్లాడుతూ ఫిట్‌నెస్ ఆరోగ్యకరమైన జీవనశైలి ప్రాముఖ్యతను తెలియపర్చే విధంగా ఈ టోర్నీ నిర్వహించమన్నారు. నిత్యం పని ఒత్తిడి కాకుండా అప్పుడు అప్పుడు ఇలా క్రీడలు ద్వారా నూతన ఉత్తేజాన్ని పొందగలమన్నారు. నిర్మాత పైడి శంకరరావు, శ్రీకాంత్, సాయి, భువన్, సునీల్, జయకృష్ణ పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాలను భ్రష్టు పట్టించిన ఘనత వైసిపి పార్టీదే

## రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు




గాజువాక,జూలై 29,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజలు కూటమి పాలనపై పూర్తిస్థాయిలో సజెస్ట్ గా ఉన్నారని సుపరిపాల తొలి అడుగు కార్యక్రమానికి ప్రజల్లో వస్తున్న అపూర్వ స్పందనే నిదర్శనమని ఏపీ టీడీపీ అధ్యక్షులు,గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ఎన్నికలు ఇచ్చిన ప్రతి హామీని అమలుపరిచామని అన్నారు. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రెండో తేదీ నుంచి అన్నదాత సుఖీభవ కార్యక్రమాలు అమలు పరుస్తామని అన్నారు. వైకాపా చేస్తున్న కుట్రలో కుతంత్రాలు ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలని అన్నారు. గాజువాక నియోజవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సుపరిపాలన కోఆర్డినేటర్ పల్లా రమణ,గాజువాక నియోజవర్గ సీనియర్ నాయకులు రాజాన రాజు, విల్లా రామ్మోహన్ కుమార్, ఎస్ అనంతలక్ష్మి,లెట్టి వాసు, జాజులు గంగరాజు, బీసీ నాయకులు వెల్లూరు శివప్రసాద్, తమరి శివప్రసాద అడుసుమిల్లి దీప్తి ఉషారాణి నమ్మి అప్పారావు, పల్లా రంగా సింగూరు ఆనంద్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారు

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి -పిల్లలకి స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని పరిమిత పరచాలి -పిల్లల ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలి : పెందుర్తి సీఐ సతీష్ కుమార్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

డిజిటల్ యుగంలో సాంకేతిక అభివృద్ధితోపాటు సైబర్ నేరాలు వేగంగా పెరుగుతున్న నేపథ్యంలో, ప్రజల్లో అవగాహన పెంపొందించడం అత్యంత అవసరమని పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ అన్నారు. సీపీ శంక బ్రత బాగ్చి ఆదేశాల మేరకు, జోన్-2 డీసీపీ మేరీ ప్రశాంతి మార్గదర్శకంలో వెస్ట్ సబ్‌డివిజన్ ఏసీపీ పృథ్వీరాజు పర్యవేక్షణలో, పెందుర్తి సిఐ కె.వి. సతీష్ కుమార్ నేతృత్వంలో మంగళవారం సుజాతనగర్, కార్మికనగర్ కాలనీలో నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తుకు తెలియని నంబర్ల నుండి వచ్చే కాల్స్, అనుమానాస్పద మెసేజులు, వాట్సాప్ లింకులు వంటివి మోసాలకు దారితీయవచ్చు. అలాంటి సందర్భాల్లో స్పందించకుండా వెంటనే బ్లాక్ చేయాలన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎప్పటికీ ఇతరులతో పంచుకోవద్దని సూచించారు. పిల్లలకి స్మార్ట్‌ఫోన్ల వినియోగాన్ని పరిమిత పరచాలన్నారు. తల్లిదండ్రులు వారి ఆన్‌లైన్ కార్యకలాపాలను పర్యవేక్షించాలని హితవు పలికారు. మహిళలపై ఎవరైనా వేధింపులకు పాల్పడితే, వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు. ప్రజల రక్షణ కోసం పోలీసులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని హామీ ఇచ్చారు. గంజాయి, మత్తు మందులకు ఎవరూ బానిసలు కాకూడదని, వాటి వినియోగం వల్ల కలిగే నష్టాలు, ఎన్డిపిఎస్ చట్టం ప్రకారం విధించే శిక్షల గురించి కూడా విపులంగా అవగాహన కల్పించారు. గ్రామస్తులు, మహిళలు, యువత, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు, పోలీసు సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపు సందర్భంగా, సైబర్ భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

# 'బీకైండ్'ను ప్రారంభించిన అపోలో హాస్పిటల్స్

ఆరిలోవ, జూలై 29 , ప్రభాతవార్త

సాంకేతికతకు అధిక ప్రాధాన్యత ఇస్తోన్న ప్రపంచంలో చికిత్సలో ఎల్లప్పుడూ అత్యంత ముఖ్యమైన విషయం అయిన మానవత్వం పై అపోలో హాస్పిటల్స్ దృష్టి సారిస్తుందని అపోలో హాస్పిటల్స్ ప్రతినిధి డాక్టర్ ప్రీత రెడ్డి అన్నారు. అసలైన స్వస్థత అనేది క్లినికల్ శ్రేష్ఠతకు మించి ఉండటం అనే అపోలో తత్వాన్ని నొక్కి చెప్పడానికి, ప్రతి వ్యక్తి పై అసమానమైన కరుణ చూపుతూనే, వారిని లోతుగా అర్థం చేసుకోవటం మరియు హృదయపూర్వక మద్దతు అందించటం అనే వాగ్దానంతో రూపొందించిన ఒక కార్యక్రమం 'బీకైండ్'ను అపోలో ప్రారంభించిందన్నారు. అపోలో యొక్క 'బీకైండ్' కార్యక్రమం ప్రతీకాత్మక ప్రశంసకు మించి ఉంటుందని ఇది ఆరోగ్య సంరక్షణ నిపుణుల భావోద్వేగ శ్రమను గుర్తించి వేడుక జరుపుకునే ఉద్యమం. ఆపరేషన్ గదుల నుండి సాధారణ వార్డుల వరకూ ప్రతి సంభాషణను సానుభూతి, సమిష్టి కృషి మరియు గౌరవంతో మార్గనిర్దేశం చేసే వాతావరణాలను సృష్టించడం పట్ల ఆసుపత్రి యొక్క నిబద్ధతను ఇది బలోపేతం చేస్తుంది. రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను అందించడానికి అవసరమైన ప్రేమ మరియు సంరక్షణతో సమృద్ధి చేయబడిన వాతావరణం యొక్క స్థిరమైన జ్ఞాపికగా 'బీకైండ్' కార్యక్రమం నిలుస్తోందన్నారు. "'బీకైండ్' అనేది అపోలో లో ఒక జీవన విధానం. ఇది మా సుదీర్ఘకాల టెండర్ లవింగ్ కేర్ (టిఎల్సి ) వారసత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ఏదైనా ఒక ఔషధం లాగానే కరుణ కూడా చాలా అవసరం అనే కాలాతీత సత్యాన్ని పునరుద్ఘాటిస్తుంది. ఆరోగ్య సంరక్షణలో, దయతో కూడిన ప్రతి చర్య స్వస్థత కోసం ఒక నిశ్శబ్ద శక్తిగా నిలుస్తుంది. ప్రతి రోగ నిర్ధారణ వెనుక ఒక వ్యక్తిని చూడాలి, వినాలి మరియు గౌరవంగా చూడాలి. సానుభూతితో సంరక్షణ అందించినప్పుడు, అది నమ్మకాన్ని పెంచుతుంది. ప్రతి రోగికి స్వస్థత పొందడానికి అవసరమైన భావోద్వేగ భద్రతను సృష్టిస్తుంది" అని అన్నారు.

# భీమిలి సముద్ర తీర ప్రాంత పరిరక్షణకు కార్యాచరణ

## భీమిలి బీచ్ కోతకు గురికాకుండా రక్షణ చర్యలు చేపట్టండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



విశాఖపట్నం, జూలై 29 ప్రభాతవార్త

భీమిలి సముద్ర తీరప్రాంత పరిరక్షణకు కార్యా చరణ చేపట్టాలని, భీమిలి సముద్ర తీరప్రాంతం కోతకు గురవు తున్నందున, ఆ ప్రాంత ప్రజలకు, ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున రక్షణ చర్యలు దిశగా పటిష్టమైన ఏర్పాట్లకు ప్రతిపాదనలు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన భీమిలి జోనల్ కమిషనర్ ఇప్పి నాయుడు, పర్యవేక్షక ఇంజనీర్ వై.కృష్ణారావులతో కలసి కోతకు గురవుతున్న భీమిలి బీచ్ తీర ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముందుగా కమిషనర్ భీమిలి నోవా హొటల్ బీచ్ సమీపంలో నున్న పోలమాంబ అమ్మవారి దేవాలయం నుండి భీమిలి జోనల్ ఆఫీస్ సముద్ర తీర ప్రాంతం వరకు పరిశీలించారు. బీచ్ కోతకు గురవుతున్నందున ఆయా ప్రాంతాల్లో ఉన్న ప్రజలకు, ఆస్తులకు నష్టం వాటిల్లే అవకాశం ఉందని.., వర్షాలు, ప్రకృతి వైపరీత్యాలు, సునామీలు సంభవించిన పుడు మరింత ప్రమాదం జరిగే అవకాశం ఉందన్నారు.

బీచ్ కోతకు గురికాకుండా పటిష్టమైన రక్షణ గోడను నిర్మించేందుకు పూర్తి ప్రణాళికలతో కూడిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని,. ప్రతిపాదిత రక్షణ గోడ నిర్మాణానికి సంబంధించి భీమిలి సముద్ర తీరప్రాంతం సిఆర్ జెడ్ జోన్‌లో ఉన్నందున ప్రభుత్వం అనుమతిని కోరుతూ లేఖను పంపాలని, అలాగే భీమిలి బీచ్ రోడ్డు "ఆర్ అండ్ బి"కి సంబంధించినందున ప్రస్తుతం ఉన్న రోడ్డు, ప్రతిపాదిత రోడ్డు విస్తరణకు సంబంధించిన వివరాల కొరకు రోడ్డు మరియు భవనాల శాఖ వారిని సంప్రదించాలని, బీచ్ తీరప్రాంతం కోతకు గురి కాకుండా, ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా చెదిరిపోకుండా శాశ్వతంగా ఉండే విధంగా ప్రణాళికలను సిద్ధం చేసి భీమిలి బీచ్‌లో పోలమాంబ దేవాలయం నుండి భీమిలి జోనల్ కార్యాలయం సముద్ర గెస్ట్ హౌస్ వరకు 1.09 కిలోమీటర్ల మేరకు పటిష్టమైన రక్షణ గోడను నిర్మించేందుకు "అర్బన్ ఫ్లడ్ రిస్క్ మేనేజ్మెంట్ ప్రోగ్రాం" నిధులతో నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఒక ప్రత్యేకమైన ప్రాజెక్టుగా చేపట్టి భీమిలి సముద్ర తీరప్రాంత పరిరక్షణకు ప్రత్యేక కార్యాచరణను చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీర్ వై.కృష్ణారావుకు, భీమిలి జోనల్ కమిషనర్‌కు కమిషనర్ ఆదేశించారు. అనంతరం భీమిలి బీచ్ వద్ద నున్న పార్కు పరిశుభ్రతను, నిర్వహణను పరిశీలించి, మరింత పరిశుభ్రతతో బీచ్ పరిసరాలను, పార్కులను అందంగా తీర్చిదిద్దా లని జోనల్ కమిషనర్ ఇప్పినాయుడుకు కమిషనర్ ఆదేశించారు. ఈ పరిశీలనలో తెలుగుదేశం పార్టీ నాయకులు గంట నూకరాజు, మత్స్యకార సంఘ సభ్యులు భీమిలి బీచ్ తీరప్రాంతం కోతకు గురవుతుందని రక్షణ కూడా నిర్మించే చర్యలు చేపట్టాలని, సందర్శకులు విహారయాత్రికలు భీమిలి బీచ్‌కు అధికంగా వస్తున్నందున ప్రమాదాలు జరగకుండా కాపాడేందుకు బీచ్‌లో లైఫ్ గార్డులను ఏర్పాటు చేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేష్ వాసు శ్రీధర్, సుధాకర్, అసిస్టెంట్ ఇంజనీర్ సురేష్ పాల్గొన్నారు.


## వార్త CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, MADHA GANGADHARA RAO S/O MADHA GUNNES WARA RAO, previously called MADA GANGADHARA RAO R/O 10-5-30.31, KAKARLA STREET, MGR VILLA, RAJAM, VIZIANAGARAM, now changed my name from MADA GANGADHARA RAO to MADHA GANGADHARA RAO Henceforth I will be called as MADHA GANGADHARA RAO for all purposes.
(Ro.No. 16331)

★ I, MADHA LAKSHMI W/O MADHA GANGADHARA RAO, previously called MADA LAKSHMI R/O 10-5-30.31, KAKARLA STREET, MGR VILLA, RAJAM, VIZIANAGARAM, now changed my name from MADA LAKSHMI to MADHA LAKSHMI Henceforth I will be called as MADHA LAKSHMI for all purposes.
(Ro.No.16332)

★ I, FATEMA NAJMUDDIN BADRI W/O NAJMUDDIN BADRI (LATE) previously called BIYAWARWALA FATEMA NAJMUDDIN R/O 28-9-86, SURYABAGH, VIZAG, now changed my name from BIYAWARWALA FATEMA NAJMUDDIN to FATEMA NAJMUDDIN BADRI Henceforth I will be called as FATEMA NAJMUDDIN BADRI for all purposes.
(Ro.No. 16333)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



## SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC-1, పరిపాలన కార్యాలయం,బాలాజీనగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం - 530003

### అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన

**SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.**

టు,

ఋణగ్రహీత చిరునామా: శ్రీ గాదెల్లి రమేష్, తండ్రి : శ్రీ బాబురావు, డి.నెం. 8-45-7/17, ఎఫ్ఎఫ్-4, ఇందు రెసిడెన్సీ, విద్యా నగర్ కాలనీ, పాత సిబిఐ దగ్గర, చిన వాల్తేరు రోడ్డు, విశాఖపట్నం - 530003. **(Home Loan A/c No.35249343672, Suraksha Loan A/c No.35276437231, Home Top up Loan A/c No. 40865190282)**

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి **తేది.15-04-2025**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది. 15-04-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.56,52,887/-** (అక్షరాల యాభై ఆరు లక్షల యాభై రెండు వేల ఎనిమిది వందల ఎనభై ఏడు రూపాయలు మాత్రమే) + **తేది.16.04.2025** నుండి కాంట్రాక్ట్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **తేది.27.06.2025**న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది. 29-06-2025**న **(వార్త : విశాఖపట్నం ఎడిషన్ (తెలుగు)** మరియు **దీ న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: విశాఖపట్నం ఎడిషన్ (ఇంగ్లీష్))** దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది.15-04-2025** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

### స్థిరాస్తి వివరములు

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ మరియు విశాఖపట్నం రిజిస్ట్రేషన్ సబ్ డిస్ట్రిక్ట్ పరిధిలో, వాల్తేరు వార్డు, బ్లాక్ నెం.13, చిన వాల్తేరు లే అవుట్, టి.ఎస్. నెం.లు 92 & 93, ప్లాటు నెం.78ఎ వద్ద 508 చ॥గ॥లు లేదా 424.75 చ॥మీ॥ల ఏరియా మొత్తం విస్తీర్ణంలో 403 చ॥గ॥లు లేదా 336.960 చ॥మీ॥ల మొత్తంలో 35 చ॥గ॥లు లేదా 29.26 చ॥మీ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థల విస్తీర్ణంతో గల "ఇందు రెసిడెన్సీ" అను పేరు గల అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తు నందు 1080 చ॥అ॥లు (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) విస్తీర్ణంతో మరియు సెల్లార్ ఫ్లోర్ నందు 60 చ॥అ॥ల కార్ పార్కింగ్‌తో, ఎలక్ట్రిసిటీ సర్వీస్ కనెక్షన్ నెం.112204A304243746 అసెస్మెంట్ నెం.100002/10059, డోర్ నెం.8-45-7/17తో గల నివాస యూనిట్ నెం.4 యావత్తు ఆస్తి. **హద్దులు: తూర్పు** : పువ్వాడ సుధారాణి మరియు పువ్వాడ శాంతి గార్ల ఖాళీ భూమి, **దక్షిణం** : ఖాళీ భూమి, **పడమర** : 30 అ॥ల రోడ్డు, **ఉత్తరం** : ప్లాటు నెం.78. **కొలతలు : తూర్పు** : 75.0 అ॥లు లేదా 22.86 చ॥మీ॥లు, **దక్షిణం** : 58.0 అ॥లు లేదా 17.68 చ॥మీ॥లు, **పడమర** : 60.0 అ॥లు లేదా 18.29 చ॥మీ॥లు, **ఉత్తరం** : 77.0 అ॥లు లేదా 23.47 చ॥మీ॥లు., నాల్గవ అంతస్తులోని నివాస యూనిట్ నెం.4కు **హద్దులు: తూర్పు** : నివాస యూనిట్ నెం.2, **దక్షిణం** : ఓపెన్ స్పేస్, **పడమర** : ఓపెన్ స్పేస్, **ఉత్తరం** : నివాస యూనిట్ నెం.3.

తేది: 14-07-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




# అధికారులు రాకపోతే సమస్యలపై చర్చ ఎలా జరపాలి..!

## - మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సభ్యుల ఆవేదన..






**నక్కపల్లి, ప్రభాతవార్త**

ప్రతి మూడు నెలలకు జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశానికి సంబంధిత శాఖల అధికారులు రాకపోతే మండలం లోని సమస్యలపై ఏవిధంగా చర్చిస్తామని ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన మంగళవారం జరిగిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీలు, సర్పంచులు ఆవేదన వ్యక్తం చేశారు. ముందుగా ఎండిఓ దెందుకూరు సీతారామరాజు గత సమావేశంలోని లేవనెత్తిన సమస్యలు పరిష్కారమైన పరిస్థితులతోపాటు ఎజెండా వివరాలను తెలియజేశారు. అనంతరం ఎంపీటీసీ సభ్యులు, మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తోపాటు ఆకేటి గోవిందరావు, మెరుగు నాగేశ్వరరావు, కుంచె మధు, కొండ్రకాసులు, బచ్చల రాజు, గొర్ల దుర్గ తో పాటు శాఖల వారీగా వచ్చిన అధికారులు వివరాలు అడిగి తెలుసు కొనగా కొన్ని శాఖలకు సంబంధించిన అధికారులు రాకపోవడంతో ఆవేదన వ్యక్తం చేసిన సభ్యులు వారి తీరిపై మండిపడ్డారు. ఇలా సమావేశాలకు రాకపోతే ఏ విధంగా చర్చిస్తాం గ్రామాల వారిగా సమస్యలు ఎవరిని అడిగి తెలుసుకోవాలని ప్రశ్నించారు. రాని అధికారులు పై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని గోవిందరావు ప్రశ్నించారు. స్పందించిన ఎండిఓ దెందుకూరు సీతారామరాజు మాట్లాడుతూ ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం ఆదేశాల మేరకు జిల్లా అధికారులకు తెలియజేస్తామని చెప్పారు. పిఎసిఎస్ అధ్యక్షులు వెలగా శ్రీనివాసరావు ,కొప్పిశెట్టి బుజ్జీలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా మంత్రికి పేరు వచ్చే విధంగా ప్రజలకు సేవలు అందించేందుకు అధికారులు ఎప్పుడు సహకరించాలని కోరారు. మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ తోపాటు ఆకేటి గోవిందరావు, మెరుగు నాగేశ్వరరావు, కొండ్రకాసులు, కుంచె మధు, తదితరులు రెవెన్యూ కార్యాలయంలో దళారీలు ఎక్కువై పోయారని చెబుతూ ఏ ధ్రువపత్రం పొందాలన్నా రోజుల తరబడి అయిపోతుందని దృష్టికి తీసుకురాగా స్పందించిన ఉప తాసిల్దార్ నారాయణరావు ఏ సమస్య ఆలస్యం కావడం లేదని, అవకాశం ఉన్నవారికి పూర్తిచేయడం జరుగుతుందని, కార్యాలయంలో సిబ్బంది కొరత వలన ఇబ్బందులు ఉన్న మాట వాస్తవమేనని ,భవిష్యత్తులో జరగకుండా చూసుకుంటామని సమాధానం ఇచ్చారు. ఎంపీటీసీ మధు మాట్లాడుతూ వాల్టా చట్టాన్ని ఉల్లంఘించి ఇరిగేషన్ కాలువలపై కల్వట్లు నిర్మిస్తున్నారని, చర్యలు తీసుకోవడం లేదని సభ దృష్టికి తీసుకువచ్చారు. కల్వర్టులు నిర్మాణానికి అనుమతులు ఉన్నాయని ఏఈ సమాధానం చెప్పారు. 30 గ్రామాల్లో పూర్తయి అని చెప్పడంతో ఎంపీటీసీ లు, సర్పంచులు ఒకసారిగా మండి పడ్డారు. ఏ గ్రామంలో కూడా పనులు పూర్తయిందని ఏవిధంగా చెబుతారని నిలదీశారు. అనంతరం శాఖల వారీగా చర్చించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి గోసల కాసులమ్మ, పిఎసిఎస్ అధ్యక్షులు దార్ల కృష్ణ, తోపాటు ఈవోపీఆర్డి చలపతిరావు, అదనపు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వెలగా ఈశ్వరరావు, సర్పంచులు పొడగట్ల వెంకటేశ్వరరావు, రెడ్డి వరహాలు, రాజేష్ ,మండల కోఆప్షన్ సభ్యులు లొడగల చంద్రరావుతో పాటు పలువురు ఉన్నారు.

## విద్యార్థులకు యాంటీబయాటిక్ డ్రగ్స్‌పై అవగాహన

**అగనంపూడి, ప్రభాతవార్త**



ఆంధ్ర ప్రదేశ్ డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ ద్వారా మండలం గారి ఆదేశాలు మేరకు ఈరోజు అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో యాంటీబయాటిక్స్ వాడకం పై అవగాహన సదస్సు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో జిల్లా ఔషధ నియంత్రణ సహాయ సంచాలకులు యస్.విజయ కుమార్ గారు మాట్లాడుతూ యాంటీబయాటిక్స్ ను కేవలం అర్హత ఉన్న వైద్యుడి సూచన మేరకే వాడాలని అలాగే దగ్గు జలుబు వంటి వైరల్ ఇన్ఫెక్షన్లు కు యాంటీబయాటిక్స్ కావాలని మందులు షాపులపై వత్తిడి తేవొద్దు అని అన్నారు. ఔషధ నియంత్రణ అధికారి యం. శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ వైద్యులు సూచించిన పూర్తి కోర్సు ను ముగించు వరకు వాడాలని మధ్యలో ఆపకూడదని స్వయంగా మందులు వాడడం నివారించవలని వివరించారు.సురక్షితమైన ఆహార ప్రాసెసింగ్ శుద్ధమైన నీటి వినియోగం ద్వారా ఇన్ఫెక్షన్ నివారించవచ్చు అని తెలిపారు. కళాశాల లో చదువుతున్న లీకేజీలు విద్యార్థులకు అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో ఔషధ నియంత్రణ అధికారులు వి.అభిప్రియ , కె.కళ్యాణి కె.వి.భారతి, ఎస్ కళ్యాణి, ఆఫీసు సిబ్బంది సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## డిగ్రీ కళాశాలలో "పులుల సంరక్షణ"పై అవగాహన

**చోడవరం, జూలై 29, ప్రభాతవార్త**



చోడవరం డిగ్రీ కళాశాలలో మంగళవారం జంతు శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో" పులుల సంరక్షణ దినోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ డాక్టర్ కిరణ్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ ఐ వి వి సత్యవతి సమన్వయకర్త డాక్టర్ నారాయణమూర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ జీవావరణ వ్యవస్థలో పులుల స్థానాన్ని వివరించారు. పులులు అంతరించిపోయే ప్రమాదం ఉందని సూచించారు.జీవావరణ వ్యవస్థ పులులు,అటవీ ఉత్పత్తులు తదితర అంశాల సంరక్షణ పై అవగాహన కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు.అనంతరం "బయోడైవర్సిటీ వన్యప్రాణి సంరక్షణ "అంశాలపై డాక్టర్ వి రత్న భారతి, డాక్టర్ సంధ్య శ్రీ విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు.పోటీలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమాన్ని జీవశాస్త్రం సంబంధించిన విద్యార్థులు పాల్గొన్నారు.

## వరి నారుమడులు జాగ్రత్తగా చూసుకోవాలి

**చోడవరం, జూలై 29, ప్రభాతవార్త**



చోడవరం మండలం దుడ్డుపాలెం,గంధవరం గ్రామాలలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి ఈ పావని ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ వరి నారుమడులు చాలా జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. ఈ సమయంలో ఎలాంటి చీడపీడలు, తెగుళ్ల ఆశించినట్లయితే నారు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి ముందుగానే గుర్తించి తగు చర్యలు చేపట్టాలన్నారు. ఒక బస్తా విత్తనం గల నారు మడి కి ఒక కేజీ కార్బో ఫ్యూరాన్ 3జి గుళికలు వేసుకోవడం ద్వారా నారుని నాటిన తర్వాత కూడా మొవ్వు పోటు లేదా మొదలపురుగు ఆశించకుండా కాపాడుకోవచ్చన్నారు. అంతే కాకుండా ఆర్జీఎల్,సాంబ మసూరి వంటి సాధారణంగా ఎక్కువగా సాగు చేసే రకాలలో నారు అక్కడక్కడ కుళ్ళినట్టు లేదా ఎండినట్టు గమనించినట్లయితే హెక్సా కొనజోల్ మందును 2 ఎమ్ ఎల్ ఒక లీటరు నీటికి కలిపి నారు బాగా తడిచేటట్లు పిచికారి చేయాలన్నారు. ఇలా వారం వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయడం ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చు అని వివరించారు. అంతేకాక వరి నామరుమడుల్లో కలుపు మొక్కలు అధికంగా కనిపించినట్లయితే బిస్పైరీ బ్యాక్ సోడియం మందును 10 ఎమ్ ఎల్ ఒక ట్యాంక్ నీటికి కలిపి పిచికారి చేయడం ద్వారా 20 రోజుల లోపు గల నారుమడిలో కలుపును సమర్థంగా నివారించవచ్చని తెలిపారు.అయితే గడ్డి మందు కొట్టేట ప్పుడు కచ్చితంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో దుడ్డుపాలెం, గంధవరం గ్రామాలకు చెందిన గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## స్పీకర్ అయ్యన్న చొరవతో ఆగిన లారీలు

**మాకవరపాలెం జూలై 29 ప్రభాతవార్త**



ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అధిక లోడుతో వస్తున్న లారీలను తానే స్వయంగా అడ్డుకున్నారు. ఈ మేరకు మంగళవారం నర్సీపట్నం తాళ్లపాలెం మెయిన్ రోడ్డు సెట్టిపాలెం సమీప గ్రిడ్జ్ కంపెనీ వద్ద భారీ లోడుతో తరలివస్తున్న లారీలను విశాఖపట్నం నుంచి వస్తున్న స్పీకర్ అయ్యన్న గుర్తించారు. సామర్థ్యానికి మించి అధిక లోడు తీసుకుని వస్తున్న లారీలను అయ్యన్న స్వయంగా నిలిపివేశారు. పయనీర్(అన్ రాక్) కంపెనీకి విశాఖపట్నం పోర్టు నుంచి సామర్థ్యానికి మించి లోడు వేసుకొని లారీలు తినడం వలన తాళ్లపాలెం నర్సీపట్నం రోడ్డు పూర్తిస్థాయిలో శిథిలమవుతుందని అయ్యన్న ఆగ్రహించారు. గతంలో భారీ వాహనాలు తిరగడం వలన రోడ్డు శిథిలమవ్వడమే కాకుండా భీమవరం సమీప మామిడి వాక బ్రిడ్జి ప్రమాదంలో ఉందని గతంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు హెచ్చరించిన విషయం తెలిసిందే. రవాణాశాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులు చర్యలు తీసుకోలేకపోవడంతో స్వయంగా అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడే రంగ ప్రవేశం చేసి వాహనాలను ఆపి సీజ్ చేయించారు. పట్టుబడిన ఆరు లారీలను స్థానిక పోలీస్ స్టేషన్లో సీజ్ చేశారు. కంపెనీలు తన లాభాల కోసం ప్రజలకు ఉపయోగ పడే రోడ్డులను పాడు చేస్తుంటే ఊరుకునేది లేదంటూ అయ్యన్న హెచ్చరించారు. సామర్థ్యానికి మించి భారీ వాహనాలు రోడ్డుపై తిరగడం వలన ప్రయాణికులకు ప్రాణ సంకటంగా మారింది అంటూ ఎప్పటికైనా ట్రాన్స్పోర్ట్ యాజమాన్యం సరిచేసుకోపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు. మామిడివాక బ్రిడ్జి ప్రమాదంలో ఉందని హెచ్చరించిన వీరిలో మార్పు రాలేదన్నారు.

## సీలింగ్ భూమిపై స్పందనలో ఫిర్యాదు: స్పందించిన అధికారులు

**మాకవరపాలెం జూలై 29 ప్రభాతవార్త**



మాకవరపాలెం సర్వే నెంబరు 47లో ఎ4.06 సీలింగ్ భూమి సంబంధించి స్పందనలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెవెన్యూ అధికారులు స్పందించారు. ఈ మేరకు మంగళవారం తాసిల్దార్ బి.వెంకటరమణ రెవెన్యూ సిబ్బందితో కలిసి ఫిర్యాదు చేసిన భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ విలేకరులతో మాట్లాడుతూ 47 సర్వేనెంబర్ లో సీలింగ్ భూము సంబంధించి కొంతమంది స్పందనలో కలెక్టర్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంబంధిత భూమిని పరిశీలించడం జరిగిందన్నారు. దీనిపై విచారణ జరిపి కలెక్టర్కు నివేదిక ఇవ్వనున్నట్లు తాసిల్దార్ తెలియజేశారు. కార్యక్రమంలో ఆర్.ఐ.చక్రపాణి, వీఆర్వో సూర్యనారాయణ, ఎంపీపీ రుత్తల సర్వం, మాకవరపాలెం ఉపసర్పంచ్ లాలము రాము, టిడిపి నాయకులు రుత్తల నాని, తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలన తొలి అడుగులో టిడిపి నేతల ఇంటింటి ప్రచారం

### - ఇంద్ర కాలనీవాసుల సమస్యలు తెలుసుకున్న పట్టణ టిడిపి అధ్యక్షులు వరహాలుబాబు

**పాయకరావుపేట జూలై 29 ప్రభాతవార్త**



అధికార కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టి నసుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హోం,విపత్తుల నిర్వహణ శాఖల మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు టిడిపి పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాల బాబు ఆ పార్టీ శ్రేణులతో కలసి మంగళవారం పట్టణంలోని ఇంద్ర కాలనీలో విస్తృత పర్యటన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు సహా టిడిపి శ్రేనులతో కలిసి ఇంద్ర కాలనీలో గల 76,77 బూత్ లలో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల గురించి వివరించారు.ఈ సందర్భంగా టిడిపి నేత వరహాలు బాబు ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పథకాలపై కాలనీవాసుల అభిప్రాయాలను సేకరించారు. ఇందులో భాగంగా పట్టణ టిడిపి అధ్యక్షులు వరహాలు బాబు ఆ కాలనీవాసు లసమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి నాయకులు సుంకర గణేష్,బూత్ ఇంచార్జి బోడపాటి శ్రీను,పట్టణ ఉపాధ్యక్షులు చిరుకూరి పేర్రాజు, ఎస్సీ సెల్ నాయకులు ఎమ్మెలి దుర్గాప్రసాద్,కుంచె ప్రసాద్,వార్డు సభ్యులు తాటిపాక లోవరాజు, ఆపార్టీ సీనియర్ నాయకులు సలికే రమణ, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## 12వ వార్డులో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం

**ఎలమంచిలి, జూలై 29, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని 12వవార్డు లోని సుపరిపాలనలో తొలుగడుగు కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవి కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నియోజకవర్గ ఇన్చార్జి ప్రగడ నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు పప్పల చలపతిరావు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్లె నానాజీ ఆదేశాల మేరకు 12వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి సంవత్సర కాలంలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి వివరించామని రవికుమార్ తెలిపారు, ఈ కార్యక్రమం లో12 వ వార్డు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఊట సతీష్ ,యూనిట్ ఇంచార్జ్ సేనాపతి రాజా మహేష్, నాయకులు దాడి రమేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అచ్చర్లలో పొలం పిలుస్తుంది కార్యక్రమం

**కసింకోట, జూలై 29, ప్రభాతవార్త**



మండలంలోని అచెర్ల గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారిని స్వప్న మాట్లాడుతూ రైతులకు పంటల సాగుపై పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నైనం శెట్టి రమణారావు, దొడ్డి నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ డే మీల్‌ను పరిశీలించిన టిడిపి నేతలు

### - ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని వడ్డించిన పట్టణ టిడిపి అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు

**పాయకరావుపేట జూలై 29, ప్రభాతవార్త**



సుపరిపాలన తొలి అడుగు ప్రచార కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పట్టణ టిడిపి అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు మంగళవారం పట్టణంలోని ఇంద్ర కాలనీలో గల జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరు తెన్నులను పరిశీలించారు. ఇందులో భాగంగా ఆయన టిడిపి సీనియర్ నాయకులు మజ్జూరి నారాయణరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు గొల్లపల్లి నాగు, సహా ఆ పార్టీ శ్రేణులతో కలిసి ఆ పాఠశాలలో మిడ్ డే మీల్ తయారు విధి విధానాలు,నాణ్యత గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తయారుచేసిన మధ్యాహ్నం భోజనంను రుచి చూసిన ఆయన భోజనం నాణ్యత,రుచి, శుభ్రత తదితర ప్రధాన అంశాలపై అక్కడి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.ఇక్కడి ఉన్నత పాఠశాలలో ఇంకా ఏమైనా సమస్యలు ఉన్నాయా అని పట్టణ టిడిపి అధ్యక్షులు వరహాలు బాబు విద్యార్థులు సహా ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బూత్ ఇంచార్జి బోడపాటి శ్రీను,పట్టణ ఉపాధ్యక్షులు చిరుకూరి పేర్రాజు, ఎస్సీ సెల్ నాయకులు ఎమ్మెలి దుర్గాప్రసాద్,కుంచె ప్రసాద్,వార్డు సభ్యులు తాటిపాకలోవరాజు, సీనియర్ నాయకులు సలికే రమణ, ప్రధానోపాధ్యాయులు ప్రసాద్ సహ ఉపాధ్యయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పరారీలో వున్న ముద్దాయిను అరెష్టు చేసిన పోలీసులు

**చోడవరం, జూలై 29, ప్రభాతవార్త**



చోడవరం పోలీస్ స్టేషన్ ఈపరిధిలోపరిధి లో క్రైమ్ నెంబర్ 195 / 2016 యు/ఎస్ ఎన్.డి.పి.ఎస్. చట్ట ప్రకారం పోలిస్ కేసులో పరారీలో ఉన్న నాన్ బెయిల్ బుల్ ముద్దాయి వంతల వెంకటరావు (40) ను అరెష్టు చేసినట్లు సి.ఐ అప్పలరాజు మంగళ వారం ఓ ప్రకటన లో మీడియాకు తెలియజేశారు. దీనిపై పోలీసులు అందించిన వివరాలు ప్రకారం అల్లూరి సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం బల్లపురాయి గ్రామానికి చెందిన ఎస్టీ (పి.టి.జి.) కొండు కులంకు చెందిన వానిని చోడవరం స్టేషన్ ఏ.ఎస్సై. ఎన్ నాగేశ్వరరావు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు.

## 24 కేజీల గంజాయి స్వాధీనం.. ఒకరి అరెస్టు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఉపమాక శివారు సారిపల్లివానిపాలెం హైవే జంక్షన్ వద్ద 24 కిలోల గంజాయిని స్వాధీన పరుచుకుని ఒకరిని అరెస్టు చేసినట్లు నర్సీపట్నం డి.ఎస్.పి పి శ్రీనివాసరావు స్థానిక విలేకరులకు తెలిపారు. పోలీస్ స్టేషన్ వద్ద మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. చింతపల్లి మండలం మామిడిపాలెం గ్రామానికి చెందిన సుక్రి అర్జున్, ఒడిశాలోని కోరాపుట్ నుంచి చింతపల్లి నర్సీపట్నం, అడ్డరోడ్డు మీదుగా, బైక్ పై రెండు కాలేజీ బ్యాగుల్లో 24 కేజీల గంజాయిని ప్యాకింగ్ చేసి తరలిస్తుండగా సీఐ కె. కుమారస్వామి ఆధ్వర్యంలో ఎస్సై సన్నిబాబు తన సిబ్బంది తో కలసి తనిఖీలు చేసి పట్టుకున్నారని చెప్పారు. బైకును, గంజాయి సీజ్ చేసి, నిందితుడు అర్జున్ ను అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ గంజాయి అక్రమ రవాణా కేసులో ఒప్పందం కుదురుచుకున్న ఇతరులను పట్టుకోవడానికి ఒక బృందాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ సమావేశంలో సీఐ కుమారస్వామి, ట్రైనీ ఎస్సై సాహిబ్ అంజుమ్, హెడ్ కానిస్టేబుల్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి పలకా దంపతులు రాజీనామా

**అనకాపల్లి, జూలై 29, ప్రభాతవార్త**



వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పదవులకు, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేస్తున్నట్లు పలకా రవి, యశోద మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీలో నేను కష్టపడి పనిచేసినందుకు గుర్తించి పార్టీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా, జెసీఎస్ అనకాపల్లి జిల్లా కో ఆర్డినేటర్ గా పదవులు వరించాయని తెలిపారు. అలాగే 2021వ సంవత్సరంలో జరిగిన గ్రేటర్ విశాఖ నగరపాలక సంస్థ ఎన్నికలలో నా భార్య పలకా యశోదకు 84వ వార్డు కార్పొరేటర్ టికెట్ యివ్వడం జరిగిందని, ఆ ఎన్నికలలో దురదృష్టవశాత్తు ఓటమి పాలైతే, మరలా అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్గా అవకాశం కల్పించారని అన్నారు. పదవులు నిర్వహిస్తున్న సమయంలో మాకు సహకరించిన వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, స్నేహితులకు, సన్నిహితులకు, శ్రేయోభిలాషులకు నా హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేసుకుంటున్నానని అన్నారు. ప్రస్తుతం నా వ్యక్తిగత కారణాల వలన నేను నా కుటుంబం కలిసి, పార్టీ పదవులకు మరియు పార్టీ ప్రాధమిక సభ్యత్వానికి రాజీనామా చేస్నన్నట్లు తెలిపారు.

## పిహెచ్‌సికి వాసవిక్లబ్ వాటర్ ప్యూరిఫైర్ పరికరం అందజేత

**పాయకరావుపేట, జూలై 29, ప్రభాతవార్త**



స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (పీహెచ్‌సి) పట్టణంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆ సంస్థ సభ్యులు దాసరి నేస్తాలు,జయలక్ష్మి దంపతుల ఆర్థిక సహాయంతో మంచినీటి శుద్ధి పరికరాన్ని వితరణగా అందజేశారు. వాసవి క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు సత్యన్నారాయణ,వాసు సహా సభ్యుల సమక్షంలో సుమారు 20 వేల రూపాయల విలువ గల వాటర్ ప్యూరిఫైర్ పరికరాన్ని పీహెచ్ సి వైద్య అధికారి డాక్టర్ సుభాష్ కు మంగళవారం అందజేశారు.ఈ సందర్భంగా వాసవి క్లబ్ సేవలను ఆస్పత్రి వైద్యాధికారి డాక్టర్ సుభాష్ అభినందించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోశాధికారి ప్రదీప్, సభ్యులు కట్టమూరి నూకరాజు,దాసరి రాజ్ కుమార్,తాతాజీ, వెంకటేష్,వెంకటేశ్వర రావు,నాగేశ్వ్రరావు తదితరులు పాల్గొన్నారు.

## బయ్యవరం జాతీయ రహదారిపై లారీని డీ కొన్న బస్సు

### - ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లకు..మరో ఇద్దరు ప్రయాణికులకు గాయాలు

**కశింకోట, జూలై 29, ప్రభాతవార్త**



కసింకోట మండలం లోని బయ్యవరం జాతీయ రహదారి పై ముందు వెళ్తున్న లారీని వెనుక వస్తున్న బస్సు ఢీ కొట్టినా ప్రమాదంలో బస్సులో ఉన్న ఇద్దరు డ్రైవర్లతో కలిపి మరో ఇద్దరు ప్యాసింజర్స్ మొత్తం నలుగురు గాయాల పాలయ్యారు. మరో నలుగురికి చిన్న చిన్న గాయాలయ్యాయి. పోలీసులు అందించిన వివరాలు ప్రకారం బాపట్ల డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు సోమవారం రాత్రి తొమ్మిది గంటలకు బాపట్ల నుండి విజయనగరం బయలుదేరింది. మంగళవారం ఉదయం 6 గంటలకు బయ్యవరం వద్దకు చేరేసరికి ముందు వెళ్తున్న లారీ షడన్ బ్రేక్ వేయడంతో వెనక వస్తున్న ఆర్టిసి బస్సు లారీని బలంగా ఢీకొట్టడంతో ప్రమాదం జరిగింది. ఆ సమయంలో బస్సులో 16 మంది ఉన్నారు. అందులో నలుగురు గాయాల పాలయ్యారు. మరో నలుగురికి చిన్న చిన్న గాయాలు అయ్యాయి. ప్రమాదంలో గాయాలు పాలైన వారిని స్థానికుల సహకారంతో అనకాపల్లి వంద పడకల హాస్పిటల్ కి అంబులెన్స్ లో తరలించారు. ఈ ప్రమాదంలో బస్సు డ్రైవర్ షేక్ ఖాసిం కు తీవ్ర గాయాల వడంతో ఎన్టీఆర్ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స అనంతరం కే జి హెచ్ కు రిఫర్ చేశారు . అతనితో కలసి గాయపడ్డ మరో డ్రైవర్ డి సుధాకర్ రెడ్డి కూడా వెళ్లారు. గాయాల పాలైన ప్యాసింజర్స్. అమ్మిరెడ్డి చౌడేశ్వ్రరావ్, ఎన్టీఆర్ ఆసుపత్రిలోని చికిత్స పొందుతున్నాడు. మిగిలిన వారు ఎం. శ్రీనివాసరావు, టి. రాము, కే అంజనా ప్రసాద్, కే ఉమామహేశ్వరరావు, పి విష్ణు లు చికిత్స చేయించుకొని అక్కడ నుండి వెళ్లిపోయారు. కేసును కశింకోట ఎస్సై లక్ష్మణరావు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## శక్తి టీం ఆధ్వర్యంలో విద్యార్థులకు గుడ్‌టచ్ బ్యాడ్‌టచ్ అవగాహన కార్యక్రమం

**కసింకోట, జూలై 29, ప్రభాతవార్త**



మండలంలోని కసింకోట, బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శక్తి టీం ఆధ్వర్యంలో పాఠశాల లో గల విద్యార్థినిలకు గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ అవగాహన కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం కసింకోట ఎస్సై ఎం మనోజ్ కుమార్ నేతృతంలో ఏఎస్ఐ రవణమ్మ, కానిస్టేబుల్ మహేష్, రెడ్డిలతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులకు శారీరక శోషణను గుర్తించే విధానం, సురక్షితంగా ఉండే మార్గాలు, ఎవరైనా అసౌకర్యంగా తగిలితే ఎలా స్పందించాలో, తల్లిదండ్రులు లేదా పోలీసులతో ఎలా మాట్లాడాలో వివరించారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని తమ సందేహాలను అడిగి స్పష్టత పొందారు.ఈ కార్యక్రమం శారీరక, మానసిక ఆరోగ్యం పరిరక్షణలో భాగంగా పిల్లలలో అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించారు.

Main tab page 62_Main tab page 62.qxd 7/29/2025 11:47 PM Page 1






## వెళ్ళినోళ్లంతా మంచోళ్ళు.. ఉన్నోళ్లు వారి తీపిగురుతులు..!

### - బదిలీ సచివాలయ ఉద్యోగులకు ఘనసన్మానం

**కొయ్యూరు, జూలై 29, (ప్రభాతవార్త**

బదిలీపై వెళ్ళినోళ్లం తా విధి నిర్వహణలో మంచోళ్లని, ఉన్న వారంతా వారి తీపి గుర్తులు అంటూ పలువురు వక్తలు కొనియాడారు. ఇటీవల జరిగిన సచివాలయ ఉద్యోగుల బదిలీలో భాగంగా మండలంలోని



మర్రివాడ సచివాలయానికి చెందిన వెల్ఫేర్ అసిస్టెంట్ కృష్ణారావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ పొత్తూరు ప్రసాద్, మహిళా పోలీస్ అరుణ, ఏఎన్ఎం పోతురాజు భారతి, హార్టికల్చర్ అసిస్టెంట్ శోభ ఎండన్న బదిలీ అయ్యారు. వీరంతా ఇంతవరకు ఉత్తమ పనితీరు కనబరచడంతో ఈ బదిలీ ఉద్యోగులను గ్రామ పెద్దలు మాజీ సర్పంచులు మాదల చిన్నారావు, పొత్తూరు తాతారావు, సడ్డ వెంకటేశ్వర్లు, ఈర్ని సాయి ప్రసాద్, నీటి సంఘం అధ్యక్షుడు పొత్తూరు దేవుడు తదితర గ్రామ పెద్దలు దుస్సాలువాలు కప్పి ఘనంగా సన్మానించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

## కాస్తమేర గతుకులు.. కిలోమీటర్లు తిరగాల్సిన తిప్పలు..!

**కొయ్యూరు జూలై 29 ప్రభాతవార్త**



ఆ రోడ్డు కాస్త మేర గతుకులమయమై, ప్రమాదకరంగా ఉండడంతో, కొద్దిపాటి దూరంలో ఉన్న గమ్యాన్ని చేరుకోవడానికి కిలోమీటర్ల మేర అదనంగా ప్రయాణం చేయాల్సి వస్తుంది. మండలంలోని చింతలపూడి గింజర్తి లింకు తారు రోడ్డు నిర్మాణంతో మండల కేంద్రం నుండి బొర్రంపేట, కొమ్మిక, బాలారం, కంటారం తదితర గ్రామాలకు వెళ్లడానికి, ఈ గ్రామాల ప్రజలు మండల కేంద్రం చేరుకోవడానికి తక్కువ దూరంతో వీలు కలిగింది. అయితే గింజర్తి దగ్గరలోని ఒక గొప్పు వద్ద కాస్తమేర రోడ్డు పూర్తిగా శిధిలమై, ప్రమాదకరంగా మారడంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది ఏర్పడి, ఆ రోడ్డు ప్రయాణం అంటేనే భయపడిపోతున్నారు. దీనితో గొలుగొండ మండలం, కృష్ణ దేవి పేట మీదుగా అదనపు కిలోమీటర్ల దూరంతో రాకపోకలు సాగించాల్సి వస్తోంది. అధికారులు స్పందించి గింజర్తి గొప్పు వద్ద కాస్తమేర శిధిలమైన రోడ్డు మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నారు.

## కాఫీ తోటల పునరుద్ధరణకు చర్యలు

### - ఐటిడిసి కాఫీ ప్రాజెక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ బొంజు బాబు

**చింతపల్లి జూలై 29 ప్రభాతవార్త**




గిరిజన ప్రాంతంలో పాత కాఫీ తోటలు పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని ఐటిడిఏ కాఫీ ప్రాజెక్ట్ ఏడి బొంజి బాబు తెలిపారు. మంగళవారం మండలంలోని కొత్తపాలెం పంచాయతీ రాంనగర్ కాలనీలో కాఫీ తోటల్లో మొక్కల నాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ కాఫీ ప్రాజెక్ట్ అసిస్టెంట్ డైరెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఆదివాసి రైతులు 2.56 ఎకరాల్లో కాఫీ పంటను సాగు చేస్తున్నారన్నారు. గిరిజన రైతులు పాత తోటల్లో వివిధ కారణాల వల్ల కొన్ని మొక్కలు చనిపోవడం జరిగిందన్నారు. దీంతో తోటల్లో మొక్కలు ఖాళీలు ఏర్పడ్డాయి అన్నారు తోటల్లో పూర్తిస్థాయిలో కాఫీ మొక్కలు లేకపోవడం వల్ల దిగుబడులు తగ్గుముఖం పట్టాయి అన్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కాఫీ తోటల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు. పాత కాఫీ తోటలను పునరుద్ధరించేందుకు పాడేరు డివిజన్ పరిధిలో 20034 కాఫీ నర్సరీలు అభివృద్ధి చేశామన్నారు. ఈ నర్సరీల ద్వారా ఎకరాకి 450 మొక్కల చొప్పున రైతులకు పంపిణీ చేస్తున్నామన్నారు. గిరిజన రైతులు కాఫీ తోటల్లో ఈ మొక్కలు నాటుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ధర్మరాజు , ఫీల్డ్ అసిస్టెంట్ విశ్వేశ్ బాబు, లైజన్ వర్కర్ చంటిబాబు పాల్గొన్నారు.

## రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలి

### - ఏడిఏబి. వి. తిరుమలరావు

**చింతపల్లి జూలై 29 ప్రభాతవార్త**



రైతులు వ్యవసాయం చేసేటప్పుడు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటించాలని ఏడిఏ బి.వి. తిరుమల రావు అన్నారు. మంగళవారం లబంగి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఆయన రైతులకు పలు సూచనలు చేశారు. పంటల లైన్ ట్రాన్స్ ప్లాంటింగ్ ఎలా చేసుకోవాలి నాట్లు వేసుకునేటప్పుడు వరి నారు చివర ఆకుకొనలు త్రుంచి మరియు జీవామృతంలో నుంచి పలుచగా ఒకటి లేదా రెండు మోనాలతో నాట్లు వేసుకోవాలని తెలిపారు. రైతులు సాగు చేసినప్పుడు ప్రకృతి వ్యవసాయం పద్ధతులు తప్పకుండా పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి టి. మధుసూదనరావు, ఏపీ సీఎం ఎఫ్ సిబ్బంది, మహేశ్వరి, వి హెచ్ ఏ చంద్రకళ మరియు రైతులు పాల్గొన్నారు.

## బంగారు కుటుంబాల అభివృద్ధికి తోడ్పాటు

### - ఇంచార్జి పి ఓ డా. ఎం.జె. అభిషేక్ గౌడ

**పాడేరు, జూలై 29, ప్రభాతవార్త**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాకంగా అమలు చేస్తున్న పి 4 బంగారు కుటుంబాల అభివృద్ధికి అసరగా ఉంటామని ఇంచార్జి ఐటిడిఏ పిఓ, జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ అన్నారు. పెదబయలు మండలం పోయిపల్లి పంచాయతీ సైలంకోట గ్రామానికి చెందిన ఖిజర్సింగ్ తెల్లన్న బంగారు కుటుంబాన్ని ఆయన దత్తత తీసుకున్నారు. భార్య ఒక కుమార్తె ఇద్దరు మగ పిల్లలున్నారు. కుమార్తె రమాదేవి సూపర్ 50 కి ఎంపికై ప్రస్తుతం మారికవలస కాలేజీ ఆఫ్ ఎక్సెలెన్స్ లో ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సరం చదువుతోంది. మంగళవారం జెసి క్యాంపు కార్యాలయంలో దత్తత బంగారుకుటుంబంతో బేటీ అయ్యారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి అడిగితెలు సుకున్నారు. 2023 సంవత్సరంలో కాఫీ తోట పెంపకం చేపట్టామని తెల్లన్న వివరించారు. రమాదేవి ఉన్నత చదువులు చదవాలని సూచించారు. పై చదువులకు ప్రోత్సాహం అందిస్తానన్నారు. వ్యవసాయానికి సహకారం అందిస్తామన్నారు. గ్రామంలో ఉన్న నీటి వనరుల గురించి అడిగి తెలుసుకున్నారు.

# ప్రజలకు ఇబ్బందులు లేకుండా మైనింగ్ ప్రక్రియ: కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్

**పాడేరు, జూలై 29, (ప్రభాతవార్త**



జిల్లాలో పర్యావరణానికి వ్యవసాయానికి ప్రజలకు హాని కలగకుండా మైనింగ్ ప్రక్రియ జరగాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ పేర్కొన్నారు. గనులు భూ గర్భ శాఖ, పరిశ్రమలు, ఎపి ఇపిడిసి ఎల్, ఎస్ ఎం ఐ, ఫుడ్ సేఫ్టీ అధికారులతో మంగళవారం కలెక్టరేట్ నుండి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక గిరిజనులతో మైనింగ్ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎటపాక మండలంలో రెండు ఇసుక నిల్వల కేంద్రాలు ఉన్నాయని మైనింగ్ అధికారులు జిల్లా కలెక్టర్కు వివరించారు. మూడువేలటన్నుల ఇసుకను స్టాక్ పాయింట్ల లో అందుబాటులో ఉందన్నారు. హుకుంపేట మండలంలో గెడ్డల నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అనధికార రీచ్ నుండి సేకరిస్తున్న ఇసుకను భవన నిర్మాణాలకు మాత్రమే వినియోగించాలని అయన స్పష్టం చేసారు. అక్రమంగా ఇసుక సేకరిస్తున్న రీచ్లను చిన్న ఎంపిడి ఓలు, తాహాశీల్దారులు తనిఖీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మధ్యతరహా పరిశ్రమలు ఎన్ని ఉన్నాయని మండల అధికారులను ఆరా తీసారు. లేకపోతే ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతులు, బ్యాంకర్లు, రైతు ఉత్పత్తి దారుల సంఘాలు, ఉత్పత్తి దారులతో పర్క్షాపు నిర్వహించాలని చెప్పారు. జిల్లాలో లోవోల్టేజి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమలకు విద్యుత్తు సదుపాయాలు కల్పించడానికి ముందుగా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. చిన్న నీటి పారుదల వనరులను మరమ్మతులు చేపట్టి రైతులకు సాగునీరందించాలని చెప్పారు. 148 పనులు మంజూరు చేయగా 58 పనులను పూర్తి చేయడం జరిగిందని అధికారులు 430 ఎకరాలకు సాగునీరందుతుందన్నారు. సంత్సరం పొడవునా పంటలు సాగు చేసి రైతులకు ఆదాయం పెరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. సారవంతమైన భూములు, ఆర్గానిక్ వ్యవసాయం జరుగుతోందని, అందుబాటులో ఉన్న నీటి వనరులను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాలు, వారపు సంతలు తనిఖీ చేయాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారు. వారపు సంతల్లో అపరి శుభ్రత, నాసిరకం తినుబండాలు విక్రయిస్తే కేసులు నమోదు చేయాలని చెప్పారు. ఈ సమావేశంలో పాడేరు, రంపచోడవరం ఐటిడి ఏ పి ఓలు డా. ఎం.జె. అభిషేక్ గౌడ, కె. సింహాచలం మైనింగ్ సహాయ సంచాలకులు ఎం. ఆనంద్, ఎస్. ఇ. ఎపి ఇపిడిసి ఎల్ జి. ఎన్ ప్రసాద్, జిల్లా పరిశ్రమల అధికారి జి.రవి శంకర్, సిపి ఓ పి.ప్రసాద్, జిల్లాఫుడ్ సేఫ్టీ అధికారి బి. వేణుగోపాల్, ఎంపిడి ఓలు తదితరులు పాల్గొన్నారు.


## రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం పున ప్రారంభించడానికి చర్యలు చేపట్టాలి

*- పేద మధ్యతరగతి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి*

*- వైసీపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో శిక్షణ ఇచ్చిన ఏజెన్సీల బకాయి నిధులు విడుదల చేయాలి*

*- బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక డిమాండ్*

**పాడేరు, జూలై 29, ప్రభాతవార్త**




రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి ఏడైదయ్యినా నిరుద్యోగులకు ఇప్పటి వరకు రాష్ట్రంలో ఉపాధి శిక్షణ తరగతులు ఏర్పాటు కాలేదని బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక ప్రభుతాన్నికి సూచించారు, ఆదివారం ఆయన పాడేరు లో పత్రికలు కు విడుదల చేసిన ప్రకటన లో రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నిధులు తో నిర్మించిన యువజన శిక్షణ కేంద్రాలు రాష్ట్ర వ్యాప్తంగా మూతబడ్డాయి అని ఆయన అన్నారు నిరుద్యోగులకు షెల్టల్ లేని రాష్ట్రంగా ఉందని అయన అన్నారు, వైటిసిలను జిల్లా కలెక్టర్ కార్యాలయాలుగా మార్చి పాడేరు వైటిసి ఉపయోగిస్తున్నారు,పాడేరు లో ఒక్క శిక్షణ కేంద్రం ఉద్యోగుల కు,నిరుద్యోగులకు కూడా లేకుండా ఉందని ఆయన అన్నారు, ఆరకువేలి వై టి సి స్పోర్ట్ స్కూల్ కి, పెడబయలు వై టి సి ఏకలవ్య పాఠశాల కు, చింతపల్లి వై టి సి ఒక సంస్థ కళాశాల కు జిల్లా లో ఎక్కడ కూడా గిరిజన నిరుద్యోగ యువతీ యువతకు శిక్షణ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ నైపున్యాభివృద్ధి శిక్షణ నుండి గాని, దిన్ దయల్ ఉపాధ్యాయ గ్రామీణ కౌసల్య యోజన గాని ప్రధాన మంత్రి కౌసల్య యోజన పథకాలు నిధుల కేటాయింపు లోపాలను సరిచేసి రాష్ట్రంలో నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కోసం ప్రభుత్వం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను త్వరితగతిన నెరవేర్చాలని ఆయన కోరారు, రాష్ట్రంలో నిరుద్యోగులకు షెల్టల్ జోన్ అత్యవసరం అని ఆయనఅన్నారు,నిరుద్యోగులకు శిక్షణ కేంద్రాలు లేక నిరుద్యోగులుకు ఆకలి బాధలుతో రాష్ట్రంలో లక్షల మంది నిరుద్యోగులకు కనీస రోజువారీ వేతనాలు లేక ఇబ్బందులు పడుతున్నారు అని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు, నిరుద్యోగులకు ఆకలి చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని నిరుద్యోగ భృతి ఎన్నికల ప్రచారంలో ఉందని గుర్తు చేశారు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు లో నిరుద్యోగులకు ఉపాధి చాలా ఉపయోగకరమైన మేలు చేస్తుంది అని ఆయన అన్నారు,ప్రభుత్వం గత 2014 లో అవలంబించిన ప్రయివేటు సంస్థ ల ఆధీనంలో కొన్న శిక్షణ కేంద్రాలు కు అనుమతులు ఇచ్చి గత పూర్వ వైభవం తేవాలని అన్నారు, నిరుద్యోగులకు ఉపాధి శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పన లభించే లా ఏజెన్సీల ద్వారా ప్రైవేటు భాగస్వామ్యం సంస్థలతో కంప్యూటర్,టైలరింగ్,డిటిఓ,టాలీ ,హుటల్ మేనేజ్మెంట్, హై స్పీడ్ మిషన్ ఆపరేటర్, డ్రైవింగ్, తదితర అంశాలపై శిక్షణ కార్యక్రమంలో రాష్ట్రంలో తిరిగి ప్రారంభించడానికి అనుమతి ఇవ్వాలని కోరారు, ఇప్పటికే వైసీపీ ప్రభుత్వం గత కోవిడ్ 19 ముందు,తర్వాత శిక్షణ తరగతులు నిర్వహించిన ఏజెన్సీ లకు ఇప్పటి వరకు నిధులు మంజూరు చెయ్యక అనేక ఏజెన్సీ లు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు, ఇప్పటి ప్రభుత్వం అన్నా గత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించిన వాటికి నిధులు కోట్ల రూపాయల విడుదల చేయాలని ఆయా సంస్థలు అసెంబ్లీ లో కూడా వినిపిస్తున్నాయి అని ప్రభుత్వం నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు గా పరిగణనలోకి తీసుకోవాలి కోట్ల బకాయిలు వెంటనే విడుదల చేయాలని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి రవికుమార్ పెనుమాక ప్రభుత్వానికి సూచించారు.వెంటనే ప్రభుత్వం దీనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రాథమిక పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలి అసిస్టెంట్ కలెక్టర్ కెసాహిత్

**అరకు రూరల్ జూలై 29: ప్రభాతవార్త**




అరకులోయ విద్యార్థులకు ప్రాథమిక పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించాలని అసిస్టెంట్ కలెక్టర్ కె సాహిత్ అన్నారు. మంగళవారం ఎండపల్లి వలస ఏం ఆర్ ఎస్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలల్లో జరిగిన టీచర్స్ లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ప్రభుత్వ పాఠశాలలకు పెద్దగా వ్యత్యాసం లేదని చెప్పారు. 15 నుంచి 17 రాష్ట్రాల్లో ప్రభుత్వ పాఠశాలలు గిరిజన సంక్షేమ పాఠశాలలు సందర్శించడం జరిగిందన్నారు. తాను గతంలో హైదరాబాద్ ఇంటర్నేషనల్ స్కూల్లో రెండు సంవత్సరాలు టీచర్ గా విధులు నిర్వహించానని చెప్పారు . ప్రతిచోట విద్యార్థుల అభ్యసన విధానం ఒకేలా ఉందని పేర్కొన్నారు. అనంతరం ఏంఆర్ఎస్ పాఠశాల, కేజీబీవీ పాఠశాలలను సందర్శించి విద్యార్థుల విద్యా ప్రమాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీసి డాక్టర్ స్వామి నాయుడు, పలు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అరమలో బాబు షూరిటీ మోసాం గ్యారంటీ కార్యక్రమం

**డుంబ్రిగుడరూరల్, జూలై 29, ప్రభాతవార్త**



మండలంలోని అరమ పంచాయితీలలో ఎంపీపీ బాకా ఈశ్వరి, జడ్పీటీసీ సిహెచ్ జానకమ్మ, ఆధ్వర్యంలో అరమ పంచాయితీలలో పార్టీ అధ్యక్షుడు పి పరశురామ్, వైస్ ఎంపీపీ శెట్టి ఆనందావు ఆధ్వర్యంలో మంగళవారం బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా పంచాయితీలలో వారు మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీలు అన్ని స్థానాలు గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. అనంతరం గ్రామలలో గడపగడప తిరుగుతూ కూటమి ప్రభుత్వం చేస్తున్న మోసాలను వివరించారు. చంద్రబాబు మోసాలకై క్యూర్కోడ్ స్కాన్ చేయించి కూటమి ప్రభత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా వారికి ఏడాది మొత్తంలో జరిగిన నష్టాన్ని వివరించారు. ఆయా కార్యక్రమంలో పార్టీ ఉపాధ్యక్ష, కార్యదర్శులు గణపతి, మఠం శంకర్రావు, గుంటసీమ సర్పంచ్ గుమ్మా నాగేశ్వరరావు, ఎంపీటీసీ రామరావు, పార్టీ సినియర్ నాయకులు సంత కుమారి,సింహాచలం,కమిడి. విజయదశమి, భబిత, నరసింగరావు, తదితరులు పాల్గొన్నారు.

## రూ. 31.70 కోట్లతో 13 హాస్టల్ భవనాలకు శంకుస్థాపన

**పాడేరు,జూలై29, ప్రభాతవార్త**



జాతీయ విద్యావిధానం అమలులో భాగంగా జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా కేంద్ర విద్యాశాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రూ.31.70 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న 13 వసతి గృహాల భవన నిర్మాణాలకు డిల్లీ నుండి వర్చువల్ గా శంకుస్థాపన చేసారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో మంగళవారం హాస్టల్ భవనాల నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎ. ఎస్.దినేష్ కుమార్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి జన్ మన్ పథకంలో 100 పడకల హాస్టల్స్ 2, 50 పడకల హాస్టల్స్ 9, డి ఏ జుగా కింద 100 పడకల హాస్టల్స్ 2 కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పాడేరు నియోజక వర్గం చింతపల్లి జాజులపాలెం, బలపం, మండలం లంబసింగి, పెదబరడ, లోతుగెడ్డ, రింతాడ (బాలికలు), జి.కె. వీధి, (బాలికలు 1) (బాలురు 1), అరకు అసెంబ్లీ నియోజక వర్గంలో ముంచంగిపుట్టు మండలం బంగారు మెట్ట, ముంచంగి పుట్టు (బాలురు) పెదబయలు మండలం కొరవంగి, డిఏ జుగా పథకంలో డుంబ్రిగుడ మండలం అరుకు, డుంబ్రిగుడ మండల కేంద్రంలోను హాస్టల్స్ నిర్మించడం జరుగుతుందన్నారు. టెండర్ ప్రక్రియ వేగంగా పూర్తి చేసి పనులు ప్రారంభించాలని ఇంజనీరింగ్ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, సబ్ కలెక్టర్ శౌర్యమన్ పటేల్, అసిస్టెంట్ కలెక్టర్ సాహిత్, డి ఇ ఓ పి. బ్రహ్మాజీ రావు, సర్వ శిక్ష ఎపిసి డా. వి. స్వామినాయుడు, సర్వశిక్ష ఇ ఇ డి.వి. నరసింహరావు, డిఇఇ వేణుగోపాల్, ఎ.ఎల్.ఎస్ కో ఆర్డినేటర్ జె. కూర్మారావు, సి ఎం ఓ ఎం.జి. ప్రకాష్, ఎపి ఓ, పాత్రుడు, ఎ ఎస్ ఓ సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి గ్రామ నూతన కమిటీలు ఏర్పాటు

**పాడేరు, జూలై 29, ప్రభాతవార్త**



పాడేరు మండలం గొండెలి మరియు కించూరు పంచాయతీలలో వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షులు,పాడేరు ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నూతన గ్రామ కమిటీల ఏర్పాటు తో పాటు బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమాలు మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, ఉపాధ్యక్షులు వనుగు బసవన్నదొర, స్థానిక సూపర్ఎంపీటీసి పలాసికోటేశ్వరరావు,సర్పంచ్ వంతాల రాంబాబు,ఎంపిటిసి పలాసి రాజేశ్వరి, సీనియర్ నాయకులు పలాసి రామారావు,కొర్ర బాలరాజు,గెమ్మెలి ఈశ్వరరావు,జిలుగు కొండబాబు,తరడ లక్ష్మీనాయుడు,దళపతి గిరిబాబు,కొర్ర బాబురావు,వంతాల నూకరాజు, గెమ్మెలి సోమరాజు,పాంగి రాజేష్ మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సోవ్వా అశ్రమ పాఠశాలలో హెల్త్ అసిస్టెంట్ నియమించాలి

### - వైసిపి సీనియర్ నాయకుడు అశోక్ కుమార్

**డుంబ్రిగుడ రూరల్, జూలై 29, ప్రభాతవార్త**



మండలంలోని అతి మారుమూల పంచాయతీ ఆంధ్ర ఒడిస్సా సరిహద్దుల్లో గల సోవ్వా పంచాయతీ దేవుడు వలస గ్రామంలో ఉన్న గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల లో హెల్త్ అసిస్టెంట్ నియమించాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అశోక్ కుమార్, రాంప్రసాద్ డిమాండ్ చేశారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ అతి మారుమూల పంచాయతీ కావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సుమారు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆశ్రమ పాఠశాలకు విద్యార్థులు అనారోగ్య పాలైతే సుదూర ప్రాంతాలకు తీసుకెళ్ళేందుకు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే హెల్త్ అసిస్టెంట్లను నియమించాలని వారు అన్నారు. ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి ప్రతి ఆశ్రమ పాఠశాలల్లో హెల్త్ అసిస్టెంట్లు నియమించాలని వారు డిమాండ్ చేశారు.

## విలువలతో కూడిన విద్య అవసరం

**డుంబ్రిగుడ, రూరల్, జూలై 29, ప్రభాతవార్త**



సమాజంలో విలువలతో కూడిన విద్యను అభ్యసిస్తే భవిష్యత్తుకు పునాదులు వేసుకోవడానికి దోహదపడు తుందని అరకు సీఐ హిమగిరి అన్నారు. మండలంలోని మారుమూల నందివలస ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్ కార్యక్రమంలో భాగంగా పోక్సో, బాల్య వివాహాల నిషేద చట్టం, గంజాయి, మాదకద్రవ్యాల వ్యతిరేకతపై విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. సమాజంలో జరుగుతున్న అసమానతలపై సామాజిక స్పృహతో అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలన్నారు. ఆరోగ్య వంతులుగా ఉండి విద్య దశను అలవర్చుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఆ పాఠశాల ప్రధానో పాధ్యాయిని సరోమా, వార్డెన్ కళావతి, ఉపాధ్యాయులు, విద్యార్థినిలు,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలించిన ఆర్డబ్ల్యూఎస్ డిఈ

**కొయ్యూరు జూలై 29 ప్రభాతవార్త**



ఆర్డబ్ల్యూఎస్ డిఈ జి.కరుణ మంగళవారం మండలంలోని అతి మారుమూల మఠం భీమవరం పంచాయతీ, చిలకలపాలెం గ్రామాన్ని సందర్శించి, జల్ జీవన్ మిషన్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడారు. పనులు సక్రమంగా నాణ్యతగా పూర్తి చేయాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. ఈ జల్జీవన్ మిషన్ ద్వారా గ్రామాలలో తాగునీటి కొరత తీరుతుందని ఆమె అభిప్రాయపడ్డారు. గ్రామస్తులు ఈ పథకాన్ని సద్వినియోగ పర్చుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, తదితర సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## మొక్కజొన్న పంటకు ఎకరానికి రూ.330లతో పంటల బీమా



పాచిపెంట, జూలై 29, ప్రభాతవార్త

రైతులు మొక్కజొన్న పంటకు ఎకరానికి 330 రూపాయలుతో పంటల భీమా చేయించుకోవాలని ఆఖరి తేదీ జూలై 31 అని వ్యవసాయ అధికారి కే.తిరుపతిరావు అన్నారు. మండలంలో మిర్తి వలస గ్రామంలో పొలం పిలుస్తోంది. ఏవో మాట్లాడుతూ రైతులందరూ తప్పనిసరిగా పం టల భీమా చేయించుకోవాలని వరి పంటకు ఎకరానికి రూ.800లతో ఆగస్టు 15 వరకు సమయం ఉందని మొక్కజొన్న రైతులకు సమయం తక్కువగా ఉన్నందున దగ్గరలో ఉన్న మీసేవ కేంద్రాల ద్వారా లేదా గ్రామ సచివాల ద్వారా లేదా పోస్ట్ ఆఫీస్‌ల ద్వారా పంటల బీమా చేయించుకోవాలని మొక్కజొన్న, వరి పంటలపై బ్యాంకుల ద్వారా పంట రుణాలు పొందిన రైతులు బ్యాంకులలో ప్రీమియంను మినహాయించమని కోరాలని తెలిపారు.

## బ్యాంక్ సేవలను రైతులకు అవగాహనా కల్పించాలి : డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున

గుర్ల, జులై 29, ప్రభాతవార్త



డిసిసిబి బ్యాంకు అందిస్తున్న సేవలును రైతులకు, గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆ బ్యాంక్ ఉద్యోగులకు జిల్లా డిసిసిబి చైర్మన్ కిమిడి నాగార్జున సూచించారు. మంగళవారం గుర్ల బ్యాంకును ఆయన సందర్శించారు. నాగార్జున మాట్లాడుతూ రైతులకు పూర్తి స్థాయిలో బ్యాంకు అందిస్తూన్న సేవలు పై అవగాహనా కల్పించాలని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు చనమల్లు మహేష్ బ్యాంకు మేనేజర్ పి. నివేదిత,బ్యాంకు సిబ్బంది శ్రీనివాస రావు, వెంకటరమణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఎస్.కోట అభివృద్ధికి ఎంపీ కృషి చేస్తున్నారు : డీసీఎంఎస్ చైర్మన్



శృంగవరపుకోట, జూలై29, ప్రభాతవార్త

ఎస్.కోట నియోజకవర్గ అభివృద్ధికి విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ విశేష కృషి చేస్తున్నారని డీసీఎంఎస్ చైర్మన్ గొంపక్రిష్ణ తెలిపారు. మంగళవార ఎంపీ పుట్టినరోజు సందర్భంగా ఎస్.కోటలోని ఆర్కే ఫంక్షన్ హాల్లో ఘనంగా వేడుకలు నిర్వహించారు. గొంప 200 మంది పేద ప్రజలకు దుస్తులు పంపిణీ చేశారు. అలాగే మధ్యాహ్నం భారీ అన్న సమ రాధన కార్యక్రమం ఏర్పాటు చేశారు. టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్, జామి మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు లగుడు రవి కుమార్, నియోజకవర్గ టీడీపీ పార్టీ అధ్యక్షురాలు గుమ్మడి వాణి భారతి మండల టీడీపీ పార్టీ కార్యదర్శి జుత్తాడ రామసత్యం పలువురు నియోజకవర్గ టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## రైతే దేశానికి వెన్నెముక : ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర

పార్వతీపురం, జూలై29, ప్రభాతవార్త



రైతే దేశానికి వెన్నెముక అని, ఆ రైతు లేనిదే పంటలు పండవని, రైతులకు కూటమి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం మండలంలోని బాలగుడబ గ్రామంలో కరీఫ్ వరి ఉబాలును ఆయన పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు కష్టాన్ని గుర్తించే ప్రభుత్వం ఏదైతే ఉందో అదే మన కూటమి ప్రభుత్వం అని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ ఖరీఫ్ సీజన్లో వరి పంట బాగా పండి ప్రతి రైతు సస్యశ్యామలంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## అంగన్వాడీ కేంద్రాల్లో బరువు తక్కువ పిల్లలను గుర్తించాలి



దత్తిరాజేరు, జులై 29, ప్రభాతవార్త

అంగనవాడి కేంద్రాల్లో బరువు తక్కువ పిల్లలను గుర్తించి వాళ్లని ఎన్ఆర్‌సికి పంపించాలని అంగన్వాడి వర్కర్లకు ఆదేశించడం జరిగిందని సిడిపిఓ ఎం.రాజేశ్వరి తెలిపారు మంగళవారం కే కొత్తవలస అంగన్వాడి సెంటర్లో సూపర్వైజర్ అపర్ణ ఆధ్వర్యంలో అంగన్వాడి కార్యకర్తలు సెక్టర్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రీస్కూల్ పిల్లలకు రోజువారి సిలబస్ పూర్తిచేయాలని అన్నారు రికార్డులన్నీ అప్డేట్లో ఉంచాలని కార్యకర్తలు తెలిపారు.

## కరడవలసలో పొలంబడిపై అవగాహన : ఏఓ శిరీషా

సాలూరు, జూలై 29, ప్రభాతవార్త



సాలూరు మండలం కరడవలస గ్రామంలో మంగళవా రం ఉదయం ఏఓ కె.శిరీషా ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పొలంబడిపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ రైతులు రసాయన పురుగు మందులు వలన పిచికారీ చేసి నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇంకా సరియైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వలన కలిగే అనర్థాలు నమూనా చిత్రపటం ద్వారా వివరించారు. గ్రామ పంచా యతీ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు ఇంకా వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## పర్లలో స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ కేంద్ర బృందం పర్యటన



చీపురుపల్లి,జూలై 29, ప్రభాతవార్త

చీపురుపల్లి మండలం పర్ల గ్రామంలో నిర్వహిస్తున్న స్వచ్ఛతను కేంద్ర బృంద సభ్యులు ఎల్.హారిక, టి.వినోద్ పరిశీలించారు. మంగళవారం గ్రామంలో పాఠశాల, అంగన్వాడీ కేంద్రం, చెత్త నుండి సంపద తయారీ కేంద్రం, ఆరోగ్య కేంద్రం, గ్రామ సచివాలయం, ప్రాంతాలను పరిశీలించారు. గ్రామ పంచా యతీ సర్పంచ్ ఎం.అప్పలనాయుడు, ఎంపీడీవో ఐ. సురేష్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏ.ఈ. రామ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి అశోక్, స్వచ్ఛ భారత్ మండల కో ఆర్డినేటర్ లక్ష్మణ్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులు మూఢనమ్మకాలు విడిచి శాస్త్రీయ ఆలోచనతో పురోగమించాలి

గరివిడి, జూలై 29, ప్రభాతవార్త



విద్యార్థులు మూఢనమ్మకాలు విడనాడాలని,శాస్త్రీయంగా ఆలోచన చేయాలని నెల్లూరు వైద్య కళాశాల ప్రొఫెసర్ డాక్టర్ కాలేషా సాహెబ్ అన్నారు. పురాణాలు, యుగాలు కాకుండా శాస్త్రీయంగా ముందుకు పోవాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక పశువైద్య కళాశాలలో మంగళవారం మనిషి పుట్టుపూర్వోత్తరాలకి మూలం, డి ఎన్ ఎ, ఆర్ ఎన్ ఎ తదితర శాస్త్రీయ ఆలోచన పై సదస్సు నిర్వహించారు. జిల్లా జన విజ్ఞాన వేదిక బాధ్యులు ఎం వి ఎన్ వెంకట రావు,మురళీధర్,ఏ వెంకట నర్సింహ, వీకె దివాకర్, జమ్ము మహలక్ష్మి నాయుడు,జి.రఘునాథ రాజు,గొర్లె రమణ,అప్పల స్వామి, మురళీ బాబు,సీలయ్య పశువైద్య కళాశాల ప్రొఫెసర్లు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించారు. కాగా త్వరలో జన విజ్ఞాన వేదిక జిల్లా మహాసభలు జరుగనున్న నేపథ్యంలో గల అనేక కళాశాలల్లో విద్యార్థుల కు మూఢనమ్మ కాలు పై చైతన్య పరిచే కార్యక్రమాలు జెవివి చేపట్టింది.

## సచివాలయ సిబ్బంది సేవలు అభినందనీయం : వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం నాయుడు



నెల్లిమర్ల, జూలై 29, ప్రభాతవార్త

ప్రజలకు, ప్రభుత్వానికి వారధిలా వ్యవహరిస్తూ సచివాలయ సిబ్బంది చేసిన సేవలు అభినందనీయమని వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం నాయుడు అన్నారు. మండలంలోని అలుగోలు గ్రామ సచివాలయం నుంచి బదిలీపై ఇతర ప్రాంతాలకు వెళుతున్న సచివాలయ ఉద్యోగులను మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వైకుంఠంనాయుడు మాట్లాడుతూ గత ఐదేళ్ళ సచివాలయ ఉద్యోగులు నిబద్ధతతో పనిచేశారన్నారు. సంక్షేమ పథకాలను అర్హులైన వారందరికీ వర్తింపజేయటంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. సర్పంచ్ అలుగోలు బంగారమ్మ, మాజీ ఎంపీటీసీ సభ్యుడు అల్లి ఆదినారాయణ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కారం కానీ సమావేశాలు ఎందుకు?

### కౌన్సిల్ సమావేశంలో సభ్యుల ధ్వజం

నెల్లిమర్ల, జూలై 29, ప్రభాతవార్త



నెల్లిమర్ల నగర పంచాయతీ సమస్యల పై సభ్యుల ధ్వజమెత్తారు. మంగళవారం స్థానిక నగర పంచాయతీ కార్యాలయంలో చైర్ పర్సన్ బంగారు సరోజిని అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశానికి ఎమ్మెల్యే లోకం నాగ మాధవి, ఎపి మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ కర్రోతు బంగార్రాజు అతిథులుగా కౌన్సిల్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో విద్యుత్ దీపాలు, పారిశుద్ధ్యం, ఆయా వార్డుల్లో త్రాగునీటి సరఫరా, లోవోల్టేజ్ సమస్యల పై కౌన్సిల్ సభ్యులు ధ్వజమెత్తారు. ముఖ్యంగా రెండ్ నెలలు నాలుగు వార్డుల్లో మంచినీటి సమస్య ఉన్నప్పుడు ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేశామని అధికార్లు చెబుతుండగా ఎన్ని ట్యాంకులు ద్వారా సరఫరా చేశారో లెక్కల్లో చెప్పాలని టిడిపి నాయకులు లెంకఅప్పలనాయుడు డిమాండ్ చేశారు. దీంతో వాటర్ ట్యాంకుల నిర్వహణకు 53,000 రూపాయల ఖర్చుకు సంబంధించి ఎజెండా అంశాన్ని తొలగించారు. అలాగే వీధి దీపాలు ఏర్పాటు నిర్వహణకు 4లక్ష 98వేల రూపాయలు ఖర్చు ప్రతిపాదన పెడుతున్నట్లు అధికార్లు చెబుతుండగా 16వార్డు జనసేన నాయకులు పొందింటి సత్యనారాయణ అసలు వీధి లైట్లు వెలగడం లేదని లోవోల్టేజ్ తో ఇబ్బందులు పడుతున్నా అధికార్లు పట్టించుకోలేదు సరికదా తిరిగి కొత్త ప్రతిపాదనలు ఎలా చేస్తారని ధ్వజమెత్తారు. సమావేశంలో పలు సంస్థలపై చర్చించిన అంశాలను వెంటనే పరిష్కరించాలని అధికారులను చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలు పరిష్కారం కానప్పుడు సమావేశాలు ఎందుకని ఆయన ప్రశ్నించారు. అంతే కాకుండా పారిశుద్ధ్యం అంతంత మాత్రంగా ఉందని వీధి కాలువలు, రోడ్లు మురుగునీటితో నిండిపోయి ఉన్నాయని, మంచినీరు కూడా సక్రమంగా అందడం లేదని సభ్యుల ధ్వజ మెత్తారు. దీనిపై ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మాట్లాడుతూ నగర పంచాయతీ సమస్యల పరిష్కారానికి కృషి చేసి సభ్యులు తీసుకువచ్చిన సమస్యలపై దృష్టి సారించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. దీనిలో కొళాయి పథకానికి డిపాజిట్ చెల్లించకుండా తాగునీటి వాడుకుంటున్న యజమానులు 11 వేల రూపాయలు డిపాజిట్‌ను మూడు వాయిదాలలో చెల్లించేందుకు ఆమోదిస్తూ తీర్మానించారు. వీధుల్లో స్తంభాలకు కొత్త లైట్లు వేస్తున్న అవి వెలగడం లేదని అందువల్ల సదరు కాంట్రాక్టర్ ను తొలగించి మళ్లీ టెండర్ వేయాలని సభ్యులు కోరారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ బంగారు సరోజిని, కమిషనర్ టి.జయరాం, వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పురుగు మందులు అమ్మితే చర్యలు -మండల స్పెషలాఫీ సర్ ప్రశాంత్ కుమార్



రామభద్రపురం,జూలై 29, ప్రభాతవార్త

మండలంలోని పురుగు మందుల దుఖాణంలో నకిలి మందులు అమ్మితే చర్యలు తీసుకుంటామని మండల స్పెషలాఫీసర్ జి.ప్రశాంత్ కుమార్ హెచ్చరించారు. మండల కేంద్రంలో సోమవారం పురుగు మందుల షాపులను సోమవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేస్తున్న విత్తనాలు, పురుగు మందులకు తప్పనిసరిగా రశీదులు ఇవ్వాలని సూచించారు. అలాగే కాలం చెల్లిన మందులు అమ్మితే షాపులు సీజ్ చేస్తామని హెచ్చ రించారు. అనంతరం షాపుల్లో ఉన్న స్టాకును పరిశీలించారు. మండల వ్యవసాయాధికారి అమరా శివ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

## సంతబొమ్మాళి కార్యదర్శులు సంఘం అధ్యక్షులుగా శ్రీనివాసరావు



సంతబొమ్మాళి, జులై 29, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండలం గ్రామ పంచాయతీ కార్యదర్శులు సంఘం నూతన అధ్యక్షులుగా దుంపల శ్రీనివాస్ రావు ఏక గ్రీవంగా ఎన్ని కయ్యారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం జరిగిన ఈ ఎన్నికల్లో ఉపాధ్యక్షులుగా ఉప్పాడ ఉమాపతి, సాధారణ కార్యదర్శిగా బోకర రమేష్,ఉప కార్యదర్శి గా కె మౌనిక, కోశాధికారిగా ఐ మోహన్ ఎన్నికయ్యారు. అలాగే ఈ సంఘం గౌరవ అధ్యక్షులు గా కె పి సి హెచ్‌వి బి రాజు ఎన్నిక కాగా, మరో పది మంది ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా కె జ్యోతి, ఆర్ రామ్ కుమార్, పి చంద్రబాబు నాయుడు, ఏ మధుకేశ్వర్, కె రాజేంద్ర ప్రసాద్, బి కేశవరావు, పి భాషఖాన్,ఎం గోవిందరావు, చంద్రమౌళి, ఎన్ నవీన్ కుమార్‌లు ఎన్నికయ్యారు. ఈ ఎన్నికలకు సంతబొమ్మాళి ఎంపీడీఓ జయంత్ ప్రసాద్ ఎన్నికల అధికారిగా వ్యవహరించి, నూతన కార్యవర్గం కు అయన అభినందనలు తెలిపారు.

## రైతులకు ఎరువుల కష్టాలు తీర్చండి : చింతాడ రవికుమార్ డిమాండ్

ఆముదాలవలస, జూలై 29,ప్రభాతవార్త



రైతులు ఒక్క కట్ట యూరియా కోసం రోజూ గంటల తరబడి పనులుమానుకొని అధికారులు మరియు రైతు భరోసా కేంద్రాలు చుట్టూ తిరుగుతున్నారని, గ్రామాలకు వస్తున్న ఎరువులు బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయని, టీడీపీ నాయకులు ఎరువులను తమ ఇళ్ల వద్ద దాచుకొని బయట అమ్ముకుంటున్నారని, తక్షణమే కలెక్టర్ స్పందించి రైతుల కష్టాలు తీర్చాలని ఆమదాలవలస నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త చింతాడ రవికుమార్ డిమాండ్ చేశారు. ఆమదాలవలసలోగల వైసీపీ నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ మాట్లాడుతూ టీడీపీ ప్రభుత్వం ఇప్పటికే రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా, ఇప్పుడు విత్తనాలు, ఎరువులు దొరకక రైతులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, ఇవేమి పట్టకుండా అక్కడ చంద్రబాబు, ఇక్కడ కూన రవికుమార్ విదేశాల్లో విహార యాత్రలు చేస్తున్నారని చింతాడ రవికుమార్ ధ్వజమెత్తారు. మాజీ కౌన్సిలర్ దుంపల శ్యామలరావు, వైసీపీ నాయకులు సాకేటి శ్రీనివాసరావు, అన్నేపు కృష్ణ, ధనుంజయరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పంటల బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి



నెల్లిమర్ల, జూలై 29, ప్రభాతవార్త

ప్రతి రైతు పంటల బీమా పథకం సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారిని కే.శ్రీలక్ష్మి సూచించారు. మండలంలోని అలుగోలు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. పొలంలో పలు పంటలకు సంబంధించి రైతులకు యాజమాన్య పద్ధతులను వివరించారు. అనంతరం సచివాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడారు. పంటల బీమా పథకానికి సంబంధించి మొక్కజొన్నకు ఈనెల 31వ తేదీ, వరి పంటకు ఆగస్టు 15వ తేదీ గడువు అని రైతులు ఈ విషయం గమనించాలని అన్నారు.వైస్ ఎంపీపీ సారిక వైకుంఠం నాయుడు, సర్పంచ్ బంగారమ్మ, ఏ ఈ ఓ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ భరత్ పుట్టినరోజు వేడుకలు

శృంగవరపుకోట,జూలై29,ప్రభాతవార్త



విశాఖ ఎంపీ ఎం.శ్రీభరత్ పుట్టినరోజు వేడుకలను ఎస్.కోటలో మంగళవారం టీడీపీ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని దేవిబొమ్మ జంక్షన్‌లో ఉన్న దుర్గాదేవి ఆలయంలో ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భారీ కేక్‌ను కట్ చేశారు. ఎస్.కోట మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు జీఎస్ నాయుడు మాట్లాడుతూ విశాఖ ఎంపీ భరత్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలకు మంచి పరిపాలన అందించాలని భవిష్యత్తులో ఎన్నో పదవులు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న,పట్టణ టీడీపీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు పలువురు టీడీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి..





పార్వతీపురం, జూలై 29, ప్రభాతవార్త

దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని, అందుకోసమే పర్పుల్ ఫెయిర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్యంలో భాగంగా ప్రజలందరినీ ముందుకు తీసుకువెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. అందులో భాగంగా విభిన్న ప్రతిభావంతులను కూడా అన్ని రంగాల్లో ముందంజలో తీసుకు వెళ్ళడానికి కేంద్ర ప్రభుత్వ సహకారంతో కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సీఆర్సి నెల్లూరు, జిల్లా యంత్రాంగం సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం మంగళవారం స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో తొలిసారిగా పర్పుల్ ఫెయిర్ కార్యక్రమం జిల్లాలో నిర్వహించడం గర్వకారణమని అన్నారు. స్థానిక శాసనసభ్యులు బోనెల విజయ చంద్ర మాట్లాడుతూ సీఆర్సి మంచి కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని అన్నారు. మీ కలలను సాకారం చేసుకునేందుకు ఇదో చక్కని అవకాశమని, దివ్యాంగులు ప్రత్యేకమైన ప్రతిభను కలిగి ఉంటారని అన్నారు. ప్రభుత్వం అన్ని సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు. సీఆర్సీ డైరక్టర్ మనోజ్ కుమార్, విభిన్నప్రతిభావంతుల సంక్షేమశాఖ ఏడీ ఎల్.ఎన్.వి.శ్రీధర్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## వేపాడలో ఎంపీ జన్మదిన వేడుకలు

వేపాడ, జూలై 29,ప్రభాతవార్త



మండల కేంద్రమైన వేపాడలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ ఎంపీ శ్రీ భరత్ 36వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్థానిక నాయకులందరితో కలిసి కేక్ కట్ చేసి విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు శ్రీభరత్‌కు హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, టిడిపి నేతలు దేముడునాయుడు, ముత్యాల నాయుడు, దాలి నాయుడు, చల్ల వెంకటరావు, ముమ్మన నాయుడు, కిలపర్తి జగదీశ్, దుల్ల వెంకటరావు, మంచిన అప్పలసూరి, నాగరాజు, గుమ్మడి రవి శంకర్, కోన సత్యం, శానాపతి గణేష్, జనపురెడ్డి ఈశ్వరరావు, కొట్టాన అప్పలనాయడు, నిరుజోగి బంగారు నాయుడు, శానాపతి అప్పారావు, సత్యం, రంధి మహేష్, వేచలపు జగ్గుబాబు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## ఇంటింటికి చెత్త సేకరణ పక్కాగా నిర్వహించాలి



### జిల్లా పంచాయతీ అధికారి కొండలరావు వెల్లడి

సీతంపేట, జూలై 29,ప్రభాతవార్త

ఇంటింటికి పొడి చెత్త తడిచేత్త సేకరణ పక్కాగా నిర్వహించాలిని జిల్లా పంచాయతీ అధికారి కె.కొండలరావు స్పష్టం చేశారు. మంగళవారం సీతంపేట గ్రామపంచాయతీ సందర్శించి హౌస్ టాక్స్ ప్యూరిఫికేషన్ ఇంటింటికి చెత్త సేకరణ గ్రామపంచాయతీ పరిపాలనపై సమీక్షించారు. 2025-26 సంవత్సరాల సంబంధించి ఇంటి పన్నులు మదింపు ప్రక్రియపై తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కే.సత్యం పంచాయతీ కార్యదర్శి బి. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలి

కోటబొమ్మాళి, జూలై 29, ప్రభాతవార్త



మేజరు పంచాయతీ పరిధిలోగల ప్రకాశ్‌నగర్ కాలనీలో వాటర్ ట్యాంక్ ప్రక్కన ఉన్న ప్రభుత్వ స్థలంను అదే కాలనీకి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా, దౌర్జన్యంగా ఎటువంటి పత్రాలు లేకుండా ఇల్లు నిర్మాణం చేపడుతున్నారని, దీనిపై అధికారులు పరిశీలించి అక్రమణ దారులు నుంచి ప్రభుత్వ స్థలం కాపాడాలని అదే కాలనికి చెందిన డి.రాము, బి.క్రిష్ణారావు, బి. శ్రీనులు మంగళవారం స్థానిక తహసీల్దార్‌కు పిర్యాదు చేశారు. ముఖ్యంగా ఈ స్థలం రోడ్డు మలుపు వద్ద ఉండటం వల్ల ఇక్కడ ఇల్లు నిర్మిస్తే ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించక ప్రమాధాలు జరిగే అవకాశం కూడా ఉందని వారు పిర్యాదుతో పేర్కొన్నారు.

## కెంగువలో బాబు షూరిటీ... మోసం గ్యారంటీ..



గజపతినగరం, జూలై 29, ప్రభాతవార్త

మండలంలోని కెంగువ గ్రామంలో మంగళవారం బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని వైకాపా శ్రేణులు ఉత్సాహంగా చేపట్టారు. జడ్పిటిసి తౌడు ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి, ఎన్నికల సమయంలో కూటమి నాయకులు ఇచ్చిన హామీలు గురించి వివరిస్తూ, ప్రస్తుతం ఆ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసానికి గురిచేశారని తెలిపారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ హామీలు నమ్మి గెలిపించిన రాష్ట్ర ప్రజలకు నయవంచనకు గురి చేశారని జడ్పిటిసి గార తౌడు అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు బూడి వెంకటరావు, నియోజకవర్గ యూత్ కన్వీనర్ కేపీ నాయుడు, వైకాపా నాయకులు బెల్లాన త్రినాధరావు, లెంక శ్రీనివాసరావు, లెంక గణేష్, కరణం ఆదినారాయణ, కనకల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

## గ్రామాలు పరిశుభ్రంగా ఉండాలి



దత్తిరాజేరు, జూలై 29, ప్రభాతవార్త

గ్రామాలన్ని పరిశుభ్రంగా ఉండాలని జడ్పీపి సీఈవో బివి సత్యనారాయణ అన్నారు. మండలంలోని మరడాం గ్రామ పంచాయతీని ఇన్చార్జి ఎంపీడీవో శివాజీతో కలిసి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు గ్రామంలో మంచినీటి ట్యాంకును పరిశీలించి ట్యాంకును చెత్త సంపద కేంద్రాన్ని పరిశీలించారు గ్రీన్ అంబాసిడర్ చెత్త సంపద కేంద్రంలో తడి చెత్త పొడి చెత్త వేరువేరుగా వేయాలి అన్నారు కాలువలో చెత్త లేకుండా శుభ్రం చేయాలని ఎవరి ఇంటి ముందు వారు శుభ్రం చేయించుకోవాలని కార్యదర్శి చెప్పాలన్నారు గ్రామంలో ఏమైనా సమస్యలు ఉన్నాయని ప్రజలని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి వాణిశ్రీ కార్యదర్శి శివరామకృష్ణ సర్పంచ్ పోతల రామలక్ష్మి టిడిపి నాయకులు పోతల శంకరరావు పాల్గొన్నారు.

## ఆధునిక సాగు యాజమాన్య పద్ధతులు పాటించండి..

గజపతినగరం, జులై 29, ప్రభాతవార్త



ఈ ఖరీఫ్ పంటలలో రైతులు ఆధునిక సాగు యాజమాన్య పద్ధ తులు పాటించాలని గజపతినగరం వ్యవసాయ శాఖ సహాయ సంచా లకులు (ఏ.డి.ఎ). ఏ.నిర్మలా జ్యోతి అన్నారు. మేలైన యాజమాన్య పద్ధతులపై మంగళవారం మండలంలోని కెంగువ, ముచర్ల రైతు సేవా కేంద్రం పరిధిలో గల రైతులకు శిక్షిణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నారుమడి యాజమాన్యం, వరి పంటలో సమగ్ర సస్యరక్షణ గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి కిరణ్ కుమార్ మాట్లాడుతూ, పచ్చి రొట్ట ఎరువులు ఆవశ్యకత, నవధాన్యాలు భూమికి చేసే మేలుని గురించి వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారిని గోవిందమ్మ, బి.భారతి, రైతులు పాల్గొన్నారు.

## చంద్రబాబు మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

దత్తరాజేరు, జూలై 29, ప్రభాతవార్త



అబద్ధపు హామీలతో నమ్మించి మోసం చేసిన కూటమి నాయకులు చంద్రబాబు పవన్ కళ్యాణ్ మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని ఎంపీపీ సింహాద్రి అప్పలనాయుడు జడ్పిటిసి సభ్యురాలు రౌతు రాజేశ్వరి అన్నారు బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్ర మాన్ని మంగళవారం పెదమానాపురం వి.కృష్ణాపురం వింద్యావాసి దాసరి పేట ఇంగిలాపల్లి గ్రామాల్లో గడపగడపకు వెళ్లి చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలు ఇస్తానని ఎన్నికల హామీ ఇచ్చి ఇప్పుడు మాట మాట తప్పారని వివరించారు. ఎన్నికల ముందు ఒక మాట గెలిచిన తర్వాత ప్రజలను మోసం చేయడంలో దేశంలో నెంబర్ వన్ ముఖ్యమంత్రిగా చెప్పొచ్చు అన్నారు ఎన్నికలు ఎప్పుడు వస్తాయని ప్రజలు తిప్పి కొట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు నాయకులు గ్రామాల్లో తిరిగే అర్హత కోల్పోయారన్నారు. రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి బమ్మిడి అప్పలనాయుడు మండల పార్టీ అధ్యక్షులు రాపాక కృష్ణార్జున సర్పంచులు రంభ చంద్రశేఖర్ గర్భాపు విజయలక్ష్మి సత్యం మండల శీను చుక్క మురళి మహాదేవ్ ఫణీంద్ర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు అండగా నిలిచిన కూటమి ప్రభుత్వం

గుర్ల, జులై 29, ప్రభాతవార్త



పేద ప్రజలకు అండగా కూటమి ప్రభుత్వం నిలిస్తుందని చీపురుపల్లి నియోజవర్గం ఎమ్మెల్యే కళా వెంకట్రావు పేర్కొన్నారు. మంగళవారం తాటిపూడి, చిన నాగళ్ళ వలస గ్రామాలలో సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఆయనకు విశేష స్పందన లభించింది. ఇంటింటికి వెళ్లి టీడీపీ కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో అందించిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు అమలవుతుందని అలాగే అన్నదాత సుఖీభవ మరి కొద్ది రోజుల్లో అన్నదాతలకు అందజేస్తామన్నారు. చంద్రబాబు నాయుడు హయాంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమం పాలన అందజేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. వెనుకబడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అన్ని రంగాలను అభివృద్ధి చేసే దిశగా కోట్లు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.ప్రతి ఒక్క హామీని ప్రజలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. మండల నేతలు వెన్నె సన్యాసినాయుడు,చనమల్ల మహేష్. కె త్రిమూర్తులు రాజు, గొర్లి రామనాయుడు, దాసరి శివప్రసాద్ ఆయా గ్రామ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీడీపీతోనే అభివృద్ధి..



కురుపాం, జూలై 29, ప్రభాతవార్త

జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సుపరిపాలనలో తొలి అడుగు అనే కార్యక్రమం కురుపాం మండలం శివన్నపేట, పాత కురుపాం, కస్పా గదవలస, కాటన్ దొర వలసగ్రామాలలో కురుపాం మండల కన్వీనర్ కలిశెట్టి కొండయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర ట్రై కార్ డైరెక్టర్ పువ్వల లావణ్య సమక్షంలో జరిగింది.మంగళవారం ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలు వర్తించిన ప్రజలు అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కూటమి ప్రభుత్వం మాకు మంచి చేస్తుంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ సుఖేష్ చంద్ర పండా, బలగ రామకృష్ణ, కర్రీ శ్రీనివాసరావు, రమణమూర్తి, కమిడి చంటి, కొండగొర్రి భాస్కర్ రావు, పల్లి సురేష్, బెలగాపు గంగులు, మీసాల ప్రశాంత్, ధన్నాల మురళి, ఫిరోజ్,మహిళలు, అభిమానులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జగన్"ను కలిసిన మాజీ ఎమ్మెల్యే 'బొత్స'

గజపతినగరం, జూలై 29, ప్రభాతవార్త



వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాజా మాజీ శాసనసభ్యులు, వైకాపా నియోజకవర్గ ఇన్చార్జ్ బొత్స అప్పల నరసయ్య మంగళవారం కలిశారు. అమరావతిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో మంగళవారం బొత్స అప్పలనరసయ్య, జగన్మోహన్ రెడ్డిని కలిసి నియోజక వర్గంలో పార్టీ స్థితిగతులపై వివరించారు. పార్టీ సంస్థాగత, గ్రామ కమిటీల ఏర్పాటు, బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ కార్యక్రమాలు నిర్వహణపై జగన్మోహన్ రెడ్డి, అప్పల నరసయ్యను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గంలో కార్యక్రమాల నిర్వహణ, కమిటీ ఏర్పాటుపై అప్పలనరసయ్య తీసుకుంటున్న చర్యలపై జగన్మోహన్ రెడ్డి అభినందించారు. ఆయనతోపాటు మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర కూడా పాల్గొన్నారు.

## ఘనంగా చిలకూరు రాజ్యలక్ష్మికి ఘన సన్మానం

జలుమూరు, జూలై 29,ప్రభాతవార్త



జలుమూరు పీహెచ్సీలో పీహెచ్ ఎన్‌గా పదవీ విరమణ పొందుతున్న చిలకూరు రాజ్యలక్ష్మి సన్మాన సభలో మంగళ వారం ఘనంగా ఆమెను దుశ్శాలువాలతో సత్కరించారు. సభాధ్యక్షులుగా వైద్యాధికారిని జి.సుజాత నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పదవీ విరమణ పొందుతున్న రాజ్యలక్ష్మి ఒక ప్రేమ మూర్తి అని, ద్వేషం అనేది ఆమెలో లేదని కొనియాడారు. 37సం.లు పాటు తన విధి నిర్వహణలో అంకితభావంతో ప్రజలు మన్ననలు పొందినట్లు పలువురు కొనియాడారు. వైద్యాధికారులు తాడేల శ్రీకాంత్, గురునాథరావు, సుజాత, ప్రసన్నలక్ష్మి, సంధ్య, హేమలత, హెచ్ఎస్ సోమేశ్వరరావు, చిన్నారావు, ఏఎన్ఎంలు సిబ్బంది పాల్గొన్నారు.

30-7P□g7exHMNWJQE.qxd:30-7P□g7exHMNWJQE.qxd 1/1/02 6:55 AM Page 1



# డబుల్ బెడ్ ఇళ్లలో ఉండని వారికి నోటీసులు

## వాటి రద్దుకు ఆదేశాలు ఇచ్చే యోచనలో ప్రభుత్వం

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** తెలంగాణలో డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారులకు కాంగ్రెస్ ప్రభుత్వం షాక్ ఇవ్వనుంది. ఇళ్లు పొంది నివాసం ఉండని వారి కేటాయింపులు రద్దు చేయాలని యోచిస్తోంది. దాదాపు 37 శాతం మంది లబ్ధిదారులు ఇళ్లలో ఉండటం లేదు. నగరం వెలుపల ఉపాధి లేక కొందరు ఆసక్తి చూపడం లేదు. గ్రేటర్ హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పాటు, ఖాళీ ఇళ్ల కేటాయింపులు రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు మీకోసం..డబుల్ బెడ్రూం ఇళ్లు పొందిన లబ్ధిదారులకు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం భారీ షాక్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. ఇప్పటికే డబుల్ బెడ్రూం ఇల్లు అద్దెకు ఇచ్చిన వారిపై చర్యలకు సిద్ధమైన సర్కార్.. ఇప్పుడు మరో కీలక నిర్ణయం తీసుకో బోతుంది. డబుల్ బెడ్రూం ఇళ్లు తీసుకుని దానిలో నివాసం ఉండని వారిపై ప్రభుత్వం చర్యలకు సిద్ధమయ్యిందని సమాచారం. డబుల్ ఇళ్లు పొందిన తర్వాత దానిలో నివాసం ఉండని వారి ఇళ్లు రద్దు చేసేందుకు ప్రభుత్వం రెడీ అవుతోంది.డబుల్ బెడ్రూం ఇళ్లు పొంది వాటిల్లో నివాసం ఉండకుండా.. ఖాళీగా ఉంటున్న ఇళ్లను రద్దు చేయాలని ప్రభుత్వ విభాగాలు భావిస్తున్నాయి.

అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు కేటాయించి రెండు సవంత్సరాలు కావొస్తున్నా ఇప్పటికీ దాదాపు 37 శాతం ఇళ్లలో లబ్ధిదారులు నివాసం ఉండటం లేదని అధికారుల దృష్టికి వచ్చింది. వీరిలో కొందరికి అప్పటికే సొంతిళ్లు ఉండటంతో వారు డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉండటం లేదు. ఇక మరికొందరికేమో నగర శివారు ప్రాంతాల్లో ఇళ్లు వచ్చాయి. దీంతో అక్కడకు వెళితే ఉపాధి లభిస్తుందో లేదోనని కొందరు లబ్ధిదారులు.. వారికి కేటాయించిన డబుల్ బెడ్రూం ఇళ్లలో నివాసం ఉండటానికి ఆసక్తి చూపడం లేదని సమాచారం.గ్రేటర్ హైదరాబాద్‌లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని ప్రభుత్వం భావిస్తోంది. దీనిపై ఇటీవల నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ విషయం చర్చకు వచ్చినట్టు సమాచారం.

ఈక్రమంలో అధికారులకు కీలక ఆదశాలు జారీ చేశారు. లబ్ధిదారులకు ఇళ్లు ఇచ్చినప్పటికీ వారు వాటిల్లో ఉండటం లేదని.. అలాంటి వారి ఇళ్లను గుర్తించి కేటాయింపు రద్దు చేయాలని ప్రభుత్వం సూచించినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించి చర్యలు ప్రారంభించాలని హైదరాబాద్, దాని పరిసర జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ అయ్యాయి. ఇప్పటికే కొందరు లబ్ధిదారులకు మొదటి విడత నోటిసుల జారీ చేసినట్టు రెవెన్యూ విభాగం వర్గాలు చెబుతున్నాయి.నిర్ణీత గడువులోగా ఇళ్లలోకి వెళ్లకపోతే కేటాయింపు రద్దు చేస్తామని నోటీసుల్లో పేర్కొంటున్నారు.

ఇక డబుల్ బెడ్రూం ఇళ్లకు ఎంపికైన లబ్ధిదారుల్లో చాలా మంది రోజూవారి కూలి పని చేసుకునే వారు.. ఇళ్లలో పని చేసుకునే వారే ఉన్నారు. వీరికి శివారు ప్రాంతాల్లో ఇళ్లను కేటాయించడంతో.. నగరం విడిచి వెళితే ఉపాధి దొరకదనే ఆందోళనతో ఆ ఇళ్లలో ఉండటం లేదు. అలానే డబుల్ ఇళ్లను అద్దెకివ్వడం, అమ్మడమూ నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తుందని, అలాంటి కేటాయింపులనూ రద్దు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు తెలిపారు.



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీశ

## దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు : కలెక్టర్ లక్ష్మీశ ఆదేశాలు

**ఇంద్రకీలాద్రి, జూలై 29, ప్రభాతవార్త:** దుర్గమ్మవారి ఆలయంలో ఈసంవత్సరం సెప్టెంబర్ 22నుండి ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ లక్ష్మీషా అధికారులను ఆదేశించారు. విజయవాడలో దసరా ఉత్సవాల ఏర్పాట్లపై జిల్లాస్థాయి అధికారులతో మంగళవారం జరిగిన మొదటి సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ సామాన్య భక్తులకు సంతృప్తికర దర్శనం లక్ష్యంగా అధికారులంతా సమన్వయంతో పనిచేయాలన్నారు. పటిష్టమైన కమాండ్ కంట్రోల్‌రూంను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని, ప్రత్యేక యాప్, టెక్నాలజీ తో కూడిన డ్రోన్ల ద్వారా ఉత్సవ ప్రాంతాన్ని నిరంతరం పర్యవేక్షించాలన్నారు. భక్తుల సౌకర్యార్థం క్యూలైన్లు, తాగునీరు, ప్రసాదం కౌంటర్లు, తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు, పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక యాప్ ద్వారా చర్యలు తీసుకోవాలన్నారు. నిరంతర విద్యుత్ సరఫరా చేయాలన్నారు. ప్రమాద నివారణకు తగినవిధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. కొండచరియలు విరిగిపడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు చర్చించారు. మూలా నక్షత్రం రోజున అధిక సంఖ్యలో భక్తులు వస్తారని ఆమేరకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇఒ వికె శీనా నాయక్, ఆలయ ప్రధాన అర్చకులు, వైదిక కమిటీ, ఆలయ అధికారులు, అదనపు డిప్యూటి పోలీస్ కమీషనర్, వెస్ట్‌జోన్ ఏసిపి, దేవదాయ శాఖాధికారులు, దేవస్థానం అధికారులు పాల్గొన్నారు.

**దుర్గమ్మ ఆలయానికి భక్తుల విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే స్వర్ణతాపడం పనులకు విజయవాడకు చెందిన తులసీల వెంకటరమణ చౌదరి తమ కుటుంబీకులతో కలిసిరు.1,00,116ల విరాళాన్ని మంగళవారం అందించారు.విజయవాడకు చెందిర గుడిపాటి సుదర్శన్ రు.1,00,116ల విరాళాన్ని మంగళవారం అందించారు.దాతలకు, వారి కుటుంబసభ్యులకు దుర్గమ్మవారి దర్శనం ఏర్పాటుచేసిన అధికారులు, దుర్గమ్మవారి ప్రసాదం, శేష వస్త్రం,మెమొంటోలుఅందించారు.వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

## మోడీ ప్రసంగాలు ఇస్తుంటే.. రాహుల్‌గాంధీ ఆశలు నింపుతున్నారు

### పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రసంగాలు ఇస్తుండగా, రాహుల్‌గాంధీ ఆశను నింపుతున్నారు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ట్వీట్ చేశారు. పూంచ్‌లో సరిహద్దు హింసలో అనాథలైన 22 మంది అమాయక పిల్లలు రాహుల్ గాంధీకి విషాదకరమైన శీర్షిక మాత్రమే కాదు... వారు ఆయన బాధ్యత అంటూ పేర్కొన్నారు. ఆయన కెమెరాలు టిఆర్‌పిని కోరుకోలేదు అంటూ ట్వీట్టర్‌లో పేర్కొన్నారు. ఆయన విద్య, గౌరవం, భవిష్యత్తును అందించారని, వ్యవస్థ విఫలమైనప్పుడు, ఆయన పక్క నుండి చూడలేదని, ఆయన కుటుంబంలాగా రంగంలోకి దిగారంటూ పేర్కొన్నారు.పాలకుడికి, నాయకుడికి మధ్య ఉన్న తేడా ఇదే.మోడీ మీరు చాలా ప్రచారం చేసిన సీమ సురక్ష వాగ్దానం ఎక్కడ? మీ మానవత్వం ఎక్కడ ఉంది, రాహుల్ గాంధీ ధైర్యంతో, కరుణతో, నిబద్ధతతో భారత్ భవిష్యత్తును రూపొందిస్తున్నారు అంటూ ట్వీట్ చేశారు.

**బిసిలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ**

బిసిలకు న్యాయం చేసేది కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే క్వార్టర్స్ లో ఆయన మీడియాతో మాట్లాడారు. చలో ఢిల్లీ కార్యక్రమం గురించి సిఎం రేవంత్ రెడ్డితో చర్చిస్తామని పేర్కొన్నారు. పది ఉమ్మడి జిల్లాల ఇంచార్జులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిలతో సమావేశం జరిగిందన్నారు. నామినేటెడ్ పోస్టులకోసం సుదీర్ఘ చర్చ జరిగిందని, కార్పొరేషన్‌ల పోస్టులు, డైరెక్టర్ల కోసం సిఎంతో చర్చించి నిర్ణయం తీసుకుంటాం అన్నారు. బిసిలపట్ల కవిత పది సంవత్సరాలు అధికారంలో ఉండి బిసిల గురించి ఎందుకు మాట్లాడలేదు అంటూ ప్రశ్నించారు. ఇప్పుడు బిసిల గురించి వల్కబోసినా కవితను ఎవరు నమ్మరు అన్నారు. మేము అధికారంలోకి వచ్చాక రెండు చట్టాలు తీసుకొచ్చామని, ఎవరెన్ని చెప్పినా బిసిలకు కాంగ్రెస్ న్యాయం చేస్తుంది అనడానికి నేను, భట్టి ఉదాహరణ అన్నారు. గంగుల కమలాకర్ పది సంవత్సరాలుగా మంత్రిగా ఉండి బిసిల రిజర్వేషన్‌ను తగ్గిస్తే ఎందుకు మాట్లాడలేదు అన్నారు. ముఖేష్ గౌడ్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీకి సేవ చేసారని, ముఖేష్ గౌడ్,శివ శంకర్ విగ్రహం పెట్టాలని అడుగుతున్నారు. సిఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి విగ్రహాలు పెడతామన్నారు.

## డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్‌గ్రేడ్‌తో పదోన్నతులు

### రెవెన్యూ జెఎసి ఛైర్మన్ లచ్చిరెడ్డి హర్షం



**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త :** రాష్ట్రంలో44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది.ఈ సంద ర్భంగా రెవెన్యూ ఉద్యోగ సంఘాలు, జేఏసీ ఛైర్మన్, డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.లచ్చి రెడ్డి ఆధ్వర్యంలో రెవెన్యూ సంఘాల నాయకులు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని మంగళవారం కలిసి కృతజ్ఞతలు తెలిపారు. పదోన్నతులకు ప్రత్యక్ష్యం గా, పరోక్షంగా సహకారం అందించిన సిఎం రేవంత్‌రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సిసిఎల్‌ఏ ప్రిన్సిపల్ సెక్రటరీ (రెవెన్యూ) లోకేష్ కుమార్‌కు, ఇతర ప్రభుత్వ పెద్దలకు పేరుపేరున రెవెన్యూ ఉద్యోగుల సంఘాల నాయ కులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పరిపాలన లో కీలకమైన రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో అన్ని స్థాయిలలోని రెవెన్యూ ఉద్యో గులు కృషి చేయాలన్నారు. అన్ని క్యాడర్ల ఉద్యోగులకు పదోన్నతులు కల్పించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మంత్రి హామీ ఇచ్చారు.ఈ పదోన్నతులు రెవెన్యూ శాఖలో ఉద్యోగుల నైతిక స్థైర్యాన్ని పెంచి,ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు చేరువ చేయడానికి దోహద పడతాయ న్నారు. అనంతరం రెవెన్యూ ఉద్యోగ సంఘాల జేఏసీ అధ్యక్షుడు లచ్చిరెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రెవెన్యూ శాఖలో పదోన్నతుల శకం మొదలైందన్నారు. చరిత్రలోనే తొలిసారిగా 33 సెలక్షన్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ పోస్టులను రాష్ట్ర ప్రభుత్వం అందు బాటులోకి తెచ్చిందన్నారు. ప్రస్తుతం 44 మంది డిప్యూటీ కలెక్టర్లకు స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించిందన్నారు.ఇదే కాకుండా సీని యర్ అసిస్టెంట్ నుంచి నయాబ్ తహశీల్దార్ వరకు పదోన్నతులను కల్పించిందన్నారు. ఈ విధంగా అన్నిస్థాయిలలో పదోన్నతులను కల్పిస్తూ రెవెన్యూ శాఖను ప్రభుత్వం బలోపేతం చేస్తుందన్నారు. రాష్ట్రంలోని 10,954 గ్రామాలలో జీపీఓల నియామకం చేపడుతుందన్నారు. ప్రభుత్వం రెవెన్యూ ఉద్యోగులకే కాకుండా ప్రజలకు,రైతులకు కూడా రెవెన్యూ సేవలు సులభంగా, వేగంగా అందేలా చూస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ల సంఘం ప్రధాన కార్యదర్శికె. రామకృష్ణ, తహసీల్దార్ సంఘం రాష్ట్ర అధ్య క్షుడు రాములు, ప్రధాన కార్యదర్శి రమేష్ పాక తదితరులు పాల్గొన్నారు.

## గోవా మద్యం పట్టివేత

### కారుతోపాటు 162 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ అధికారులు

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** నల్గొండ జిల్లాలోని పద్ద అడిషర్ల పల్లికి చెందిన కొంతమంది కుటుంబసభ్యులో గోవా విహారయాత్రకు వెళ్లారు.తిరుగు ప్రయాణంలో వారు తమ వెంట 162 మద్యం బాటిళ్లను కొనుగలోలు చేసుకుని కారులో తీసుకు వస్తున్న పక్కా సమాచారం అందుకున్న డిటిఫ్ ఎస్ఐహన్మంతు సింబ్బంది కలిసి జహీరాబాద్ చీరాగ్‌పల్లి ఎక్సైజ్ చెక్‌పోస్టు తనిఖీలు నిర్వహించి మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.పట్టుకున్న మద్యం విలువ రూ. 1.50 లక్షల విలువ ఉంటుందని అంచనా వేశారు.మద్యంతో పాటు కారును ఎక్సైజ్ అధికారులు సీజ్ చేశారు. వీటిలో 112 ఫుల్ మద్యం బాటిళ్లు, 50 బాటిళ్లు 330 ఎంఎల్ బీరు బాటిళ్ల ఉన్నట్లు వారు తెలిపారు. ఈ దాడిలో డీటీఎఫ్ సంగారెడ్డి టీమ్, జహీరాబాద్ ఎక్సైజ్ స్టేషన్ టీమ్, జహీరాబాద్ చెక్‌పోస్టు టీమ్ పాల్గొన్నారు.గోవా మద్యం బాటిళ్లను పట్టుకున్న టీమ్‌ను ఎన్‌ఫోర్స్‌మెంట్ డెరెక్టర్ షానవాజ్ ఖాసీం,మెదక్ డిప్యూటీ కమిషనర్ జె.హరి కిరణ్, ఎక్సైజ్ సూపరిండెంట్ నవీన్‌చంద్‌లు అభినందించారు.

## కవిత బిసి రిజర్వేషన్లపై దీక్ష ఢిల్లీలో చేయాలి

### పిసిసి జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** బిసి రిజర్వేష్లపై ఎమ్మెల్సీ కవిత 72 గంటల దీక్షను గల్లీ కాదు ఢిల్లీలో చేయాలి పిసిసి జనరల్ సెక్రటరీ చనగాని దయాకర్ అన్నారు. మంగళవారం గాంధీభవన్‌లో మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే బిసి రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీ తీర్మానం చేసిందన్నారు. బిసి రిజర్వేషన్ల పైన గత పాలకుల కనీస ప్రయత్నం చేయలేదని అన్నారు. 75 ఏళ్ల స్వాతంత్ర భారత దేశ చరిత్రలో తెలంగాణలో రాష్ట్రంలో బిసి హక్కులకు పెద్ద పీట వేసిన తెలంగాణ ప్రభుత్వం అన్నారు. కవిత బిసి పట్ల నిజమైన ప్రేమ గౌరవం ఉంటే ఢిల్లీలో మోడీ పైన బిజెపిపైన పోరాటం చేయాలని హితవు పలికారు. బిసి బిల్లు రిజర్వేషన్లను చట్ట బద్దంగా, రాజ్యాంగ బద్ధంగా అమలు చేయాలని ప్రభుత్వం, డెడికేషన్ కమిషన్ వేసింది అన్నారు. బిసి రిజర్వేషన్లపై బిఆర్ఎస్, బిజెపిలు సరైన అవగాహన లేకుండా వ్యావరిస్తున్నారని విమర్శిం చారు. బిఆర్ఎస్ హయాంలో 23 శాతం రిజర్వేషన్లను స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇచ్చారు అని, సుప్రీం కోర్టు తీర్పు సాకుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ఆనాడు తప్పించుకుందన్నారు. కవిత దీక్ష చేస్తామనడం అర్థం లేని పోరాటం అన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి కవితమ్మ బిసి రిజర్వేషన్ల పైన ఏ రోజు నోరుమెదపని కవితమ్మకు తన రాజకీయ అవసరా లకు బిసి వాదం ఎత్తుకున్నారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్ల పట్ల కాంగ్రెస్ పార్టీకి నిజాయితో నిబద్ధత ఉందని అన్నారు. ఊరంతా వడ్లు ఆరబెడితే, నక్క తోక ఎండబెట్టుకుందని అనే చందంగా బిజెపి వ్యవహారం మారిందన్నారు. బిసి బిల్లు పైన కులగణన పైన బిఆర్ఎస్ పార్టీ వైఖరి ప్రకటించలేదు అన్నారు. రిజర్వేషన్లను సాధించుకునే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని, తెలంగాణ రాష్ట్రంలో సామాజిక విప్లవం తెచ్చిన తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ సామాజిక శక్తులు అండగా, నిలవాలని కోరుతున్నామని అన్నారు. ఢిల్లీలో జరిగే పోరాటంలో బిసిల గర్జనలో మోడీ ప్రభుత్వానికి చలనం రావాలని అన్నారు.



ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌కు పురస్కారం ప్రదానం చేస్తున్న గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ, రఘురామకృష్ణరాజు, ఆంజనేయరెడ్డి, చెన్నయ్య, పత్తిపాక మోహన్, గంగ తదితరులు

## 'జ్ఞానపీఠం' ఎక్కిన ప్రజాకవి సినారె

### భారతీయ సంస్కృతికి ఆయన ప్రతీక: గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

### ఘనంగా నారాయణరెడ్డి 94వ జయంత్యుత్సవం

### ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌కు సినారె జాతీయ సాహిత్య పురస్కారం ప్రదానం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జూలై 29, ప్రభాతవార్త :** పద్మభూషణ్ డా. సి.నారాయణరెడ్డి జ్ఞానపీఠ పురస్కార గ్రహీతేకాదు గొప్ప ప్రజాకవి అని ప్రశంసించిన గవర్నరు జిష్ణుదేవ్‌వర్మ కవిత్వం మన సమాజ హృదయ స్పందన అని, అందుకు సి.నారాయణరెడ్డి కవిత్వం, సాహితీ రచనలు నిలువెత్తు నిదర్శనమన్నారు. ఆయన భారతీయ సంస్కృతికి ప్రతీకని, విశ్వంభర కావ్యం మన నాగరికత, బుద్ధుడి నుండి గాంధీవరకు జరిగిన పరిణామ క్రమాన్ని ప్రస్ఫుటం చేస్తుందని చెప్పారు. శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు హైదరాబాద్ ఆధ్వర్యంలో సి.నారాయణరెడ్డి 94వ జయంత్యుత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం రాత్రి రవీంద్రభారతిలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఉపసభాపతి కనుమూరి రఘురామకృష్ణరాజు సభాధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, విశిష్ట అతిథి చెన్నూరి ఆంజనేయరెడ్డి, ట్రస్టు అధ్యక్షురాలు గంగ, ప్రధాన కార్యదర్శి డా. జుర్రు చెన్నయ్య, డా. పత్తిపాక మోహన్, లయ చరణ్‌రెడ్డి, వరేణ్య, మనస్విని తదితరులతో కలిసి ముందుగా సి.నారాయణరెడ్డి కొత్త పుస్తకం భలేశిష్యులును ఆవిష్కరించారు. తర్వాత ప్రముఖ అస్సామీ కవి నీలిమ్‌కుమార్‌ను సి.నారాయణరెడ్డి జాతీయ సాహిత్య పురస్కారం, రూ. 5 లక్షల నగదు, ప్రశంసాపత్రం, శాలువాతో సత్కరించి ప్రసంగించారు. కవిత్వం, సాహిత్యం లయబద్ధమైన మన హృదయ స్పందనని, సినారె మానవీయ, సకుటుంబ విలువలతో కూడిన కవిత్వం అందించారని పేర్కొన్నారు. రఘురామకృష్ణరాజు నారాయణరెడ్డి క్రమశిక్షణకు మారుపేరని, ఆయన గొప్ప సాహితీవేత్త, అధ్యాపకుడు, పార్లమెంటేరియన్, కార్యనిర్వాహకుడైన బహుముఖ ప్రజ్ఞాశీలి అని కొనియాడారు. తర్వాత పురస్కార గ్రహీత నీలిమ్‌కుమార్ స్పందనలో

## బిసి బిల్లు సాధన కోసం 72 గంటల నిరాహార దీక్ష

### ఆగస్టు 4, 5, 6 తేదీల్లో ఇందిరాపార్కు వద్ద కార్యక్రమం

### తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత వెల్లడి




**హైదరాబాద్,జూలై 29,ప్రభాతవార్త:** బీసీ బిల్లు సాధన కోసం దీక్ష చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకు రానున్నట్లు ఎమ్మెల్సీ కవిత తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ధోరణిపై విరుచుపడిన ఆమె.. ప్రభుత్వానికి చిత్తశుద్ధే లేదంటూ విమర్శించారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ బిహార్ ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో ధర్నా చేపట్టిడ్రామా చేసిందని.. నిజంగా చిత్తశుద్ధి ఉంటే అఖిలపక్షం ఏర్పాటు చేసి తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలను ఢిల్లీకి తీసుకెళ్లాలని డిమాండ్ చేశారు. అఆగే అంబేడ్కర్ విగ్రహం సాధించడానికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 72 గంటల పాటు తాను దీక్ష చేసిన విషయాన్ని ఆమె గుర్తు చేశారు. అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి ఎంత ఒత్తిడి వచ్చినప్పటికీ తలొగ్గకుండా దీక్ష చేశామని తాను దీక్ష విరమించిన తర్వాత అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఒత్తిడికి తలొగ్గి అసెంబ్లీ లో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారన్నారు. అలాగే మంత్రి పొన్నం ప్రభాకర్ తీరును కవిత తప్పుబట్టారు. ఢిల్లీలో ధర్నా చేస్తామన్న వ్యాఖ్యలపై మాట్లాడుతూ ఆనాడు చేసిన ధర్నాకే రాహుల్ గాంధీ హాజరు కాలేదన్నా కవిత ధర్నా కోసం తెలంగాణ వాదులను పిలిచే విధానం ఎంతో అవహేళనగా ఉందన్నారు. మర్యాద పాటించాలని, పద్ధతి పాటించాలంటూ కవిత ఘాటు వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ సాగదీత ధోరణి అవలంబిస్తోందన్న కవిత బీసీలకు అండగా ఉండాల్సిన సమయంలో బీజేపీ నేతలు తప్పించుకుని తిరుగుతున్నారంటూ విమర్శించారు. బీసీలు బాగుండాలని.. రాజ్యాధికారంలో బీసీలకు వాటా రావాలని ఆమె ఆకాంక్షి ంచారు.

## తెలుగు ఫిలిం ఛాంబర్ వద్ద తెలంగాణవాదుల ఆందోళన

**హైదరాబాద్, జూలై 29 ప్రభాతవార్త:** హైదరాబాద్‌లోని తెలుగు ఫిలిం ఛాం బర్ వద్ద తెలంగాణవాదులు ఆందోళనకు దిగారు. తెలంగాణ నటుల విష యంలో వివక్ష చూపుతున్నారని సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదరిగితో సహా తెలంగాణవాదులు నిర్మాతల మండలి లోపలికి చొచ్చుకుని పోయేందుకు ప్రయత్నించారు. ఫిలిం ఛాంబర్ సెక్రటరీ ప్రసన్నకుమార్‌తో పాశం యాదగిరి వాగ్వాదానికి దిగారు. చాంబర్‌లో పైడి జయరాజ్ ఫొటో చిన్నదిగా పెట్టారని, సినారే ఫొటో ఎందుకు లేదని తెలంగాణ వాదులు ప్రశ్నించారు. ఓ హీరోయిన్ ఫొటో కింద పైడి జయరాజ్ ఫొటో పెట్టారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో ఇరు వర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. పోలీసుల జోక్యంతో వ్యవహారం సద్దుమణిగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరి మాట్లాడుతూ ఆంధ్రా గో బ్యాక్ అంటూ నినాదాలు ఇచ్చారు. తెలంగాణ వాళ్ల ఫోటోలు చిన్నవిగా ఉన్నాయని అడిగితే తమను లాగిపారేస్తున్నారని మండిపడ్డారు. తాము దాడి చేయలేదని దాడి చేస్తే చాంబర్ తగలబడిపోయిందా? పగిలిపోయిందా? అని ప్రశ్నించారు. తెలంగాణ వాళ్ల పట్ల వివక్ష చూపితే దాడి చేయడంకాదు మిమ్మల్ని ఇక్కడ బతకనివ్వమని హెచ్చరించారు. ఇండస్ట్రీలో కులతత్వం, ప్రాంతీయతత్వం ఉందన్నారు. చంద్రబాబు ఏజెంట్లు తెలంగాణలో ఉండటానికి వీల్లేదన్నారు.



ప్రసంగిస్తున్న భద్రాచలం మాజీ ఎంపి డాక్టర్ మిడియం బాబురావు

## ఆదివాసులను హిందూమతంలో విలీనం చేసే కుట్ర

### భద్రాచలం మాజీ ఎంపి డాక్టర్ మిడియం బాబురావు

**హైదరాబాద్ (చిక్కడపల్లి), జూలై 29, ప్రభాతవార్త:** ఆదివాసులను హిందూ మతంలో విలీనం చేయాలన్న ప్రయత్నం పూర్తిగా రాజకీయ లక్ష్యాలతో కూడినదనే విషయాన్ని ఆదివాసులు గ్రహించాలని, కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న 2027 జనాభా లెక్కల మతం కాలంలో షెడ్యూల్ ట్రైబ్ లేక ప్రకృతి ఆరాదకులుగా ప్రత్యేక క్యాటగిరిగా గిరిజన తెగలను గుర్తించాలని భద్రాచలం మాజీ పార్లమెంట్ సభ్యుడు తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మిడియం బాబురావు అన్నారు. సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జనగణనలో షెడ్యూల్ ట్రైబ్స్ కాలం కేటాయించాలానే అంశంపై సెమినార్ తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘం పూసం సచిన్ అధ్యక్షతన జరిగింది. బాబురావు మాట్లాడుతూ.. ఆదివాసులను హిందూ మతంలో విలీనం చేయాలన్న ప్రయత్నం పూర్తిగా రాజకీయ లక్ష్యాలతో కూడినదనే విషయాన్ని ఆదివాసులు గ్రహించారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంఘం పూసం సచిన్, రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు రవి కుమార్, ఎర్మ పున్నం, సహాయ కార్యదర్సులు ఆత్రం తనుష్, తొడసం శంబు, కోరెంగా మాలశ్రీ, దుగ్గి చిరంజీవి, అశోక్, భాగల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# పులితోనే జీవవైవిధ్యం

### ప్రపంచ పులుల దినోత్సవంలో నేషనల్ కన్సర్వేషన్ అథారిటీ మాజీ సభ్యుడు అనూప్‌కుమార్ నాయక్

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** జీవ వైవిధ్యానికి ప్రధాన ఆధారంగా నిలుస్తున్న పులులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనం దరిపై ఉందని ఎన్‌టి సిఏ (నేషనల్ కన్సర్వేషన్ అథారిటీ) మాజీ సభ్యుడు, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారి అనూప్‌కుమార్ నాయక్ అన్నారు. ప్రపంచ పులుల దినోత్సవం సందర్భంగా దూలపల్లిలోని తెలంగాణ ఫారెస్ట్ అకాడెమీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ.. పర్యావరణవ్యవస్థలలో పులులు పోషించే కీలక పాత్రను గుర్తిం చాల్సిన అవసరం ఉందన్నారు. పెద్దపులి అంటే శక్తి, అందం వంటి చిహ్నాలు మాత్రమే కాదు, అవి ప్రకృతి సమతుల్యతను కాపాడుకోవడానికి సహాయపడే కీస్టోన్ జాతులని మనమందరం గ్రహించాలన్నారు. ప్రత్యక్షంగా, పరోక్షంగా ఒక పులిమీద అడవి, పర్యావరణం, ప్రకృతి, జంతుజాలం, గడ్డి భూములు, జీవవైవిధ్యం వంటివి ఆధారపడి ఉండటంతో పులుల మనుగడ అనేది మానవాళి మనుగడకు ప్రధానమన్న విషయాన్ని ప్రజలు తెలుసు కోవాలన్నారు. అటవీదళాల ప్రధాన సంరక్షిణాధికారిణి డాక్టర్ సువర్ణ మాట్లా డుతూ.. పెద్దపులుల సంరక్షణపై ప్రజలల్లో అవగాహన కల్పించడంతో పాటు వారిని భాగస్వామ్యం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రతీ ఏటా జూలై 29న ప్రపంచ పులుల దినోత్సవాన్ని నిర్వహించుకుంటు న్నామన్నారు. పులుల ఆవాసాల సంరక్షణ, విస్తరణకు ప్రజల మద్దతు అవసరమని,పులుల సంరక్షణ గురించి అవగాహన కల్పించడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగ పడుతాయన్నారు. పెద్దపులుల సంరక్షణకు రాష్ట్రప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు.అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ (ఏటీఆర్), కవ్వాల్ టైగర్ రిజర్వ్ (కేటీఆర్)లను చాలా బాగా నిర్వహించడంతో పులుల సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్నారు. ప్రత్యేకించి అమ్రాబాద్ అడవుల్లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిందని వాటి సంఖ్య 36కు చేరుకుందని తెలిపారు. తెలంగాణలో మెరుగైన అటవీ విస్తరణ, వేటకు తగినసంఖ్యలో జంతు వులు, నీటివనరులు వంటివి ఉండడంతో పొరుగున మహారాష్ట్రలోని తిప్పేశ్వర్, తడోబాల్లో పులుల ఇక్కడకు తరలివస్తున్నా యన్నారు. గడ్డిభూముల పెంపకంతో శాకాహార జంతువుల సంఖ్యపెరగడం ఇందుకు కలిసివస్తుందన్నారు. చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్ ఈలు సింగ్‌మేరు మాట్లా డుతూ వన్యప్రాణులు మానవుల మధ్య సంఘర్షణ నివారించేందుకు పకడ్బందీ చర్యలు తీసుకుం టున్నామని, పులులకు భద్రత,వాటి సహజ ఆవాసాల సమీప ప్రాంతాలలో నివసించే ప్రజల శ్రేయసుకు ప్రాధాన్యమిచ్చే విధంగా టైగర్ ప్రాజెక్ట్‌ను పునరావిష్కరించుకునే దిశగా అడుగులు వేస్తున్నామని పేర్కొన్నారు.కవ్వాల్ టైగర్ ప్రాజెక్ట్ డైరెక్టర్ శాంతారాం.నాగర కర్నూల్ దీఎఫ్‌ఓ రోహిత్ కవ్వాల్, అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ కు సంబందించిన అన్ని వివరాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించారుఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి వాటిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమలో వైల్డ్‌లైఫ్‌కు విశేషసేవలు అందించిన అటవీ అధికారిశంకరన్‌ను అధికారులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమలో పిసిసిఎఫ్(ఐటి వింగ్) జవహరి,టిజిఎఫ్‌డిసి ఛైర్మన్ ఛైర్మన్ సునీత ఎర్ భాగవత్ తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ డైరెక్టర్ ఎస్‌జే ఆశ ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

## జల విద్యుత్‌పై ఎపి, టిజి వివాదం

### ఆగస్టు 19కి వాయిదా వేసిన సుప్రీం

**హైదరాబాద్, జూలై 29, ప్రభాతవార్త:** ఉభయ రాష్ట్రాల మధ్య నెలకొన్న జల విద్యుత్ వివాదం సుప్రీం కోర్టుకు చేరింది. జల విద్యుత్‌పై ఇరు రాష్ట్రాల మధ్య ప్రతిష్టంభన ఏర్పడడంతో ఈ విషయమై సుప్రీంకోర్టులో పిటీషన్ దాఖలైంది. ఈ నేపధ్యంలో విచారణ చేసిన అత్యున్నత న్యాయస్థానం ఆగస్టు 19కి వాయిదా వేసింది. తెలంగాణ ప్రభుత్వం అనుమతులు లేకుండా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని ఆరోపిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2021లో కేంద్రానికి ఫిర్యాదు చేసింది. అదే ఏడాది జూలై 14న ఈ అంశంపై సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అలాగే, జీవో 34ను రద్దు చేయాలని కోరుతూ 2024 సెప్టెంబర్ 7వ తేదీన ఆంధ్రప్రదేశ్ మరో పిటిషన్ దాఖలు చేసింది. ఈ రెండు పిటిషన్లను కలిపి జస్టిస్ రాజేశ్ బిం దాల్, జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన ద్విసభ ధర్మాసనం విచారణ చేసింది. ధర్మాసనం తదుపరి విచారణను ఆగస్టు 19కి వాయిదా వేసింది.

30- 7pg 9 cheli.qxd:30- 7pg 9 cheli.qxd 1/1/02 6:16 AM Page 1



# పుస్తకాల ఎటిఎమ్

అపార జ్ఞాన సంపదకు భాండాగారం. మూడక్షరాల పుస్తకం.. చారిత్రక ఆధారాల్ని సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటంలోనే కాదు.. మనిషి వ్యక్తిత్వాన్ని మార్చగల శక్తీ పుస్తకానికి ఉందంటారు ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి. అందుకే, ఈ తరంలో తగ్గుతున్న పఠనాసక్తిని తిరిగి పెంపొందించడానికి ప్రయోగాత్మకంగా సొంత డబ్బుతో 'ఏలూరు బుక్ నూక్స్' కార్యక్రమాన్ని ప్రారంభించారు. అది విజయవంతం కావడంతో త్వరలోనే మరో 100 ప్రదేశాలకు విస్తరించ నున్నారు. పుసనతకాలు చదవాలనే ఆసక్తి ఉన్నా.. అందరికీ లైబ్రరీకి వెళ్లే తీరిక ఉండదు. అందుకే, రోడ్డువారన ఎళ్తూనే కాసేపు ఆగి పుస్తకాలు చదివేలా నగరంలో బుక్ బాక్స్‌లను ఏర్పాటుచేశాం. భద్రత లేకుండా బహిరంగంగా పుస్తకాలు పెడితే ఉంటాయా? అసలు ఎవరు చదువుతారు? అన్నారు కొందరు. అదీ నిజమే! ఎంతని కాపలా కాస్తాం. ప్రజలు మనది అనుకోవాలి. నిజానికి పుస్తకాలు పెట్టిన తొలిరోజు రాత్రే కొందరు వాటిని మాయం చేశారు. బాధనిపించినా వెనక్కి



తగ్గలేదు. తిరిగి మరికొన్నికొత్త బుక్స్ పెట్టాం. దాతలు ముందుకు రావడంతో మరికొన్ని చోట్లా ఏర్పాటుచేశాం. ఇందులో కథలు స్ఫూర్తి పుస్తకాలతోపాటు అకడమిక్, కాంపిటీటివ్ బుక్స్ కూడా ఉన్నాయి. ఇప్పుడు విద్యార్థులు, బాటసారులు.. ఇలా చాలామందే వాటినిఉపయోగించుకుంటున్నారు. ప్రజల సలహాతో ప్రస్తుతం ఇది 'ఎనీ టైమ్ బుక్' కార్యక్రమంగా మారింది. త్వరలోనే జిల్లాలోని మరో 100 ప్రదేశాల్లో వీటిని ఏర్పాటుచేయ నున్నాం అంటారు ధాత్రిరెడ్డి. □



## కేక పెట్టించిన కెక్ చీర!

పెళ్లంటేనే ఒక అద్భుతం. పెళ్లికి ముందు, తర్వాత కూడా బోలెడన్ని ఆచారాలూ, ఆర్భాటాలూ ఉంటాయి. రంగురంగుల పట్టు వస్త్రాలు, ఆహా అనిపించే విందు భోజనాలతో కనువిందుగా, కోలాహలంగా ఉంటుంది. ఆ వైభవానికి ఇంకాస్త కళాత్మకత జోడించాలనుకున్నారు అబ్బాయి తరుపువారు. కోనసీమ జిల్లా అమలాపురంలో ఒక నిశ్చయ తాంబూల వేడుకలో మగపెళ్లివారు వధువుకు అచ్చం పట్టుచీర లాంటి కేక్‌తో స్వీట్ సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఎరుపు, జరీ బోర్డరుతో ఆకుపచ్చ చీర భేషుగ్గా ఉందనుకుంటే. దాని మీద అదనపు హంగులుగా జాకెటు ముక్క, తాంబూలం,గాజులు, గొలుసు, పసుపు, కుంకుమ భరిణెలు- టాపింగ్‌తో అబ్బురపరి చేలా ఉంది. అచ్చం పట్టుచీరను పోలిన కేకు అందర్నీ ఆకట్టుకుంది. చక్కటి మధుర



జ్ఞాపకంగా, మనసులో నిలిచిపోయేలా ఉంది' అంటూ అమ్మాయి తరపువారు సంబరపడిపోతున్నారు. □

**చాక్లెట్.. చాలామంది చిన్ననాటి జ్ఞాపకాల్లో భాగం. బాగా నచినచందనుకోండి.. భిన్న రకాల్నీ రుచి చూడాలనుకుంటాం. అపర్ణ గొర్రెపాటి కూడా అంతే! అయితే ఆమె రుచిని ఆస్వాదించడానికే పరిమితం కాలేదు. కొత్తవాటిని సృష్టించి ఇతరులు ఆస్వాదించేలా చేయాలనుకున్నారు. అంతేనా చాక్లెటీర్‌గా విదేశాల్లోనూ గుర్తింపు పొందారు. ఈ తొలి తరం వ్యాపారవేత్త గూర్చి తెలుసుకుందాం.**

చాక్లెట్లు, క్యాండీలంటే ఇష్టపడని అమ్మాయి ఉంటుందా? నేనూ అంతే అన్నీ ప్రయత్నించేదాన్ని. బంధువుల్లో ఎవరైనా విదేశాలకు వెళ్లొస్తే చాక్లెట్లు తెచ్చే వాళ్లు. వాటి రుచి, ఫ్లేవర్లు మనకు దొరికే వాటితో పోలిస్తే భిన్నంగా తోచేవి. అయితే తయారీ ప్రయత్నించాలనుకున్నది మాత్రం మా బాబుకోసం.

నా సంస్థకు 'జుకి' అని పేరు పెట్టా.

వ్యాపారానికి కొత్త. ప్రతిదీ నేర్చుకోవాల్సిందే. మెటీరియల్ సమకూర్చుకోవడం, మార్కెటింగ్, రిటైలింగ్ వంటివన్నీ అవగాహన తెచ్చుకోవడం అంత సులవు కాలేదు. దీనికితోడు మే సంస్థ స్థాపించగానే కొవిడ్. భవిష్యత్తేంటన్న భయం మామూలే. కానీ వెంటనే తేరుకుని ఆన్‌లైన్ సేవలు మొదలుపెట్టాం ఈ విషయంలో మా బృందం నా వెన్నంటే నిలిచింది. కాబట్టే, నిలదొక్కుకోగలిగాం. చాక్లెట్ నా దృష్టిలోఓ భావోద్వేగం, వేడుక, కళాఖండం.. అందుకే ఫ్లేవర్లు, దాని రూపరేఖలు, వాడే పదార్థాలు, బ్రెడ్, డెజర్ట్‌ల్లో వేటితో జత చేయాలి.. ఇలా ప్రతిదానిలో ప్రయోగాలు



## చాకెట్లూ.. పురస్కారాలు



మార్కెట్‌లో దొరికేవి అంతగా సంతృప్తి ఇవ్వక పోయేసరికి తయారీలో శిక్షణ తీసుకున్నా. మాది హైదరాబాద్ కుటుంబంలో అందరూ డాక్టర్లు, ప్రొఫెసర్లు, రైటర్లు, లాయర్లే. నేనూ వాళ్ల బాటలోనే నడుస్తా అనుకున్నారు. కానీ సాఫ్ట్‌స్కిల్స్ ట్రైనర్‌నయ్యా. కార్పొరేట్ ఉద్యోగులకు కమ్యూనికేషన్, లీడర్‌షిప్, టీమ్ బిల్డింగ్.. వంటి అంశాల్లో శిక్షణ ఇచ్చేదాన్ని. ఖాళీ సమయంలో చాక్లెట్ తయారీ నేర్చుకునేదాన్ని. ఎంతగా నచ్చిందంటే సంబంధిత కోర్సులన్నీ చేయాలనిపించింది. ముంబయి, ఫ్రాన్స్‌ల్లో ప్రొఫెషనల్ కోర్సులే చేశా. ఫ్రాన్స్‌లో వంద ఏళ్లనాటి ప్రముఖ సంస్థలోనూ, బెల్జియం, అమెరికాల్లో ప్రముఖ మాస్టర్ షెఫ్‌లతోనూ పనిచేశా. ఈ అనుభవంతో సొంత సంస్థను స్థాపించాలని హైదరాబాద్‌కి వచ్చా. నా లక్ష్యం స్వచ్ఛమైన చాక్లెట్ కదా.. అందుకే ఆ అర్థమొచ్చేలా

చేస్తుంటా. కేవలం తయారీ, డెజర్ట్‌లు, పేస్ట్రీల మెనూ సిద్ధం చేయడం, ప్రెజెంటేషన్‌పై దృష్టి పెట్టడమే కాదు. మా చాక్లెట్లు, ఉత్పత్తుల గురించి వినియోగదారులకు పరియం చేస్తుంటా. ఎప్పటికప్పుడు వాళ్ల నుంచి ఫీడ్‌బ్యాక్‌నీ తీసుకుంటా. కాబట్టే, గ్లోబల్ లీడర్స్ సమిట్‌లో జుకి 'వరల్డ్ బెస్ట్ ఎమర్జింగ్ బ్రాండ్స్' పురస్కారం దక్కించుకుంది. 'టైమ్స్' నుంచి 2021-24 వరకు వరుసగా బెస్ట్ చాక్లెటీర్ అవార్డునీ అందుకున్నా. ఎంటర్‌ప్రెన్యూర్ ఆఫ్ ద ఇయర్, విమెన్ అచీవర్, విమెన్ ఎంపవర్‌మెంట్ లీడర్‌షిప్ సహా ఎన్నో పురస్కారాలూ వరించాయి.

**తిరిగి ఇవ్వాలనీ...** నా ప్రయాణమేమీ సులువు కాదు. ఏళ్ల అభ్యాసం, ఎన్నో ప్రయోగాలు, వైఫల్యాలు.. ఇవన్నీ దాటుకుంటూ ముందుకుసాగా. అందుకే నాలా చాక్లెట్ల తయారీ, బేకింగ్ మీద ఆసక్తి ఉన్నవారికోసం ఏదైనా చేయాలనుకున్నా. '100 ఫోల్డ్స్ అకాడమీ' ప్రారంభించి శిక్షణనిస్తున్నా. ఆరోగ్యకరమైన, విలువలతో కూడిన నిపుణులను తయారు చేయడం నా ఉద్దేశం. దీన్ని ఇంకా ముందుకు తీసుకెళ్లడం, జుకిని విస్తరించడం.. భవిష్యత్ లక్ష్యాలు. ఒక్కోసారి వెనక్కి చూసుకున్నప్పుడు నచినచంది చేయాలనిపించినప్పుడు వెంటనే ధైర్యంగా చేయాల్సింది అనిపిస్తుంటుంది. అందుకే ఈ తరానికి నచ్చితే తప్పక ప్రయత్నించమని చెబుతా. అలాగే, నేర్చుకోవడానికీ.. నేర్చుకుంది మర్చిపోయి, తిరిగి కొత్తది నేర్చుకోవడానికీ

ఎప్పుడూ సిద్ధంగా ఉండండి. సానుకూలమైన వ్యక్తులు మీ చుట్టూ ఉండేలా చూసుకోండి. కానీ మిమ్మల్నే మీరు నమ్మండి. వైఫల్యాలు వస్తాయి. అలాగని ఆగొద్దు. వాటిని పాఠాలుగా తీసుకుంటూ ముందుకే సాగండి. అప్పుడే అసలైన విజయాలు పరిచయమవుతాయనీ సలహానిస్తుంటా.



చాక్లెట్ తయారీ ఫ్యాక్టరీల్లో ప్రొడక్షన్, ప్యాకేజింగ్ సేల్స్ అన్నింటినీ ఎక్కువగా మహిళలే చేస్తారు. అంతేకాదు, అందరికీ అందుబాటులో ఉండాలన్న ఉద్దేశంతో చాక్లెట్లన్నీ శాకాహార పదార్థాలతో తయారుచేస్తారట. □

## ఇంట్లో మొక్కలకు వాన నీరు

**ఇంట్లో డైనింగ్ టేబుల్ లేదా కిటికీలో ఉండే ఇండోర్ మొక్కలకు ఈ సీజన్‌లో వర్షపు నీటిని అందేలా చేయొచ్చు. అలాగని భారీ వర్షంలో కాకుండా చిన్న చిన్నకులు పడే చోట వీటిని ఉంచితే అవి చక్కగా పెరుగుతాయి.**

వర్షపునీరు మొక్కలకు పలు ప్రయోజనాలనిస్తుంది. సాధారణంగా పంపు నీటిలో లవణాలు, ఖనిజాలుంటాయి. ఈ నీటిని మొక్కలకు పోయడంవల్ల ఇవన్నీ తొట్టెలలోని మట్టిలో కరిగి ఉంటాయి. ప్రత్యేకంగా కాల్షియం,



మెగ్నీసియం ఎక్కువగా చేరిపోతయాఇ. దాంతో మట్టిపై కాల్షియం కార్బొనేట్ పొర ఏర్పడుతుంది. ఫలితంగా మట్టి ఎండిపోయినట్లు అయ్యి నీటిని పీల్చుకోదు. మొక్కకు ఆక్సిజన్ అందనివ్వదు. అయితే వర్షపునీరు సహజంగా మృదువైంది. ఇది తొట్టెలో పేరుకున్న ఖనిజాలను బయటకు పంపడంలో సహచపడి, మొక్క ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఆకులపై ఉండే రంధ్రాలను వర్షపునీరు తెరిచేలా చేస్తుంది. దీంతో కిరణజన్య సంయోగక్రియ కోసం కార్బన్ డయాక్సైడ్, పోషకాలను తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపడేలా చేస్తుంది. దీంతో మొక్క ఎదుగుదల బాగుంటుంది.

**.. ఏం చేయాలి....** సాధారణంగా ఇండోర్ మొక్కల తొట్టెల్లోని మట్టి చెమ్మగా ఉంటుంది. వీటిని గాలి ఎక్కువగా వీచకుండా చిన్నగా పడుతున్న వర్షంలో ఉంచితే దెబ్బ తినవు. వర్షపునీరులో ఎక్కువ ఆక్సిజన్ ఉంటుంది. దీంతో తొట్టెలో నీరు నిండపోయినా మొక్కకు అంతగా ప్రమాదం ఉండదు. అలాగని ఎక్కువ వర్షంలో లేదా ఎక్కువ సేపు మాత్రం ఇండోర్ మొక్కలను ఉంచకూడదు. అలాగేరాత్రి సమయాల్లో బయట వదిలేయకుండా ఇంట్లోకి తేవడం మంచిది. పగటిపూట వర్షం వెలిసిన తర్వాత కూడా మొక్కను బయట ఉంచకూడదు. వర్షం తర్వాత వచ్చే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల మొక్క దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఈ వర్షాకాలంలో తగినంత వర్షపాతాన్ని గుర్తించి మీ ఇండోర్ మొక్కలనూ మరింత ఆరోగ్యంగా ఎదిగేలా చేయండి. □

## నువ్వులడ్డు కుదురుగా !

**ఈ లడ్డూలు చలిలో** ఆరోగ్యాన్నీ, రుచినీ ఇస్తాయి. వీటిల్లో క్యాల్షియం, ఐరన్, పొటాషి యం, పీచు ఉంటాయి. కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచా యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు , తర్వాత పల్లీలు దోరగా వేయించుకోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరి పొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించు కోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్లు పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు, ల్లీలు, కొబ్బరి, యాలకులపొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకలాడుతూ రుచిగా ఉంటాయి. □



## తేమకు బూజు పట్టనీయద్దు !

వర్షకాలంలో తడితనం, గాలిలో తేమ ఎక్కువగా ఉంటుంది. దీనివల్ల కొన్ని రకాల పదార్థాలు బూజు పడుతుంటాయి. ఇలా జరగకూడదంటే వాటిని నిల్వ చేసే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలంటున్నారు నిపుణులు

1. వంటింట్లో నీటి వినియోగం ఎక్కువగా ఉంటుంది, తడిదనం వల్ల ఆ వాతావరణం ఎప్పుడూ తేమగా ఉంటుంది. క్రిములు, ఫంగస్, వంటివి వృద్ధి చెందే ప్రమాదం ఉంది. కాబట్టి నిత్యావసరసరుకులు మొదలైన వాటిని తేమ లేని చోట భద్రపరచాలి అలాగే తేమ చేరకుండా మధ్యమధ్యలో, కప్‌బోర్డ్ మూలల్లో సిలికాజెర్ ప్యాకెట్లను ఉంచాలి.
2. గోధుమ పిండి, శనగపిండి వంటివి తేమ తగిలితే పాడవుతాయి.కాబట్టి వాటిని గాలి చొరబడని గాజు సీసాలో భద్రపరిచి అందులో కొన్ని బిర్యానీ ఆకుల్ని వేయాలి. ఈ ఆకులు ఏమాత్రం తేమ ఉన్నా పీల్చేసు కుంటాయి.
3. బియ్యం, గోధుమలు, ఇతర ధాన్యాలను కూడా గాలి చొరబడని డబ్బాల్లో నిల్వ చేయవలసి ఉంటుంది. అలాగే వాటిలో కొన్ని వేపాకులు వేయడం వల్ల తేమ చేరకుండా ఉండటంతో పాటు పురుగులు పట్టకుండా కాపాడుకోవచ్చు..
4. నట్స్ డ్రైఫ్రూట్స్ మొదలైన గాలి చొరబడని, పొడిగా ఉంటే గాజు జార్లలో నిల్వ చేయాలి. ఒకవేళ ఫ్రిజ్‌లో ఉంచాలనుకునే వారు జిప్‌లాక్ బ్యాగ్‌లో వేసి ఫ్రీజర్‌కి దగ్గరగా అమర్చండి.



## అలసట తగ్గేదిలా!



**ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులు.. క్షణం తీరి కుండదు.. ఒత్తిడి, అల సట.. ఈ విధంగా అల సట రాకుండా ఉండాలంటే శరీరంలో తగినంత శక్తి ఉండాలి. మరి ఆ శక్తి రావాలంటే ఏం చేయాలి?**

ప్రొటీన్లు మెండుగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర కండర వ్యవస్థ దృఢమవుతుంది. దీంతో ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా పనులు చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రొటీన్లు గుండె బలంగా ఉండేందుకు, రోగ నిరోధకశక్తిని పెంపొందిం చేందుకూ దోహదం చేస్తాయి. అవసరమైన మేరకు ప్రొటీన్లు లభించే ఆహారం తీసుకుంటే తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది.



**నట్స్...** ప్రొటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ పరిమితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.

**పాలు, పాట పదార్థాలు ...** ...కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు తగ్గటానికి తడ్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలను తీసుకోవాలి.



**సోయాబీన్స్..** సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మెతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. మామూలు పాలలో మాదిరిగానే సోయా పాలలోనూ ప్రొటీన్ ఉంటుంది. అయితే ఇవి కొంతమంది పడకపోవచ్చు. అలాంటి తీసువకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

- అలాగే బఠానీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది.
- చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.
- ఇతర మాంసాహార పదార్థాల్లో కూడా ప్రొటీన్లు దండిగా ఉంటాయి. అయితే వీటిల్లో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మితంగానే తినాలి. ఈ క్రమంలో చర్మం తీసేసిన చికెన్ తీసుకోవడం మంచిది. అలాగే కోడి గుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది.కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు, గుండెజబ్బు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకే ఎన్ని గుడ్లను తినొచ్చో నిర్ణయించుకోవాలి. □



## అందచందాలకు బాదం!



**బాదం పప్పులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే బాదం నూనెలో కూడా అందానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్'ఇ' మెనోశ్చాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలలు, మాంసకృత్తులు, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు అందాన్ని ఇనుమడింపజేస్తాయి. మరి బాదం నూనె వల్ల కలిగే సౌందర్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..**

- జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం, ఆలివ్ నూనెల్ని సమపాళ్లలో తీసుకొని కలిపి.. ఈ మిశ్రమంతో కుదుళ్లను మర్దనచేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండుసార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.
- స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మర్దన చేసుకోవాలి. ఇందులోని పోషకాలు చర్మానికీ తేమనందిస్తాయి.
- కళ్ల కింద నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా? అయితే రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెనుకళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మార్పుక కనిపిస్తుంది.
- . చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోషకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.
- దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది
- బాదం నూనె సహజసిద్ధమైన సన్‌స్క్రీన్‌లా పనిచేస్తుంది. ఎండ వల్ల కమిలిన చర్మాన్ని సహజ రంగులోకి తీసుకొస్తుంది.
- పొడిబారి గరుకుగా మారిన చర్మానికి, పగిలిన మడమలకు ఈ నూనెను పట్టించి బాగా మర్దన చేస్తే మార్పు కనిపిస్తుంది. □



## తులసి దళం విశిష్టత!

మహిళలు భక్తి శ్రద్ధలతో తులసి మాతను పూజిస్తారు. ఈ తులసి శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైనది. అందుకే శ్రీ మహా విష్ణువును పూజించడానికి తులసిదళం ఉపయోగిస్తారు. దేవతారాధనలో తులసి ఎంతో విశిష్టమైన స్థానం వున్నది. తులసి మొక్కలు పెరటిలో పెంచుతారు. అక్కడ పవిత్రంగా ఉంచాలి. అపరిశుభ్రత ఉండరాదు. తులసి ఆకులను మాత్రమే తుంచాలి. కొమ్మలను విరువకూడదు. పవిత్రమైన మొక్క తులసి మొక్కగా భావించాలి. సమస్త తీర్థాలు, పవిత్ర నదులు, దేవతలు అందరూ తులసి దళాల్లోనే నివసిస్తారు. అనిపురాణాలు చెబుతున్నాయి. గోదాదేవి కళ్యాణం తులసి అలంకరణతోనే జరగడం విశేషం. గంగానదిలో స్నానం చేస్తే ఎంత ఫలితం కలుగుతుందో అంతట ఫల తులసిని పూజిస్తే కలుగుతుంది. పెళ్లికాని యువతులు తులసికోటని ప్రతి నిత్యం పూజిస్తే చక్కటి ఫలితం లభిస్తుంది. తులసి పరిమళం పవిత్రంగా ఉంటుంది. భక్తి శ్రద్ధలతో తులసిని పూజిస్తే చేసిన పాపాలన్నీ పోతాయి ఓమ్‌నమో నారాయణాయ అని తలచి తులసి ఆకు తుంచాలి. తులసి కోట వద్ద సంధ్యా దీపం వెలిగిస్తే శివకేశవులు కొలువుంటారు. శ్రీ కృష్ణుడు, శ్రీ మహావిష్ణువు ఆరాధనలో తులసి దళం వాడకం విశిష్టమైనది. తులసి దళం ప్రాముఖ్యత గురించి విష్ణుపురాణంలో వివరించడం జరిగింది. అనవసరంగా ఎప్పుడు పడితే అప్పుడు తులసి దళాలు తుంచరాదు. పవిత్రమైన తులసి దళాలు తిరుమల శ్రీవారి అలంకారములలో తులసి దళం ఉపయోగిస్తాం. ఇంటి వాకిట తులసి కోట కళకళ లాడుతూ ఉండాలి. ప్రతి నిత్యం అలికి ముగ్గు వేసి పరిశుభ్రత పాటించాలి. ఆయుర్వేదంలో తులసి ప్రాముఖ్యత అద్భుతంగా వివరించారు. రోజూ రెండు తలసి ఆకులనుతింటే మంచిది ఆరోగ్యకరం.



- ఎల్. ప్రఫుల్ల చంద్ర.

ఆధ్యాత్మికం

30-7-25 Tera page-8.qxd:30-7-25 Tera page-8.qxd 1/1/02 6:12 AM Page 1



# తెర

## రంగంలోకి బ్రహ్మాస్త్ర టీమ్

ప్రముఖ దర్శకుడు అయాన్ ముఖర్జీ తెరకెక్కించిన బ్రహ్మాస్త్ర సినిమాలోని కేసరియా పాట దేశాన్ని ఊపేసింది. మరోసారి అయాన్ తన టీంను వార్ 2 కోసం రంగంలోకి దించారు. ఇండియన్ ఐకానిక్ స్టార్స్ అయిన హృతిక్ రోషన్, ఎన్టీఆర్, కియారా అద్వానీ కాంబోలో వార్ 2 సినిమాని యష్ రాజ్ ఫిల్మ్స్ భారీ ఎత్తున నిర్మించింది. ఆగస్ట్ 14న రాబోతోన్న ఈ చిత్రానికి సంబంధించిన ట్రైలర్ ఇప్పటికే సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. తాజాగా ఈ మూవీలోని ఓ డ్యూయెట్ సాంగ్ అప్డేట్ వచ్చింది. హృతిక్, కియారా మీద చిత్రీకరించే ఈ పాట కోసం తన బ్లాక్ బస్టర్ కేసరియా సంగీత బృందాన్ని రంగంలోకి దించారు అయాన్ ముఖర్జీ. వార్ 2లోని ఈ యుగళ గీతం కోసం ప్రీతమ్, అరిజిత్ సింగ్, అమితాబ్ భట్టాచార్య మళ్ళీ ఒకే చోటకు చేరారు. బ్రహ్మాస్త్రలో ఆ పాటను అలియాభట్, రణబీర్ కపూర్ మీద చిత్రీకరించారు.

త్వరలోనే వార్ 2లోని ఈ పాటను సోషల్ మీడియాలో రిలీజ్ చేసి మరింత హైప్ పెంచాలని చిత్రయూనిట్ భావిస్తోంది. వార్ 2లో హృతిక్, కియారా పాత్ర మధ్య ప్రేమను చూపించే అందమైన ట్రాక్‌గా ఈ పాటను కంపోజ్ చేస్తున్నారట. ఇదే వార్ 2 నుంచి వచ్చే మొదటి పాట అవుతుందన్న సంగతి తెలిసిందే. థియేట్రికల్ యాక్షన్ ప్యాక్డ్ వార్ 2 ఆగస్టు 14న ప్రపంచవ్యాప్తంగా హిందీ, తెలుగు, తమిళ భాషలలో థియేటర్లలో విడుదల కానుంది.



## రగిలే రగిలే మొదలయ్యే యుద్ధాలే

విజయ్ దేవరకొండ, భాగ్య శ్రీ భోర్సే జంటగా జర్సీ ఫేం గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో సితార ఎంటర్ టైన్‌మెంట్స్ నిర్మాణంలో రూపొందిన చిత్రం కింగ్డమ్. అనిరుద్ రవిచందర్ సంగీతం అందించాడు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి విడుదల చేసిన పాటలు, టీజర్, ట్రైలర్ సినిమాపై అంచనాలను రెట్టింపు చేసి ఓ రేంజ్‌లో నిల బెట్టాయి. జూలై 31న ప్రపంచ వ్యాప్తంగా ఈ సినిమా ప్రేఓకుల ఎదుటకు రాబోతుంది.

ఈ నేపథ్యంలో ఇటీవల తిరుపతి, హైదరాబాద్‌లలో ప్రత్యేక ఈవెంట్లు నిర్వహించి సినిమాకు మరింత బజ్ తీసకు వచ్చారు. కాగా తాజాగా మేకర్స్ ఈ చిత్రం నుంచి రగిలే రగిలే అంటూ సాగే థీమ్ సాంగ్‌ను విడుదల చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ సాహిత్యం అందించగా సిద్ధార్థ్ బస్రూర్ ఆలపించారు. హైదరాబాద్ లోని యూసఫ్‌గూడ పోలీస్ గ్రౌండ్స్‌లో "కింగ్‌డమ్" ప్రీ రిలీజ్ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది.



## నెట్ వర్క్ మిస్ అయితే..

ఇరవై యేళ్ళ క్రితం ప్రేమికులు సినిమాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది కామ్నా జఠల్మాని. కాస్తంత గ్యాప్ తర్వాత ఇప్పుడు కామ్నా నెట్ వర్క్ వెబ్ సీరిస్ లో ఓ కీలక పాత్రను పోషించింది. ఇది ఆహాలో స్ట్రీమింగ్ కాబోతోంది. ప్రముఖ నటుడు శ్రీరామ్, శ్రీనివాస సాయి, ప్రియా వడ్లమాని, జామ్నా జఠల్మానీ ప్రధాన పాత్రలు పోషించిన వెబ్ సీరిస్ నెట్ వర్క్. ఈ నెల 31 నుండి ఆహాలో ఇది స్ట్రీమింగ్ కాబోతోంది. సతీశ్ చంద్ర నాదెళ్ళ దర్శకత్వంలో లావణ్య ఎన్.ఎస్., జంగం ఎం గ్రేస్ నిర్మించిన ఈ వెబ్ సీరిస్ కు శేఖర్ చంద్ర సంగీతం అందించారు. ఒక్క రోజులో జరిగే నాలుగు కథల సమాహారం ఇది. ఓ క్లిష్టమైన పరిస్థితుల్లో నెట్ వర్క్ మిస్ అయితే... ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో తెలియచెప్పే వెబ్ సీరిస్ ఇది. తాజాగా దీని ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.



## రేయింబవళ్లు ఉస్తాద్ పరుగులు




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ రేయింబవళ్ళు పనిచేస్తున్నారు. ఓ పక్క ఏపీ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తూనే కమిట్ అయిన సినిమాను పూర్తి చేసే పనిలో బిజీగా ఉన్నారు. పవన్ కళ్యాణ్ నటించిన ఖిహరిహర వీరమల్లుఖి సినిమా ఈ నెల 24న విడుదలై థియేటర్లలో సందడి చేస్తుండగానే... ఆయన ఓజీ సినిమా షూటింగ్‌ను పూర్తి చేశారు. తాజాగా ఖిఉస్తాద్ భగత్ సింగ్ సినిమా క్లయిమాక్స్ నూ కంప్లీట్ చేశారు. భావోద్వేగాలు, యాక్షన్‌తో కూడిన ఈ క్లయిమాక్స్ ను దర్శకుడు హరీశ్ శంకర్ అద్భుతంగా తెరకెక్కించాడని నిర్మాతలు, మైత్రీ మూవీస్ అధినేతలు నవీన్ ఎర్నేని, రవిశంకర్ చెబుతున్నారు. ఈ క్లయిమాక్స్ కు నబకాంత కొరియోగ్రఫీ అందించారు. ఈ సీక్వెన్స్ అద్భుతంగా రావడంత పవన్ కళ్యాణ్ సైతం హర్షం వ్యక్తం చేశారు. షూటింగ్ పూర్తి అయిన తర్వాత నబకాంత టీమ్ లోని అందరికీ ఆయన ఫోటోగ్రాఫ్స్ ఇచ్చారని చిత్రబృందం తెలిపింది. గబ్బర్ సింగ్ లాంటి సూపర్ డూపర్ హిట్ సినిమా తర్వాత పవన్ కళ్యాణ్, హరీశ్ శంకర్ కాంబోలో రాబోతున్న ఈ సినిమా మీద కూడా భారీ అంచనాలే ఉన్నాయి. ఈ మూవీలో శ్రీలీల, రాశీఖన్నా హీరోయిన్లుగా నటించారు. ఇందులో ఇతర ప్రధాన పాత్రలను పార్థిబన్, కె. ఎస్. రవికుమార్, రాంకీ, నవాబ్ షా, కేజీఎఫ్ ఫేమ్ అవినాష్, నాగ మహేష్, టెంపర్ వంశీ తదితరులు పోషిస్తున్నారు. ఈ సినిమాకు అత్యున్నత సాంకేతిక బృందం పనిచేస్తోంది. రాక్‌స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. యువ ప్రతిభావంతుడు ఉజ్వల్ కులకర్ణి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. రామ్‌లక్ష్మణ్ ద్వయం, నబకాంత మాస్టర్ యాక్షన్ సన్నివేశాలకు కొరియోగ్రఫీ చేస్తున్నారు. ఈ చిత్రానికి ఛాయాగ్రాహకుడిగా అయనంక బోస్, కాస్ట్యూమ్ డిజైనర్‌గా నీతా లుల్లా, కళా దర్శకుడిగా ఆనంద్ సాయి వ్యవహరిస్తున్నారు.



## మిఠాయి పొట్లమే..

విజయ్ సేతుపతి, నిత్యా మీనన్ జంటగా తమిళంలో రీసెంట్‌గా వచ్చిన చిత్రం తలైవన్ తలైవి. ఇప్పుడీ సినిమాను సర్ మేడమ్‌అనే పేరుతో తెలుగులోకి అనువదించి రిలీజ్ చేస్తున్నారు. గత వారమే రిలీజ్ కావాల్సి ఉన్న ఈ సినిమా హరిహర వీరమల్లు రిలీజ్ నేపథ్యంలో వాయిదా వేసి ఆగష్టు1న థియేటర్లకు తీసుకు వస్తున్నారు. ఈక్రమంలో ఇప్పటికే విడుదల చేసిన టీజర్, ట్రైలర్ సినిమాపై మంచి స్పందనను తీసుకు వచ్చాయి. ఈ నేపథ్యంలో.. తాజాగా ఈచిత్రం నుంచి గంటల వ్యవధిలోనే రెండు పాటలను యూ ట్యూబ్ లో రిలీజ్ చేశారు. అందులో ఒకటి మెలోడీ కాగా, మరోటి ఎమోషనల్ సాంగ్. ఈ రెండు పాటలకు రాంబాబు గోసాల సాహిత్యం అందించగా సంతోష్ నారాయణన్‌సంగీతం అందించారు. మిఠాయి పొట్లమే అంటూ సాగే పాటను శ్రీధర్ రమేశ్, పవిత్రా చారి ఆలపించగా, కన్నా నీ చూపే ఊపిరిలే అంటూ సాగే పాటను శరత్ సంతోష్ ఆలపించాడు.



## కింగ్‌కు అరుదైన గౌరవం

అక్కినేని నాగార్జునను తెలుగు ప్రేక్షకులు నాగ్ అని, మన్మథుడు అని, కింగ్ అని ముద్దుగా పిలుచుకుంటూ ఉంటారు. ఇప్పుడు పాన్ ఇండియా సినిమాల ప్రభావం వల్ల పాన్ ఇండియా ప్రేక్షకులూ అలానే అంటున్నారు. అయితే ఓ దేశంలో మాత్రం నాగార్జునను నాగ్ సమా అని పిలుస్తున్నారు. దీని వెనుక పెద్ద కథే ఉంది. కుబేర సినిమా విడుదల సందర్భంగా ఈ విషయం బయటకు వచ్చింది. కుబేర సినిమా ఇటీవల ఓటీటీలో విడుదలైన తర్వాత ప్రపంచం మొత్తం ఆసక్తిగా చూస్తోంది. అలా జపాన్ వాసులు సినిమాను చూసి తమ ఆనందాన్ని సోషల్ మీడియాలో వెలిబుచ్చుతున్నారు. సినిమా గురించి, అందులో దీపక్ పాత్రలో నాగార్జున నటన గురించి, నాగ్ గురించి ప్రత్యేకంగా రాసుకొస్తున్నారు. ఈ క్రమంలో నాగ్ సమా అని పిలుస్తుండటం గమనార్హం. దీంతో అసలు ఈ"సమా" ఏంటి అని ఆరా తీస్తే ఆసక్తికర విషయం ఒకటి బయటికొచ్చింది.


మన గౌరవం, మర్యాద ఇచ్చేటప్పుడు గారు అని అంటుంటాం కదా అలా జపనీయులు సమా అని అంటారట. జపాన్లో దేవుళ్లు, రాజులను, గొప్పవాళ్ల గురించి మాట్లాడేటప్పుడు ఆఖరులో సమా అనే పదం జోడిస్తారు. ఆ గౌరవం ఇప్పుడు నాగార్జునకు దక్కింది. దీనికి సంబంధించి జపనీయుల సోషల్ మీడియా పోస్టులు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇదంతా ఎక్కడ మొదలైందా అని చూస్తే.. రణబీర్ కపూర్ బ్రహ్మాస్త్ర సినిమాలో అక్కినేని నాగార్జున ఓ ప్రధాన పాత్ర పోషించారు. ఆ సినిమా జపాన్ ప్రేక్షకుల్ని కూడా ఆకట్టుకుంది. అప్పటి నుండి నాగార్జునకు అక్కడ ఫ్యాన్ బేస్ పెరిగింది. అలా"సమా" అనే గౌరవం కూడా యాడ్ అయింది. ఇప్పుడు కుబేర సినిమాలో నటన చూసిన తర్వాత ఆ ప్రేమ, అభిమానం, సమా ఇంకా పెరిగాయన్నమాట. రజనీకాంత్ కూలీ సినిమాలోనూ నాగార్జున నటిస్తుండటంతో ఆ సినిమా గురించి మాట్లాడుతున్నప్పుడు కూడా నాగ్ సమా అనే రాస్తున్నారు జపనీయులు.

## మాస్ జాతరకు ఫినిషింగ్ టచ్



మన టాలీవుడ్ మోస్ట్ ఎనర్జిటిక్ స్టార్ హీరో మాస్ మహారాజ రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా దర్శకుడు భాను భోగవరపు తెరకెక్కిస్తున్న అవైటెడ్ మాస్ చిత్రమే "మాస్ జాతర". మళ్ళీ క్రాక్ సినిమా తర్వాత తన నుంచి వస్తున్న ప్రాపర్ కమర్షియల్ సినిమాగా మంచి అంచనాలు దీనిపై ఉన్నాయి. ప్రామిసింగ్ గ్లింప్స్ సహా మంచి ఫస్ట్ సింగిల్‌లో ప్రామిసింగ్ ఎంటర్టైన్మెంట్‌ని అందించడానికి రెడీ అవుతున్న సినిమాకి మాస్ మహారాజ ఫినిషింగ్ టచ్ ఇచ్చే పనిలో ఉన్నారు. లేటెస్ట్‌గా సినిమా డబ్బింగ్‌ని ముగించేందుకు రవితేజ ఇప్పుడు డబ్బింగ్ స్టూడియోలో ఎంటర్ అయ్యారు. సో ఇవి అయ్యిపోతే ఇక అసలు మాస్ జాతర దగ్గరలోనే ఉందని చెప్పవచ్చు. ఇక ఈ చిత్రానికి భీమ్స్ సంగీతం అందిస్తుండగా సితార ఎంటర్టైన్మెంట్స్ అలాగే ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ వారు నిర్మాణం వహిస్తున్నారు. అలాగే ఈ ఆగస్ట్ 27న సినిమా గ్రాండ్ గా విడుదలకి సిద్ధం అవుతోంది.

## నవ్వులపల్లకిలో భార్యభర్తల బాట



లావణ్య త్రిపాఠి కొణిదెల, దేవ్ మోహన్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతోన్న చిత్రం సతీ లీలావతి. ప్రముఖ నిర్మాణ సంస్థ ఆనంది ఆర్ట్స్ సమర్పణలో దుర్గాదేవి పిక్చర్స్ బ్యానర్‌పై నాగమోహన్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి) ఫేమ్ తాతినేని సత్య దర్శకత్వం వహిస్తున్నారు. భార్య, భర్త మధ్య ఉండే అనుబంధాన్ని ఎమోషనల్‌గానే కాకుండా ఎంటర్‌టైనింగ్‌గానూ తెరకెక్కించిన ఫన్నీ ఎంటర్‌టైనర్ సతీ లీలావతి. మంగళవారం మేకర్స్ మూవీ టీజర్‌ను విడుదల చేశారు. టీజర్‌ను గమనిస్తే లావణ్య, దేవ్ మోహన్ జంట పెళ్లి చేసుకుని ఆనందంగా ఉంటుంది. కానీ నెక్ట్స్ సీన్‌లోనే దేవ్ మోహన్‌ను లావణ్య కొట్టి కట్టేసుంటుంది. వారి మధ్య జరిగే గొడవకు సంబంధించిన కొన్ని సన్నివేశాలను టీజర్‌లో మనం గమనించవచ్చు. అలాగే భార్య భర్తల మధ్య జరిగే గొడవలో వి.కె.నరేష్, వి.టి.వి.గణేష్, సప్తగిరి, జాఫర్, మొట్ట రాజేంద్రన్ ఎందకు ఇన్ వాల్వ్ అయ్యారు. అసలు గొడవేంటి? అనే విషయాలను తెలుసుకోవాలంటే సినిమా చూడాల్సిందేనంటున్నారు దర్శక నిర్మాతలు. షూటింగ్ పూర్తి చేసుకున్న సతీ లీలావత్తి సినిమా పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. అనుకున్న ప్లానింగ్ ప్రకారం మేకర్స్ సినిమాను శరవేగంగా పూర్తి చేసి సినిమాను విడుదల చేయటానికి సన్నాహాలు చేస్తున్నారు. ఫీల్ గుడ్ మూవీగా అందరినీ ఆకట్టుకునేలా, అన్ని వర్గాల ప్రేక్షకుల్ని మెప్పించేలా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఈ మూవీకి సంగీత దర్శకుడిగా మిక్కీ జే మేయర్, కెమెరామెన్‌గా బినేంద్ర మీనన్, ఎడిటర్‌గా సతీష్ సూర్య పని చేస్తున్నారు.

## ఎప్పటికీ నేను తెలుగోళ్ల బక్కోడినే

అభిమానులందు తెలుగు అభిమానులు వేరయా అని చెప్తే అతిశయోక్తి అస్సలు అనిపించదు. భాషా బేధం లేకుండా.. రంగురూపు చూడకుండా.. చిన్నా పెద్ద అస్సలు పట్టించుకోకుండా కథ నచ్చితే హిట్ చేస్తారు. హీరో నచ్చితే గుండెల్లో పెట్టుకుంటారు. ఒక్కసారి కనుక అభిమానిగా మారితే పోయేవరకు వారి గుండెల్లోనే ఉంచుకుంటారు. అది తెలుగువారి అభిమానం. అందుకే ఎన్ని ఇండస్ట్రీలో ఉన్న ఏ ఒక్క స్టార్ ను అడిగినా చెప్తారు.. తెలుగువారి అభిమానం గురించి. కేవలం హీరోలను మాత్రమే అభిమానిస్తారేమో అనుకుంటారు.

తెలుగువారికి ఎవరైనా నచ్చారు అంటే.. వారిని సింహాసనం మీద కూర్చోబెడతారు. ఒకప్పుడు మ్యూజిక్ డైరెక్టర్స్ అంటే అప్పుడప్పుడు కనిపించడం తప్ప ప్రమోషన్స్‌లో కనిపించేవారు కాదు. కానీ, ఇప్పుడు అలా కాదు.. మ్యూజిక్ డైరెక్టర్స్ డైరెక్ట్‌గా మ్యూజిక్ కన్సర్ట్ ఏర్పాటుచేసి సినిమాలోని సాంగ్స్‌ను పాడి వినిపిస్తున్నారు. అలా ప్రమోషన్స్‌లో ఎక్కువ కనిపించే మ్యూజిక్ డైరెక్టర్ అనిరుధ్. కోలీవుడ్‌ను తన మ్యూజిక్‌తో షేక్ ఆడించిన అనిరుధ్ ఈ మధ్య తెలుగు సినిమాలతో బిజీగా మారాడు. తెలుగువారు అనిరుధ్‌కు ముద్దుగా బక్కోడు అని పేరు పెట్టిన విషయం కూడా తెల్సిందే. ప్రస్తుతం అనిరుధ్ మ్యూజిక్ అందిస్తున్న చిత్రాల్లో కింగ్డమ్ ఒకటి. విజయ్ దేవరకొండ, భాగ్యశ్రీ బోర్సే జంటగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండడంతో ప్రమోషన్స్ షురూ చేసిన మేకర్స్ కింగ్డమ్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించారు. ఇక ఈ ఈవెంట్‌లో బక్కోడు.. తన హిట్ సాంగ్స్ పాడి రచ్చ రేపాడు. ఇక ఈ ఈవెంట్‌లో అనిరుధ్.. తెలుగువారు తనపై చూపిస్తున్న ప్రేమకు కృతజ్ఞతలు తెలిపాడు. అది కూడా తెలుగు నేర్చుకొని మరీ అనిరుధ్.. వారి ప్రేమకు థాంక్స్ చెప్పుకొచ్చాడు. కింగ్డమ్ సినిమా కోసం అందరూ చాలా కష్టపడ్డాం. ముఖ్యంగా నాగవంశీ.. నా నుంచి వచ్చే ప్రతి సాంగ్ కోసం నాగవంశీ ఎదురుచూస్తూ ఉంటాడు. ఈ సినిమాలో నటించిన భాగ్యశ్రీ, సత్యదేవ్, వెంకటేష్ అందరూ చాలా బాగా చేశారు. ఇక రౌడీ హీరో విజయ్ గురించి చెప్పాలి. సాధారణంగా ఏ హీరో అయినా రిలీజ్ ఇంకో వారంలో ఉంది అంటే వర్క్ ఫినిష్ చెయ్ అని చెప్తారు. కానీ, వీడీ నాకు పెద్ద మెసేజ్ చేశాడు. వర్క్ తో పాటు హెల్త్ కూడా ముఖ్యమే. రెస్ట్ తీసుకో అని పంపాడు. అది విజయ్ పెద్ద మనసు. కింగ్డమ్ సినిమా.. నాకే కాదు గౌతమ్‌కు, విజయ్ కు, నాగవంశీకి కెరీర్ మైల్డ్ స్టోన్ సినిమా అని చెప్పొచ్చు. ఇక ఇక్కడకు వచ్చిన అభిమానుల గురించి చెప్పాలి. 13 ఏళ్ల క్రితం నా మొదటి సినిమా 3 రిలీజ్ అయ్యింది. అప్పటినుంచి వారు నాపై ప్రేమను చూపిస్తూనే ఉన్నారు. నా తెలుగు ఫ్యామిలీ నన్ను మీ అబ్బాయిగా దత్తత తీసేసుకున్నారు. నన్ను మీ వాడిని చేసుకున్నారు. మీరు నా వాళ్లు అయ్యిపోయారు. ఎప్పటికీ నేను మీ అనిరుధ్ నే.. బక్కోడినే అంటూ చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం అనిరుధ్ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి. ఇక ఈ వ్యాఖ్యలు విన్న తెలుగు అభిమానులు బక్కోడా.. ఒక్క మాటతో గుండెలను పిండేశావ్ కదరా అంటూ కామెంట్స్ పెడుతున్నారు.



## భయపెడుతున్న సంజు బాబా

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నిధి అగర్వాల్, మాళవిక మోహనన్ అలాగే రిద్ధి కుమార్ లు హీరోయిన్స్‌గా దర్శకుడు మారుతీ తెరకెక్కిస్తున్న భారీ పాన్ ఇండియా చిత్రమే ది రాజా సాబ్ కోసం అందరికీ తెలిసిందే. హారర్ అండ్ కామెడీ ఎంటర్టైనర్‌గా ప్లాన్ చేస్తున్న భారీ చిత్రం టీజర్ తర్వాత మాత్రం మరిన్ని అంచనాలు సెట్ చేసుకుంది. మరి ఈ సినిమాలో బాలీవుడ్ స్టార్ నటుడు సంజయ్ దత్ కూడా పవర్ఫుల్ రోల్ చేస్తున్న సంగతి తెలిసిందే. టీజర్‌లో తనపై విజువల్స్ కూడా అందరినీ ఆశ్చర్యపరిచాయి. ఇక నేడు సంజయ్ పుట్టినరోజు కానుకగా మేకర్స్ ఓ ఇంట్రెస్టింగ్ పోస్టర్‌ని విడుదల చేశారు. మరి ఇందులో సంజయ్ సంజు బాబాగా ఒక వయసు మళ్ళిన ముసలి రాజుగా మీసం మెలేస్తూ, సాలీడు గూళ్ళ నడుమ భయానకంగా కనిపిస్తున్నాడు.




ఇలా మేకర్స్ స్పెషల్ విషెస్ ని అందించారు. ఇక ఈ చిత్రానికి థమన్ సంగీతం అందిస్తుండగా టీజీ విశ్వ ప్రసాద్ అలాగే ఇషాన్ సక్సేనాలు నిర్మాణం వహిస్తున్నారు.

## రొమాంటిక్‌గా తెలుసు కదా

యూత్ ఐకాన్ స్టార్ సిద్ధు జొన్నలగడ్ హీరోగా రాశీఖన్నా, శ్రీనిధి శెట్టి హీరోయిన్లుగా తెరకెక్కుతున్న చిత్రం తెలుసు కదా. ఈ సినిమాతో కాస్ట్యూమ్ డిజైనర్ నీరజ కోన దర్శకురాలిగా ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నారు. ఈ సినిమాను దీపావళి కానుకగా అక్టోబరు 17న రిలీజ్ చేయబోతున్నారు. మూవీ ప్రమోషన్ లో భాగంగా తాజాగా మల్లిక గంధ అంటూ సాగే పాటను రిలీజ్ చేశారు. ఈ పాటకు కృష్ణకాంత్ లిరిక్స్ రాయగా తమన్ సంగీతం అందించాడు. సింగర్ సిద్ శ్రీరామ్ మరోసారి తనమార్క్ చూపించారు. పాటను అద్భుతంగా పాడాడు. థమన్ మ్యూజిక్, సిద్ శ్రీరామ్ వాయిస్ పాటను ఎక్కడికో తీసుకువెళ్లింది. తంబురా, ఫ్లూట్ లాంటి ట్రెడిషనల్ వాయిద్యాలను మోడ్రన్ టచ్ లో వినిపించడం అదిరిపోయింది. సిద్ శ్రీరామ్ లిస్టులో మరో హిట్ పడినట్టే అని మ్యూజిక్ లవర్స్ అంటున్నారు. ఈ మెలోడీ సాంగ్‌లో సిద్ధు, రాశీఖన్నా మధ్య రొమాంటిక్ సీన్స్ ఆకట్టుకుంటున్నాయి. కాగా ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టిజి విశ్వ ప్రసాద్, కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు.



## మూడు ముక్కల పవర్ పేట నుంచి నితిన్ ఔట్





పెద్ద హీరోతో సినిమా కాకపోయినా.. టాలీవుడ్‌లో గత కొన్నేళ్లుగా మాట్లాడిన, ఇప్పుడు పెద్దగా మాట్లాడని సినిమా పవర్ పేట. గుర్తొచ్చిందా ఈ సినిమా అప్పుడెప్పుడో నితిన్ - కృష్ణ చైతన్య కాంబినేషన్‌లో అనౌన్స్ అవ్వడానికి అంతా రెడీ చేసుకున్న సినిమా ఇది. చాలా రోజులు ఈ సినిమా గురించి చర్చలు జరిగాయి. ఎందుకంటే సగటు తెలుగు సినిమా స్టైల్‌కు చాలా దూరంగా ఈ సినిమా ఉంటుంది అని అప్పట్లో చెప్పుకొచ్చారు. ఇప్పుడు వివిధ పరిస్థితుల నేపథ్యంలో ఈ సినిమా చేతులు మారింది అని అంటున్నారు. అలాగే నిర్మాత కూడా మారారు అని సమాచారం. రౌడీ ఫెలో, చల్ మోహనరంగా, గ్యాంగ్స్ ఆఫ్ గోదావర్తి సినిమాలతో డిఫరెంట్ దర్శకుడు అనే పేరు తెచ్చుకున్నారు కృష్ణ చైతన్య. అయితే విజయం విషయంలో మాత్రం ఇంకా ఆశించిన ఫలితం అందుకోవడం లేదు. ఈ క్రమంలో పవర్ పేట పేరుతో ఒక కథ రాసుకున్నారు. నితిన్ హీరోగా తెరకెక్కించాలని ప్లాన్ చేశారు. బడ్జెట్ కారణాలు, నితిన్‌కు వరస ఫ్లాపులు, కృష్ణ చైతన్య సినిమాల ఫలితాలు ఇలా కొన్ని కారణాల వల్ల అది కార్యరూపం దాల్చలేదు. ఇప్పుడు వేరే హీరో, నిర్మాతతో పట్టాలెక్కించే పనిలో ఉన్నారని సమాచారం. యాత్ర, ఆనందో బ్రహ్మ లాంటి సినిమాలు తీసిన 70 ఎంఎం ఎంటర్ టైన్మెంట్స్ నిర్మాణంలో ఈ సినిమా స్టార్ట్ అవుతుంది అని చెబుతున్నారు. హీరోగా సందీప్ కిషన్ నటిస్తాడని సమాచారం. గతంలో వచ్చిన సమాచారం ప్రకారం అయితే పవర్ పేట సినిమా మూడు భాగాలుగా రావాలి. కానీ ఇప్పుడు ఒక్క పార్ట్‌గానే తీద్దాం అనుకుంటున్నారట. గుంటూరు నగరం నేపథ్యంలో ఒక గ్యాంగ్ స్టర్ బాల్యం నుంచి వయసు మళ్లే దాకా జరిగిన పరిణామాలు సినిమాలో చూపిస్తారట.. 70 ఎంఎం టర్‌టైన్మెంట్స్ టీమ్ ఐదుగురు యువ హీరోలతో సినిమా అనౌన్స్ చేసి రీఎంట్రీ స్ట్రాంగ్‌గా ఇచ్చే ఉద్దేశంలో ఉందని సమాచారం. ఈ సినిమా ఆ ఐదులో ఒకటి అని చెబుతున్నారు.



### అవతార్ 3 ట్రైలర్ ఆగయా

అవతార్ ఫైర్ అండ్ యాష్ ట్రైలర్ విడుదలైంది, విజువల్ ఎఫెక్ట్స్, యుద్ధ సన్నివేశాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. అయితే ఈ మూవీ డిసెంబర్ 19, 2025న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది

# ఐదో టి20లో వెస్టిండీస్ చిత్తు

## సిరీస్ వైట్‌వాష్ చేసిన ఆస్ట్రేలియా

**న్యూఢిల్లీ:** వెస్టిండీస్ పర్యటనను ఆస్ట్రేలియా అద్భుతమైన విజయంతో ముగించింది. సెయింట్ కిట్స్ వేదికగా మంగళవారం వెస్టిండీస్‌తో జరిగిన ఐదో టీ20లో 3 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపొందింది. దీంతో ఐదు టీ20ల సిరీస్‌ను కంగారులు వైట్ వాష్ చేశారు. ఆఖరి టీ20లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన కరేబియన్ జట్టు



19.4 ఓవర్లలో 170 పరుగులకు ఆలౌట్ అయింది. విండీస్ బ్యాటర్లలో విధ్వంసకర బ్యాటర్ షిమ్రాన్ హైట్‌మైర్ (31 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లతో 52) టాప్ స్కోరర్‌గా నిలవగా, షెర్ఫెన్ రూథర్ ఫర్డ్ (35) హోల్డర్ (20) రాణించారు. ఆసిస్ బౌలర్లలో ద్వార్షుయిస్ 3 వికెట్లు పడగొట్టగా, నాథన్ ఎల్లీస్ 2 వికెట్లు సాధించారు. వీరిద్దరితో పాటు, మాక్స్‌వెల్, జంపా, అబాట్, హార్డీ తలా వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 171 పరుగుల లక్ష్యాన్ని ఆస్ట్రేలియా 7 వికెట్లు కోల్పోయి 17 ఓవర్లలోనే ఛేదించింది. ఆస్ట్రేలియా బ్యాటర్లలో మిచెల్ ఓవెన్ (37) టాప్ స్కోరర్‌గా నిలవగా, గ్రీన్ (32), హార్డీ (28 నాటౌట్), డేవిడ్ (30) రాణించారు. విండీస్ బౌలర్లు మరోసారి ఆస్ట్రేలియా బ్యాటర్లను కట్టడి చేయలేకపోయారు. అకిల్ హోస్సేన్ ఒక్కడే 3 వికెట్లు పడగొట్టి ఫర్వాలేదనిపించాడు. హోల్డర్, జోషఫ్ తలా 2 వికెట్లు సాధించినప్పటికీ భారీగా పరుగులు సమర్పించుకున్నారు. కాగా ఆస్ట్రేలియా చేతిలో వెస్టిండీస్ టెస్టు టీ20 సిరీస్‌లోనూ వైట్ వాష్ అయింది.

## మహిళల యూరో ఫుట్‌బాల్..

# విజేతగా ఇంగ్లండ్

## 3-1తో స్పెయిన్‌పై గెలుపు



**న్యూఢిల్లీ:** యూరో ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఇంగ్లండ్ మహిళల జట్టు టైటిల్‌ను నిలబెట్టుకుంది. హోరాహోరీ తుది పోరులో ఇంగ్లండ్ జట్టు పెనాల్టీ షూటౌట్‌లో 3-1తో స్పెయిన్‌పై విజయం సాధించింది. చివరి వరకూ పోటా పోటీగా పోరాడిన స్పెయిన్ పెనాల్టీ షూటౌట్‌లో అనూహ్యంగా చిత్తయింది. కేవలం ఒకే ఒక్క స్ట్రయికర్ గోల్ చేయడ గమనార్హం. మరోవైపు ఇంగ్లండ్ బృందంలో ఇద్దరు బంతిని లక్ష్యాన్ని చేర్చడంలో విఫలంకాగా, ముగ్గురు గోల్స్ చేశారు. అంతకు ముందు నిర్ణీత సమయం ముగిసే సరికి ఇంగ్లండ్, స్పెయిన్ జట్లు 1-1 స్కోరుతో సమ ఉజ్జీలుగా నిలిచాయి. ముందుగా స్పెయిన్ శిబిరం నుండి గోల్ నమోదైంది. తొలి అర్ధభాగంలోనే మరియాన కాల్డెంటె (25వ నిముషంలో) గోల్ చేసి జట్టుకు శుభారంభాన్ని అందించింది. 1-0తో ఆధిక్యంతోనే ప్రథమార్థాన్ని ముగించింది. ద్వితీయార్థం మొదలవగానే ఇంగ్లండ్ ప్లేయర్లు దాడులకు పదును పెట్టారు. ఈ క్రమంలో అలెసియా రుసో (57వ నిముషంలో) గోల్ చేసి స్కోరును 1-1తో సమం చేసింది. తర్వాత ఇరుజట్ల ప్లేయర్లు ఎంతగా శ్రమించినా ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. నిర్ణీత సమయంలో ఫలితం తేలకపోవడంతో అదనపు సమయం ఆడించారు. అయినా స్కోరులో ఏ మార్పు లేకపోవడంతో పెనాల్టీ షూటౌట్ అనివార్యమైంది. ఇక్కడ తొలి షాట్ నుంచే డ్రా మొదలైంది. స్పెయిన్ ఒకటే గోల్ చేసినా, మొదట కిక్ మొదలుపెట్టిన ఇంగ్లండ్ జట్టులో బెతన మీడ్ విఫలం కావడంతో గెలిచేందుకు ఆఖరి షాట్ గోల్ దాకా వేచి చూడక తప్పలేదు. స్పెయిన్ తరపున ప్యాట్రిసియా గూజారో గోల్ కొట్టడంతో నిర్ణీత సమయం మ్యాచ్‌లానే 1-0తో షూటౌట్‌లోనూ తొలుత పై చేయి సాధించింది. అయితే ఇంగ్లండ్ ప్లేయర్లు అలెక్స్ గ్రీన్‌వుడ్, నియామి చార్లెస్‌లు వరుసగా షాట్లు కొట్టడంతో రేసులో పడింది. మరోవైపు స్పెయిన్ మరియానా, ఐతాన బోన్‌మటి విఫలం కావడంతో ఇంగ్లండ్ అనూహ్యంగా 2-1తో ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. చివరకు 3-1తో ఫలితం రావడంతో స్పెయిన్ చివరి షాట్ తీసుకోలేదు. కాగా 2022లో జరిగిన అమ్మాయిల యూరోలోనూ ఇంగ్లండే ఛాంపియన్‌గా నిలిచింది.



## భారత్‌కు తొలి పతకం ఖాయం

### వరల్డ్ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్..

# ఫైనల్‌కు హార్దీప్

**న్యూఢిల్లీ:** అండర్ 17 ప్రపంచ రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్-2025లో భారతదేశానికి చెందిన హార్దీప్ 110 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో ఫైనల్‌కు చేరుకుని, భారతదేశానికి తొలి పతకాన్ని ఖాయం చేసుకున్నాడు. గ్రీస్‌లోని ఏథెన్స్‌లో జరిగిన ఈ టోర్నమెంట్‌లో 16 ఏళ్ల భారత ఆటగాడు సెమీఫైనల్లో టర్కీకి చెందిన ఎమ్రుల్లా కాప్కాన్‌ను 4-2 తేడాతో ఓడించి బంగారు పతక పోరులో తన స్థానాన్ని సంపాదించుకున్నాడు. హార్దీప్ అంతకుముందు క్వాలిఫికేషన్ రౌండ్‌లో కజకిస్తాన్‌కు చెందిన బక్తూర్ సోవెత్ఖాన్‌పై 2-0 తేడాతో విజయం సాధించి తన ప్రచారాన్ని ప్రారంభించాడు. ఆ తర్వాత అతను 16వ రౌండ్‌లో పోలాండ్‌కు చెందిన మాట్యూజ్ జరోస్లా టోమెల్కాను 4-2 తేడాతో ఓడించి, క్వార్టర్ ఫైనల్స్‌లో ఉక్రెయిన్‌కు చెందిన అనటోలి నోవాచెంకోపై టెక్నికల్ ఆధిపత్యం ద్వారా 9-0 తేడాతో విజయం సాధించాడు. ఇక భారత్‌కే చెందిన ఆదిత్య గుప్తా (55 కిలోల గ్రీకోరోమన్) మరియు అనుజ్ (65 కిలోల గ్రీకోరోమన్) వారి వారి వెయిట్ కేటగిరీల కాంస్య పతక పోటీల్లోకి ప్రవేశించారు. వారిద్దరూ తమ తమ సెమీ ఫైనల్స్‌లో ఓడిపోగా, ఇప్పుడు పోడియంపై మూడవ స్థానం కోసం పోరాడనున్నారు. కిర్గిజిస్తాన్‌కు చెందిన అల్ఖమ్ అబ్దిరాసులోవ్‌తో మంగళవారం జరిగిన హోరాహోరీ పోరులో గుప్తా 5-6 తేడాతో ఓడిపోగా, జార్జియాకు చెందిన ఎరెక్లే టావ్‌బెరిడ్జ్ చేతిలో అనుజ్ 1-9 తేడాతో ఆధిపత్యాన్ని సాధించాడు. ఈ ఛాంపియన్‌షిప్ ప్రారంభ రోజున పోటీలో ఉన్న ఇతర భారతీయులలో, ఆదిత్య జాదవ్ 48 కిలోల గ్రీకో రోమన్ క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌కు చెందిన కైసీ యమమోటో చేతిలో 0-8 తేడాతో ఓడిపోయాడు. మరోవైపు, పురుషుల 80 కిలోల గ్రీకోరోమన్ విభాగంలో సమర్త్ గోవేకర్, టర్కీకి చెందిన ఇస్మాయిల్ బెరెకెట్ చేతిలో 0-11 ఓటమితో అర్హత రౌండ్‌లోనే తన ప్రచారాన్ని ముగించాడు.

# చివరి మ్యాచ్ డ్రా అయితే..

## టెస్ట్ ట్రోఫీ విజేత?

### లాస్ట్ టైమ్ విన్నర్‌కే ఛాన్స్

### 31న ఇంగ్లండ్‌తో భారత్ తుది పోరు



**న్యూఢిల్లీ:** భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య ఆండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ 5 మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ జరుగుతోంది. రెండు జట్ల మధ్య ఈ సిరీస్ చాలా ఉత్కంఠ దశకు చేరుకుంది. ఇప్పటి వరకూ జరిగిన 4 మ్యాచ్‌లలో ఇంగ్లాండ్ సిరీస్‌లో 2-1తో ఆధిక్యంలో ఉంది. ఇప్పుడు చివరి మ్యాచ్ ఈ నెల 31 నుంచి లండన్‌లోని కెన్నింగ్టన్ ఓవల్ స్టేడియంలో జరుగుతుంది. ఈ మ్యాచ్ ఫలితం సిరీస్‌ను నిర్ణయిస్తుంది. కానీ ఈ సిరీస్ డ్రాగా ముగిస్తే, ట్రోఫీ ఎవరికి లభిస్తుందనేది ఆసక్తికరమైంది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌లూ ఉత్కంఠభరితంగా సాగాయి. సిరీస్‌లోని మొదటి మ్యాచ్‌ను ఇంగ్లాండ్ గెలుచుకుంది. రెండవ మ్యాచ్‌లో, టీమ్ ఇండియా విజయం సాధించింది. కానీ ఇంగ్లాండ్ మూడవ మ్యాచ్‌ను గెలిచి 2-1 ఆధిక్యంలో ఉంది. టీమిండియా నాల్గవ మ్యాచ్‌ను డ్రా చేసుకుని ఉండవచ్చు. కానీ, అది ఇంకా వెనుకబడి ఉంది. ఇటువంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ జట్టు సిరీస్ గెలవడానికి ఇంకా ఒక డ్రా మాత్రమే అవసరం. మ్యాచ్ గెలిస్తే, విజయ తేడా 3-1 అవుతుంది. మరోవైపు, టీం ఇండియా ఇప్పుడు ఈ సిరీస్ గెలవదు. కానీ, డ్రా చేసుకునే అవకాశం చాలా ఎక్కువ. 5వ టెస్ట్ మ్యాచ్‌లో భారత జట్టు గెలిస్తే, సిరీస్ డ్రాగా ముగుస్తుంది. కానీ మ్యాచ్ డ్రా అయినప్పటికీ, టీం ఇండియా సిరీస్‌ను కోల్పోతుంది. ఇటువంటి పరిస్థితిలో, రెండు జట్ల మధ్య సిరీస్ 2-2తో డ్రాగా ముగిస్తే, ట్రోఫీ ఇంగ్లాండ్‌లోనే ఉంటుందా లేదా టీం ఇండియాతో కలిసి భారత్‌కు వస్తుందా అనేది ప్రశ్న. రెండు జట్ల మధ్య టెస్ట్ సిరీస్ డ్రా అయినప్పుడు, చివరిసారి ఈ ట్రోఫీని గెలుచుకున్న జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. ఇటువంటి పరిస్థితిలో, భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీ గురించి మాట్లాడుకుంటే, దీనిని గతంలో పటౌడి ట్రోఫీ అని పిలిచేవారు. ఈ సిరీస్ చివరిసారిగా 2021-22 సంవత్సరంలో జరిగింది. అప్పుడు ఈ సిరీస్ డ్రాగా ముగిసింది. గతంలో ఈ సిరీస్ 2018లో జరిగింది. అప్పుడు ఇంగ్లాండ్ 4-1తో గెలిచింది. అప్పటి నుంచి ఈ ట్రోఫీ ఇంగ్లాండ్ వద్దే ఉంది. ఈసారి కూడా సిరీస్ డ్రా అయితే, అది ఇంగ్లాండ్ వద్దనే ఉంటుంది. ఈ లెక్కన ఈ 5వ మ్యాచ్‌లో గెలిచినా, ఓడినా ఇంగ్లండ్‌కే ట్రోఫీ దక్కుతుంది.

## మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో..

# అగ్రపీఠంలో ఇంగ్లండ్ కెప్టెన్ సీవర్

### దిగజారిన టీమిండియా స్టార్ స్మృతి



**న్యూఢిల్లీ:** మహిళల వన్డే ర్యాంకింగ్స్‌లో ఇంగ్లండ్ కెప్టెన్ నాట్ సీవర్ బ్రంట్ అగ్రస్థానానికి ఎగబాకింది. గత ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉన్న సీవర్ రెండు స్థానాలు మెరుగుపర్చుకుని టాప్ ప్లేస్‌కు చేరింది. ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో పలు కీలక మార్పులు చోటు చేసుకున్నాయి. ఇంత వరకూ టాప్ ర్యాంక్‌లో ఉన్న టీమిండియా స్టార్ బ్యాటర్ స్మృతి మంధన ఈ ర్యాంకింగ్స్‌లో కిందికి పడిపోయింది. భారత్‌తో ముగిసిన సిరీస్‌లో రాణించడంతో సీవర్ అత్యున్నత స్థానానికి చేరింది. ఈ సిరీస్‌లో ఇంగ్లండ్ భారత్ చేతిలో 1-2 తేడాతో ఓడినా, సీవర్ 3 మ్యాచ్‌ల్లో 53.33 సగటున 160 పరుగులు చేసి సత్తా చాటింది. మూడో వన్డేలో సీవర్ ఆడిన 98 పరుగుల ఇన్నింగ్స్ ఆమెకు టాప్ ర్యాంక్‌ను కట్టబెట్టింది. ఇక సీవర్ కంటే మెరుగ్గా రాణించకపోవడంతో స్మృతి టాప్ ప్లేస్‌ను కోల్పోయింది. ఈ సిరీస్‌లో 3 ఇన్నింగ్స్‌ల్లో 115 పరుగులకే పరిమితమై రెండో స్థానానికి దిగజారింది. ఇక టీమిండియా కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ భారీ జంప్ కొట్టింది. ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో రికార్డు సెంచరీ బాదిన ఆమె ఏకంగా 10 స్థానాలు మెరుగుపర్చుకుని 11వ స్థానానికి ఎగబాకింది. అలాగే భారత్ బ్యాటర్లలో జెమీమా రోడ్రిగెజ్ కూడా రెండు స్థానాలు మెరుగుపర్చుకుని 13వ స్థానానికి చేరింది. ఇక బౌలర్ల విషయానికి వస్తే ఈ ర్యాంకింగ్స్‌లో భారత్ బౌలర్లకు సానుకూల ఫలితాలు రాలేదు. స్పిన్నర్ దీప్తి శర్మ నాలుగో స్థానాన్ని నిలబెట్టుకోగా, ఆమె తర్వాత స్నేహ్ రాణా మెరుగైన స్థానంలో (21) ఉంది. సోఫీ ఎక్లిస్టోన్, యాష్ గార్డనర్, మెగన్ షట్ టాప్-3 బౌలర్లుగా కొనసాగుతున్నారు.

# వాణిజ్యం

# టిసిఎస్‌లో సీనియర్ల నియామకాల్లేవ్..

**ముంబై, జూలై 29:** టెక్ దిగ్గజం టీసీఎస్ సీనియర్ల నియామకాలను నిలిపేసినట్లు వార్తలొస్తున్నాయి. దీంతోపాటు వార్షిక వేతనాల పెంపును ఆపినట్లు కూడా కొన్ని కథనాలు వెలువడ్డాయి. వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగానే ఈ నిర్ణయం తీసుకొన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే 12,000 మంది ఉద్యోగులను తొలగించనున్నట్లు సంస్థ సీఈవో కె.కృతివాసన్ ప్రకటించిన సమయంలో ఈ విషయం ప్రచారంలోకి రావడం గమనార్హం. ప్రస్తుతం ఐటీ రంగంలో డిమాండ్ తగ్గడం, కృత్రిమ మేధ నుంచి ముప్పు పొంచి ఉండటం వంటి అంశాలు ఉద్యోగాలపై ప్రభావం చూపిస్తున్నాయి. పరిశ్రమలో పెద్ద కంపెనీగా ఉన్న టీసీఎస్ పాటించే వ్యూహాలను సాఫ్ట్‌వేర్ రంగంలోని ఇతర సంస్థలు కూడా అనుసరించే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. ఇప్పటికే నియమించుకొన్న సీనియర్లను కూడా జాయిన్ చేసుకోవడంలో జాప్యం చేస్తోంది. ఇక పుణె, హైదరాబాద్, చెన్నై, కోల్‌కత్తాలోని బెంచ్‌పై నియమిత కాలం కంటే ఎక్కువగా ఉన్న సిబ్బందిని తొలగించే ప్రక్రియను మొదలుపెట్టింది. ఇప్పటికే ఉద్యోగులు 35 రోజులకు మించి బెంచ్‌పై ఉండ కూడదనే నియమాన్ని అమలుచేస్తోంది. ఇక కంపెనీ లోని పరిణామాలపై ఆ సంస్థ ఎటువంటి వ్యాఖ్యలు చేయలేదు. టీసీఎస్ చేపట్టిన వాటిల్లో మధ్య, సీనియర్ స్థాయి లేఆఫ్‌లే కంపెనీకి రూ.2,400నుంచి రూ.3,600 కోట్ల వరకు ఆదా చేయను న్నాయి. కాకపోతే ఈ లేఆఫ్ లను ఒక్కసారిగా కాకుండా.. మెల్లగా ఓ క్రమపద్ధతిలో అమలు చేస్తామని సీఈవో వెల్లడించారు. టీసీఎస్ కంపెనీ ఉద్యోగుల్లో 2



శాతం ఉద్యోగులను తొలగించాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. దాదాపు 12వేలకు పైగా ఉద్యోగాలకోత నిర్ణయంపై కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ దృష్టిసారించినట్లు తెలుస్తోంది. మొత్తం పరిస్థితిని కేంద్రం నిశితంగా గమనిస్తోందని, టెక్‌కంపెనీతో టచ్‌లో ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. గతఏడాదికి పైగా వ్యవధిలో కంపెనీషేరు 30శాతం కుంగింది. నిఫ్టీసూచీ లోని ఐటీషేర్లలో ఇదే బలహీనంగా ఉందని విశ్లేషకులు చెబుతున్నారు.

# దివాలాకు 'బ్లూస్మార్ట్'



**ముంబయి, జూలై 29:** విద్యుత్ ట్యాక్సీ ఆపరేటర్ బ్లూస్మార్ట్ దివాలా ప్రక్రియను ప్రకటించింది. సుపరిపాలన, భద్రతాపూర్వక నిర్వహణపై లోపాలు తలెత్తడంతో సంస్థ దివాలాను ప్రకటించింది. నిందితుడయిన సహ వ్యవస్థాపకుడు వాహన కొనుగోళ్లకు సంబంధించిన నిధులు దుర్వినియోగంచేసిన ఆరో పణలు రావడం, ఆపై చట్టపరమైన దర్యాప్తులు జరగడంతో సంస్థ ఆర్థికపరిస్థితి దెబ్బతిన్నది. నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఇటీవల తన రూలింగ్‌లో ఎన్సీవీ దివాలా నిపుణులు, తాత్కాలిక పరిష్కార వృత్తినిపుణులు కూడా బ్లూస్మార్ట్ ఆపరేషన్లు తీసుకోవాలని ఆదేశించడంతో ఇపుడు కంపెనీ దివాలాప్రక్రియ వేగవంతం అయింది. అలాగే కంపెనీ ప్రమోటర్లు, యాజమాన్యం కూడా దివాలాప్రక్రియకు పూర్తి సహకారం అందించాలని, దివాలా ప్రణాళిక పూర్తిగా ఖరారయ్యేంత వరకూ నిపుణులకు సహకరించాలని ఆదేశించింది. జాగ్గీ బ్రదర్స్ ఆధ్వర్యంలోబ్లూస్మార్ట్ మొబిలిటీ ఏర్పాటయింది. ఇదే కంపెనీ జెన్‌సోల్ ఇంజనీరింగ్‌ను కూడా ప్రమోట్‌చేసింది. ఒక పబ్లిక్ లిస్టెడ్ సోలార్ ఇంజనీరింగ్ సంస్థ అయిన బ్లూస్మార్ట్ దివాలాకు రావడం కూడా కార్పొరేట్ వర్గాల్లో చర్చనీయాంశం అయింది. ఎన్‌సిఎల్‌టీ బెంచ్‌కూడా జెన్సోల్ ఇంజనీరింగ్‌పై దివాలాప్రక్రియకు గత జూన్‌లోనే ఆమోదం తెలిపింది. జెన్సోల్‌కోసం పరిష్కార నిపుణుడిని కూడా నియమించారు. జెన్‌సోల్ ఇటీవలే ఢిల్లీ, ఎన్‌సిఆర్, బెంగళూరు నగరాల్లో సుమారు నాలుగువేల వాహనాలను లీజుప్రాతిపదికన నడుపుతోంది. వాటిని నెలవారీ అద్దెప్రాతిపదికన నామమాత్రపు బేస్‌ధరను చెల్లించేవిధంగా ఒప్పందం కింద వాహనాలు నడుపుతోంది. 2023లో బ్లూస్మార్ట్ మొబిలిటీ 15 కోట్లు నిధులు ఎన్సీడీలద్వారా సమీకరించింది. మార్చి 31నాటికి 64 లక్షల బకాయిలు ఉన్నాయి. ఏప్రిల్ 30వ తేదీనాటికి బకాయి చెల్లింపులు 63 లక్షలు కూడా చెల్లించలేకపోయింది. వివిధ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్‌ల ద్వారా సుమారు రూ.100 కోట్ల నిధులను సమీకరించినట్లు తెలుస్తోంది. చెల్లింపుల్లో బ్లూస్మార్ట్ నుంచి వస్తున్న విపరీత జాప్యం, ఆర్థికపరమైన అడ్డంకులు, కార్పొరేట్ దివాలాకు దారితీసాయనే కార్పొరేట్ వర్గాల్లో చర్చనడుస్తోంది.

# మరింత వేగంగా ఐటిఆర్ రిఫండ్‌లు!

**న్యూఢిల్లీ, జూలై 29:** ఐటీ రిఫండ్‌లు వేగం పుంజుకొంటున్నాయి. దీంతో, ఐటీ రిటర్నులు దాఖలు చేసి రిఫండ్‌ల కోసం నెలలు, రోజుల తరబడి ఎదురుచూపులు ఇక గతమే. ఎందుకంటే ఇప్పుడు అత్యంత వేగంగా రిఫండ్‌లు జారీ అవుతున్నాయి. ఈ ఏడాది పలువురు పన్ను చెల్లింపుదారులు తాము ఐటీ రిటర్నులు ఫైల్ చేసిన కేవలం 4గంటల వ్యవధిలోనే రిఫండ్‌లు పొందినట్లు చెబుతున్నారు. ఈ పరిణామం ఐటీఆర్ ప్రాసెసింగ్ విషయంలో పెను మార్పేనని చెప్పొచ్చు. 12ఏళ్ల క్రితం ఐటీ రిఫండ్‌లు పొందడానికి 90 రోజుల కంటే ఎక్కువ సమయం పట్టేది. కానీ, ఇప్పుడు డిజిటల్ రంగంలో మార్పులతో ఐటీఆర్‌ల ప్రాసెసింగ్ ప్రక్రియ వేగవంతం కావడంతో ఆ సమయం రోజుల నుంచి గంటలకు తగ్గతుండటం పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కలిగించే అంశం. నోయిడాకు చెందిన అరుణ్ ప్రకాశ్ అనే వ్యక్తి ఐటీశాఖ ఈఫైలింగ్ పోర్టల్‌లో ఫారం 1 ద్వారా తన రిటర్న్ దాఖలు చేసినకేవలం 4గంటల్లోనేరిఫండ్ పొందినట్లు వెల్లడించారు. నేను సాయంత్రం 5.30గంటల సమయంలో నా రిటర్న్ దాఖలు చేశా. అదేరోజు రాత్రి 9.02 గంటలకు రిఫండ్ నా బ్యాంకు ఖాతాలో జమ అయింది అని పేర్కొంటూ సంబంధిత సమయాన్ని సూచించేలా స్క్రీన్‌షాట్ ను షేర్ చేశారు. అలాగే, పన్నుల రంగంలో నిపుణుడు దీపక్ వర్మ మాట్లాడుతూ, తన క్లయింట్లలో చాలా మంది ఐటీఆర్ దాఖలు చేసిన అదేరోజు రిఫండ్ అందుకున్నట్లు చెప్పారు. ఇది ఐటీ శాఖ డిజిటల్ సామర్థ్యానికి గొప్ప ఉదాహరణగా పేర్కొన్నారు. అయితే, ఐటీ రిటర్నులు దాఖలు చేసిన వారిలో ఎక్కువ మందికి ఇలా గంటల వ్యవధిలోనే రిఫండ్‌లు వస్తున్నాయా, లేదా? అన్న అంశంపై మాత్రం సమాచారం లేదు.



# స్టాక్ సూచీలకు రియాల్టీ, ఫార్మా మద్దతు

**ముంబై, జూలై 29:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారాన్ని లాభాలతో ముగించాయి. వరుసగా మూడు రోజులుగా కొనసాగుతోన్న నష్టాలకు బ్రేక్ పడింది. రియాల్టీ, ఫార్మా రంగాలు సూచీలకు మద్దతుగా నిలిచాయి. ఉదయం 80,973.25 పాయింట్ల వద్ద సెన్సెక్స్ ప్రారంభమై, ఇంట్రాడేలో 80,665కు పడిపోయింది. చివరికి సెన్సెక్స్ 446పాయింట్లు పుంజుకొని 81,328 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 140 పాయింట్ల లాభంతో 24,821 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 15 పైసలు తగ్గి రూ.86.82గా ఉంది. జియో ఫైనాన్షియల్, లార్సెన్ అండ్ టూబ్రో, రిలయన్స్, ఏసియన్ పెయింట్స్, ఐషర్ మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్, యాక్సిస్ బ్యాంకు, టిసిఎస్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటి, మెటల్, రియాల్టీ రంగాలపై ఇన్వెస్టర్లు ఆసక్తి చూపించడం ఈ లాభాలకు కారణమైంది. మార్కెట్ అస్థిరతను అంచనా వేసే విఐఎస్ సూచి 2.9శాతం పడిపోయింది. యుఎస్ మార్కెట్లు లాభాల్లో ప్రారంభం అవుతాయనే సంకేతాలు ఈక్విటీ మార్కెట్లపై ప్రభావం చూపించాయి.



# రూ.2838 కోట్లకు 'లెన్స్‌కార్ట్' ఐపిఒ

**ముంబయి, జూలై 29:** ఐపిఒకు వస్తున్న లెన్స్‌కార్ట్ మొత్తం కంపెనీ విలువలను రూ.10,891 కోట్లుగా నిర్ధారించిన వ్యవస్థాపకుడు పియూష్ బన్సాల్ కంపెనీ ఐపిఒ ద్వారా 2150 కోట్ల నిధులను సమీకరించేందుకు నిర్ణయించారు. 13.22 కోట్ల వాటాలను ఆఫర్‌ఫర్‌సేల్ పద్ధతిలో విక్రయించాలని నిర్ణయించారు. బన్సాల్ ఇతర ఇన్వెస్టర్ల మధ్య వాటాల బదలీ రూ.52 చొప్పున బదలీకి కూడా నిర్ణయం జరిగింది. ఆఫర్‌ఫర్‌సేల్ కింద ఈ బదలీ రూ.688 కోట్లు అని తేలింది. బన్సాల్‌తో పాటు ప్రస్తుత వ్యవస్థాపకులు వాటాల్లో మొత్తం 1.53 శాతం వాటాలు కూడా ఒఎఫ్‌ఎస్‌లో ఉంటాయి. కంపెనీ మొత్తం విలువల్లో ఇష్యూ వాటా 26శాతంగా ఉంటుందని అంచనా. బన్సాల్‌కు వాటా విక్రేతలు రూ.52 చొప్పున సెబీవద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలుకు ముందే బదలీ చేసారు. ఈ మొత్తమే రూ.688 కోట్లుగా ఉంది. దీనితో మొత్తం ఐపిఒ సొమ్ము రూ.2838 కోట్లు అని అంచనా వేసారు. గడచిన మూడేళ్లగా లెన్స్‌కార్ట్ సొల్యూషన్స్ 2943 కోట్లు ఈక్విటీనిధులను ఇన్వెస్టర్ల నుంచి సమీకరించింది. ప్రాధాన్యత షేర్ల బదలాయింపు, ఐపిఒ వంటి వాటికి ముందే ప్రమోటర్ల గ్రూపునకు 20శాతం వాటాలునానయి. ఈ వాటాల బదలీ అనం తరం ఐపిఒ తర్వాత ప్రమోటర్ల వాటా కంపెనీలో 7.83 శాతా నికి తగ్గుతుంది. కంపెనీ 82.81 కోట్ల ప్రాధాన్యత వాటాలను 85.84 ఈక్విటీ వాటాలుగా బదలాయించనున్నది. ఐపిఒ ద్వారా వచ్చిన నిధుల్లో 272.62 కోట్లనిధులను కంపెనీ సొంత స్టోర్లకు కేటాయిస్తోంది. లీజు చెల్లింపులకు 591.44కోట్లు, టెక్నాలజీ, క్లౌడ్ ఇన్‌ఫ్రాకు 213.37 కోట్లు, రూ.320 కోట్లు బ్రాండ్ మార్కెట్‌కు నిర్దేశించింది. లెన్స్‌కార్ట్ రాబడులు 6652.5 కోట్లుగా ఉన్నాయి. తొలిత్రైమాసికం లో 297.34 కోట్లు ఆర్జించింది. గతసంవత్సర లాభాలకంటే పెరిగాయి.



# 32% పెరిగిన బ్యాంకు ఆఫ్ ఇండియా లాభం

**ముంబయి,జూలై 29:** ప్రభుత్వ రంగంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియా నికరలాభాలు తొలి త్రైమాసికంలో 32శాతం పెరిగి 2252.1 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 1702.7 కోట్లు మాత్రమే వచ్చిన లాభాలు ఈ ఏడాది 32శాతం పెరిగాయి. నికరవడ్డీ ఆదాయం మాత్రం ఈ త్రైమాసికంలో 3శాతం తగ్గి 60681.1 కోట్లకు చేరింది. గత ఏడాది ఇదే త్రైమాసికంలో నికరవడీ ఆదాయం 6275.8 కోట్లు ఆర్జించినసంగతి తెలిసిందే. బ్యాంకు స్థూల నిరర్ధక ఆస్తులు 3.27శాతం నుంచి త్రైమాసికం వారీగా చూస్తే తగ్గాయి. 2.92శాతంగా నిలిచాయి. నికర నిరర్ధక ఆస్తులపరంగా చూస్తే 0.82శాతం నుంచి 0.75శాతానికి దిగి వచ్చాయి. నిర్వహణ లాభాలు 9శాతం పెరిగి 4009 కోట్లకు చేరాయి. కేటాయింపులు కూడా 15.2శాతంగా ఉన్నాయి. 1293 కోట్ల నుంచి 1096 కోట్లకు తగ్గించింది. కేటాయింపుల్ల క్షీణత 18శాతంగా ఉంది. 1338 కోట్లనుంచి 1096 కోట్లకు చేరడం వల్ల బ్యాంకు ఆర్థికపరిపుష్టిపెరిగింది. స్థూల నిరర్ధక ఆస్తులు 19,640.2 కోట్లకు చేరాయి. నిరక నిరర్ధక ఆస్తులు కూడా 5358.49 కోట్ల నుంచి 4949.89 కోట్లకు తగ్గి బ్యాంకు ఆస్తి అప్పులపట్టీని పటిష్టం చేసింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.